ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
23-10-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 263, పేజీలు : 10+6 వెల : 8.00

ఇటలీ మొదటి మహిళా ప్రధానిగా జార్జియామెలోని 13లో

సునాక్‌కు 100 మంది ఎంపీల మద్దతు



# నింగిలోకి మార్క్-3

## ఒకేసారి 36 యుకె ఉపగ్రహాల ప్రయోగం

## ప్రపంచ అంతరిక్ష వాణిజ్యరంగంలోకి భారత్

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి / శ్రీహరికోట**

సాధారణంగా ఉదయం పూట సూర్యుడు ఉదయిస్తాడు. అయితే ఆదివారం అర్ధరాత్రి ఈ దృశ్యం ఆవిష్కృతమైంది. భారత కాలమానం ప్రకారం 12 గంటల 7 నిమిషాల 40 సెకన్లకు మన తెలుగునేల శ్రీహరికోట నుంచి అతి బరువైన ఉపగ్రహ వాహక ప్రయోగ నౌక అంతరిక్షానికి దూసుకెళ్లింది. షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి శాస్త్రవేత్తలు దీన్ని ప్రయోగించారు. సరిగ్గా 24 గంటల కౌంట్‌డౌన్ నిర్విఘ్నంగా పూర్తి చేసుకుంది. ప్రపంచ వాణిజ్య తీరాలకు భారత్ విజయగర్వంతో మెరిసిపోయేలా ఈ రాకెట్ ప్రయాణం కొనసాగింది. భూమికి 601 కిలోమీటర్ల లోఎర్త్‌ఆర్బిట్‌లో లండన్‌కుచెందిన వన్‌వెబ్‌కంపెనీవారి 36 కమ్యూనికేషన్ ≫2

# సంక్షేమంపై అప్రమత్తం

## క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యటనలు

## 'గడపగడపకు'లో పనుల పూర్తికి చర్యలు

## వ్యవసాయ సంస్కరణలపై నిరంతర పర్యవేక్షణ: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు22,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాసంక్షేమ పథకాలు అమలు విషయంలో అధికారుల నిరంతర పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలకాదేశాలు జారీ చేసారు. అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందుకుంటే, అందుబాటులోకి తేవాలన్నారు. వార్డు, గ్రామ సచివాలయాలకు రూ.20లక్షలు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గడప,గడపకు కార్యక్రమం ద్వారా ప్రజలనుంచి లభించిన ఫీడ్ బ్యాక్ ద్వారా అభివృద్ధి పనులకు ఈనిధులు వ్యయం చేయాలన్నారు. మురుగునీటి పారుదల వ్యవస్థ మెరుగుదల,ప్రతి ఇంటి మంచినీటి సరఫరా సదుపాయాలను కల్పించాలన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో అలసత్వం, అవినీతికి తావివ్వకూడదన్నారు. ప్రభుత్వ వ్యవస్థలో పనితీరుపై జిల్లా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కచ్చితంగా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ వ్యవస్థలపై పర్యవేక్షణ కలిగివుండాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై సీఎం జగన్ నిరంతరం అధికారులను ఆరా తీసుకున్నారు. సమాచారశాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ అధికారులనుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు మార్గదర్శనం చేస్తూ ప్రజలకు అందించే సేవలకు సంబంధించి ఇచ్చిన టైం లైన్‌లోనే పనిచేయాలన్నారు. వారానికి రెండు సార్లు కలెక్టరు,నాలుగు సార్లు జాయింట్ కలెక్టర్లు గ్రామ సచివాలయాలను సందర్శించాలన్నారు. నెలకు రెండు పార్లు హెచ్‌వోడీలు, సెక్రటరీలు ,గ్రామ సచివాలయాలకు వెళ్లాలన్నారు. 200మందితో ఇప్పటికే కాల్‌సెంటరు ఏర్పాటు చేసామన్నారు.

ఎప్పటి కప్పుడు గ్రామ సచివాలయాల్లో సేవలను ఈ కాల్‌సెంటరు పర్యవేక్షిస్తుందని సిఎం జగన్ స్పష్టంచేసారు. నాడు,నేడు పాఠశాలల్లో తొమ్మిది అంశాలతో పాటు కిచెన్‌ను కుడా జత చేసామన్నారు. ఈ పది అంశాలకు



సంబంధించి ఇకపై స్కూళ్లు తెరిచే సమయానికి అప్రమత్తంగా ఉండాలన్నారు. రెండో మన బడి. నాడు,నేడు పనుల్లో నాణ్యతపైన కలెక్టర్లు,జెసీలు పర్యవేక్షించాలన్నారు. 1085 టాయిలెట్లుపై స్లాబులు వేయాల్సి వుందన్నారు. వాటిని కుడా పూర్తి చేయాలని సూచించారు. 55,607 అంగన్‌వాడీ కేంద్రాల్లో కుడా కుడా నాడు,నేడు కింద వసతులు ఏర్పాట్లు వేగంగా ఏర్పాటు చేయాలన్నారు. అద్దెభవనాల్లోఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను సొంత భవనాల్లో మార్చే విషయంలో శ్రద్ధ ≫2



# 75 వేలమందికి నియామక పత్రాలు

## 10 లక్షల పోస్టుల మేళాను ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ శనివారం 'రోజ్‌గార్ మేళ్లాను ప్రారంభించారు. ఈ మేళాలో భాగంగా 10 లక్షల పోస్టులను భర్తీ చేస్తామని ప్రధాని ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన 75 వేలమందికి ప్రధాని నియామక పత్రాలను ఎలక్ట్రానిక్ విధానంలో అందజేశారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని ప్రసంగించారు.

ఉపాధి కల్పన, స్వయం ఉపాధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో ఇదో కీలక మైలురాయి అని ప్రధాని అన్నారు. యువతకు అత్యధిక ఉద్యోగాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం అనేక విధాలుగా కృషిచేస్తోందని ప్రధాని అన్నారు. యువతను దేశానికి గొప్ప బలంగా తన ≫2

# ప్రపంచ వారసత్వ సంపదగా ధవళేశ్వరం

## బ్యారేజీ గుర్తింపు మనందరికీ గర్వకారణం

## ఐసిఐడి అవార్డు స్వీకరణ బహిరంగ సభలో రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు, మంత్రి తానేటి వనిత, ఎంపి భరత్, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



శనివారం ధవళేశ్వరం బ్యారేజి వద్ద జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న మంత్రి అంబటి

**ధవళేశ్వరం, అక్టోబరు 22, ప్రభాతవార్త :** ప్రపంచ వారసత్వ సంపదగా ధవళేశ్వరం బ్యారేజీ గుర్తింపు మనందరికీ గర్వకారణమని రాష్ట్ర జలవనరులశాఖా మంత్రి అంబటి రాంబాబు, జిల్లా ఇంచార్జి మంత్రి సిహెచ్ వేణుగోపాల్, హోంమంత్రి తానేటి వనితలు పేర్కొన్నారు. శనివారం స్థానిక ధవళేశ్వరం బ్యారేజీ ప్రాంతంలో ఐసిఐడి అవార్డు స్వీకరణ అనంతరం బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మంత్రులు అంబటి, సిహెచ్ వేణుగోపాల్, తానేటి వనిత, స్పెషల్ కలెక్టర్ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రవీణ్ ఆదిత్య, ఇతర అధికారులు, రైతులు హాజరయ్యారు. ముందుగా మంత్రులు స్థానిక ప్రజా ప్రతినిధులు స్థానిక బ్యారేజీవద్ద ఉన్న సర్ ఆర్థర్ కాటన్ దొర, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గోదావరి నదికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరులశాఖా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడారు.

కరువు కాటకాలతో ఈ ప్రాంతం అల్లాడుతుంటే 1847లో బ్రిటీష్ ప్రభుత్వం కాటన్ దొరను ఇక్కడ అధ్యయనం చెయ్యడం కోసం పంపించడం జరిగిందన్నారు. ఆనాడు సర్ ఆర్థర్ కాటన్ దొర బ్యారేజీ నిర్మాణం పనులు చేపట్టి పూర్తి చెయ్యడం ద్వారా నేడు కూడా ఇక్కడి ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఇదే సందర్భంలో మరో వ్యక్తిని గుర్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ఆయన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఆనాడు కాటన్ మహాశయుడు నిర్మించిన ప్రాజెక్టు 100 ఏళ్లు దాటి ఇక్కడి ప్రాంతం సస్యశ్యామలం అవ్వడంతో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు రావడం జరిగిందని తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి పూర్తి చేశార న్నారు. రెండు కోట్ల సిఎస్ఆర్ నిధులతో కాటన్ బ్యారేజీ రహదారి పనులు పూర్తి చెయ్యడం జరుగు తుందన్నారు. కాటన్ మ్యూజియంను కూడా అభి వృద్ధి చేసే చర్యలు తీసుకుంటామన్నారు. ఐసిఐడి ఆధ్వర్యంలో ప్రపంచ హెరిటేజ్ స్ట్రక్చర్ కార్యక్రమం భారతదేశంలో జరుగుతుండగా, ఆ కార్యక్రమం విశాఖపట్నంలో నిర్వహించడం జరుగుతోందని మంత్రిఅన్నారు.

మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ కాటన్ బ్యారేజీ నిర్మాణం వల్ల ఉభయ గోదావరి జిల్లాలు అన్నపూర్ణగా ప్రత్యేక గుర్తింపు పొందడం జరిగిందన్నారు. రెండు పంటలు పండే దిశగా బ్యారేజీ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. బ్యారేజీపై రహదారిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు ఇవ్వాలని కోరారు. కాటన్ బ్యారేజీ గొప్పతనం గుర్తించి ≫2

# కేంద్రాన్ని ప్రశ్నించే దమ్ము జగన్ సర్కార్‌కు లేదు

## ఎపిలో బిజెపికి నూకలైనా రావు: పిసిసి చీఫ్ శైలజానాథ్

**అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర సమస్యలపై కేంద్ర ప్రభుత్వంని ప్రశ్నించే దమ్ము, ధైర్యం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వానికిలేదని ఏపిసిసిఅధ్యక్షుడు డా.సాకే శైలజానాథ్ ధ్వజమెత్తారు. శనివారం అనంతపురం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్‌నిర్వహించారు. ఈ కార్యక్రమం డిసిసి అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. పిసిసిఅధ్యక్షులు శైలజానాథ్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ పాదయాత్ర మనకు నాలుగు విషయాన్ని సూచిస్తుందన్నారు. గమనించండి ఈ దేశం ప్రమాదంలో పడింది. ఈదేశ రాజ్యాంగం ప్రమాదంలో పడింది. ప్రభుత్వ సంస్థలు ప్రమాదంలో పడ్డాయి. దేశ ప్రజల ఆస్తులు కూడా తమవి కాకుండా పోయిన రోజు చూస్తున్నాం. ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నది బిజెపి పార్టీ అని మా నాయకుడు రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని అడిగే ధైర్యం కూడా చేయటం లేదన్నారు. రాజరిక వ్యవస్థ అంతానికి కాంగ్రెస్ పార్టీ పోరాడింది.

కానీ ఈరోజు ఢిల్లీలో ఒక రాజు రాష్ట్రంలో ఒక రాజు వారి చెప్పింది పోలీసు వారికి వేదం. రాష్ట్రా



శనివారం మీడియాతో మాట్లాడుతున్న శైలజానాథ్

నికి జరిగిన అన్యాయాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధైర్యం వీరికి లేదు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు కావాలని ఇస్తామని చెప్పిన బిజెపి పెద్దమనుషులు ఎక్కడికి పోయారు సిగ్గు లేకుండా ఏ మొహం పెట్టుకుని మాట్లాడుతారు. ఈ రాష్ట్రంలో బిజెపి పార్టీకి నూకలు కాదు కదా మంచి నీళ్లు కూడా ముట్టవు. ఈ రాష్ట్ర బిజెపి నాయకులకు అంత యోగ్యత ఉంటే విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయకుండా ఆపమనిచెప్పండి. అమరావతి రాజధాని ప్రకటించమని చెప్పండన్నారు.



# కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తథ్యం


## కర్నూలు జిల్లాలో రాహుల్ పాదయాత్రలో పాల్గొన్న టిఎస్ఆర్

**కర్నూలు,అక్టోబరు 22,ప్రభాతవార్త బ్యూరో :** భారత్ జోడోయాత్రలో భాగంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీని కేంద్ర మాజీ మంత్రి డా.టి సుబ్బరామిరెడ్డి కలిశారు. భారత్ జోడో యాత్ర ఏపిలోని కర్నూలు జిల్లాలో ఇటీవల దిగ్విజయంగా పూర్తి చేసుకుని కర్ణాటకలో అడుగు పెట్టారు. కర్నూల్‌లో పర్యటించిన సందర్భంగా ఆయనను కేంద్ర మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితులు డా.టి సుబ్బరామిరెడ్డి కలిశారు.

ఈ సందర్భంగా టిఎస్సార్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీకి జనం బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. కర్నూల్ జిల్లాలోకూడా విశేష స్పందన కనిపించిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కీలక అభివృద్ధి అంశాలపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నందున రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తుందనే ఆశాభావాన్ని టిఎస్సార్ వ్యక్తం చేశారు. మర్యాదపూర్వకంగా కలుసుకున్న టిఎస్సార్ శాలువాతో రాహుల్‌ని సత్కరించారు. పార్టీలో సీనియర్ నాయకుడిగా తనకంటూ ఓ ప్రత్యేకత కలిగిఉన్న సుబ్బరామిరెడ్డిని రాహుల్‌గాంధీ ఈ సందర్భంగా ఆప్యాయంగా పలకరించారు.

# అమరావతే గెలుస్తుంది

## - చంద్రబాబు నాయుడు



**మంగళగిరి, అక్టోబరు 22, ప్రభాతవార్త :** ఏడేళ్ల క్రితం ఇదే రోజున ఉద్దండ్రాయునిపాలెంలో ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రజా రాజధాని అమరావతికి శంకుస్థాపన జరిగింది. కనీసం వెయ్యేళ్ల పాటు తెలుగుజాతి గుండెచప్పుడుగా అమరావతి నగరం నిలుస్తుందని ఆనాడు అందరం ఆకాంక్షించాం, పాలకుల తుగ్లక్ ఆలో చనల కారణంగా అంతా నాశనం అయ్యింది. అమరావతి అంటే 28వేలమంది రైతుల త్యాగం, కోట్లమంది సంకల్పం ప్రాంతాలకు అతీతంగా ఆంధ్రులు అమరావతిని తమకు గర్వకారణంగా భావించారు. ఎన్నికల ముందు అమరావతిని స్వాగతించిన వ్యక్తి...అధికారంలోనికి రాగానే మాట మార్చి మోసం చేశాడు. అమరావతి రైతుల మహాపాదయాత్రపై వైఎస్సార్సీ కుతంత్రాలు సాగవు, ఆంధ్రుల రాజధాని అమరాతే. అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంటుంది. 5కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరుతుంది. నిజం, న్యాయం, త్యాగం, సంకల్పం ఉన్న అమరావతే నిలుస్తుంది, అమరావతే గెలుస్తుంది. ఇదే ఫైనల్, అని నారా చంద్రబాబు నాయుడు ట్విట్టర్ ద్వారా ప్రకటించారు.

# ఇద్దరు మావోయిస్టు దళ సభ్యులు అరెస్ట్

**చింతూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో పుంగ్ గుట్ట శివారు అటవీ ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి చెందిన ఏరియా కమిటీ సభ్యుడు మరియు శబరి ఏరియాల మిలిషియా కమాండర్ అయిన ముచ్చిక బుద్ర అలియాస్ సంతోష్, సంతు మరియు కొవ్వాసి, మణికుమార్‌లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా శనివారం చింతూరు పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఓఎస్డీ కృష్ణకాంత్ మాట్లాడుతూ మావోయిస్టు కార్యకలాపాలు అరికట్టడంలో భాగంగా స్టేట్ స్పెషల్ పోలీస్ పార్టీ మరియు సిఆర్పీఎఫ్ సిబ్బంది ముందస్తు సమాచారం మేరకు పొంగుట గ్రామ శివారు అటవీప్రాంతంలో నిర్వహిస్తు ఒడగా అనుమానితులుగా అడవిలో తిరుగుతూ ముందు పాతరలు అమర్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ఇక్కట్లు దాటి గట్టెక్కుతున్న ధాన్యం

## ఇక వర్షాలు రాకపోతే కష్టం ఫలించినట్లే

## నవంబర్ 3 నుండి ధాన్యం కొనుగోలు

## ఖరీఫ్‌లో 6.11 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ



**నరసాపురం- ప్రభాతవార్త :** మూడు వరదలు ముప్పుతిప్పలు పెట్టిన వర్షాలు పొంగి ప్రవహించిన మురుగు కాలువలు గట్లు తెగి మీదపడ్డ పంటకాలువలు మురుగుకాలువలు వీటన్నిటిని తట్టుకుని రైతు కష్టానికి అండగా నిలవాలని ఎంతోకొంత ధాన్యలక్ష్మి కరుణించింది. ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లాల్లో దాదాపు 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఈ ఖరీఫ్‌లో సేకరించాలని సర్కారు లక్ష్యంగాపెట్టుకుంది. ఇందుకోసం గోనెసంచులు సిద్ధంచేస్తోంది. గతంలోవలె కాకుండా ఎంతోకొంత దళారులను తగ్గించి రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించాలని ఈ రెండు జిల్లాల్లోనూ దాదాపు 500 కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటుచేస్తోంది. తీరప్రాంతంలో కాకుండా ఎగువప్రాంతంలో ధాన్యం ఇప్పటికే నెమ్మదిగా గట్టుకుచేరుతోంది. ముదురు ఆకుమడులు ముగ్గడంతో బరకానికి చేరింది. పలుమండలాల్లో ఎగరపోతలు ప్రారంభించారు. పశ్చిమగోదావరి జిల్లాలో 2022 ఖరీఫ్ సీజన్‌లో 5.41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేయడానికి అంచనా వేసారు. అయితే వాతావరణం అనుకూలించకపోవడంతో 3.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లాలో 90 లక్షల గోనె సంచులు అవసరం కాగా ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద 5లక్షల 30 వేలు, మిల్లర్ల వద్ద 35 లక్షలు గోనె సంచులను అందుబాటులో ఉంచారు.

ఆర్‌బికెలకు అనుసంధానంగా తూకం కేంద్రాలను గుర్తించి ఇప్పటికే మ్యాపింగ్ పూర్తిచేసారు. 296 ఆర్‌బికెలకు 204 మిల్లులను అనుసంధానం చేస్తూ మ్యాపింగ్ పూర్తిచేయడం జరిగింది. ధాన్యం రవాణాకు 236 వాహనాలు అవసరం అవుతాయని అంచనావేసారు. ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుండి ధాన్యం కొనుగోలుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన కార్యాచరణను చేపట్టారు. మద్దత్తు ధర సాధారణ రకం క్వింటాకు రూ.2040లు, ఎ-గ్రేడ్ ధాన్యానికి రూ.2060లుగా రేటును నిర్ధారించారు.

కేవలం ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా బియ్యాన్ని కూడా ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయడానికి తగిన మార్గాలను కూడా ఈసారి అన్వేషిస్తున్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఇప్పటికే జిల్లాకలెక్టర్ పి. ప్రశాంతి, పౌర సరఫరాల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ జి. వీరపాండ్యన్ పర్యటించి అటు అధికారులకు ఇటు మిల్లర్లతోనూ అవగాహన సదస్సులు కూడా జరుపుతున్నారు.

# పవన్ కల్యాణ్‌పై మహిళా కమిషన్ అసహనం

## చర్యలు తీసుకొంటామన్న ఛైర్‌పర్సన్ 3లో

23-10Pg2exHMNWJQE:Layout 1 10/23/22 12:50 AM Page 1



# జీఎస్ఎల్వీ మార్క్3 రాకెట్ ప్రయోగం ఎంతో ప్రత్యేకం

## భవిష్యత్‌లో భారత్ నుంచి మరిన్ని కమర్షియల్ ప్రయోగాలు: ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 22 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్న జీఎస్ఎల్వీ మార్క్3 రాకెట్ ప్రయోగం ఎంతో ప్రత్యేకత కలిగి ఉందని, ఇది ప్రతిష్టాత్మకమని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. శనివారం అర్ధరాత్రి రాకెట్ ప్రయోగానికి ముందు సమీపంలోని సూళ్లూరుపేటలో ఉన్న శ్రీచెంగాళమ్మ ఆలయంలో ఆయన రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుతూ పూజలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఇస్రో ఇప్పటిదాకా ప్రయోగించిన అన్ని తరహా రాకెట్లలోనూ మార్క్3 అతిపెద్ద రాకెట్‌గా చెప్పారు. యూకేకు చెందిన వన్‌వెబ్ ఇండియా వారి 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లనున్న జీఎస్ఎల్వీ మార్క్3ని ఎల్వీఎం3 ఎం2గా ప్రయోగిస్తున్నామన్నారు. ఈ తరహా రాకెట్‌ను 2004నుంచి ఇస్రో అభివృద్ధి చేసిందని చెప్పారు. పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ రాకెట్ల కన్నా భిన్నమైన మార్క్3 రాకెట్‌లో ఇప్పటికి జరిపిన నాలుగు ప్రయోగాలు సక్సెస్ సాధించాయని సోమనాథ్ గుర్తు చేశారు. అందులో చంద్రయాన్2 కూడా ఉందని ఆయన అన్నారు. శనివారం అర్ధరాత్రి 12 గంటల 7 నిమిషాల 40 సెకన్లకు జరిగే రాకెట్ ప్రయోగం ద్వారా ఒకేసారి 36 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నామని, ఇదే విధంగా మరో రాకెట్‌ను రూపొందించి వన్‌వెబ్ ఇండియా వారివే ఇంకో 36 ఉపగ్రహాలను వచ్చే ఏడాది ప్రథమార్థంలో ప్రయోగిస్తామని ఆయన చెప్పారు. కమర్షియల్ శాటిలైట్ల ప్రయోగాల వల్ల ఇస్రోకు ఏమాత్రం ఆదాయం వస్తోందని ప్రశ్నించగా, అది కమర్షియల్ అరేంజ్‌మెంట్ అంటూ నవ్వుతూ సమాధానం దాటవేశారు.



సూళ్లూరుపేటలో శ్రీచెంగాళమ్మకు పూజలు చేస్తున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**వచ్చే నెలలోనే పీఎస్ఎల్వీ ప్రయోగం**

నవంబర్ నెలలో పిఎస్ఎల్వి సీ-54 రాకెట్ ప్రయోగం షార్ నుంచి జరుపుతున్నామని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడించారు. ఈ రాకెట్ ద్వారా నావిగేషన్ అవసరాల కోసం ఓషన్ శాట్-3 ఉపగ్రహంతో పాటు భూటాన్, ఇస్రో సంయుక్తంగా తయారు చేసిన ఇంకో ఉపగ్రహం, మరో నాలుగు కమర్షియల్ శాటిలైట్లను ప్రయోగిస్తున్నట్లు ఆయన చెప్పారు. పిఎస్ఎల్వీ రాకెట్‌కు సంబంధించి షార్‌లో చివరి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. డిసెంబర్‌లో ఎస్ఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగం ఉంటుందని సోమనాథ్ చెప్పారు. ఇటీవల ప్రయోగించిన తొలి ఎస్ఎస్ఎల్వీ ఆశించిన విధంగా విజయవంతం కాలేదని, ఇదే తరహా మరో రాకెట్‌ను రూపొందించి డిసెంబర్‌లో ప్రయోగిస్తున్నామన్నారు. భవిష్యత్‌లో అతిపెద్ద ప్రయోగాలకు, కమర్షియల్ లాభాలకు జీఎస్ఎల్వీ మార్క్3 రాకెట్ ప్రయోగపడుతుందని, చంద్రయాన్-3, మానవ రహిత, మానవ సహిత గగన్‌యాన్‌ల ప్రయోగానికి ఈతరహా రాకెట్లనే ఉపయోగిస్తామన్నారు. అయితే ఆదిత్య ఎల్-1 ఉపగ్రహ ప్రయోగానికి మాత్రం పీఎస్ఎల్వీ రాకెట్‌ను ఎంచుకున్నట్లు ఇస్రో ఛైర్మన్ తెలిపారు.

**శ్రీహరికోటలో అందరూ ఆసక్తిగా...**

అర్ధరాత్రి రాకెట్ ప్రయోగం కావడంతో షార్ అంతా సందడి నెలకొంది. శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి 36 కమ్యూనికేషన్ శాటిలైట్లను మోసుకెళ్లే జీఎస్ఎల్వీ మార్క్3 (ఎల్వీఎం3-ఎం2) రాకెట్ ప్రయోగం కోసం దేశం మొత్తం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఇక ఈ రాకెట్ ప్రయోగం జరుగుతున్న ప్రదేశంలో ఉత్సాహం చెప్పనక్కరలేదు. బాహుబలిగా పేరున్న ఈ అతిపెద్ద రాకెట్ రాత్రి పూట దూసుకెళితే ఆ వెలుగులు అత్యంత స్పష్టంగా కనిపిస్తాయని శ్రీహరికోటతో పాటు సమీప గ్రామాల ప్రజలు కూడా ఎదురు చూస్తూ కనిపించారు. దీనికితోడు షార్‌లో వీక్షకుల గ్యాలరీ సిద్ధం చేయడంతో శనివారం సాయంత్రం నుంచి ఆ పరిసర ప్రాంతాల్లో చిన్నారుల కేరింతలు సందడి నెలకొంది. షార్ అధికారులు సందర్శకుల కోసం కొన్ని ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక వాహనాల్లో తరలివచ్చిన వీక్షకులు షార్ ప్రధాన గేటుకు సమీపం నుంచే పులికాట్ తీరంలో వేసిన రోడ్డుపై వీక్షకుల గ్యాలరీ చేరుకున్నారు. మరోవైపు మీడియా సెంటర్‌లో ఈ రాకెట్ ప్రయోగం కోసం ఉత్కంఠగా మీడియా ప్రతినిధులు ఎదురు చూశారు. ఇంకోవైపు మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు యూకేకి చెందిన ఈసా శాస్త్రవేత్తలు, న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ అధికారులు, వన్‌వెబ్ కంపెనీ ప్రతినిధులు ఆశీనులయ్యారు.





# ధవళేశ్వరం

≫ ఉందన్నారు. రెండు పంటలకు బ్యారేజీ ద్వారా నీరు అందించేలా ఇరిగేషన్ అధికారులు కృషి అభినందనీయమన్నారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి నేడు వైఎస్ జగన్ మరిన్ని జలవనరుల ప్రాజెక్టుల నిర్మాణం చేస్తూ వ్యవసాయాన్ని పండుగగా చెయ్యడం జరిగిందన్నారు. కాటన్ బ్యారేజీకి పూర్వ వైభవాన్ని తీసుకుని వచ్చే దిశలో నిధులు కేటాయించాలని కోరారు. రాజమహేంద్రవరం ఎంపి మార్గాని భరత్‌రామ్ మాట్లాడుతూ వంద సంవత్సరాల పాటు ఈ ప్రాంతం ప్రజలు ఉండటమే ఈ అవార్డు రావడానికి కారణమన్నారు. అందుకు కారణం వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. ధవళేశ్వరం బ్యారేజీ రోడ్డును పూర్తి స్థాయిలో అభివృద్ధి చెయ్యాలని కోరడం జరిగిందన్నారు. మనకు ఉన్న సంపదకు అంతర్జాతీయంగా గుర్తింపు పొందడం, దానిని పరిరక్షించడం కూడా అంతే ముఖ్యమన్నారు. ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా వాసిగా ఈ రోజు ధవళేశ్వరం బ్యారేజీకి ప్రపంచ వారసత్వ సంపద గుర్తింపుపొందడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ వేడుకలను రైతులు, మహిళలు, ఈ ప్రాంత ప్రజల మధ్య జరగడం చారిత్రాత్మకమైన ఘట్టంగా అభివర్ణించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్, రిటైర్డ్ ఇరిగేషన్ ఎస్ఈ విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ రూ.3800 కోట్లు డెల్టా ఆధునీకరణకు నిధులు విడుదల చేసిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కిందన్నారు. భావితరాలకు సర్ ఆర్థర్ కాటన్ గొప్పతనాన్ని తెలియజేసేలా కాటన్ మ్యూజియం ఆధునీకరించాలని కోరారు.

రాజమహేంద్ర వరం రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్‌మాట్లాడుతూ ఈప్రాంతం ఎంతో సస్యశ్యామలంగా ఉందంటే దానికి గల ప్రధాన కారణం సర్‌ఆర్థర్ కాటన్ అని కొనియాడారు. కడియం మండలం నర్సరీ అభివృద్ధిచెందడానికి ఈ బ్యారేజీ ప్రధాన కారణమన్నారు. బ్యారేజీ ఉన్న ప్రాంతానికి రూరల్ కోఆర్డినేటర్‌గా నేను వ్యవహరించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తొలుత జ్యోతి ప్రజల్వనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇరిగేషన్ శాఖ సహాయ ఇంజనీర్లుగా నియమించిన వారికి నియమాక పత్రాలు అందజేశారు.

# నియామక పత్రాలు

≫ ప్రభుత్వం భావిస్తుందన్నారు. యువతలో నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించామని ప్రధాని తెలిపారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద దేశంలోని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇచ్చేందుకు పెద్ద కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రధాని గుర్తు చేశారు. కోటీ 25 లక్షలమందికి స్కిల్ ఇండియా అభియాన్ కింద శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా స్వయం ఉపాధి కార్యక్రమాల్ని చేపట్టినట్లు ప్రధాని గుర్తు చేశారు. అంతర్జాతీయంగా పరిస్థితి ఏమాత్రం బాగా లేకున్నా, ఆ ప్రభావం మన దేశంపై పడకుండా పలుచర్యలు చేపట్టినట్లు ప్రధానితెలిపారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా పలురాష్ట్రాలనుంచి కేంద్రమంత్రులు, బిజెపిఎంపీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైనవారికి నియామక పత్రాలు పంపించగా, వాటిని మంత్రులు, ఎంపీలు అందజేశారు. ఇప్పుడు కొత్తగా నియమితులైన 75 వేలమంది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 38 మంత్రిత్వ విభాగాల్లో చేరనున్నారు. కరోనా మహమ్మారి వల్ల వందేళ్లలోనే అతిపెద్ద సంక్షోభాన్ని ప్రపంచం ఎదుర్కొన్నదని ప్రధాని గుర్తు చేస్తూ..ప్రస్తుత ప్రపంచ పరిస్థితి ఏమీ బాగాలేదన్నారు. మహమ్మారి ప్రభావం ప్రపంచమంతటా ఉన్నదని, పెద్దపెద్ద ఆర్థిక వ్యవస్థలు కూడా సతమతమయ్యాయన్నారు. కరోనా ప్రభావం వల్ల చాలా దేశాల్లో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం గరిష్ఠాలకు చేరుకున్నాయన్నారు. ఇలాంటి సమస్యలను కేవలం 100 రోజుల్లో పరిష్కరించలేమన్నారు. అందుకోసం కొన్ని సాహసాలు చేయకతప్పదన్నారు. అడ్డంకులు ఎదురైనా ప్రజల సహకారంతో దేశాన్ని ఆర్థికంగా కాపాడుకోగలుగుతున్నామన్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
**DrawDate on:22/10/22**

| DAY - SINGAM SERIES Dr No:157 | DAY - KUIL SERIES Dr No:157 |
|---|---|
| 1st Prize Rs.100000/- 486497 | 1st Prize Rs.100000/- 857271 |
| 2nd Prize Rs.7000/- 66559 | 2nd Prize Rs.7000/- 59748 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12641 13833 21617 31091 59123 | 05365 33676 52871 68278 71718 |
| 64662 73288 75433 77428 95083 | 81864 82837 84203 86292 88935 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2450 2887 4026 4204 4311 4890 5196 | 0662 0809 1546 1673 4382 5010 5212 |
| 7006 7957 8651 | 6139 7452 8640 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1056 2314 5059 5451 5553 6281 6564 | 0700 1428 1801 2816 4196 6485 6631 |
| 6874 8838 9373 | 8997 9083 9883 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0034 2165 3397 4632 6518 8085 9339 | 0110 1637 2752 4287 5845 7734 9155 |
| 0111 2194 3444 4718 6579 8092 9360 | 0144 1762 3112 4302 5854 7833 9370 |
| 0157 2206 3587 4736 6585 8216 9393 | 0186 1825 3233 4587 6003 7871 9497 |
| 0400 2350 3606 5133 6629 8277 9402 | 0266 1866 3235 4657 6121 7952 9592 |
| 0420 2481 3614 5589 6787 8421 9429 | 0318 1902 3344 4804 6127 7956 9678 |
| 0460 2540 3647 5851 7005 8501 9578 | 0325 1969 3520 4836 6387 8009 9701 |
| 0893 2546 3662 5863 7046 8557 9599 | 0513 2072 3556 4915 6395 8150 9734 |
| 0906 2551 3769 5882 7221 8562 9638 | 0581 2144 3607 4936 6439 8513 9835 |
| 1183 2665 3809 5951 7365 8566 9662 | 0636 2255 3744 5554 6500 8525 9930 |
| 1208 2687 3868 6122 7375 8704 9909 | 0644 2291 3910 5601 6608 8584 9964 |
| 1291 2746 3948 6175 7538 8861 | 0854 2295 3929 5649 6839 8714 |
| 1584 2752 3954 6255 7665 8893 | 0895 2308 3997 5687 6999 8772 |
| 1732 2761 4059 6271 7762 8922 | 1269 2458 4040 5770 7274 8815 |
| 1754 2931 4260 6344 7988 9148 | 1486 2578 4180 5784 7321 8854 |
| 1973 3053 4417 6483 8063 9256 | 1498 2715 4218 5797 7509 8877 |

**ROSA DEER DIAMOND SATURDAY**
**DrawDate on:22/10/22**

| DAY - ROSA SERIES Dr No:157 | DAY - DEER SERIES Dr No:157 |
|---|---|
| 1st Prize Rs.100000/- 173825 | 1st Prize Rs.100000/- 785184 |
| 2nd Prize Rs.7000/- 36470 | 2nd Prize Rs.7000/- 21782 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03338 13429 22504 28241 47631 | 11304 16636 25663 37629 45204 |
| 53418 58812 64370 73764 99815 | 48447 72300 76917 83334 90152 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0175 1000 3377 4134 4360 4415 5839 | 0919 0974 1161 1675 2533 2887 6256 |
| 7266 8154 8187 | 7497 9320 9683 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0853 1452 4465 4574 5543 5637 6222 | 0523 1531 2468 5782 6446 7270 8216 |
| 7018 8338 8550 | 8589 8647 9821 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0049 1545 3096 4585 6216 7608 9161 | 0010 2231 3722 5021 5999 7463 9326 |
| 0397 1653 3104 4704 6289 7693 9210 | 0034 2305 3808 5066 6074 7480 9415 |
| 0422 1668 3230 4864 6318 7836 9211 | 0119 2408 3813 5077 6080 7518 9541 |
| 0610 1777 3324 4903 6376 7918 9454 | 0183 2530 4069 5109 6264 7775 9568 |
| 0650 1859 3348 5020 6416 7935 9472 | 0411 2692 4323 5170 6335 7919 9779 |
| 0666 1883 3433 5034 6555 8181 9506 | 0469 2858 4424 5207 6363 8206 9791 |
| 0729 1906 3518 5278 6609 8399 9774 | 0554 2999 4475 5345 6412 8304 9806 |
| 0792 2178 3886 5286 6693 8554 9777 | 0941 3130 4505 5362 6435 8306 9923 |
| 1011 2187 3905 5357 6909 8634 9787 | 1087 3219 4606 5457 6477 8324 9960 |
| 1120 2212 3991 5423 7250 8765 9956 | 1212 3550 4607 5475 6574 8488 9991 |
| 1140 2710 4096 5503 7325 8807 | 1325 3555 4755 5527 6867 8588 |
| 1301 2978 4163 5739 7366 8821 | 1363 3598 4756 5538 7032 8854 |
| 1460 2986 4221 5794 7428 8903 | 1648 3642 4789 5748 7156 8911 |
| 1505 3038 4225 5909 7472 8997 | 1660 3652 4858 5844 7356 8975 |
| 1507 3043 4305 5960 7587 9128 | 1818 3657 4960 5992 7362 9322 |

**THANGAM VAIRAM SKILL SATURDAY**
**DrawDate on:22/10/22**

| DAY - THANGAM SERIES Dr No:157 | DAY - VAIRAM SERIES Dr No:16 |
|---|---|
| 1st Prize Rs.100000/- 375346 | 1st Prize Rs.50000/- 299568 |
| 2nd Prize Rs.7000/- 12738 | 2nd Prize Rs.7000/- 25275 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04023 05590 10181 37080 44002 | 07987 22679 23995 29526 36039 |
| 47141 68286 73375 79020 85738 | 36323 51493 55593 60670 77271 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0037 2509 3398 4336 4631 5113 5290 | 0362 0455 0813 1926 3068 5342 6558 |
| 7943 8273 8287 | 8049 8863 9941 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0259 0696 1880 2361 3353 4379 4856 | 0027 1741 2157 2786 5132 6327 7258 |
| 6035 6942 9175 | 8184 8729 8797 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0097 1048 2529 4637 6509 8099 9468 | 0074 1419 2858 4634 5933 7024 9166 |
| 0177 1117 2583 4640 6590 8261 9500 | 0136 1453 2967 4771 5982 7176 9275 |
| 0211 1136 2612 5093 6600 8514 9513 | 0137 1745 3006 4991 6062 7246 9573 |
| 0224 1289 2623 5196 6761 8516 9555 | 0253 1760 3024 5058 6088 8155 9681 |
| 0257 1510 2805 5304 6915 8655 9580 | 0416 1829 3033 5102 6197 8156 9774 |
| 0287 1535 2825 5311 6928 8664 9589 | 0488 1954 3113 5141 6199 8541 9777 |
| 0339 1576 2971 5549 7061 8758 9678 | 0506 2006 3145 5276 6259 8573 9840 |
| 0382 1610 3126 5825 7158 8931 9684 | 0566 2185 3217 5389 6271 8650 9916 |
| 0479 1656 3531 5860 7210 9058 9924 | 0580 2374 3259 5423 6288 8652 9967 |
| 0525 1709 3660 6114 7257 9060 9926 | 0680 2414 3659 5459 6333 8671 9981 |
| 0723 1992 3663 6127 7469 9070 | 0839 2436 3708 5515 6512 8759 |
| 0799 2107 3847 6266 7490 9264 | 0965 2440 3959 5541 6534 8858 |
| 0880 2196 3938 6386 7909 9273 | 0991 2478 4243 5587 6680 8915 |
| 0913 2225 4141 6436 8002 9323 | 1128 2534 4250 5888 6779 9053 |
| 0988 2380 4542 6474 8088 9390 | 1351 2678 4302 5891 6829 9063 |

**NALLANERAM MANI SKILL SATURDAY**
**DrawDate on:22/10/22**

| DAY - NALLANERAM SERIES Dr No:157 | DAY - MANI SERIES Dr No:16 |
|---|---|
| 1st Prize Rs.50000/- 252316 | 1st Prize Rs.50000/- 751411 |
| 2nd Prize Rs.7000/- 31014 | 2nd Prize Rs.7000/- 63955 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15138 16421 19476 33223 35209 | 06933 13456 33419 36696 56237 |
| 37093 49826 54256 67023 99951 | 59860 67107 70013 78659 89508 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1314 2397 3308 5595 6508 6962 7478 | 2148 2622 3927 4397 5745 6233 6794 |
| 8009 9699 9865 | 7134 8477 9043 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0429 0982 2259 3402 7168 7980 8386 | 0322 0810 1521 1605 1925 2175 4184 |
| 8698 8734 9507 | 7353 7729 9053 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0050 1619 3013 4792 6023 7737 9165 | 0214 1742 3401 4329 5758 6839 9064 |
| 0292 1630 3062 4793 6110 7743 9176 | 0543 2030 3487 4367 5819 6863 9127 |
| 0358 1665 3158 4806 6240 7787 9244 | 0678 2058 3489 4399 5884 6874 9175 |
| 0921 1821 3207 4819 6521 7850 9247 | 0701 2425 3528 4556 5979 7069 9250 |
| 0929 1887 3438 4897 6530 8439 9253 | 0725 2591 3608 4584 6292 7106 9328 |
| 0956 2002 3625 4924 6578 8556 9526 | 0819 2780 3663 4646 6317 7295 9489 |
| 1036 2012 3835 4943 6642 8661 9628 | 0868 2795 3673 4647 6335 7640 9728 |
| 1099 2115 3948 5030 6948 8665 9696 | 0970 2921 3688 4771 6392 7891 9795 |
| 1294 2337 4147 5218 6983 8779 9703 | 0992 3007 3824 5080 6442 8344 9825 |
| 1351 2434 4175 5224 7199 8807 9750 | 1036 3009 3946 5092 6447 8412 9968 |
| 1383 2471 4272 5282 7237 8891 | 1064 3024 4090 5118 6517 8588 |
| 1445 2522 4338 5483 7396 8960 | 1071 3084 4210 5426 6617 8597 |
| 1488 2528 4591 5519 7490 8993 | 1210 3128 4279 5432 6618 8705 |
| 1504 2635 4727 5525 7557 9044 | 1548 3190 4302 5565 6619 8938 |
| 1537 2993 4751 5723 7584 9139 | 1568 3196 4322 5597 6754 8975 |

**KUMARAN VISHNU WAVE SATURDAY**
**DrawDate on:22/10/22**

| DAY - KUMARAN SERIES Dr No:157 | DAY - VISHNU SERIES Dr No:157 |
|---|---|
| 1st Prize Rs.50000/- 384838 | 1st Prize Rs.50000/- 936729 |
| 2nd Prize Rs.7000/- 74604 | 2nd Prize Rs.7000/- 67946 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02688 09481 17781 25449 30882 | 05406 10400 16908 29645 35199 |
| 37016 91181 92239 94572 98397 | 49433 58378 66015 81224 98965 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1246 2487 2598 3165 4057 4619 5141 | 0018 0269 1280 2641 4260 5707 5763 |
| 5290 6159 6861 | 6150 7110 9126 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0381 1015 1335 1369 2633 4531 4728 | 4099 4191 5272 5661 6145 6680 7710 |
| 5206 6851 7536 | 8357 8598 9599 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0096 2294 3880 4864 6617 7520 8967 | 0030 1818 3366 4588 5828 7319 9047 |
| 0165 2438 4019 4924 6658 7676 9061 | 0036 1827 3389 4594 5972 7575 9129 |
| 0349 2509 4080 5171 6689 7844 9284 | 0159 1902 3450 4612 6055 7599 9161 |
| 0355 2596 4084 5202 6782 7852 9313 | 1036 2123 3498 4681 6212 7717 9602 |
| 0471 2609 4143 5240 6901 7880 9489 | 1065 2455 3556 4843 6230 7747 9635 |
| 0520 2641 4230 5241 6908 7914 9495 | 1112 2462 3695 4879 6284 7837 9646 |
| 1030 2950 4254 5666 7061 8058 9809 | 1143 2618 3791 4884 6395 7941 9844 |
| 1324 3085 4284 5679 7116 8106 9816 | 1164 2650 3868 5045 6477 7961 9859 |
| 1381 3261 4297 5730 7153 8113 9838 | 1273 2663 3941 5159 6560 8122 9909 |
| 1450 3422 4425 5931 7323 8293 9977 | 1308 2753 3971 5242 6876 8160 9924 |
| 1597 3570 4495 6104 7338 8302 | 1321 2899 4043 5288 6906 8334 |
| 1718 3610 4516 6140 7433 8357 | 1518 2940 4108 5364 7146 8728 |
| 1823 3776 4655 6436 7441 8364 | 1599 3108 4185 5407 7197 8753 |
| 1964 3838 4662 6505 7446 8486 | 1627 3162 4306 5541 7232 8781 |
| 2217 3861 4666 6587 7455 8857 | 1811 3268 4495 5557 7259 8801 |

**SWARNALAXMI LION GOLD SATURDAY**
**DrawDate on:22/10/22**

| SWARNALAXMI SERIES Dr No:157 | DAY - LION SERIES Dr No:16 |
|---|---|
| 1st Prize Rs.50000/- 281302 | 1st Prize Rs.50000/- 256720 |
| 2nd Prize Rs.7000/- 46801 | 2nd Prize Rs.7000/- 91210 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13433 24309 24800 35962 46330 | 12990 23795 34437 45530 56277 |
| 57670 68620 79436 81740 92229 | 67175 67735 67930 78968 89450 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0029 0120 0809 1143 1608 1770 4632 | 0486 1211 1691 2947 3327 5109 5600 |
| 5530 5661 6420 | 6201 6860 7258 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0383 1141 4061 4577 5295 5971 7456 | 0171 1720 1978 2212 3437 3723 4588 |
| 7750 7877 9882 | 5576 6847 9809 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0060 1995 3667 4587 5574 7631 9116 | 0173 1529 2935 4386 6389 8128 9071 |
| 0222 2201 3717 4673 5586 7778 9166 | 0267 1660 3057 4416 6401 8137 9077 |
| 0239 2303 3718 4687 5611 7950 9237 | 0599 1686 3138 4946 6533 8143 9082 |
| 0240 2445 3743 4698 5866 7964 9426 | 0618 1727 3190 5093 6539 8169 9087 |
| 0244 2488 3746 4772 6023 8082 9613 | 0674 1983 3228 5210 6619 8231 9125 |
| 0373 2540 3755 5043 6084 8221 9614 | 0761 2121 3320 5247 6673 8306 9274 |
| 0553 2593 3784 5078 6115 8461 9673 | 0877 2402 3333 5525 6696 8576 9495 |
| 0612 2641 3841 5145 6222 8560 9798 | 0901 2442 3441 5713 6890 8598 9501 |
| 0831 2822 4034 5172 6229 8594 9867 | 0950 2548 3447 5758 7050 8679 9843 |
| 0845 2917 4105 5292 6522 8655 9912 | 1071 2549 3497 5897 7073 8846 9992 |
| 1411 2997 4164 5310 6561 8758 | 1337 2591 3515 5910 7265 8933 |
| 1499 3282 4197 5317 6703 8763 | 1367 2690 3604 6156 7828 9024 |
| 1628 3307 4202 5371 6862 8848 | 1370 2732 3712 6175 7861 9026 |
| 1808 3475 4215 5448 6989 8865 | 1477 2840 3848 6255 8068 9047 |
| 1872 3609 4585 5567 7491 9000 | 1478 2923 4351 6312 8094 9061 |

# సంక్షేమంపై అప్రమత్తం

≫ పెట్టాలన్నారు. వాటిని వైఎస్సార్ ప్రీప్రైమరీ స్కూల్స్ కింద తీసుకుని వచ్చిన నేపథ్యంలో అందుకు అనుగుణంత మౌళిక సదుపాయాలు,విద్యార్థులకు భాషజ్ఞానం, చదువు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఇంగ్లీషు మీడియంలో వారికి అన్ని చెప్పాలన్నారు.22979 కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయని అధికారులు గతంలో నివేదిక ఇచ్చారు.వాటిలో ఇప్పటికి ఎన్నింటికి సొంత భవనాలు వచ్చాయో సమాచార నివేదికలు కావాలన్నారు.లేని వాటికి నూతన భవనాలను సమకూర్చాలన్నారు. ఎరువుల లభ్యతపై వ్యవసాయశాఖతో కలెక్టర్లు సమన్వయం చేసుకుని రైతులకు ఇబ్బంది లేకుండా అందించాలని సీఎం వైఎస్ జగన్ అన్నారు. మండల స్థాయిలో ఎంత అవసరమన్నారు.ఎంత లభ్యత ఉంది అనే అంశాలను పర్యవేక్షించాలని అధికారులను సూచించారు.ఈ నెలలో ఎరువులకు అధిక డిమాండ్ ఉంటుందని కలెక్టర్లు దానిపై దృష్టి సారించాలని సీఎం జగన్ సూచించారు. ఉపాధి హామీ పనులు(నరేగా)కు సంబంధించి ప్రతి జిల్లాలో రూ.10 కోట్లుకు సంబంధించిన మెటీరియల్ కాంపొనెంట్‌కు అవకాశం ఉందన్నారు.ప్రతి జిల్లాలో రూ.10కోట్లు ప్రతివారం మెటీరియల్ కాంపొనెంట్‌ను వినియోగించుకోవాలని లక్ష్యంగా పెట్టకుని పనులు చేపట్టాలన్నారు. గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్కులును పూర్తి చేయడం,అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలు,స్కూల్ కాంపొండ్‌లను పూర్తి చేయడంపై దృష్టిపెట్టాలన్నారు.ఈ నెలాఖరు నాటికి ఈ నిర్మాణాలు పూర్తి చేయాలనే లక్ష్యంలో పనిచేయాలన్నారు.అక్టోబరు నుంచి డ్రైన్స్,గతంలో ఒక శాతం పనులు జరిగి,నిలిపివేసిన వాటికి కుడా అనుమతి ఇవ్వాలన్నారు...కొత్తగా 16 టీచింగ్ ఆస్పత్రులను నిర్మించబోతున్నామని తెలిపారు.వచ్చేనెలల్లో వీటికి టెండర్లు జరుగుతాయని చెప్పారు.ఇప్పటి వరకు మొత్తం పదకొండు టీచింగ్ ఆస్పత్రులున్నాయన్నారు. వాటికి కొత్తగా 16 కలిస్తే 27టీచింగ్ ఆస్పత్రులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో బయోమెట్రిక్ అటెండెన్సులు ప్రవేశపెట్టాలన్నారు.ప్రతి సచివాలయ ఉద్యోగి సచివాలయంలో కూర్చుని విధులు నిర్వహించాల్సి వుంది. వాలంటీర్లు వారంలో కనీసం మూడు రోజులు సచివాలయంలో అటెండెన్ ఇవ్వాలన్నారు.వాలంటీర్లు వారంలో కనీసం మూడు రోజులు సచివాలయంలో అటెండెన్స్ ఇవ్వాలన్నారు.ఖాళీగా ఉన్న వాలంటరీ పోస్టులను భర్తీ చేయాలన్నారు.రూ.రెండు వేల కోట్లు పనులు ఒక శాతం కన్నా ఎక్కువ ఖర్చు చేసినవి వున్నాయన్నారు.వాటికి అనుమతులు ఇస్తామన్నారు.ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు ఆర్థిక సహకారంతో ఈ సంఘాలు పరికరాలను సమకూర్చుకునే వెసులుబాటు కల్పించింది.రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటయిన రైతు సంఘాలనుసంఘాలను గ్రామ స్థాయి కమిటీలు గుర్తిస్తాయి.వ్యవసాయ పరికరాలు కొనుగోలుకు దరఖాస్తు చేసుకునే సంఘాలు గతంఒ ఏ బ్యాంకులోను రుణం ఎగవేసి ఉండకూడదు. కనిష్టంగా రూ.12లక్షల నుంచి రూ.15లక్షలు,గరిష్టంగా రూ.1.20 కోట్లు నుంచి రూ.1,30కోట్లును ఆప్కాబ్ రుణంగా మంజూరు చేస్తారు.గ్రూపులకు పరికరాలను సరఫరా చేసిన తరువాతనే,ఉత్పత్తిదారులకు రాయితీ మొత్తాలను ప్రభుత్వం జమచేస్తుంది.ఈ విధానం అమలు తీరుపైన అధికారుల పర్యవేక్షణ అత్యవసరమన్నారు.ఏ సంక్షేమ పథకమైనా సరిగ్గా అమలవుతున్నది లేనిది తెలుసుకోవాలంటే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందేనన్నారు. తదనుగుణంగా లభించిన సమాచారాన్ని అనుసరించి ఆయా పథకాలను మరింతగా మెరుగుపర్చవచ్చునన్నారు.



మార్క్-3 గమనాన్ని ఉత్కంఠతో చూస్తున్న శాస్త్రజ్ఞులు

# నింగిలోకి మార్క్-3

≫ఉపగ్రహాలను 20 నిమిషాల వ్యవధిలో ప్రవేశపెట్టింది. ఈ దృశ్యాలను హిందూ మహాసముద్రంలో మన శాస్త్రవేత్తలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న గ్రౌండ్ స్టేషన్లకు సంకేతాలు అందాయి. అక్కడి నుంచి ఈ ప్రయోగాన్ని ఉత్కంఠగా వీక్షించిన ఇస్రో పెద్దలకు సమాచారం అందించారు. దీనితో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అమెరికా, రష్యా, చైనా దేశాలకు ఏమాత్రం తీసిపోని విధంగా సరికొత్త ఘటనలో మైలురాయిని చేరుకుంది. ఇప్పటిదాకా కేవలం పీఎస్ఎల్వీ రాకెట్ల ద్వారా మాత్రమే విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించిన ఇస్రో ఇక నుంచి అత్యంత బరువైన విదేశీ ఉపగ్రహాలను కూడా మన రాకెట్ల ద్వారా ప్రయోగించవచ్చని ప్రపంచానికి స్పష్టం చేసింది. దీంతో అంతరిక్ష ప్రయోగ కేంద్రాలు లేని ఎన్నో దేశాలు మన దేశ అంతరిక్ష విజ్ఞానానికి వాణిజ్య ఒప్పందాలు చేసుకునే అవకాశం ఏర్పడింది. బ్రిటన్‌కు చెందిన వన్‌వెబ్ కంపెనీ ఇప్పటికి 13 ప్రయోగాలు వివిధ అంతరిక్ష పరిశోధన కేంద్రాల ద్వారా చేపట్టింది. ఈ 14వ ప్రయోగం కోసం మన రాకెట్‌ను ఎంచుకుంది. శ్రీహరికోటలో గత కొన్నిరోజులుగా జీఎస్ఎల్వీ మార్క్3 రాకెట్ నిర్మాణం కోసం, ఉపగ్రహాల అనుసంధానం కోసం శాస్త్రవేత్తలు నిర్విరామంగా పనిచేశారు. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్‌తో ఇస్రోకు ఒప్పందం కుదిరిన తర్వాత వన్‌వెబ్ వంటి ప్రతిష్టాత్మక కంపెనీతో ఉపగ్రహాలను ప్రయోగించడానికి చురుగ్గా వ్యవహరించి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ వన్‌వెబ్ కంపెనీతో భారత్‌కు చెందిన భారతి ఎంటర్‌ప్రైజస్ సంస్థకు సంబంధం ఉంది. మన దేశ వసరాలకు కూడా ఈ ఉపగ్రహాల కమ్యూనికేషన్ వ్యవస్థ ఉపయోగపడుతుందని నమ్ముతున్నారు. పైగా వచ్చే మూడు నెలల్లోనే ఇటువంటి మరో రాకెట్‌ను నిర్మించుకొని ఇదే రీతిలో కేయూ కేఏ బాండ్ల వ్యవస్థ కలిగిన మరో 36 ఉపగ్రహాలను మన శ్రీహరికోట నుంచి ప్రయోగించడానికి అప్పుడే ప్రయత్నాలు జోరందుకున్నాయి. ఈ ప్రయోగ విజయానికి ముందు ఇస్రో ఛైర్మన్, భారతి ఎంటర్‌ప్రైజస్ ఛైర్మన్, న్యూస్పేస్ ఇండియా ఛైర్మన్‌లు దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వీరంతా షార్‌లోనే ఉండి రాకెట్ ప్రయోగాన్ని దగ్గరగా వీక్షించారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రెండురోజులుగా శ్రీహరికోటలోనే ఉంది. జీఎస్ఎల్వీ మార్క్3 (ఎల్వీఎం3, ఎం-2) రాకెట్ ప్రయోగానికి దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై శ్రీహరికోట నుంచి జరిగేవన్నీ ప్రతిష్టాత్మక ప్రయోగాలే అని, ఇస్రో వాణిజ్య ఒప్పందాలలో భాగంగా మరింత ముందుకు దూసుకుపోయే అవకాశం కలిగిందన్నారు. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో అర్ధరాత్రి దాకా మన ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు ఈసా శాస్త్రవేత్తలు, ఎన్ఎస్ఐఎల్, వన్‌వెబ్ కంపెనీ నిర్వాహకులు రాకెట్ విజయాన్ని ఆకాంక్షించారు.

## వారం - వర్జ్యం

**23-10-2022 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
త్రయోదశి సా.04-17; ఉత్తర మ.01-53
వర్జ్యం రా.10-32 ల 12-10
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

**వృషభం:** ప్రారంభించిన పనులు పూర్తవుతాయి. బ్యాంకు రుణాలు మంజూరు.

**మిథునం:** వివాదాలు సమసిపోతాయి. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** తీర్థ యాత్రలు చేస్తారు. సన్నిహితుల సహకారం లభిస్తుంది.

**సింహం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు.

**కన్య:** శుభ వార్తలు వింటారు. ముఖ్య నిర్ణయాలు అమలు చేస్తారు. గృహ ప్రాప్తి.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. స్త్రీలకు శుభ యోగం. స్థిరాస్తులు లభిస్తాయి.

**వృశ్చికం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. చిరు వ్యాపారులకు లాభం.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణ సూచన.

**మకరం:** విద్యార్థులకు విదేశీయాన యోగం. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**కుంభం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. క్రీడాకారులకు ప్రోత్సాహం.

**మీనం:** కళాకారులకు సన్మాన యోగం. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
63.25కోట్లు
మరణాలు-65.81 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 2112
మరణాలు - 4

**తెలంగాణలో**

తాజా కేసులు- 78
మృతులు -0

23-10Pg3exHMNWJQE:Layout 1 10/23/22 12:12 AM Page 1



# అమావాస్య ముందే శివయ్య దర్శనానికి పరుగులు

## - భక్తుల సుదర్శనానికి ఏర్పాట్లు



ఆలయంలో రాహుకేతుపూజల టిక్కెట్లకోసం వేచి ఉన్న భక్తులు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 22 ప్రభాతవార్త:** అమావాస్యకు ముందే ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శనానికి భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. భక్తులు సుదర్శనానికి ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు పడిగాపులు పడుతున్నారు. అధికారులు అందించిన సమాచారం మేరకు శనివారం సాయంత్రానికి వాయులింగేశ్వరుని 22 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు సమాచారం. దక్షిణ కైలాసంలో వెలసిన శివదర్శనం శ్రేష్టమని చెబుతారు. ఇక్కడి ఆలయంలో దర్శనం చేసుకుంటే శాంతి సౌఖ్యాలు కల్గుతాయనే నమ్మకం ఉంది. అయితే దక్షిణ భారత దేశంలోని శైవ క్షేత్రాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నాడు. అయితే భక్తిభావంతో పంచభూత లింగాల్లో ఒకటైన వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చిన భక్తులకు బస సదుపాయం కల్పించటంలో ఆలయాధికారులు, పాలకులు కృషి చేస్తున్నారు. 125 గదుల కైలాససదన్ భక్తుల అవసరాలను తీర్చటానికి కృషి చేస్తున్నారు. తిరుమలేశుని దర్శనానికి తండోపతండాలుగా కదలి వచ్చిన జనం శనివారం శ్రీకాళహస్తికి కదలి తరంగాల్లా కదలి వచ్చారు. దాంతో శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం శివనామస్మరణతో పునీతమైంది. ఉదయం నుంచి ఇసుకేస్తేరాలనంత రద్దీ చోటు చేసుకుంది. ఓ వైపు రాహుకేతుదోష నివారణ పూజలు, మరో వైపు అభిషేకాలు శనివారం కావటంతో శనీశ్వరాభిషేకాలకు కదలి వచ్చారు. ఉదయం 12 గంటల వరకు భక్తులు రంగుల గోపురం దాటి క్యూలో కనబడ్డారు. ఈ నేపథ్యంలో తిరుమలేశుని దర్శనం తరువాత శ్రీకాళహస్తికి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. అయితే ఇక్కడ బస సదుపాయాల్లేకుండా తల్లడిల్లిపోయారు. దేవస్థానం కొత్తగా సత్రాలు నిర్మిస్తున్నప్పటికి సరైన సమాచారం లేక, ప్రారంభించినా ప్యాచ్ పనులు పూర్తి కాకపోవటంతో గదులు ఇవ్వటం లేదు. దాంతో వచ్చిన భక్తులు ప్రైవేటు లాడ్జిల్లో బస కోసం జేబులకు చిల్లులు వేసుకుంటున్నారు. తమిళనాడు, కర్నాటకల నుంచి వచ్చిన భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. పసిబిడ్డలు, వయోవృద్ధులతో వచ్చిన కుటుంబాలు కనీసం కునుకు తీయలేక తల్లడిల్లిపోయారు. దేవస్థానం భక్తుల సదుపాయం కోసం సత్రాలు నిర్మిస్తున్నారు. కానీ సమాచారం లేకపోవటంతో ప్రయోజనం లేకుండా ఉంది. సమాచార లోపం: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా కొత్తగా లోబావిలో కైలాలసదన్ 125గదులతో ప్రారంభించారు. అలాగే దేవస్థానం అతిథి గృహాలు నెహ్రూవీధి, జయరారామావువీధి, టూరిస్టు బస్టాండు లోబావిలో టిటిడి అతిథి గృహాలున్నాయి. అయితే వచ్చిన భక్తులకు సమాచారం ఇవ్వటంలో దేవస్థానం విఫల మౌతుంది. ఇక ఇక్కడకు వచ్చిన భక్తులు మొదట ఆటోల డ్రైవర్ల మాట నమ్ముతున్నారు. దాంతో వారు ఇదే అదను అనుకొని ప్రతి ఒక్కటి దేవస్థానం లాడ్జి అని నమ్మబలుకుతున్నారు. వారి కాంటాక్టులో ఉన్న లాడ్జిలకు తరలిస్తూ నిలువుదోపిడీ చేస్తున్నారు. డిమాండ్‌ను బట్టి రేట్లు ఖరారు చేసి దోచుకుంటున్నారు. అయితే భక్తి భావంతోవచ్చిన వారు ఇక్కడి లాడ్జిల దోపిడికి సంబంధించి దేవస్థానం అధికారులకు తెలియనిది కాదు. కానీ ఎందుకో స్పందించరు. ఇక్కడకు వచ్చిన భక్తుల నుంచి రాహుకేతుదోష నివారణ పూజల ద్వారా ఆదాయాల్ని పరిగణలోకి తీసుకోవటం తప్ప వచ్చిన భక్తులు పడుతున్న అగచాట్లు ముఖ్యంగా 'బస' సదుపాయాల కల్పనలో విఫలమౌతున్నారు. సమాచార కార్యాలయాలు అయితే ఏర్పాటు చేశారు. రైల్వేస్టేషన్, కృష్ణారెడ్డి మండపం బిక్షాల గాలిగోపురం వద్ద సమాచార కేంద్రాలు ఏర్పాటు ఉన్నాయి కానీ అవి దిష్టిబొమ్మల్లా ఉన్నాయి. వాటి వల్ల ప్రయోజనం లేదు. భక్తుల సమాచారం కోసం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో కనీసం సమాచారం ఇచ్చే వారు కూడా కరువయ్యారు. దాంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక ఆలయంలో వెళ్ళిన తరువాత పూజలు చేయించుకోవటానికి నిరీక్షించుటకు సరైన సదుపాయాల్లేదు. పూజలు జరిపించుకొని దర్శనానికి వెళ్ళటానికి సరైన పందిళ్ళ సదుపాయాల్లేకపోవటంతో తడుస్తూ వెళ్ళాల్సి వస్తుంది.

# పవన్‌కల్యాణ్‌పై ఎపి మహిళా కమిషన్ తీవ్రఅసహనం



## - మూడు పెళ్లిళ్లు, స్టెప్నీ మాటలు ఉపసంహరించుకోవాలి
## - నోటీసుకు స్పందించకుంటే పవన్‌పై తీవ్ర చర్యలు తీసుకుంటామన్న మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డిపద్మ

**విజయవాడ,అక్టోబరు22,ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషన్ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. చేసింది. మీరు కుడా పెళ్ళిళ్ళను చేసుకోవచ్చు, 30మంది స్టెప్నీలను మెయింటన్ చేసుకోండంటూ చేసిన వా ్యఖ్యలు మహిళలను చులకనగా చూడటమేనని, సమాజానికి తప్పుడు సంకేతాలను అందించడమేనని ఆవేశం వ్యక్తం చేసింది. ఈ విషయంలో పవన్ కల్యాణ్ మహిళా లోకానికి క్షమాపణలు తెలపాలని ఆదేశించింది. తన వా ్యఖ్యలను ఆయన ఉప సంహరించుకోవాలని కోరింది. ఈ వ్యవహారంలో ఆయన నోటీసులు జారీ చేసినట్లు మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ శనివారం మీడియాకు తెలిపారు. భరణం ఇస్తే భార్యను వదిలించుకోవచ్చని పవన్ చేసిన వ్యాఖ్యలు సమాజంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయన్నారు. మహిళలను ఉద్దేశించి స్టెప్నీ అనే పదం ఉపయోగించడం ఆక్షేపణీయమన్నారు. స్త్రీలంటే ఎందుకు ఆయనకు ఇంత చులకన భావమన్నారు. ఎవరి జీవితంలోనైనా మూడు పెళ్ళిళ్ళు చేసుకోవాల్సి వస్తే అతి తప్పు పట్టాల్సిన విషయమన్నారు. రూ.కోట్ల భరణం చెల్లించి విడాకులు ఇచ్చి మీరు మూడు పెళ్ళిళ్ళు చేసుకొండి అనడం ఆషామాషీ విషయం కాదన్నారు. ఒక చలనచిత్ర కథానాయకుడిగా, రాజకీయ పార్టీ నేతగా ఇలా స్త్రీలను చులకన చేస్తూ మాట్లాడే మాటలు సమాజంపైన దుష్ప్రభావం చూపిస్తాయన్నారు. పవన్ వ్యాఖ్యలతో మహిళల భద్రతకు పెను ప్రమాదంగా మారే అవకాశం ఉందన్నారు. మూడు పెళ్ళిళ్ళు చేసుకున్నా, 30మందితో ఉనా ్న ఆ విషయం వ్యక్తిగత చౌకబారుతనంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు. పెళ్ళి అనేది భార్యాభర్తల బంధం అన్నారు. అటువంటి బంధాన్ని పవన్ కల్యాణ్ బాధ్యతలేకుండా మాట్లాడటం ఎంత వరకు సమంజసమన్నారు. ఈ విషయంపై ఆయన వివరణ ఇవ్వాలన్నారు. తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలన్నారు. ఇటువంటి సంస్కారాన్నా ఆయన తన పార్టీ కార్యకర్తలకు నేర్పుతుందని ఆశ్చర్యం వ్యక్తం చేసారు. మహిళా కమీషన ఇచ్చిన నోటీసుకు పవన్ కల్యాణ్ నుంచి బదులు రావాల్సి వుందని వాసిరెడ్డి పద్మ తెలిపారు. పవన్ వైఖరి ఉనా ్మదకరంగాను, సభా సంప్రదాయాలకు విరుద్దమన్నారు. అత్యంత బాధ్యతారాహిత్యంగా పవన్ స్త్రీల పట్ల చులకనగా, వారి మనోభావాలు దెబ్బతినే రీతిలో మాట్లాడారన్నారు, ఆయన అంతగా దిగజారి మాట్లాడితే జనసేన శ్రేణులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సమర్ధించడాన్ని ఆమె తప్పుపట్టారు. పవన్ తమ నోటీసుకు స్పందించి, క్షమాపణ చెప్పకపోతే తీవ్ర స్థాయిలోనే మహిళా కమీషన్ వ్యవహరిస్తుందని స్పష్టం చేసారు. విశాఖ నగరంలో చోటు చేసుకున్న పరిణామాల అనంతరం పవన్ కల్యాణ్ జనసేన కార్యకర్తల సమావేశంలో తనపై మూడు పెళ్ళిళ్ళ వ్యవహారంలో వస్తున్న ఆరోపణలపై తీవ్రంగా స్పందించారు. తాను మూడు రాజధానుల గురించి అడుగుతుంటే, మీరు మూడు పెళ్ళిళ్ళు అంటారేమీటీ, మీరు మూడు పెళ్ళిళ్ళు చేసుకోండి, 30 మంది స్టేప్నీలను పెట్టుకొండని వ్యాఖ్యానించారు.

తాను తన మొదటి భార్యకు రూ.అయిదుకోట్లు భరణంగా ఇచ్చానన్నారు. రెండవ భార్యకు ఉన్న ఆస్తిని భరణంగా ఇచ్చానన్నారు. భరణం ఇచ్చి మీరు పెళ్ళిళ్ళు చేసుకొండని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ వ్యాఖ్యలు వివాదస్పదంగానే మారాయి. ఈ క్రమంలో మహిళా కమీషన్ ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, మహిళలకు క్షమాపణ చెప్పాలని ఆదేశించింది



# అల్లంత దూరం నుంచి ఆపదమొక్కులవాడి సేవకు!

## - లండన్‌వాసులు తిరుమలలో భక్తిభావం

**తిరుమల,అక్టోబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయుల్లో కొందరు పాశ్చాత్యవాతావరణం అలవరచుకొంటుండగా విదేశాల్లోని కొందరు భారతదేశ సంస్కృతి సంప్రదాయాలపై మక్కువ చూపుతున్నారు. ఇందుకు తార్కాణంగానే తిరుమలకు శ్రీవారి సేవకు వచ్చిన లండన్‌వాసులు ఆదర్శంగా నిలిచారు. అఃలాండకోటి బ్రహ్మాండనాయకుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి చెంత భక్తులకు ఇతోధిక సేవలందించేందుకు తొలిసారిగా విదేశాలకు చెందిన మహిళ భక్తులు శ్రీవారిసేవకు వచ్చారు. 11మంది సభ్యులు లండన్‌లో ఉంటూ ఆన్‌లైన్‌లో శ్రీవారి సేవకు బుక్‌చేసుకుని వచ్చారు. నీతు లండన్‌లో ప్రముఖ సంస్థలో అధికారిణిగా పనిచేస్తుంది. ఈ బృందం సభ్యులు నాలుగురోజులు అన్నప్రసాద కేంద్రంలో కూరగాయలు తరగడం, అన్నప్రసాదాలు వడ్డించడం, కల్యాణకట్టలో క్యూలైన్ల క్రమబద్దీకరణ, భక్తులకు బ్లేడ్లు అందించడం, అగరబత్తీల విక్రయం తదితర సేవలు అందించారు. శనివారం తిరుమలలోని శ్రీవారి సేవాసదన్ 2లో జీడిపప్పును బద్దలుగా మార్చే సేవలో పాల్గొన్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు రోజూ లక్షమంది వరకు భక్తులు దేశవిదేశాల నుంచి వస్తున్నారు. ఇలా వస్తున్న వెంకన్న భక్తులకు ఇతోధికంగా అవసరమైన సేవలందించేందుకు శ్రీవారి సేవకులు దేశం నలుమూలల నుంచి విచ్చేస్తున్న విషయం విదితమే. అయితే విదేశాల నుండి కూడా శ్రీవారి సేవకు భక్తులు రావడం మొదలైంది. లండన్‌లో స్థిరపడిన నీతు అనే భక్తురాలు కేరళలోని తమ కుటుంబసభ్యులు, స్నేహితులతో కలసి శ్రీవారి సేవకు వచ్చారు. శనివారం ఉదయం లండన్‌కు చెందిన శ్రీవారి సేవకులతో టిటిడి జెఇఓ సదాభార్గవి, పిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి సేవకులతో ముచ్చటించారు. శ్రీవారి సేవచేసేందుకు లండన్ నుంచి రావడం పట్ల అభినందించారు. మీలాంటి వాళ్ళు యువతీయువకులకు స్ఫూర్తిగా నిలుస్తారని చెప్పారు. యువతీ యువకులు శ్రీవారి సేవలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# హెల్మెట్‌పై అవగాహనకు శ్రీకారం చుట్టిన పోలీస్ ఎస్పీ

## ద్విచక్రవాహనంపై ఏలూరులో కలియ తిరిగిన వైనం



**ప్రభాతవార్త-ఏలూరు:** వాహనదారులకు హెల్మెట్ వల్ల కలిగే ఉపయోగాలపై అవగాహన కలిగించేందుకు ఏకంగా జిల్లా పోలీస్ బాస్ రంగంలోకి దిగారు. ప్రజలకు స్వయంగా హెల్మెట్ వల్ల ప్రయోజనాలు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ద్విచక్రవాహనంపై హెల్మెట్ ధరించి ఏలూరు నగరంలో కలియ తిరిగారు. ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందాలని పిలుపునిచ్చారు. శనివారం ఏలూరులోని నగర పురవీధుల్లో ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మతో పాటు డిఎస్పీలు, సిఐలు నగరంలో ద్విచక్రవాహనాలతో హెల్మెట్ వినియోగంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తరచు జాతీయ, రాష్ట్ర రహదారుల్లో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఆ సమయంలో హెల్మెట్ ధరించిన వారు సాధ్యమైనంత వరకు రక్షణ పొందవచ్చన్నారు. ఎంతో మంది వాహనదారులు హెల్మెట్ వినియోగాన్ని విస్మరించి ప్రమాదాల సమయంలో తమ విలువైన ప్రాణాలు కోల్పోయారన్నారు. అటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా వుండేందుకు హెల్మెట్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లాలో జాతీయ రహదారి వున్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రమాదాల నివారణకు అన్ని పటిష్ట చర్యలు చేపట్టారన్నారు. అదే విధంగా ప్రజలు కూడా మితిమీరిన వేగంతో కాకుండా నియంత్రణలో వుండే వేగంతో ప్రయాణం చేయడం శ్రేయస్కరమన్నారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోవడం వల్ల కూడా అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రజలు వీటిని గుర్తేరగాలని సూచించారు. కార్లు నడుపుతున్న వ్యక్తులు సీటు బెల్టు ధరించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అప్పుడే సాధ్యమైనంత వరకు ప్రమాదాలు తగ్గే అవకాశం వుందన్నారు. వాహనాలు మితిమీరిన వేగంతో నడిపే వాహనదారులు ఒకసారి వారి కుటుంబాన్ని కూడా దృష్టిలో వుంచుకుని వాహనాలు నడపాలని ఎస్పీ శర్మ హితవు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ శర్మ, ఏఎస్పీ కె.చక్రవర్తి, డిఎస్పీ జివిఎస్.పైడేశ్వరరావు ఆధ్వర్యంలో ఫైర్‌స్టేషన్, అమీనాపేట, అశోక్‌నగర్, మంచినీళ్ళ తోట, పత్తేబాద, విజయ విహార్ సెంటర్, రైల్వే ట్రాక్ రోడ్డు, గుమ్మడి గ్రాండ్ సెంటర్, ఫ్లై ఓవర్ బ్రిడ్జి, జ్యూట్ మిల్లు సెంటర్, పాతబస్టాండ్, అంజతా హోటల్ సెంటర్, బడేటి చౌక్, కెనాల్ రోడ్డు, పెదపాడు బ్రిడ్జి, మినీ బైపాస్ రోడ్డు, గ్రీన్ సిటీ సెంటర్, హోండా షోరూం సెంటర్, సిఆర్‌ఆర్ పబ్లిక్ స్కూల్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్, త్రీ టౌన్, ట్రాఫిక్, దిశ, సిసిఎస్ సిఐలు, రూరల్ పోలీసులు, పాల్గొన్నారు.

# 5.50 వేల తాళపత్ర గ్రంథాలు భద్రత : టిటిడి డిప్యూటి ఇఒ విజయలక్ష్మి

**రాజవొమ్మంగి, అక్టోబరు 22, ప్రభాతవార్త:** 300 సం.క్రితం చెందిన 5.50 వేల తాళపత్ర గ్రంధాలను సేకరించి శుభ్రం చేసి స్కానింగ్ అనంతరం భద్రపర్చుచున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థాన శ్రీవెంకటేశ్వరా ప్రాజెక్టు (మాన్యుస్ట్రిప్ట్) ఇఓ విజయలక్ష్మి తెలిపారు. శనివారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామంలో టిటిడి, సమరసత పౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన శ్రీనివాసుని కళ్యాణమహోత్సవ పర్యవేక్షణ వచ్చిన విజయలక్ష్మి ప్రభాతవార్తతో మాట్లాడుతూ టిటిడి ఆద్వర్యంలో చేయనున్న పలు కార్యక్రమాలను ఆమె వెల్లడించారు. కాకినాడ, రాజమహేంద్రవరంలో ఉన్నటు వంటి తాళపత్ర గ్రంధాలను సేకరించి భద్రపర్చనున్నామన్నారు. డిసెంబరు నెలలో ఒంగోలు ప్రాంతంలో టిటిడి వైభోత్సవ కార్యక్రమాన్ని ఐదు రోజులు పాటు నిర్వహిస్తామన్నారు. తిరుపతిలో వెంకటేశ్వర స్వామికి నిత్యం చేసే ప్రతీ పూజను ఒంగోలులో ఐదు రోజులు పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈపూజలు సమయంలో అక్కడ చిన్న గుడిని నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమాలను దాతలు సహాకారంతో చేస్తున్నామన్నారు. వచ్చే నెల 6, 13 తేదీల్లో హైద్రాబాద్‌లో జరిగే కోటిదీపోత్సవ కార్యక్రమం వద్ద టిటిడి ఆద్వర్యంలో శ్రీనివాసుని రెండు కళ్యాణ కార్యక్రమాలను చేయనున్నామన్నారు. తాను ధర్మప్రచారపరిషత్ ఇన్‌చార్జి ఇఓగా విధులను నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. ఈకార్యక్రమంలో టిటిడి ఏఇఓ కె.హెచ్.చతుర్వేద సత్యనారాయణ, డిఇ ఆనందరామ్, ఏఇఇ శ్రీనివాసరావు, సూపరిండెంట్ కుర్మేశ్వరరావు పాల్గొన్నారు. టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి శ్రీనివాసుని కళ్యాణ కర్యాక్రమానికి వస్తారని ప్రచారం జరిగిన పిదప రావడం లేదని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి తెలిపారు. చైర్మన్ భద్రతకు భారీగా పోలీసు బలగాలు లాగరాయి గ్రామానికి వచ్చాయి.

# ప్రజా దర్బార్‌లో సమస్యల పరిష్కారం శ్రీకాళహస్తి శాసనసభ్యుని వినూత్న ప్రయత్నం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించుటకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాల్ని నిర్వహిస్తుండగా శ్రీకాళహస్తిశాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మరో అడుగు ముందుకేశారు. తన నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటించినపుడు ప్రజలు అందిస్తున్న సమస్యల్ని సత్వరం పరిష్కరించుటకు తన కార్యాలయంలో



పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మధుసూధనరెడ్డి

'ప్రజా దర్బార్‌ను' నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలు ప్రజల్ని ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ 'తమది ప్రజా ప్రభుత్వమని' ప్రజా సమస్యల పరిష్కారమే తమ అజెండా అని వివరించారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ నియోజకవర్గ ప్రజలు ఒకే కుటుంబానికి పట్టం కట్టారు. అయితే వారు గెలిచిన తరువాత ప్రజలకు అందుబాటులో లేకుండా మహానగరంలో నివాసముంటూ ముఖ్యఅతిధిగా నియోజకవర్గానికి వచ్చి వెళుతుండే వారని వివరించారు. అయితే తాను నియోజకవర్గ చరిత్రలో లేని విధంగా 39వేల ఓట్ల మెజారిటితో గెలిపించిన ప్రజల రుణం ఎన్ని జన్మలైన తీర్చుకోలేమని భావించానని కాబట్టి తాను ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని భావించానన్నారు. అలాగే తాను అందుబాటులో లేనపుడు తన తనయుడు, తనయను అందుబాటులో ఉంచి ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవటానికి, ఆ సమస్యలు పరిష్కరించటానికి అధికారులతో సమన్వయం చేస్తూ పరిపాలన సాగిస్తున్నామని వివరించారు. వారంలో రెండు రోజులు దర్బార్: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రకటించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాల్లో జగనన్న ప్రభుత్వానికి ఎనలేని స్పందన వస్తుందన్నారు. ఇక జగనన్న అందిస్తున్న పథకాలకు ఎనలేని స్పందన వస్తుందన్నారు. పెన్షన్లు, పక్కాగృహాలు, వివిధ రకాల పథకాలతో ఒక్కొక్క ఇంటికి కనీసం రూ.10లక్షలకు పైగా లబ్ది లభించిందని చెబుతున్నారన్నారు. నవరత్నాలతో ప్రజలు ఎంతో లబ్ది పొందినట్లు తనకు అందిస్తున్న స్వాగతాల్లో తెలుస్తుందన్నారు. ప్రజలకు ఇంకా దగ్గరవ్వలనే లక్ష్యంతో శ్రీకాళహస్తిలోని తన కార్యాలయంలో 'ప్రజా దర్బార్‌ను' నిర్వహిస్తున్నామని వివరించారు. వారంలో ఒరెండు రోజులు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నట్లు వివరించారు. అధికారులతో సమన్వయం చేస్తూ ఆర్థిక సమస్యల్లేని సమస్యలను వెంటనే అక్కడికక్కడే పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఒక్కొక్క ప్రాంతానికి సంబంధించిన సమస్యలను ఆయా ప్రాంత అధికారులతో చర్చిస్తున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా శనివారం రేణిగుంట మండలం కృష్ణాపురం, ఆర్. మల్లవరం, గుత్తివారి పల్లి, కరంకం బాడి, మామండూరు సచివాలయ పరిధిలోని ప్రజల సమస్యలను సంబంధిత అధికారులచే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రజలకు భోజన వసతి: శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి వైకాపా కార్యాలయానికి వచ్చినపుడు సమస్యల పరిష్కారంతో పాటు కడుపునిండా భోజనం చేయటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. దాంతో ప్రజల్లో పార్టీ పట్ల ఎంతో గుర్తింపు వస్తుందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు. తమకు అధికారం అందించిన ప్రజలకు అందుబాటులో ఉంటూ మళ్ళీ తమ ప్రభుత్వ పాలన తీసుకురావటానికి కృషి చేస్తున్నామని వివరించారు.

# సిఎం జగనన్న ఇంటింటి వైద్యం పేద ప్రజలకు వరం

## ఎమ్మెల్యే రక్షణనిధి వెల్లడి

**ఎ కొండూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు (పేదలకు) పార్టీల కతీతంగా, పారదర్శకంగా, అవినీతికి ఆస్కారం లేకుండా సచివాలయాల ద్వారా వాలంటీర్ల ద్వారా అందించడం పేదల జీవితాల్లో వెలుగు, ఆర్థిక భరోసా నింపుతుందని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. ఎ కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగనన్న ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి వైద్యం ప్రజలకు ఒక వరమన్నారు. సిఎం జగనన్న ఎన్నో విప్లవాత్మకమైన పథకాలు ప్రవేశపెట్టి భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక మంచి గుర్తింపు తెచ్చారని రక్షణనిధి తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను లబ్దిదారులను అడిగి తెలుసుకుని సమస్యలను సావధానంగా విని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్‌పర్సన్, వైసిపి నాయకుడు తుమ్మూరు వెంకటేశ్వరరెడ్డి (ఇంజనీర్‌రెడ్డి), ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు, కె.రాములు, వాసం రామకృష్ణ, మూడు రవి, ఆంగోతు జానకి ఎంపిటిసి జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా నాయక్, కోట పుల్లారావు (ఎంపిటిసి) మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు తేళ్ళూరి సురేష్, ఎంపిడివో పివిఎస్ నాగేశ్వరరావు, ఎంఇవో ఎం.రాజశేఖర్, మండల తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, హౌసింగ్ డిఇ రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారి సేవలో పరిపూర్ణానందస్వామి

**తిరుమల,అక్టోబర్ 22ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ఏర్పేడు వ్యాసాశ్రమం పీఠాధిపతి పరిపూర్ణా నందగిరి స్వాములు దర్శించు కున్నారు. శనివారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు రాగానే శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, చైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, పేష్కార్ శ్రీహరి స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ప్రేమికుల జంటపై దాడి యువతిపై అత్యాచారయత్నం

**విజయవాడ.అక్టోబరు22,ప్రభాతవార్త ప్రతినిధి:** గంజాయి మత్తులో ఒక ముఠా ప్రేమికుల జంటపై దాడికి పాల్పడింది. ప్రియున్ని తాళ్ళతో కట్టేసి, అతని ఎదుటనే ప్రైయసిపై అత్యాచారయత్నం చేసేందుకు తెగబడ్డారు. భయంతో ఆ యువతి వారిని ప్రతిఘటిస్తునే బిగ్గరగా కేకలు వేసింది. ఆమె కేకలు విని కొందరు స్థానికులు సంఘటనా స్థలానికి రావడంతో దుండగలు అక్కడి నుంచి పరారయ్యారు. అయితే స్థానికులు వెంటబడి వారిలో ఒకరిని పట్టుకుని చితకబాది పోలీసులకు అప్పగించినట్లు సమాచారం. ఈ ఘటన కృష్ణా జిల్లా గన్నవరం మండలం ముస్తాబాద్ సమీపంలో చోటు చేసుకుంది. లబించిన సమాచారాన్ని అనుసరించి ప్రేమికుల జంట నిర్మానుష్య ప్రాంతానికి వెళ్ళడం గమనించిన నిందితులు వారిని ఆటోలో అనుసరించారు. ఒక్కసారి కిందకు యువకుడిని వెనుక నుంచి తాళ్ళతో బంధించారు. యువతిపై అత్యాచారానికి ప్రయత్నించారు. ఆ యువతి బిగ్గరగా రక్షించమని కేకలు వేయడంతో స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి వచ్చారు. పోలీసులు నిందితుల ఆటోను గమనించగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. నిందితులు గంజాయిని సేవించి ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

23-10Pg4 :Layout 1 10/23/22 12:10 AM Page 1



# భారీగా పెరిగిన ఫీజులు

**పల్లాపు నాగమణీంద్ర**

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ఫీజులు భారీగా పెరిగాయి. ఇంజినీరింగ్‌లో బీటెక్ ఫీజులతోపాటు ఎంటెక్ ఫీజులు పెరిగాయి. వీటికితోడు ఎంబీఏ, ఎంసిఏ ఫీజులను కూడా పెంచారు. ఇక మెడికల్ కోర్సులో అయితే మేనేజ్‌మెంట్ కోటా సీట్లు ఏకంగా కోట్లు పలుకుతున్నాయి. గత రెండేళ్లుగా కరోనాతో విలవిలలాడిన ప్రజలు ఇప్పుడు ఫీజుల పెంపుతో కుదేలవుతున్నారు. ఫీజురీయింబర్స్‌మెంట్‌కు అర్హతలేని మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ పిల్లలను ఇంజినీరింగ్ విద్యను చదివించాలంటే అప్పులు చేయాల్సి వస్తుందని.. అదే వైద్య విద్యను చదివించాలంటే మాత్రం ఆస్తులను అమ్ముకోవల్సిన పరిస్థితులున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని ఇంజినీరింగ్, మెడికల్, ఇతర వృత్తి విద్య కాలేజీల్లోని ఉన్నత విద్యకోర్సులను చదవడానికి రాష్ట్ర ప్రభుత్వమే ఫీజులను నిర్ణయిస్తుంది. అయితే ఇలా ఫీజులను నిర్ణయించడానికి ప్రత్యేకంగా తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజ్ రెగ్యులరేటరీ కమిటీ (టీఏఎఫ్‌ఆర్‌సీ)ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఫీజులను ప్రతిపాదిస్తుంది. టీఏఎఫ్‌ఆర్‌సీ ప్రతిపాదించిన ఫీజుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజులకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేస్తుంది. ఇది ప్రతి మదేళ్లకొకసారి జరగుతుంది. దీనిని బ్లాక్ పీరియడ్‌గా పిలుస్తారు. అలాగే గత బ్లాక్ పీరియడ్ అంటే 2018-19 నుంచి 2021-22 విద్యా సంవత్సరం వరకు ఫీజులను నిర్ణయించారు. ఇప్పుడు కొత్తగా 2022-23 నుంచి 2024-25 విద్యా సంవత్సరాలకు సంబంధించిన బ్లాక్‌పీరియడ్ ఫీజుల్లో భాగంగా ఇంజినీరింగ్ బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసిఏ కోర్సుల ఫీజుల ప్రతిపాదినలను టీఏఎఫ్‌ఆర్‌సీ ప్రభుత్వానికి సమర్పించగా ఈ నెల19న బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు ఫీజులను ఖరారు చేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా ఇంజినీరింగ్ బీటెక్ మినిమమ్ ఫీజునుకాస్త రూ.35,000 నుంచి రూ. 45,000కు పెంచారు. మినిమమ్ ఫీజు పెరగడమేకాకుండా.. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు ఫీజులు పెరిగాయి. పెరిగిన ఫీజులతో రాష్ట్రంలో 40కాలేజీల ఫీజులు లక్ష దాటింది. అత్యధిక ఫీజు రూ.1.60 లక్షలుగా నిర్ణయించారు. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో 2022-23 నుంచి 2024-25 బ్లాక్ పిరియడ్‌కు సంబంధించిన బీటెక్ ఫీజులను పెంచుతూ అందుకు సంబంధించిన ఫీజుల ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జారీ చేసింది. రాష్ట్రం లోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు ఇంజినీరింగ్ బీటెక్ కోర్సుకు సంబంధించిన ఫీజులను నిర్ణయించడం కోసం



తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్‌ఆర్‌సీ) కాలేజీలతో ముఖాముఖి చర్చలు జరిపి ఆయా కాలేజీలకు నిర్ణయించిన ఫీజులను,ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించింది. ప్రతిపాదనలను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 159 కాలేజీలకు ఫీజులను నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. టీఏఎఫ్‌ఆర్‌సీ 173 కాలేజీలకు ఫీజులను నిర్ణయించి ప్రభుత్వానికి సమర్పించగా వాటిలో 159 కాలేజీలకు మాత్రమే ప్రభుత్వం ఫీజులను నిర్ణయిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ బ్లాక్ పిరియడ్‌లో మినిమమ్ ఫీజు రూ.10,000పెంచారు. గత బ్లాక్‌పిరియడ్‌లోరూ.35,000గా ఉన్న మినిమమ్ ఫీజు కాస్త రూ. 45,000గా నిర్ణయించారు. ఒక కాలేజీకి అత్యధికంగా రూ. 1.60లక్షలుగా ఫీజును నిర్ణయించారు.ప్రభుత్వం జారీచేసిన ఈ ఫీజులు 2022-23 నుంచి 2024-25బ్లాక్ పిరియడ్‌కు కొనసాగనున్నాయి. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో 40 ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు రూ.లక్షకుపైగా ఫీజు ఉంది. 9 కాలేజీలకు మినిమమ్ ఫీజు రూ. 45,000 ఉండగా ఒక కాలేజీకి రూ.45,600,మరొక కాలేజీకి రూ.47000 ఫీజును నిర్ణయించారు.అయితే గత బ్లాక్ పిరియడ్ 2019-21 కంటే కొన్ని కాలేజీలకు ఫీజులు పెరగగా కొన్ని కాలేజీలకు ఫీజు తగ్గింది. గత బ్లాక్ పిరియడ్‌లో ఒక మహిళాఇంజినీరింగ్ కాలేజీకి రూ. 1,22,000 ఫీజు ఉండగా ఈ బ్లాక్ పిరియడ్‌లో రూ. 1,00,000గా నిర్ణయించారు. ఈ కాలేజీకి రూ.22,000 తగ్గింది. అత్యధికంగా ఫీజు రూ. 1.60 లక్షలు ఉన్న కాలేజీకి గత బ్లాక్ పిరియడ్ కంటే ఈ బ్లాక్ పిరియడ్‌లో ఏకంగా రూ. 52,000 పెంచారు. ఈ కాలేజీకి 48 శాతం మేరకు ఫీజును పెంచారు. గత బ్లాక్ పిరియడ్‌లో ఒక కాలేజీకి రూ. 90,000 ఫీజు ఉండగా ఇపుడు రూ. 1,20,000 పెంచారు. 2019 బ్లాక్ పిరియడ్‌లో ఒక కాలేజీ ఫీజు రూ. 1,15,000 ఉండగా ఈ బ్లాక్ పిరియడ్‌లో 1,50,000 చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంజినీరింగ్ బీటెక్ ఫీజులను పెంచడంతో విద్యార్థులపై పెనుభారం పడనుంది. పెంచిన ఫీజులను చెల్లించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడనున్నారు. సాధారణంగా ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఇస్తున్నాయి. పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందే వారి మీద భారం పడదు.కానీ రాష్ట్రంలోని 10వేలకంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులపై భారం పడనుంది. అలాగే రిజర్వేషన్లు వర్తించనివారిపై ఈ భారం మరీ ఎక్కువగా పడనుంది. ఇలా చూసినప్పుడు గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఇంజినీరింగ్‌లో సుమారు 60వేలమంది వరకు విద్యార్థులు చేరుతున్నారు. వీరిలో ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ,బీసీ, ఈడబ్ల్యూఎస్ ద్వారా రిజర్వేషన్ల ద్వారా సీట్లు పొందే వారు సుమారు 18వేల నుంచి 20వేల వరకు ఉంటారు. వీరు కాకుండా మిగిలిన విద్యార్థులందరూ ఫీజును చెల్లించాల్సిన వారే. రాష్ట్రంలో గత రెండేళ్లుగా కరోనా పరిస్థితులు ఉండటంతో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా బాగా ఇబ్బందులు పడ్డారు. కరోనా నుంచి కోలుకుంటున్న ఈ తరుణంలో వెంటనే ఫీజుల భారం పడటంతో పేద, మధ్యతరగతి వారు ఇంకా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు నెలకొ న్నాయి. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నందున ప్రభుత్వంపై కూడా భారం పడనుంది. 2019-22 బ్లాక్ పిరియడ్‌లో మినిమమ్ ఫీజు రూ. 35,000గా ఉన్నది. అదికాస్త ఇప్పుడు రూ. 45,000లకు పెంచారు. దీంతో రిజర్వేషన్లు పొందుతున్న వారిలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సుమారు 12వేల మంది ఉంటారు. వారు కాకుండా బీసీ, డీబ్ల్యుఎస్, 10వేల ర్యాంక్‌లోపు ఉన్నవారికి కూడా ప్రభుత్వం పూర్తి రీయింబర్స్‌మెంట్ ఇస్తుంది. ఇటువంటి వారు సుమారు 6వేల మంది వరకు ఉంటారు. ఇలా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్న సుమారు 18వేల మంది విద్యార్థులకు ఇచ్చే రీయింబర్స్‌మెంట్ మూలంగా ప్రభుత్వంపై అదనంగా సుమారు రూ.200 కోట్ల వరకు భారం పడనుంది. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం బీటెక్ కోర్సులతోపాటు ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల ఫీజులను కూడా ఖరారు చేసింది. వీటిలో కూడా గతం కంటే ఫీజులను పెంచింది. ఎంటెక్ కోర్సుకు మినిమమ్ ఫీజును రూ. 57,000గా నిర్ణయించగా అత్యధికంగా రూ.1,51,600గా నిర్ణయించింది. మొత్తం 76 కాలేజీలకు ఫీజులను నిర్ణయించింది. ఇందుకు సంబంధి చిన జీవో ఎంఎస్ నంబర్38ని విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ విడుదల చేశారు. ఎంబీఏ కోర్సుకు మినిమమ్ ఫీజును రూ.27,000గా నిర్ణయించగా అత్యధికంగా రూ.1.10 లక్షలుగా నిర్ణయించారు. మొత్తం 238 కాలేజీలకు ఫీజులను ఖరారు చేశారు. మినిమమ్ ఫీజు రూ.27,000 ఫీజు 10 కాలేజీలకు ఉండగా ఒక కాలేజీకి రూ. 27,500గా నిర్ణయించారు. ఇక ఎంసీఏ కోర్సుకు 26 కాలేజీలకు ఫీజులను నిర్ణయిం చారు. మినిమమ్ ఫీజు రూ.27,000 కాగా అత్యధికంగా రూ. 80,000గా నిర్ణయించారు. ●

రాష్ట్రంలో మెడికల్ ఫీజులను వచ్చే ఏడాది ఖరారు చేయనున్నారు. గతంలో బ్లాక్ పిరియడ్‌కు సంబంధించి 2019-20 నుంచి 2022-23 వరకు నిర్ణయించారు. వాటిలో కన్వీనర్ కోటా కాకుండా బీ కేటగిరి (మేనేజ్‌మెంట్)సీట్లకు ప్రైవేటు కాలేజీల్లో రూ. 11.55 లక్షలుగా నిర్ణయించారు. మైనారిటీ కాలేజీల్లోని బీ కేటగిరి సీట్లకు రూ.4.20 లక్షలుగా నిర్ణయించారు. అయితే రాష్ట్రంలోని ప్రైవేటు మెడికల్ కాలేజీలు మేనేజ్‌మెంట్ కోటాలో కోట్లలో ఫీజులను వసూలుచేస్తున్నారని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఏ ఒక్క ప్రైవేటు కాలేజీ గానీ, మైనారిటీ కాలేజీ గానీ ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను వసూలు చేయడం లేదంటున్నారు. పీజీ మెడికల్ సీటు అయితే మరీ కొనలేనంతగా ఉంటున్నాయని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైద్యవిద్యను కోట్లుపెట్టి కొనుక్కోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. కన్వీనర్ కోటాలో సీట్లు వస్తేనే మెడికల్ విద్యను అభ్యసించే పరిస్థితి ఉంది. కన్వీనర్ కోటాలో ఉన్న సీట్లకు పోటీ విద్యార్థుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుంది. ఇంజినీరింగ్‌లో ఉన్నట్టుగా సీట్ల సంఖ్య వైద్య విద్యలో లేవు. పైగా మేనేజ్‌మెంట్ కోటా సీట్లలో కూడా ఇంజినీరింగ్‌లో కేవలం మొత్తం సీట్లలో 30శాతంసీట్లు మేనేజ్‌మెంట్ కోటాలోఉండగా.. మెడికల్ సీట్లలో 50 శాతం కన్వీనర్ కోటా సీట్లు కాగా మరో 50శాతం సీట్లను మేనేజ్‌మెంట్ కోటాకి అనుమతించారు. దీంతో వైద్య విద్యకు విపరీతమైన పోటీ నెలకొంది. ఇంజినీరింగ్ సీట్లు కొన్ని కాలేజీల్లో మిగిలిపోతున్నాయి. కానీ మెడికల్ సీట్లు అలా కాదు. వైద్య విద్యను అభ్యసించడానికి లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంటున్నారు. కోచింగ్ సమయంలోనే లక్షలు ఖర్చు పెడుతున్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది కొత్తగా 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు రావడంతో కొంతమేరకు సీట్లసంఖ్య పెరిగింది. కొత్త మెడికల్ కాలేజీల మూలంగా రాష్ట్రంలో 1000కిపైగా కొత్త సీట్లు వచ్చాయి. దీంతో మరికొంత మందికి అదనంగా ఈఏడాది ఎంబీబీఎస్‌లో సీట్లు పొందే అవకాశం ఏర్పడింది.

# అసలేం జరిగింది?

తమిళనాడు

**ఎ.వి.వి ప్రసాద్**

పురట్చితలైవి జయలలిత అప్పుడూ సంచలనమే, ఇప్పటికీ సంచలనమే. ఆమె గురించిన ఎటువంటి వార్త వెలుగులోకి వచ్చినా, అదిఎంతో ఆసక్తిని కలిగిస్తుంది. ఆమె మరణించి ఆరు సంవత్సరాలవుతున్నా, ఆమె చివరిరోజులపై ఇంకా ఎన్నెన్నో సందేహాలు అందరిలో ముసురుతూనే ఉన్నాయి. వాటిచుట్టూ అనేకానేక కథనాలు వినిపిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా ఆమె నెచ్చెలిగా ప్రకటించుకున్న శశికళ వ్యవహారంపై ఎన్నెన్నో విమర్శలు, వివాదాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. జయలలిత, శశికళ పేరు అవినాభావంగా వినిపించిన రోజుల నుంచి తర్వాత వారిద్దరి మధ్య తలెత్తిన విభేదాల నుంచి, ఆ తర్వాత కుదిరిన సయోధ్యగురించి రకరకాల కథనాలు అయితేతాజాగా విడుదలైన జస్టిస్ ఎ. ఆర్ముగస్వామి కమిషన్‌నివేదిక జయలలిత, శశికళకు మధ్య విభేదాల గురించి, ఆకారణంగా శశికళ ఆమెకుచేసిన అపకారం గురించి కొన్ని కొత్త విషయాలు వెలుగులోకి తెచ్చింది. జయలలిత మరణం, వైద్యం విషయంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ముగస్వామి కమిషన్ ఈ నివేదికలో పలు అనుమానాలు వ్యక్తం చేయడమేగాక, ఓ 8మందిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని కూడా సిఫారసు చేసింది. ఆ ఎనిమిది మందిలో మొదటి పేరు శశికళ. ఆమె వ్యవహారశైలిపై పూర్తిస్థాయి విచారణ జరిగితే జయలలిత చివరి దశలో అంతటి యాతన ఎందుకు అనుభవించవలసి వచ్చిందో,ఆమె మరణానికి కారణమేమిటో తెలుస్తుందని కూడా కమిషన్ అభిప్రాయపడింది.గత మంగళవారం (18,అక్టోబరు) తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌స్వయంగా ఈనివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఆక్షణం నుంచి మళ్లీగగ్గోలు మొదలయింది. జయలలిత, శశికళలకు అనుకూలంగా, వ్యతిరేకంగా మళ్లీ పెద్దఎత్తున వాదప్రతివాదాలు మొదలయ్యాయి. ఇప్పుడు ఏ నలుగురి మధ్య చర్చ జరిగినా ఈ నివేదిక గురించే కావడం విశేషం. జయలలిత మరణానికి కారణాలేమిటి? అనే ప్రశ్నకు ఈ ఆరేళ్లగా ఎవరి సమాధానంవారు చెబుతున్నారు. అయితే ఎక్కువమంది ఆమెది సహజమరణం కాదనీ, ఏదో కుట్ర జరిగిందనీ సందేహిస్తున్నారు. ఇప్పుడు కమిషన్ నివేదిక కూడా అదే నిర్ధారణ చేస్తుండడంతో జయలలిత మరణం ఉదంతం మళ్లీ సంచలనం సృష్టిస్తోంది.జయలలిత మరణించేనాటికి ఒ.పన్నీర్ సెల్వం ముఖ్యమంత్రిగా ఉన్నారు. జయలలితకు ఆయన అత్యంత విశ్వాసపాత్రునిగా చెప్పుకొనేవారు. అన్నా డిఎంకెలోని మరోవర్గం నాయకుడైన పళని స్వామితో సయోధ్యకు వచ్చిన పన్నీర్‌తర్వాత అధికారంఆయనకు అప్ప గించారు.ఆ వెంటనే పళనిస్వామి జస్టిస్ ఆర్ముగస్వామి కమిషన్‌ను ఏర్పాటుచేసి జయలలిత మరణానికి దారితీసిన పరిస్థితులపై దర్యాప్తు జరపమన్నారు. అప్పటి నుంచి విచారణ జరిపినకమిషన్ రెండునెలల క్రితం ఆగస్టులో ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. దానిని 'క్షుణ్ణంగా' పరిశీలించిన



జయలలిత

ప్రభుత్వం గతవారం అసెంబ్లీకి సమర్పించడంతో ఇప్పుడది కొత్త దుమారం రేపుతోంది. జయలలిత 2016డిసెంబరు4వ తేదీ మధ్యాహ్నమే మృతి చెందారనీ,అయినా 5వ తేదీఅర్ధరాత్రి మాత్రమే అధికారికంగా ప్రకటించారనీ మీడియాలో అప్పట్లోనే అనుమానాలు వ్యక్తమయ్యాయి.అదేంలేదు, ఆమె5వ తేదీ అర్ధరాత్రి మరణించారంటూ ఆరోజురాత్రి అపోలో ఆస్పత్రి చైర్మన్ కూడా ఒక ప్రకటన చేశారు. కానీ ఆ ప్రకటనలో అపోలో ఆస్పత్రిచెప్పిన విషయం అసత్యమని కమిషన్ స్పష్టంచేసింది. మీడియా అనుమానించినట్లు 4వ తేదీ మధ్యాహ్నమే జయలలిత మరణించారనీ, కానీ ఏకారణాలవల్లనో 5వ తేదీ అర్ధరాత్రి దాకా ఆస్పత్రివర్గాలు ప్రకటించలేదనీ, ఈలోగా చాలా వ్యవహారం జరిగిందనీ, అది వాస్తవంగా వెలుగులోకి రావాలంటే శశికళసహా ఎనిమిది మందిపై పూర్తిస్థాయి దర్యాప్తు జరపాలనీ కమిషన్ పేర్కొంది.ఇక ఈ డొంక కదలాలంటే ఆ ఎనిమిది మందిపై విడివిడిగా సమగ్ర దర్యాప్తు జరగాల్సి ఉంది.జయలలిత వ్యక్తిగత వైద్యుడు కెఎస్ శివకుమార్ శశికళ బంధువే కావడం గమనించవలసిన అంశం. వారిద్దరితోపాటు అప్పటి ఆరోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ జె.రాధాకృష్ణన్, ఆరోగ్యమంత్రి సి. విజయభాస్కర్, అప్పటి ముఖ్యకార్యదర్శి రామ్మోహన్ రావు,అపోలో చైర్మన్‌డా.ప్రతాప్ సి.రెడ్డి, అపోలో వైద్యులు డా. వైవిసి రెడ్డి, డా.బాబూ అబ్రహాంలను పూర్తిగా విచారిస్తే అన్నివిషయాలు బయటకు వస్తాయని కమిషన్ అభిప్రాయపడింది.వారితీరు అనుమానాస్పదంగా ఉన్నదనీ, కొన్నికీలక ఆధారాలు దొరికినందున తాము ఈ సిఫారసు చేస్తున్నామనీ కమిషన్ తెలిపింది. జయలలితకు అందించిన వైద్యం పూర్తిగా శశికళ కనుసన్నల్లో జరిగిందనీ,చివరి ఆ73 రోజులు, ముఖ్యంగా చివరి ఆ 31గంటలు ఏంజరిగిందో శశికళకు మాత్రమేపూర్తిగా తెలుసుననీ కమిషన్ స్పష్టం చేసింది.జయలలితకు ఆమెనివాసం పొయెస్‌గార్డెన్‌లో కొందరు వ్యతిరేకులున్నట్లు ఈనివేదికద్వారా తెలుస్తోంది.ఆమెకు స్లోపాయిజన్ ఏదో జరుగుతున్నదనే అనుమానాలు కూడా అప్పట్లోనేవచ్చాయి.70 రోజులుపైగా జయలలితకు ఏంచికిత్స చేశారు?అసలు చేశారా,లేదా? లేక ఆమె మరణించడానికే మందులు వేశారా?గుండె ఆగినట్లు తెలిసిన తర్వాత 31 గంటల పాటు నడిచిన డ్రామాఏమిటి?సూత్రధారులెవరు?అనేప్రశ్నలకు సమాధానాలు తెలిస్తే ఇద్దరు, ముగ్గురికి కచ్చితంగా ఉరిశిక్ష కూడా పడవచ్చు. ఎందుకంటే అంతటి ఘోరమైన నేరంఅది.బలవంతంగా జయలలితను బలితీసుకొన్నారనేది ఆర్ముగస్వామి కమిషన్ నివేదిక ద్వారా స్పష్టమవుతోంది. తదుపరి విచారణ నిష్పాక్షికంగా జరిగితే అసలు దోషులు కూడా బయటపడతారు. కమిషన్ పేర్కొనని పన్నీర్‌సెల్వం పాత్ర ఏమిటో కూడా తెలుస్తుంది.కమిషన్ రిపోర్ట్ ఇప్పుడు డిఎంకె నాయకత్వం చేతిలో ఉన్నది గనుక ఆ విచారణ కూడా జరుగుతుందనీ, దోషులు ఎవరో తెలుస్తుందనే భావించాలి.●

# ప్రతిష్టకు చేటు తెస్తున్న 'అనర్హత వేటు'!

పాకిస్థాన్

**గన్ని మోహన్**

అధికారం ఉంది కదా అని ఇష్టారీతిన అవినీతికి పాల్పడటం, పాలనలో తన పట్టుకోల్పోకుండా రాజ్యాంగం పొందుపరిచిన నిబంధనలను సైతం ఉల్లంఘించి ముందుకు పోయినా చట్టం కళ్లుకప్పి ఎవ్వరూ ముందుకుపోలేరనడానికి పాకిస్థాన్‌లో పాలకుల నిత్యకృత్యాలే కారణం అని చెప్పవచ్చు. ఇమ్రాన్ హయాంలో నవాజ్‌షరీఫ్‌పై అవినీతి కేసులు, అక్రమసంపాదనలు వంటి వాటిపై అభియోగాలుమోపి ఆయనకు జైలుశిక్షపడేలా చేయడం,ఆపై ఆయన జైలు జీవితం నుంచి మినహాయింపు పొంది చికిత్సల కోసం బ్రిటన్‌కు వెళుతుండటం, ఇప్పటికీ ఆయన బ్రిటన్‌లోనే కొనసాగుతుండటం వంటివి మనం చూస్తూనేఉన్నాం. తీరా ఎన్నికలు జరిగాక ఇపుడు పాకిస్థాన్‌లోఒకప్పుడు చక్రం తిప్పిన ఇమ్రాన్‌ఖాన్ ఇపుడు అనర్హత వేటుకు గురయ్యారు. అందులోనూ ప్రధాని హోదాను దుర్వినియోగం చేసారని, విదేశీశక్తులతో కలిసారని కాదు, వందల వేల కోట్లు సంపాదించేసారని కాదు, కేవలం ప్రధానిగా తనకు వచ్చిన విదేశీబహుమతులను భద్రపరచకుండా తక్కువ రేటుకు తానే కొనుగోలుచేసి తిరిగి వాటిని అత్యధిక ధరలకు అమ్ముకున్నారన్నది అభియోగాలు. దీనిపై నలుగురు సభ్యులున్న పాకిస్థాన్ ఎన్నికల కమిషన్ ఆయనపై వేటు వేసింది. ప్రజాప్రతినిధిగా ఆయన ఎన్నికల్లో పాల్గొనేందుకు వీలులేకుండా ఐదేళ్లపాటు అనర్హత వేటువేసింది. పాక్ నేషనల్ అసెంబ్లీలో ఇక ఇమ్రాన్ ఐదేళ్ల అడుగుపెట్టే వీలు లేకుండా ఉంది.ఇది కేవలం తన స్వలాభం, వ్యక్తిగత స్వార్థం వంటి వాటికే ఆయన ఈ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందన్నది నిర్వివాదాంశం. విదేశీ నేతల నుంచి వచ్చిన ఖరీదైన బహుమతులను పొందిన ఆయన అధికారులను తప్పుదారిపట్టించారన్నది ఎన్నికల కమిషన్ వాదన. ఇప్పటికే ఆయన అనేక న్యాయపరమైన వివాదాల్లో ఉన్నారు. అనేక కేసులను ఆయనపై బనాయిస్తే మరికొన్ని ప్రతిగా ఆయన సవాలు చేస్తూ దాఖలు చేసినవి మరికొన్ని.వాస్తవానికి ఇమ్రాన్ విపక్ష కూటమి లేవనెత్తిన అవిశ్వాస తీర్మానంతో ఆయన గద్దెదిగిపోయి న్యాయస్థానంలో సవాల్ చేసారు. ఏప్రిల్‌లో జరిగిన ఈపరిణామాలతో ఆయన పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్‌సాఫ్‌కు ప్రస్తుతం ఉన్న సంకీర్ణ కూటమి ప్రభుత్వంతో గడ్డుసమస్యలే ఎదుర్కొంటున్నదని చెప్పాలి. ఇమ్రాన్‌పై నిర్ణయానికి కోపోద్రిక్తులైన ఆయన మద్దతుదారులు వాహనాలను సైతం దగ్ధంచేసారు. ఇమ్రాన్ అవినీతికి పాల్పడినట్లు ఆధారాలు రుజువయ్యాయని పేర్కొంటూ పాకిస్థాన్ ఎన్నికల కమిషన్ ఐదేళ్లపాటు ఆయనపై అనర్హతవేటు వేయడంతో పాటు అవినీతి నిరోధక చట్టాలపరిధిలో ఆయనపై చర్యలు తీసుకోవాలని కూడా సిఫారసులు చేసింది. వాస్తవానికి పాకిస్థాన్ కోర్టుల్లో ప్రజాప్రతినిధులపై నమోదయిన వ్యాజ్యాలను విచారించేందుకు సుదీర్ఘకాలం పడుతుంది. అంతేకాకుండా ఇపుడు ఎన్నికల కమిషన్ జారీచేసిన రూలింగ్‌తో పాక్‌లోని ప్రజాప్రతినిధులందరూ తమ ఆస్తిపాస్తులను వెల్లడించిన తర్వాతనే పోటీచేసే పరిస్థితి తలెత్తింది.




ఇమ్రాన్‌ఖాన్

ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన మొఘల్ రాజుల కాలం నాటి తోషాఖానా విభాగానికి ప్రధానమంత్రిగా ఎవరున్నా విదేశీ పర్యటనల్లో వచ్చిన విలువైన బహుమతులను అక్కడ భద్రపరుస్తారు. రాజులు,రాజ్యాలు, రాజరిక వ్యవస్థల్లోను, మొఘల్‌చక్రవర్తులు, ఇప్పటికీ అరబ్‌రాజుల రాజ్యాల్లో ఈ సాంప్రదాయం కొనసాగుతోంది. ప్రభుత్వ అధికారులు అన్ని బహుమతులను ప్రకటించాలి. అంతేకాకుండా ఎవరైనా వాటిని తీసుకోవాలనుకుంటే నిర్దిష్టమైన విలువలకు తగ్గకుండా కొనుగోలు చేసుకునే సదుపాయం ఉంది. అయితే ఇమ్రాన్‌ఖాన్‌పరంగా ఆయన అతి తక్కువ విలువలకు వాటిని స్వీకరించి అత్యంత గరిష్ట ధరలకు అరబ్ వ్యాపారులకు విక్రయించారన్నది ప్రధాన ఆరోపణ. అయితే బహుమతిగ్రహీతలు తమకు వచ్చినవాటిలో 50శాతం విలువను జమచేసి తీసుకోవచ్చు. అయితే ఇమ్రాన్ అధికారంలో ఉన్నపుడు తనకు వచ్చిన బహుమతులను కేవలం 20శాతానికే విలువలు చెల్లించి తనసొంతం చేసుకున్నారని అభియోగాలు నమోదయ్యాయి. అలాగే మరికొన్ని బహుమతులను జాతీయ భద్రత దృష్ట్యా బయటకు వెల్లడించలేదని కూడా ఆయన వాదనలు వినిపించారు. సుమారు లక్ష డాలర్ల విలువైన బహుమతులు ఆయన సొంతం చేసుకుని అంతకు రెండు రెట్లు ధరలకు ఆయన విక్రయించారని అప్పటి విపక్షం ప్రస్తుత పాలకపక్ష నేతలు ఫిర్యాదులు చేసారు. న్యాయస్థానాల్లో పిటిషన్లు వేసారు. ఎన్నికల సంఘానికి ఫిర్యాదులుచేసి అనర్హత వేటువేయాలని డిమాండ్ చేసారు. కోర్టులు ఈ ఉత్తర్వులను కొట్టివేస్తే తప్ప ఇపుడు ఇమ్రాన్‌కు రాజకీయాల్లో కొనసాగే అవకాశం లేకుండాపోతోంది. వాస్తవానికి వచ్చే అక్టోబరులో నేషనల్ అసెంబ్లీకి ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈలోపే ఇమ్రాన్‌కు ఈ చిక్కు సమస్యలు ఎదురయ్యాయి. ఇందుకోసం ఇమ్రాన్ ఉన్నత న్యాయస్థానాల్లో సవాల్ చేస్తామని ప్రకటించారు. ఈలోపు తన బల నిరూపణ చేసుకునేందుకు పిటిఐ కేడర్‌ను మొత్తం వీధుల్లో మొహరింపచేసారు. కొందరు ఆగ్రహావేశాలతో రగిలిపోయారు. వాహనాలు దగ్ధంచేసారు. అంతే కాకుండా పిటిఐ సభ్యులు మొత్తం నేషనల్ అసెంబ్లీ అంటే పాక్ పార్లమెంటు నుంచి వైదొలిగి ఉప ఎన్నికలకు డిమాండ్ చేయాలన్న ప్రణాళికలు కూడా ఇపుడు కనిపిస్తున్నాయి. ఏదిఏలా ఉన్నా క్రికెట్ రంగం నుంచి ప్రత్యేకపార్టీని స్థాపించి రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రధాని పదవిని చేపట్టిన ఇమ్రాన్‌ఖాన్ ఇపుడు తనకున్న సంకుచిత వైఖరి కారణంగానే మరో గడ్డు సమస్యను ఎదుర్కొన్నారని స్పష్టం అవుతోంది. పాక్ మాజీ ప్రధానికి ఇపుడు న్యాయవ్యవస్థ మినహా మరే ఇతర వ్యవస్థలు రక్షించలేవని స్పష్టం కావడంతో ఇపుడు ఇతర కేసులతో పాటు ఈ కేసును కూడా ఎదుర్కొనాల్సివస్తోంది. ●

# దేశ పురోగతికి రాజ్యాంగం అవసరమే

**నాదెండ్ల శ్రీనివాస్**

దేశంలోని ప్రగతిశీల, ప్రజాస్వామ్య శక్తులన్నీ రాజ్యాంగ రక్షణ ఒక ముఖ్యమైన కర్తవ్యంగా భావిస్తున్నాయి. దేశ పురోగతికి రాజ్యాంగం అవసరమే తప్ప ఆటంకం కాదని గుర్తించాయి. గతంలో వామపక్ష పార్టీలు రాజ్యాంగం గురించి పెద్దగా పట్టించుకోకపోవచ్చు. సరిగ్గా రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకురాగలిగితే తాము కోరే ప్రజాతంత్ర విప్లవ దశను పూర్తి చేయొచ్చని ఇప్పుడు దాదాపు అన్ని వామపక్షాలు గుర్తించాయి. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబ్కేదర్ భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ముందు ప్రవేశపెడుతూ రాజ్యాంగం ఎంత మంచిదైనప్పటికీ దాన్ని అమలుచేసే పాలకులు మంచివారు కాకపోతే ఆ రాజ్యాంగం చెడ్డదిగా నిరూపించబడుతుందన్న విషయాన్ని గమనించారు. నేటి నుండిమనం వైరుధ్య భరిత జీవితంలోకి ప్రవేశించబోతున్నాం. రాజకీయాలలో సమానత్వం పొందినా సామాజిక, ఆర్థిక హక్కుల విషయంలో సమానత్వం రాలేదు.ఈ వైరుధ్యాన్ని ఎంతకాలం కొనసాగించాలి. సామాజిక, ఆర్థిక జీవితాల్లో సమానత్వాన్ని ఎంతకాలం తిరస్కరించాలి. మనం ఎంతకాలం తిరస్కరిస్తే మన రాజకీయ ప్రజాస్వామ్యం అంత ప్రమాదంలో పడిపోతుంది. అందువలన ఈ వైరుధ్యాన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి. లేకుంటే అసమానతలతో బాధపడేవారు ఈ రాజ్యాంగ అసెంబ్లీ చాలా శ్రమతో నిర్మించి రాజకీయ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని కూల్చేస్తారని హెచ్చరించారు. ఆ హెచ్చరిక నేడు వాస్తవ రూపం ధరించిందనే అవగాహన అభ్యుదయ శక్తులన్నింటికి వచ్చి అంబేద్కర్ హెచ్చరికను ఏకీభవించాయి. నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం నేడు మన భారత రాజ్యాంగ మౌళిక సూత్రాలపైన దాడిని వివిధ రూపాలలో తీవ్రతరం చేస్తున్నది. పరోక్షంగాను, కొన్ని సందర్భాల్లో ప్రత్యక్షంగా కూడా మనుధర్మశాస్త్రాన్ని రాజ్యాంగంలోకి చొప్పించే ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. నిజానికి భారత రాజ్యాంగం రూపుదిద్దుకుంటున్న నాటి నుండే దానిపై హిందుత్వశక్తులు దాడి ప్రారంభించాయి. వేదాల తరువాత మనుస్మృతి హిందూజాతికి అత్యంత పూజనీయమైనది. పురాతన కాలం నుండి మన సంస్కృతీసంప్రదాయాలు, ఆలోచనలు ఆచరణ వీటన్నింటికీ మనుస్మృతే భూమిక. ఇది శతాబ్దాల నుండి మన జాతి ఆధ్యాత్మిక జీవన గమ్యం. నేటికీ కోటానుకోట్ల హిందువులు మనుస్మృతి నియమాలు పాటిస్తున్నారు. అందువలన మనుస్మృతి హిందూ చట్టమే రాజ్యాంగం అని ప్రకటించాడు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆవిష్కరించబడితే 30వ తేదీనే ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక ఆర్గనైజర్ మన రాజ్యాంగంలో పురాతన భారతంలోని తిరుగులేని రాజ్యాంగ పరిణామ ప్రస్తావన లేదు, మనుధర్మ శాస్త్రం అత్యంత పురాతనమైనది. అందులోని ప్రతి అంశం నేటికీ యావత్ ప్రపంచ మన్ననలను అందుకుంటున్నది. ఇప్పటి మన రాజ్యాంగం పాశ్చాత్య దేశాల రాజ్యాంగాల నుండి వివిధ అధికరణలను అరువు తెచ్చి భారీగా జాతుల కలగూరగంపగా రూపొందించబడినది. ఇందులో మనది అని చెప్పుకోవడానికి ఏమీలేదని ప్రకటించారు. ఈ విధంగా అవకాశం దొరికినప్పుడల్లా భారత రాజ్యాంగంపై దాడి చూస్తూనే వస్తున్నారు. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్య, విద్యుత్ వంటి రంగాలలో నేడు నిరంకుశంగా చొరబడి చేస్తున్న చట్టాలు రాష్ట్రాల హక్కులను ఒకదాని తరువాత ఒకటి కాలరాస్తూ భారత రాజ్యాంగం ఫెడరల్ స్వభావాన్ని అంతం చేస్తున్న ప్రయత్నాలను చూస్తే ఒక విషయం స్పష్టమవుతుంది. స్వాతంత్ర్యోద్యమం ముందుకు తెచ్చిన లౌకితత్వం, ఫెడరలిజం, సామాజిక న్యాయం వంటి ఉన్నత విలువలకు చెల్లుచీటీ ఇచ్చి రాజ్యాంగాన్ని మనుధర్మశాస్త్రం ఆధారంగా నడిపించే దేశంగా మార్చనున్నారు. అయితే ఇప్పుడిది కొత్తేమీకాదు. సంఘ్ పరివార్‌శక్తులు అవకాశం దొరికినప్పుడల్లా రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికే ప్రయత్నించాయి. 1998లో బిజెపి నాయకత్వంలోని



*రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబ్కేదర్ భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ముందు ప్రవేశపెడుతూ రాజ్యాంగం ఎంత మంచిదైనప్పటికీ దాన్ని అమలుచేసే పాలకులు మంచివారు కాకపోతే ఆ రాజ్యాంగం చెడ్డదిగా నిరూపించబడుతుందన్న విషయాన్ని గమనించారు. నేటి నుండి మనం వైరుధ్యభరిత జీవితంలోకి ప్రవేశించబో తున్నాం. రాజకీయాలలో సమానత్వం పొందినా సామాజిక, ఆర్థిక హక్కుల విషయంలో సమానత్వం రాలేదు. ఈ వైరుధ్యాన్ని ఎంతకాలం కొనసాగించాలి. సామాజిక, ఆర్థిక జీవితాల్లో సమానత్వాన్ని ఎంతకాలం తిరస్కరించాలి. మనం ఎంతకాలం తిరస్కరిస్తే మన రాజకీయ ప్రజాస్వామ్యం అంత ప్రమాదంలో పడిపోతుంది. అందువలన ఈ వైరుధ్యాన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి. లేకుంటే అసమానతలతో బాధపడేవారు ఈ రాజ్యాంగ అసెంబ్లీ చాలా శ్రమతో నిర్మించిన రాజకీయ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని కూల్చేస్తారని హెచ్చరించారు.*

ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రాజ్యాంగాన్ని సమీక్షించడానికి వెంకట్రామయ్య కమిషన్‌ను నియమించింది. 2014లో మోడీ అధికారంలోకి వచ్చినతర్వాత రాజ్యాంగ పీఠికలో ఉన్న లౌకిక,సోషలిస్ట్ అన్న పదాలు లేకుండా 2015 రిపబ్లిక్ డే నాడు ప్రభుత్వ వాణిజ్య ప్రకటన వెలువడింది. 2019లో మోడీ రెండవసారి అధికారం చేపట్టిన తర్వాత ఇప్పుడు రాజ్యాంగంపై మరింత తీవ్రమైన దాడి జరుగుతున్నది. పౌరసత్వాన్ని మత ప్రాతిపదికన సవరించే పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకొచ్చింది. రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వం మతస్వేచ్ఛకు సంబంధించిన అధికరణ 25, మైనారిటీలకు విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకోవడం గురించి ఉన్న అధికరణం 30 లాంటి ముఖ్యమైన వాటిని కూడా సవరించి రద్దు చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. దేశానికి అధ్యక్ష తరహా పాలన కావాలనే తన భావనను ముందుకు తీసుకొచ్చి ఇక ఇప్పుడు ఏక సమయంలో పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నికలు జరపాలనే తన ప్రతిపాదనకు మద్దతు సమీకరించేందుకు ప్రయత్నిస్తున్నది. ఇకపోతే న్యాయవ్యవస్థ, ఎన్నికల కమిషన్, సిబిఐ, ఇడి, ఆర్‌బిఐ మొదలైన రాజ్యాంగ అధికార వ్యవస్థలు కూడా హిందూత్వ ఎజెండాకు అనుగుణంగా వ్యవహరించాలన్న ఒత్తిడికి నేడు గురవుతున్నాయి. ప్రజాస్వామ్యం ప్రకారం పని చేయడానికి ప్రస్తుతం రాజ్యాంగం కల్పించే అవకాశాన్ని వినియోగించుకొని హిందూ రాజ్యాన్ని తీసుకురావడమే లక్ష్యంగా సంఘ్‌పరివార్ పనిచేస్తున్నది. సంఘ్ పరివార్ మెజారిటీ వాదాన్నే ప్రజాస్వా మ్యంగా పరిగణిస్తుంది. నాయకుడి ప్రాతిపదికన నియంతృత్వ ప్రభుత్వం ఉండాలని అది కోరుకుంటుంది. ప్రజాస్వామ్యం అనేది పాశ్చాత్య భావన అని, అది భారతదేశానికి తగినది కాదని ఆర్‌ఎస్‌ఎస్ విశ్వసిస్తుంది. హిందూ రాజ్యం నిస్వార్థపరులైన, ఆత్మత్యాగం చేయగలిగిన బృందంచే న్యాయబద్ధంగా పరిపాలింప బడాలని గోల్వాల్కర్ రాశాడు. బిజెపి విధానాలను ఏమాత్రం విమర్శించినా వారిని జాతి వ్యతిరేకులుగాను, పాకిస్థాన్ అనుకూల వ్యక్తులగాను, చైనా అనుకూల శక్తులుగాను, ముద్రవేస్తున్నారు. ఇప్పుడు భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేసే వారిపై రాజద్రోహ నేరాన్ని మోపడం సర్వసాధారణం అయిపోయింది. బిజెపి పాలిత రాష్ట్రాలలోను, ఢిల్లీలోని విశ్వవిద్యాలయ విద్యార్థులపై, సిఎఎకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసిన వారిపైన అణచివేత చర్యలు బిజెపి నిరంకుశ, ప్రజాతంత్ర వ్యతిరేక స్వభావాన్ని బట్టబయలు చేస్తున్నాయి.ఒక్కరాజకీయ రంగంలోనే కాకుండా సామాజిక, సాంస్కృతిక రంగాలలో కూడా నియంతృత్వానికి రంగం సిద్ధం చేయబడుతున్నది. పశుమాంస భక్షణపై నిషేధం, నైతిక పోలీసింగ్, కళాకారులను, సాంస్కృతిక ఉత్పత్తులను హిందూ వ్యతిరేకమైనవని తెగనాడటం, ఉన్నత విద్యాసంస్థలపై దాడులు చేయడం, హిందూత్వ విలువలకు కట్టుబడి ఉండాలని డిమాండ్ చేయడం, కళలను సెన్సార్‌షిప్‌కు గురిచేయడం, కళాకారులను బెదిరించడం ఇవన్నీ కూడా నియంతృత్వదాడులకు ఉదాహరణలుగా ఉన్నాయి. రామ జన్మభూమి, ఆవు లాంటి చిహ్నాలను మతపరమైన సమీకరణ కోసం సంఘ్‌పరివార్ వినియోగించుకుంటున్నది. ఇంత బహిరంగ పక్షపాతాన్ని మతతత్వ ప్రభుత్వాలను అటు కేంద్రంలోగానీ, ఇటు బిజెపి నాయకత్వంలో నడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలనుగానీ ఇంతకు ముందెన్నడూ ఈ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశం ఎరుగదు. భారతరాజ్యాంగంలోని మౌలికసూత్రాలకు ఇవన్నీ భిన్నం. అందుకే ఒక పథకం ప్రకారం ప్రస్తుత రాజ్యాంగాన్ని నిర్వీర్యపర్చి మనుధర్మ స్ఫూర్తితో రాజ్యాంగం తీసుకురావడానికి పెద్ద కుట్ర జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం కానీ, దాని నాయకుడు నరేంద్రమోడీ చెప్పే సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అన్న నినాదమే పచ్చి అబద్ధం. కాబట్టి ప్రగతిశీల, ప్రజాస్వామిక శక్తులన్నీ ఈ కుట్రలను తిప్పికొట్టి ప్రజాస్వామ్యం, ఫెడరలిజం, లౌకితత్వం, సామాజిక న్యాయం, భిన్నత్వంలో ఏకత్వం వంటి రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలి. ●



# భూముల సర్వే ఎందుకంటే...

- స్వాతంత్రానికి పూర్వం సర్వే..
1900-1920 మధ్య బ్రిటీష్ హయాంలో
దేశంలో భూములను సర్వే చేసి రీసర్వే సెటిల్‌మెంట్ రిజిస్ట్రార్
(ఆర్ఎస్ఎర్) రూపొందించారు.
: లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు వెల్లడి

కె కోటపాడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త

భూముల క్రయ విక్రయాలు, వారసత్వ మార్పులు లక్షల సంఖ్యలో జరిగినా సరిగా నమోదు కాలేదు. కొందరు రికార్డులను ట్యాంపరింగ్ కూడా చేశారు. తప్పుల తడకలుగా ఉన్న రికార్డుల ప్రక్షాళన, స్వచ్ఛీకరణ, భూముల సరిహద్దు వివాదాల పరిష్కారానికి రీసర్వే తప్ప మరో ప్రత్యామ్నాయం లేదు రాష్ట్రంలో వాస్తవంగా ఉన్న భూమికి, రరెవెన్యూ రికార్డుల్లో గణాంకాలకూ మధ్య భారీ వ్యత్యాసం ఉంది. రెవెన్యూ శాఖ అత్యంత ప్రామాణికంగా పరిగణించే రీసర్వే సెటిల్‌మెంట్ రిజిష్టం (ఆర్ఎస్ఆర్) భూ అనుభవ రిజిష్టర్ (అడంగల్) మధ్య కూడా చాలా తేడా ఉంది, భూకమతాలు, సబ్‌డివిజన్ల మధ్య కూడా వ్యత్యాసం ఉంది ఈ సమస్యలన్నిటీనీ మిగతా7లో

## గృహ నిర్మాణంలో దేశానికి ఏపీ రోల్ మోడల్

### ట్వీట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి వెల్లడి



విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

గృహ నిర్మాణంలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ ఏపీ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ట్వీట్టర్ వేదికగా పలు అంశాలను వెల్లడించారు. గృహ నిర్మాణంలో ఏపీ ప్రభుత్వ పనితీరును గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఏపీ గృహ నిర్మాణ శాఖకు కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ చేతులమీదుగా అవార్డు అందించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పేదలందరికీ సొంత ఇళ్ళు అందించాలని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ఆయన ప్రశంసించారని వివరించారు. అత్యాధునిక టెక్నాలజీతో రాష్ట్రంలో జగనన్న కాలనీల నిర్మాణం జరుగుతోందని, గృహ నిర్మాణంలో ఇతర రాష్ట్రాలకు ఏపీ రోల్ మోడల్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు.

### అమిత్‌షాకు జన్మదిన శుభాకాంక్షలు

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో చేపట్టిన పటిష్టచర్యలు కారణంగా భారతదేశం ప్రస్తుతం ఎంతో సురక్షితంగా ఉందని విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరుడి ఆశీస్సులతో కలకాలం ఆరోగ్యంగా ఉండాలని, దేశానికి మరిన్ని సేవలందించాలని కాంక్షిస్తున్నాని వివరించారు.

# పేదోడి సొంతింట కల సాకారం

### మూడు రోజుల ముందుగానే టిడ్కో గృహ లబ్ధిదారులకు దీపావళి వెలుగులు
### రాష్ట్ర మునిసిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్





విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

పేదోడి సొంత ఇంటి కలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిజం చేసిందని రాష్ట్ర మునిసిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ వెల్లడించారు. టిడ్కో గృహ లబ్దిదారుల కుటుంబాలకు మూడు రోజులు ముందుగానే దీపావళి వెలుగులు ముందుగానే వచ్చాయని వివరించారు. శనివారం సాయంత్రం బీచ్‌రోడ్‌లోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన 'టిడ్కో గృహ లబ్దిదారులకు పట్టాల పంపిణీ' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. జిల్లాలో 13 ప్రాంతాల్లో టిడ్కో గృహ లబ్దిదారులకు గృహ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. పేద ప్రజలకు సొంత ఇంటి కలను నిజం చేస్తూ నేడు ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇంటి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాల్లో రాజీలేకుండా ఇళ్ళ నిర్మించడం జరిగిందన్నారు. లబ్దిదారులకు 16 చదరపు గజాల చొప్పున రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. దీంతో పాటు అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఇళ్ల నిర్మిస్తున్నామన్నారు. పేదలకు విద్య, వైద్యం, సొంత ఇళ్ళకు అధిక ప్రాధాన్యత మిగతా7లో

## రాహుల్‌గాంధీని కలిసిన టిఎస్సార్

### కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తోందని ఆశాభావం వ్యక్తంచేసిన టిఎస్సార్





విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

భారత్ జోడో యాత్రలో భాగంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ కర్నూల్‌లో పర్యటించిన సందర్భంగా శనివారం ఆయనను కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితులు డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ, భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీకి జనం బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. కర్నూల్ జిల్లాలో కూడా విశేష స్పందన కనిపించిందన్నారు. ఏపీలో కీలక అభివృద్ధి అంశాలపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి వుందని వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తోందని ఆశాభావాన్ని టిఎస్సార్ వ్యక్తం చేశారు.

# అర్హులైన పేదలందరికీ ఇళ్ళు

### వీధిలైట్లు, పారిశుద్ధ్యం మెరుగుపై దృష్టిసారించాలి - అవినీతికి తావులేకుండా వైద్యసేవలు
### డీఆర్సీ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని



విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇళ్ళు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి విడదల రజని వెల్లడించారు. నవరత్నాలు పేద పేదలందరికీ ఇళ్ళు పథకం కింద జిల్లాలో 73 లేఅవుట్లలో 1,42,784 ప్లాట్లను సిద్ధం చేయడం జరిగిందని, ఇందులో 1,31,265 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించగా, 1,19,680 మంది కి ఇప్పటికే పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని అధ్యక్షతన జిల్లా సమీక్షా సమావేశం (డీఆర్సీ) జరిగింది. జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, ఎంపీ సత్యనారాయణ, ఎమ్మెల్సీలు రవీం ద్రబాబు, వరుదు కళ్యాణి, వంశీకృష్ణ యాదవ్, ఎమ్మెల్యేలు రామకృష్ణబాబు, తిప్పల నాగిరెడ్డి, అదీప్‌రాజ్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వాసుపల్లి గణేష్‌కుమార్, పివిజిఆర్ నాయుడు, నగర మేయర్ హరి వెంకటకుమారి, విఎంఆర్‌డిఏ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల పాల్గొన్న ఈ సమావేశంలో జీవీఎంసీ చెందిన అభివృద్ధి పనులు, టిడ్కో గృహాలు, గడప గడపకూ మన ప్రభుత్వం , విఎంఆర్‌డిఏ అభివృద్ధి పనులు, జగనన్న లేఅవుట్లు, ప్రాధాన్యతా భవనాల పురోగతి, విద్య, ఆరోగ్య శాఖలు, పేదలందరికీ ఇళ్ళు అంశాలను ఎజెండాగా చర్చించారు. ఇళ్ళ స్థలాలపై ఎమ్మెల్యే రామకృష్ణ బాబు మాట్లాడుతూ గతంలో అర్హులుగా భావించి గృహాలు మంజూరు చేసినప్పటికీ వారి పేర్లు లబ్ధిదారుల జాబితాల్లో లేవని, జాబితాను రీ వెరిఫై చేసి వారికి గృహాలను మంజూరు చేయాలని కోరారు. జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు స్పందిస్తూ.. డేటాను రీ వెర్‌ఫై చేసి జాబితాను పంపిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, అదీప్‌రాజ్ మాట్లాడుతూ పెందుర్తి, గాజువాక విలీన గ్రామాల్లో స్వీపర్ల సంఖ్య సరిపడకపోవడంతో పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైందన్నారు. గత సంవత్సరం నుంచి ఖాళీలు పూరించడం లేదని, గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి వెళ్లినప్పుడు ప్రజలు పారిశుధ్యంపై ప్రశ్నిస్తున్నారని వివరించారు. వీధిలైట్లు వెలగడం లేదని, జీవీఎంసీ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. జీవీఎంసీ కమిషనర్ రాజా బాబు మాట్లాడుతూ 480 స్వీపర్ పోస్టును పూరించేందుకు ఫైల్ పెట్టడం జరిగిందని వివరించారు. ఈ విషయంపై మంత్రి విడదల రజని స్పందిస్తూ.. వార్డు వారీగా ఉన్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. చెత్త సేకరణ పట్ల నిర్లక్ష్యం సహించేది లేదని, అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని కమిషనర్‌ను ఆదేశించారు. సమస్యల జాబితా ప్రతిని తనకు అందించాలని, ఇక్కడ పరిష్కారం కానివాటిని ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కారానికి కృషిచేస్తానని పేర్కొన్నారు. విఎంఆర్‌డిఏ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ, అర్బన్‌లో వున్న 98 వార్డుల్లో అర్బన్ హెల్త్ క్లినిక్‌లను, అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ కోరారు. మంత్రి స్పందిస్తూ.. ఎక్కడెక్కడ అవసరం ఉన్నదో గుర్తించి తీర్మాణం చేసి ప్రతిపాదనలు పంపిస్తే ప్రభుత్వంతో చర్చించి ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు. ఎమ్మెల్సీ రవీంద్రబాబు మాట్లాడుతూ, కైలాసగిరి, హెల్త్ ఏరీనా నిర్వహణ అధ్వాన్నంగా ఉందని, లైట్లు వెలగక పలువురు పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీటి దృష్టిసారించాలన్నారు. కలెక్టర్ మల్లికార్జున స్పందిస్తూ.. ఇప్పటికే టెండర్లను పిలవడం జరిగిందని, కేబులింగ్ కారణంగా రహదారి దెబ్బతిందని, త్వరలో వాకింగ్ ట్రాక్‌కు కూడా మరమ్మతులు చేపడతామని పేర్కొన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కింద చేపడుతున్న పనుల పురోగతి వివరాలు తెలియడం లేదని ఎమ్మెల్యేలు తెలిపారు. పనుల వివరాలను, వాటి పురోగతిపై సభ్యులందరికీ సమాచారం అందించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సూచించారు. వైద్య సేవల గురించి స్పందిస్తూ.. అలసత్వానికి తావు లేకుండా ఆస్పత్రుల సేవలను చక్కదిద్దుతున్నామని, అనేక సంస్కరణలతో వైద్య శాఖను గాడిలో పెడుతున్నామని మంత్రి వివరించారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# జనసైనికులకు బెయిల్ మంజూరు



ఆరిలోవ, అక్టోబర్ 22, ప్రభాతవార్త

విశాఖ విమానాశ్రయం వద్ద వైసీపీ మంత్రులు, నాయకులపై జరిగిన దాడి ఘటనలోజనసేన నేతలను 9 మందిపై హత్యాయత్నం కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు జననేతలకు బెయిల్ మంజూరు చేయడంతో విశాఖ సెంట్రల్ జైల్ వద్ద శనివారం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వీరికి స్వాగతం పలికారు.జనసేన నేతలు కోన తాతారావు, సుందరపు విజయకుమార్, సందీప్ పంచకర్ల, కొల్లు రూప, పి.వి.ఎస్.ఎస్.ఎన్. రాజు, పీతల మూర్తి యాదవ్,చిట్టిబల్లి శ్రీను, రాయపురెడ్డి కృష్ణ, జి. శ్రీనివాస పట్నాయక్ బెయిల్‌పై విడుదలైయ్యారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నేతలు మాట్లాడుతూ ...ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థకి అత్యంత గౌరవం ఉందని, న్యాయవ్యవస్థ ఈ రోజు ప్రజాస్వామ్యన్ని కాపాడిందన్నారు. జనసేన పార్టీ ఎల్లప్పుడు ప్రజాస్వామ్య విలువల్ని, ప్రజా స్వామ్యంలో ఉన్నట్టువంటి వ్యవస్థను తాలూక గౌరవాన్ని కాపాడడానికి మా అధ్యక్షులు మిగతా7లో





జిల్లా కలెక్టరేట్‌లో శనివారం జిల్లా ఇన్-చార్జి మంత్రి విడదల రజని, జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబును ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ కలిశారు. వీరిరువుర్ని వేర్వేరుగా కలిసిన వంశీకృష్ణ.. వారితో వివిధ అంశాలపై చర్చించారు.
(ప్రభాతవార్త-విశాఖపట్నం)



# టిఐడిసిఓ గృహాలు ప్రారంభోత్సవం

### విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి

అల్లిపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

విశాఖపట ్నంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త వైసీపీ నాయకులు ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో 56వ వార్డు రాజీవ్‌కాలనీలో నూతనంగా నిర్మించిన 144 టిఐడిసిఓ గృహాలను, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ ఘనంగా ప్రారంభించారు. ఆయన వెంట రాష్ట్ర టిఐడిసిఓ ఛైర్మన్ ప్రసన్నకుమార్, జీవీఎంసీ కమిషనర్ పి.రాజబాబు, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు, పి వి సురేష్, స్టాండింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్లు, గుండపు నాగేశ్వరరావు, బల్ల లక్ష్మణరావు, ముర్రు వాణి, వార్డు ఇన్సార్జిలు ఆడారి శ్రీనివాసరావు, గొర్లె స్వామి నాయుడు, సీనియర్ నాయకులు సర్వసిద్ధి సాయిలత, నమ్మి శ్రీను, పల్ల ఎర్నికుమార్ శ్యామ్యూల్ నాగరాజు, మాజీ కార్పొరేటర్లు, వార్డు ఇన్చార్జులు, రాష్ట్ర కార్పొరేషన్ సభ్యులు వివిధ సంఘాల సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ నేత వెంకటేష్‌కు సత్కారం

నక్కపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ఉపమాకలో డిఆర్‌బీ దుర్గాభవానీ పీఠాన్ని శనివారం పలువురు అయ్యప్పస్వామి దీక్షా పరులు దర్శిం చుకు న్నారు. నక్కపల్లి మం డలం టీడీపీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, అల్లాడ సన్యాశిరావు, పెదిరెడ్డిరమేష్, ముద్దాభాస్కరరావు తదితరులు దర్శించుకుని దుర్గామాతకు అయ్యప్పస్వామికి పూజలు చేసారు. ఈసంధర్భంగా గురుభవానీ దవరసింగురాంబాబు, కొప్పిశెట్టివెంకటేష్, నక్కపల్లి గురుభవానీ పెదిరెడ్డిరమేష్‌ను అమ్మవారి శేషవస్త్రాలతో సన్మానించారు. ఈసందర్భంగా పీఠంతరుపున పలువురికి రుద్రాక్షలు పంపిణీచేసారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కొన్నిసంవత్సరాలనుంచి గురుభవానీ రాంబా బుఅమ్మవారి పీఠం పెట్టి వేలాదిమందితో దీక్షలు వేయించి హిందూధర్మపరిరక్షణకు ఎంతో పాటుపడుతున్నట్లు చెప్పారు. ఈపీఠం దర్శించుకోవడం వల్ల ఎంతో సంతృప్తి కలిగిందన్నారు. ఇటువంటి ఆధ్యా త్మిక కార్యక్రమాలకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఇందులో ముద్దానాగేశ్వరరావు, రఘు, సకురుదుర్గ, శ్రీను, పెదిరెడ్డిశ్రీను. దేశెట్టినాగేశ్వరరావు, నడిగట్లరమణ, సకురుభాస్కరరావు, అల్లాడ వెంకటేష్, కడియాలవీరబాబు, అల్లాడఅయ్యారావు, చరణ్, దేశెట్టివెంకటనాగేశ్వరరావు, అల్లాడవరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం ఎంతో మేలు

### డాక్టర్ జి.చైతన్య

నక్కపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీఫిజీషియన్ విధానం ఎంతో మేలని పెనుగొలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జిచైతన్య తెలిపారు. శనివారం ఉదయం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పెనుగొల్లుపరిధిలో ఉన్న పెట్టుగోళ్ళపల్లి సచివాలయం పరిధిలోనిరామయ్యపట్నంలో పల్లెల్లో ఫ్యామిలీడాక్టర్ విధానంలో వైద్యసేవలు అందించినట్లు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంవైద్యాధికారి జిచైతన్య తెలిపారు. ఫ్యామిలీడాక్టర్ కార్యక్రమంలో ట్రైలర్‌రన్‌పెట్టుగోళ్ళపల్లి నందు పిహెచ్‌సి రెండవవైద్యాధికారి డాక్టర్ బిఎల్‌రామనాయక్ వైద్య సిబ్బందినిర్వహించారు. ఈసంధర్భంగా గ్రామంలో అనారోగ్యంతో భాదపడుతున్న వారికి వైద్యాది కారిపరీక్షలు నిర్వహించి మందులు అందచేసారు. ప్రతినెలా ఫ్యామిలీడాక్టర్ పేరిట గ్రామాల్లో వైద్యసే వలు అందించనున్నట్లు డాక్టర్ చైతన్య తెలిపారు. కావున ప్రజలందరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో హెల్తుఎద్యుకేటర్ శ్రీనివాస్, సూపర్వైజర్‌ఆదినా రాయణ మూర్తి, వెంకట్, నాగరత్నం, సత్తిబాబు, దేవరాజు, స్థానిక ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, 104 వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కట్నం వేధింపులకు మహిళ ఆత్మహత్య

పాయకరావుపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త



కట్నం వేదింపులకు తాళలేక సీలింగ్ ఫ్యాన్‌కు ఊరిపోసుకుని ఒక మహిళ ఆత్మహత్యకు పాల్పడినట్లు పాయకరావుపేట పోలీసులు శనివారం తెలియచేసారు. పాయకరావుపేట పట్టణ పెదిరెడ్డిసన్యాశిరావు స్ట్రీట్‌ప్రాంతంలో నివశిస్తున్న టిఅభినవ్య(22) ఇంటిలో సీలింగ్‌ఫ్యాన్‌కు ఊరిపోసుకునిమృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు గ్రామానికి చెందిన టిఅభినవ్య తోసీతారామరాజుతో గతరెండేళ్ళక్రితం వివాహం జరిగింది. వివాహసమయంలో రూ5లక్షలకట్నంతోపాటుగా 20కాసుల బంగారు ఆభరణాలు ఇచ్చినట్లు పిర్యాదులో పేర్కొన్నారు. పెళ్ళిఅయ్యాకతన అల్లుడు తనకూతురిని కొఠారేపూడి గ్రామానికి తీసుకువచ్చి కొంతకాలం జీవనం సాగించారని3నెలలు గడచిన తర్వాత హెట్రోకంపెనీలో ఉద్యోగం చేస్తుండటంతో వీరిద్దరూ పాయకరావుపేట స్థానిక పెదిరెడ్డిసన్యాశిరావు నగర్‌లో అద్దెకు ఉంటున్నట్లు తెలిపారు. అల్లుడు తనకూతుర్నిఅదనపుకట్నం తేవాలంటూ మానశికంగా శారీరకంగా వేదించేవాడని దీంతో 2లక్షలు ఇవ్వడంజరిగిందన్నారు. ఇది ఇలా ఉండగా తనకుమార్తె భర్త వేదింపులకు తాళలేక తనకుమార్తె మృతిచెందినట్లు మృతురాలు తండ్రి ఇచ్చిన పిర్యాదుమేరకు కేసునమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నట్లు పోలీసులు తెలియచేసారు.

## నాడు నేడు పనులకు శంకుస్థాపనలు

పాయకరావుపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త



పాయకరావుపేట ప్రభుత్వఉన్న తపాఠశాలలో శనివారం నాడు నేడు కార్యక్రమంలో భాగంగాచేపట్టిన పాఠశాల 3తరగతుల పనులకు శంఖుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లావ్యవసాయ సలహామండలిచైర్మన్ చిక్కాల రామారావు, జెడ్పీటిసి లంక సూరిబాబు, వైకాపా మండలపార్టీ అధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, పట్టణపార్టీఅధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, కోఆప్షన్‌సభ్యులు కాదా రామకృష్ణ, ఇసరపు తాతారావు, జగతాశ్రీను, ధనిశెట్టితిరుమలేశ్వరరావు, ధనిశెట్టిబాబీ, అంబటి సీతారామ్, కేశన కుర్తిసత్తి బా బు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్, పలుగ్రామాలకుచెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడమ్స్ స్కూల్‌లో దీపావళి సంబరాలు

చోడవరం, అక్టోబరు 22, ప్రభాతవార్త



చోడవరం ఆడమ్స్ స్కూలులో దీపావళి సంబవరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా ర్థుల చే నరకాసురుని వద అనే నాటకాన్ని కడు రమ్యంగా ప్రదర్శిం చారు. శ్రీకృ ష్ణుడు స్పృహతప్పి పడి పోవడం సత్యభామ నరకాసురుని వధించడం అనే అంశాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూలు కరస్పాండెంట్ బద్రి మెహంతి పాల్గొని మాట్లాడుతూ దీపావళి అనేది చెడుపై మంచికి విజయమన్నారు. దీన్ని పిల్లలందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజిత, హెడ్మాస్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలెండర్ లీకై బడ్డీ దగ్ధం



ఆరిలోవ, అక్టోబర్ 22, ప్రభాతవార్త

తోటగరువు వైపుగా వెళ్ళే రోడ్డులో ప్రభుత్వ పాఠశాలకు ఆనుకొని ఉన్న బడ్డీలల్లో శుక్రవారం ఆర్ధరాత్రి ఓ బడ్డీలో గ్యాస్ లీకై అవ్వడంతో మంటలు వ్యాపించి బడ్డీ పూర్తిగా దగ్ధమయింది. ఆరిలోవ సీ.ఐ. ఇమ్మాన్యుయేల్ రాజు తెలిపిన వివరాలు మేరకు రాత్రి 2 గంటల సమయంలో బడ్డీలో గ్యాస్ సిలెండర్ లీకై ఒక్కసారిగా మంటలు వ్యాపించాయని, అయితే బడ్డీలో సిలెండర్‌తో పాటు నూనె లాంటి వస్తువులు ఉండడంతో బడ్డీ పూర్తిగా దగ్ధమయిందన్నారు. బడ్డీల్లో ఇటువంటివస్తువులు ఉంచకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## పేద వాయిద్య కళాకారులకు సహాయం

చోడవరం, అక్టోబరు 22, ప్రభాతవార్త



శ్రీ త్యాగరాజు వాయిద్య సంగీత పాఠశాలకు పేద వాయిద్య కళాకారులు పిల్లలకు ప్రముఖ వ్యాపారివేత్త తుమ్మడి బ్రదర్స్ షాపింగ్ మాల్ రామకుమార్ విశాఖ వాస్తువులు 50కేజీల బియ్యం వితరణ చేశారు. అలాగే వారు ప్రతి నెల పేద వాయిద్య కళాకారుల పిల్లలకు ఉచితంగా తగు సహాయం చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాయవరపు నానాజీ పాల్గొన్నారు.

## రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం

### కార్యక్రమంలో పాల్గొన్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

విశాఖపట్నం, అక్టోబర్ 22, (ప్రభాతవార్త)



భీమిలి నియోజక వర్గం జివిఎంసి 6వ వార్డులో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని 314 ఇళ్ళు తిరిగి జగనన్న మూడేళ్ల పరిపాలనా కాలంలో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగి తెలుసుకున్నారు. 6వ వార్డు గాయత్రినగర్, అంబేద్కర్ కాలనీలో ముత్తంశెట్టి దృష్టిలో పెట్టిన దీర్ఘకాలిక సమస్యలు గాయత్రినగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను మరమ్మతులు చేపట్టాలని, గాయత్రినగర్‌లో గత 15 ఏళ్ల క్రితం జెఎన్‌యుఆర్‌ఎం కాలనీకి కొత్తగా రంగులువేసి మరమ్మతులు చేయాలి. కొత్తబోరు నిర్మాణం చేపట్టాలి. దోమల బెడద అధికంగా వుండడంతో ఫామింగ్ చేయించాలి. వీధిలైట్లు వేయాలని ఈ సమస్యలు విని పరిష్కారం అయ్యేలా చేస్తానని సంపూర్ణ హామీ ఇచ్చిన ముత్తంశెట్టికి ప్రజలు ఆనందంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి కార్పొరేటర్‌లు వార్డు ఇంచార్జ్‌లు, వార్డు ప్రెసిడెంట్‌లు, ఆయా పదవుల్లో ఉన్నవారు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రేమ కాదు భూములపైన ప్రేమ

అనకాపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



అమరావతి పాద యాత్రపై ఉత్తరాంధ్ర మంత్రులు నిరసనలు తెలియజేయాని మంత్రులు నిరసనలు తెలియ జేయాలని వైసీపీ శ్రేణులకు బొత్స సత్యనారాయణ గుడివాడ అమర్నాధ్, ధర్మాన ప్రసాదరావు, గర్జనలను చేయడం రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం షాపులు బంద్ చేయమని పిలుపేనివ్వడం వైసీపీ ప్రభుత్వ మంత్రుల నియంతృత ధోరణికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వరరావు మంత్రులపై విరుచుకు పడ్డారు. విశాఖపట్నంలో విజయసాయిరెడ్డి ధర్మాన ప్రసాదరావు మాజీ సైనికుల పేరుతో అక్రమంగా దోచుకున్న భూములను నివారించడంలో చేతకాలేని ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధి గురించి అభివృద్ధి వికేంద్రీకరణ గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాల వల్లించిన రీతిలో ఉందని నాగజగదీశ్ వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి జరగాలంటే విశాఖ ఉక్కు కర్మాగారంతో పాటు విభజన చట్టంలో ఉన్న రైల్వే జోన్ పోలవరం ఎడమకాలువ నిర్మాణం మంజూరైన యూనివర్సిటీ కోసం సాధించడానికి ముందుకు తీసుకువెళ్లలేని అసమర్ధ మంత్రులు జగన్‌రెడ్డి ప్రాపకం కోసం తాడేపల్లి సూచనలతో ఉత్తరాంధ్రను అల్లకల్లోలం సృష్టిస్తున్నారని తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ మంత్రులపై మండిపడ్డారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులను నవరత్నాలకు వాడుకున్న మీరు అభివృద్ధికోసం మాట్లాడం సిగ్గుచేటు, గ్రామీణ ప్రాంతంలో రోడ్లు గుంతల పూడ్చులేని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మరో పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాధ్ అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి శాసనసభ్యులుగా ఏ పని చేయకుండా ఏటుకొప్కా తాండవ అనకాపల్లి షుగర్ ఫ్యాక్టరీలను ఆధునీకిరించకుండా తన పరిధిలో ఉన్న తుమ్మపాల వివి రమణ షుగర్ ఫ్యాక్టరీలను అమ్మకానికి పెట్టడం అమర్నాధ్‌కి సిగ్గు చేటు అనిపించడంలేదా అని రైతులు కార్మికులు ఉద్యోగులు ప్రశ్నింస్తున్న విషయం అమర్నాధ్ కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. అనకాపల్లి కశింకోట మండలం బయ్యవరం రెవిన్యూ పరిధోలో ఉన్న విస్సన్నపేట వద్ద వందలాది ఎకరాలు సదుని చేసి లేఅవుట్ వేసిన పెద్దలు కోసం దాని రహదారి నిర్మాణం కోసం ప్రభ్తువ కొండలు వాగులు గడ్డపోరంబోకులను ఆక్రమించుకున్నట్టు సాక్షాత్తు రెవిన్యూ అధికారులు గుర్తించిన మంత్రి అమర్నాధ్ వ్యహరిస్తున్నారని అన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు ధనాల విష్ణుచౌదరి రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి సరే సతీస్ బీసీ నాయకులు గుడాల సత్యనారాయణ పాల్గొన్నారు.

## తెలుగు భాష చరిత్రలో మరో అద్భుతమైన ఘట్టం

### ఆనంతచ్ఛంద సౌరభం గ్రంధావిష్కరణ

అల్లిపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త



ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్‌లోని వైవిఎస్ మూర్తి ఆడిటోరియం లో నండూరి రామకృష్ణ మాచార్య శతజయంతి ఘనంగా నిర్వహించారు. శనివారం శత కవికృత శతఛందోరీతి దశసహస్ర వైవిధ్యభరిత పద్యసంకలన పౌరస్త్వ్య మహా యజ్ఞమునకు మన విశాఖపట్నంలో లోని ఆంధ్రావిశ్వ విద్యాలయం వేదిక అయింది పద్యాన్ని ప్రేమించి పద్యాన్నే పంచిన మహానుభావులు నండూరి రామకృష్ణమాచార్యులు వారి శత జయంతి ఈ 2022వ సంవత్సరం వారి కోడలు తోపెల్ల పద్యకవిశిల్పి, నండూరి జయలక్ష్మీ ఆద్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జిఎస్ఎన్ రాజు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ ఆనంతచ్ఛంద సౌరభం గ్రంధావిష్కరణతో పాటు అంతమంది కవులను సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మరో ముఖ్యఅతిధి ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పివిజిడి ప్రసాదరెడ్డి పాల్గొని అనంతచ్ఛంద సౌరభం గ్రంధావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదివేల పద్యాలతో బాలసుబ్రశర్మ ప్రవృత్తి, లేదా ఫ్యాషన్‌గా తీసుకుంటూ ఇంత పెద్ద గ్రంధాన్ని వ్రాయడం చాల గర్వించదగ్గ విషయమన్నారు. ఈసభకు తనను పిలిచి మహోన్నతమైన ఈ గ్రంథం తన చేతుల మీదుగా ఆవిష్కరించడం తనను పిలిచినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ముందు ముందు ఈ గ్రంధంపై విద్యార్ధులకు పిహెచ్‌డికి ఉపయోగపడేలా ఉందని దానికి తాను ఈ గ్రంధానిన ఏయూలో విద్యార్ధులకు పరిశోధన చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి మాట్లాడుతూ ఇది ఒక అద్భుతమైన ప్రయోదగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేది. భావితరాలకు వారసత్వంగా మన పద్యవిద్యను లక్ష్య లక్షణ సమన్వితంగా అందించే యత్నం ఏ యూనివర్సిటీ యో అకాడమి చేయవలసిని ఉత్కృష్టమైన ప్రయత్నం బ్రహ్మశ్రీ తోపెల్ల బాలసుబ్రహ్మణ్యం శర్మ ఈ మహా యజ్ఞానికి పూనుకోవడం రోజుకు 15 గంటలకు పైగా పరిశోధన చేసే తాను సమన్వయ బాధ్యత తీసుకున్నానని అన్నారు.

## భావితరాలకు దేశ చరిత్రను చాటి చెప్పాలి

### పర్యావరణ రహిత సమాజమే లక్ష్యం - సన్‌లో ఫ్రీ దివాలీ సాంప్రదాయ వేడుకలు

అల్లిపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త



భావితరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు తెలియాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సన్ ఎడ్యుకేషన్‌ల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశాజాస్తి అన్నారు. సన్ బీచ్ క్యాంపస్‌లో ఫ్రీ దీవాళి వేడుకలను శనివారం సాయంత్రం విద్యార్థినీ విద్యార్థులు సమక్షంలో పర్యావరణ రహిత, సాంప్రదాయ వస్త్రధారణ, సాంప్రదాయ పిండి వంటలు ఆద్యాంతం కన్నుల పండుగ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటితరం విద్యార్థుల విద్యార్థులకు ఘన చరిత్ర కలిగిన భారతదేశ సంప్రాదాయలను చాటిచెప్పాలని ఉద్దేశంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. పర్యావరణ రహితం సమాజమే లక్ష్యంగా తాము కృషి చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులు సైతం ఇటువంటి వేడుకల్లో పాల్గొని తమదైన ప్రతిభా శైలిని ప్రదర్శించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య, సుస్మిత, ప్రేమ్ జీబు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా కాలుష్యం నుంచి ఊర చెరువుకు రక్షణ కల్పించండి

### రైతులతో పాటు సిఐటియు నాయకుల ధర్నా

పరవాడ, అక్టోబర్22, ప్రభాతవార్త



ఊరచెరువును ఫార్మా కాలుష్యం నుండి రక్షించండి అంటు రైతులతో కలసి సిఐటియు నాయకులు చెరువు వద్ద ధర్నా నిర్వహించారు. శనివారం స్థానిక ఊరచెరువు క్రింద పంటలు పండించే రైతులతో పాటు సిఐటియు నాయకులు ఫార్మా కాలుష్యంతో నిండిపోయిన ఊర చెరువును ప్రక్షాలన చేయాలని కోరుతున్నా పట్టించుకునే నాధుడే లేదని అన్నారు. ఇప్పటికే ఊర చెరువు నీటి కాలుష్యంతో పాటు వాయు కాలుష్యం భారిన కూడా పడిందని అన్నారు. ఫార్మా వ్యర్థాలను ఇష్టం వచ్చినట్లు బయటకు వదిలివేయడంతోనే చెరువు నీరు కాలుష్యం పెరిగిపోయిన మిగిలిన చెరువుల్లోకి కూడా ఫార్మా వ్యర్ధ జలాలు వెళ్లడంతో వాటిలో కూడా కాలుష్యం పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేసారు. వెంటనే ఊర చెరువు కాలుష్యం భారిన పడడానికి కారణమైన వారిపై కేసులు నమెదు చేసి చెరువులను రక్షించాలని తామంతా కోరుతున్నామని అన్నారు. ఈ ధర్నాలో సిఐటియు నాయకులు గణిశెట్టి సత్యనారాయణ, గోపి, పి.చిరంజివి, పైల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు పేరు నమోదు చేసుకోవాలి

### పట్టభద్రులకు ఓటరు నమోదు ఫారాలను అందజేసిన టిడిపి ప్రతినిధులు

పాడేరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు ఆదేశాలు మేరకు ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపర్చిన అభ్యర్థి గాడు చిన్నికుమారి లక్ష్మి విజయానికి పట్టభద్రులంతా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, జిసిసి మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రూరల్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమం అల్లూరి జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించారు. పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా పాడేరు పట్టణంలో ఉన్న శ్రీ అక్షర పబ్లిక్ స్కూల్, శ్రీ మోదమాంబ హైస్కూల్, పాడేరుప్రభుత్వ డిగ్రీకళాశాల, పాడేరు సెయింటెన్స్ ఇంగ్లీషుమీడియం కాన్వెంట్‌లలో పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా టిడిపి ప్రతినిధుల బృందంపర్యటించారు. ఈ సందర్భంగా పట్టభద్రులతో జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలపై వారిలో అవగాహన కల్పించారు. అంతేకాకుండా అర్హత గల ప్రతీ ఒక్క పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదుగా తమ పేర్లను నమోదు చేసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బొర్రా నాగరాజు, మాజీ జిసిసి చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్, టిడిపి రూరల్ జిల్లా అధికార ప్రతినిధి, సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు విజ్ఞాప్తి చేసారు. పట్టభద్రులందరికీ ఓటరు నమోదు పత్రాలను టిడిపి ప్రతినిధులు అందజేసి ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని కోరారు. పట్టభద్రులంతా ఓటరుగా పేరు నమోదు చేసుకొని సమస్యలను మండలిలో ప్రస్థావించి పరిష్కారం కోసం కృషిచేసే టిడిపి బలపర్చిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి గాడు చిన్నికుమారి లక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బొర్రా నాగరాజు, ఎంవివి ప్రసాద్, కొట్టగుల్లి సుబ్బారావు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి, చింతపల్లి తెలుగుదేశం పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు బేరా సత్యనారాయణ, పాడేరు నియోజకవర్గ బిసిసెల్ అధ్యక్షులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రొబ్బిరాము తదితరులు పాల్గొన్నారు.



## వైద్యసేవలో విప్లవాత్మకం ఫ్యామిలీ డాక్టర్

### ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ నరసింగరావు



పాడేరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ఆంధ్రరాష్ట్రంలో ఉన్న అన్నివర్గాల ప్రజలకు వైద్య సేవలు అందించడంలో వైసిపి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భారతదేశంలోనే ప్రధమ స్థానంలో నిలిచారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నరసింగరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక విలేకరులతో డాక్టర్ నరసింగరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు వైద్య సేవలు అన్నివేళలా అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఫ్యామిలీ డాక్టర్ విధానంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యరంగంలో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా నిర్ణయాలు తీసుకుంటున్నారని డాక్టర్ నరసింగరావు అన్నారు. భారత దేశంలో ఎక్కడాలేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గిరిజన ప్రాంతంలో ఫ్యామిలీ డాక్టర్ విధానం ట్రయల్ రన్ ప్రారంభించడం ఈ ప్రాంత గిరిజనుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ నరసింగరావు అన్నారు. ట్రయల్ రన్ ప్రక్రియలో చిన్నిచిన్న సమస్యలు పరిష్కరించి త్వరలో పూర్తి స్థాయిలో గిరిజనప్రాంత ప్రజలకు అందుబాటులోకి రానుందని డా. నరసింగరావు తెలిపారు. అంబులెన్స్‌లో 60 రకాల మందులు 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారని వైద్యలు ఆయన తెలిపారు. గర్భిణీలకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. గర్భవతులకు, బాలింతలకు యాంటీనేటర్ పరీక్షలు, పోస్టునెటల్‌ఎ నరీక్షలు నిర్వహిస్తారని డా. నరసింగరావు తెలిపారు. నవజాత శిశు సంరక్షణ సేవలు అందిస్తారన్నారు. అంగన్‌వాడీలను సందర్శించి రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి అవసరమైన వైద్య సేవలు ఈ ఫ్యామిలీ డాక్టర్ విదానంలో ఉందన్నారు. గ్రామాల్లో మంచాన పడిఉన్న వృద్ధులకు, వికలంగులకు, ధీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారి ఇళ్లకు వెళ్లి వైద్య సేవలు ఈ అంబులెన్స్ సిబ్బంది ద్వారా అందిస్తారని ఆయన తెలిపారు. గిరిజనులకు ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వృద్ధులు, వికలాంగులకు, మంచానికే పరిమితం అయిన వారికిఫ్యామిలీ డాక్టర్ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గిరిజనులకు అన్ని వేళలా వైద్యం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు గిరిజన ప్రాంతంలో అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అన్నారు. అల్లూరి జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో సుమారు 500 కోట్ల రూపాయలతో మెడికల్ కాలేజీ మంజూరు చేసి శరవేగంగా మెడికల్ కాలేజీ నిర్మాణపనులు పూర్తి చేసి ఈ ప్రాంత గిరిజనులకు వైద్యసేవలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తున్న ఏకైక సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గిరిజన పక్షపాతిగా ఉన్నారని డా. నరసింగరావు అన్నారు. గిరిజనులంటే సిఎం కు ఎంతో ప్రేమాభిమానం ఉందని వారి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ నరసింగరావు తెలిపారు.

## అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌ను కలిసిన మానవ హక్కుల నేరనిరోధక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కృష్ణకుమారి

పాడేరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కు మార్‌ను మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు కమిడి కృష్ణకుమారి, అల్లూరి జిల్లా అధ్యక్షులు పెనుమాల ధర్మ జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యా ధపూర్వకంగా శని వారం కలిసారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు కమిడికృష్ణకుమారి ఎస్పీ సతీష్‌కుమార్‌తో మాట్లాడుతూ గిరిజనప్రాంతంలో బాల్యవివాహాలపై పోలీస్ వాఖ అవగాహన కల్పించాలన్నారు. అల్లూరి జిల్లాలో స్త్రీలకు భరోసాకేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎస్పీ సతీష్‌కుమార్‌ను కోరినట్టు కృష్ణకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ఎసి మెంబర్ పి.సింహాచలం పాల్గొన్నారు.

## లోచలిపుట్టు ఆశ్రమ బాలుర వసతి గృహంలో గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు కొండలరావు రాత్రి బస

పాడేరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు గిరిజన సంక్షే మ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు గిరిజన సంక్షమ ఆశ్ర మపాఠశాల్లో ఆకస్మిక తనిఖీలు చేయడమే కాకుండా ఆశ్రమ వసతి గృహాల్లో సైతం రాత్రి పూట బస చేస్తూ గిరిజనవిద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందా లేదా అలాగే నాణ్యమైన భోజనం విద్యార్థులకు పెడుతున్నారా లేదా అనేదానిపై స్వయంగా ఆశ్రమాలకు వెళ్లి తెలుసుకోవడానికి తనిఖీలు విస్తృతంగా చేపడుతున్నారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు జిల్లా కేంద్రంలో ఉన్న లోచలిపుట్టు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఆశ్రమ పాఠశాలను గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా సందరి ్శంచారు. గిరిజన విద్యార్థులకు మెనూ సక్రమంగా పెడుతున్నారా లేదా అలాగే రాత్రి పూట ఉపాధ్యాయులు విధ్యాబోధన ఏవిధంగా చేస్తున్నారనే దానిపై స్వయంగా డిడి కొండలరావు విద్యార్థులను అడిగితెలుకున్నారు. అలాగే విద్యార్థులకు పెడుతున్న భోజనం నాణ్యతో కూడుకుందా లేదా అనేది విద్యార్థులతో కలిసి స్వయంగా భోజనం చేసి పరిశీలించారు. డిడి కొండలరావు లోచలిపుట్టు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో రాత్రి వసతి గృహంలోనే బస చేసి వసతిగృహం హెచ్ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి అక్కడే నిద్రించారు. శనివారం ఉదయం 5.30 నిమిషాలకు డిడి కొండలరావు నిద్రలేచి విద్యార్థులకు ఫిజికల్ యాక్టివిటీస్‌తో పాటు డ్రిల్ నిర్వహించారు. డిడి లోచలిపుట్టు బాలుర గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నిర్వాహణ. విద్యాబోధన, మెనూ అమలుపై సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఇన్‌చార్జి వార్డెన్ చిట్టిబాబు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన సంకల్పం దిశగా గడప గడపకు వెళ్తున్నాం

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల అక్టోబర్ 22, ప్రభాతవార్త



నూతన సంకల్పం దిశగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చురుకుగా జరుగుతుందని ప్రజలు ప్రభుత్వానికి నీరాజనాలు అందిస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజైన శనివారం మాడుగుల మోదమాంబ కాలనీలో ఉత్సాహంగా కార్యక్రమం జరిగింది. గడపగడపకు ఎండను సైతం లెక్కచేయకుండా తిరిగిన ఆయన ప్రజల సమస్యలను వింటూనే వాటిని అక్కడికక్కడే ప్రశ్నించే దిశగా అధికారులను అప్రమత్తం చేస్తూ మరోపక్క ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ గడిచిన మూడేళ్ల కాలంలో ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి ఎంత లబ్ది గురించి అనే విషయాలను వివరిస్తూ రానున్న రోజుల్లో కూడా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆ దిశగా ప్రతి ఒక్కరు ఆశీర్వాదం అందించాలని కోరారు.

**అంగన్వాడీలో సందడి.....**

ఈ సందర్భంగా కాలనీలో గల అంగన్వాడీ కేంద్రంలో మంత్రి చిన్నారులతో కలసి సందడి చేశారు. వారితో పాటు కింద కూర్చుని పిల్లలను చాకచక్యంతో మచ్చిక చేసుకుని వారితో సరదా మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రం వారికి అందిస్తున్న వసతులపై తనదైన శైలిలో అడిగి తెలుసుకున్నారు.

**ప్రతి గడపలో ఆనందమే.....**

మంత్రి ముత్యాలనాయుడు రాకతో మడుగుల గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. తమ ప్రియతమ నేత వస్తున్నాడని ప్రజలు ఘనంగా స్వాగతిస్తూ మురిసిపోయారు. తొలుత స్థానికంగా ఉన్న దర్గాలో ముస్లిం సోదరులతో కలిసి రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని, సీఎం జగన్, డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు. ప్రతి ఒక్కరూ మంగళహారతులు అందిస్తూ శాలువలతో సత్కారాలు చేస్తూ పూల వర్షం, డప్పుల మోతతో హారెత్తించారు. లబ్దిదారులతో అమలవుతున్న సంక్షేమ పథకాలను మంత్రి వివరించి చెప్పగా, వారు సీఎం జగన్ వల్లే పథకాల అందుకుంటున్నామని మంత్రికి వివరించారు. అనంతరం కాలనీలో కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.30లక్షల నిధులు ఇవ్వనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా స్థల పరిశీలన జరిపారు. ఉత్తమ సేవలు అందిస్తున్న వాలంటీర్ టి.నరేష్‌ని అభినందించి శాలువతో మంత్రి సత్కరించారు. మొత్తం మీద ఉదయం నుంచి రాత్రి వరకు అలుపెరగకుండా ఉత్సాహంగా కార్యకర్తలు నాయకులు వెంట రాగా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఒక పండుగ వాతావరణం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీ.రామధర్మజ, ఉపాధ్యక్షుడు టి.రాజారామ్, జడ్పిటిసి కె.రమణమ్మ, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, సహకార సంఘం అధ్యక్షుడు పి.వెంకట్రావు, ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, షేక్ ఉనిషా బేగం, వార్డు సభ్యులు జై వరహాలు, ఎస్.జ్యోతి, వి.గణేష్, ఎస్ సత్తిబాబు, ఎం.కోడూరు సహకార సంఘం అధ్యక్షుడు గొల్లవిల్లి రాజేష్, ఎం కోటపాడు సర్పంచ్ సేనాపతి గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సేనాపతి కొండలరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ఓఎస్ డి నాయుడు, ఎండిఓ మీనా కుమారి, తాహసిల్దార్ పీవీరత్నం, ఉప తహశీల్దార్ సత్యనారాయణ, పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**సామూహిక శ్రీమంతాలు...**

గడప గడపకు పర్యటనలో భాగంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు, గర్భిణులను మంత్రి ఆశీర్వదించి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, పుట్టబోయే బిడ్డలకు వైసీపీ ప్రభుత్వం పసిప్రాయం నుండే అన్ని విధాల అంగన్వాడీ విద్య నుండి పీజీ వరకు వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు.

## ప్రమాద బాధితున్ని పరామర్శించిన బూడి

మాడుగుల అక్టోబర్ 22 ప్రభాతవార్త



మాడుగుల మండలం ముకుందపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పెమ్మి శ్రీనివాసరావు 18న ప్రమాదానికి గురై గాయపడ్డారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు వారిని పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వి.రామధర్మజ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బూడి

మాడుగుల అక్టోబర్ 22 ప్రభాతవార్త



మాడుగుల మండలం ముకుందపురం గ్రామ సర్పంచ్ కర్రి గణేష్ చిన్నాన్న కర్రి రాజ బాబు (61) ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించారు. శనివారం రాత్రి వారి అకాల మరణానికి మంత్రి డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు చింతిస్తూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామధర్మజ, ఓఎస్డి ఎం పోలినాయుడు, ఎం కోడూరు సర్పంచ్ గొల్లపల్లి సంజీవరావు, ఎం కోటపాడు సర్పంచ్ ఎస్ గంగాధర్ తదితరులు ఉన్నారు.

## పాడేరు ఘాట్‌లో బస్సు కారు ఢీ

పాడేరు, అక్టోబర్22, ప్రభాతవార్త



శనివారం పాడేరు ఘాట్ వినుప్రపు మలుపు వద్ద విశాఖ నుంచి పాడేరు వస్తున్న కారు పాడేరు నుంచి విశాఖ వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీ కొన్నాయి. అయితే కారు ముందు భాగం అంతా ధ్వంసం అయింది. బస్సులో 20 మంది ప్రయాణికులు ఉండగా ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.

## ప్లాస్టిక్ రహిత సమాజం మనందరి బాధ్యత

యలమంచిలి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



ప్రస్తుత ప్రపంచంలో ప్లాస్టిక్ వినియోగాన్ని విస్మరించినప్పుడే అనారోగాల బారిన పడమని శనివారం పట్టణంలో రైల్వే స్టేషన్ రోడ్డులో ప్రభుత్వ బాలుర పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోర్టు పేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత వ్యాపారానికి ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటరీ సిబ్బంది మాట్లాడుతూ పర్యావరణ రీత్యా తగు జాగ్రత్తలు తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని విద్యార్థులతో అన్నారు. ప్లాస్టిక్ అనేవాన్ని గుర్తిస్తూనే మనం దాన్ని నివారణ త్రించినప్పుడు మాత్రమే ఈ అందమైన పర్యావరణాన్ని ముందు తరాల వాళ్ళకు బాధ్యతగా అందించగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డు శానిటరీ సెక్రటరీలు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయి స్వాధీనం

చింతపల్లి (నర్సీపట్నం) అక్టోబర్ 22 ప్రభాతవార్త



అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని, గంజాయి ద్రావణాన్ని స్వాధీనం చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసామని నర్సీపట్నం ఎస్ఐ సాయికుమార్ అన్నారు. శనివారం ఆయన అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా గుంటూరు జిల్లాకు చెందిన ముగ్గురు వ్యక్తుల నుంచి గంజాయి ద్రావణం 950 మి.లీ, ఎండు గంజాయి 2కి.లో, పట్టుబడిందన్నారు. పట్టుబడిన గంజాయిని, రెండు మొబైల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను రిమాండ్ కు తరలించామని అన్నవరం ఎస్ఐ తెలిపారు.

## గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతం

ముంచంగిపుట్టు, అక్టోబర్ 22 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు ముంచంగిపుట్టు మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతం చేస్తూ నమోదుకు వచ్చిన అప్లికేషన్స్ పరిశీలన చేసి ఆన్‌లైన్ చేయు నిమిత్తం మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నర్సమ్మకి అందించడం జరిగింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం సుధాకర్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలియ పరచడమైనది. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్లు, నీలకంఠ, గంగాధరం, పార్టీ నేతలు, అప్పారావు, తిరుపతి, రాంప్రసాద్ పులిరాజు, దాసు,ప్రసాద్, పెదబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్న సమారాధన, ప్రత్యేక పూజలు

నక్కపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



దుర్గాదేవి ఉత్సవాలు ముగింపు సందర్భంగా మండల కేంద్రమైన సంతవద్ద ఉన్న అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శనివారం భారీగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆలయ ధర్మకర్త అల్లాడ సత్య నారాయణ దంపతులు ప్రత్యేక పూజలనంతరం చుట్టు ప్రక్కల భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని అన్నసమారాధనలో పాల్గొన్నారు. ఈ సమారాధనకు పట్టణానికి చెందిన రాజకీయ ప్రముఖులు హాజరయ్యి ప్రసాదాలు స్వీకరించారు.

## పారదర్శకంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ల బదిలీలు

### మేయర్‌కు కృతజ్ఞతలు తెలిపిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ల అసోసియేషన్

### నగర పారిశుద్ధ్యానికి కృషి చేయండి : మేయర్ గొలగాని హరివెంకటకుమారి

ఆరిలోవ, అక్టోబర్ 22, ప్రభాతవార్త



నగర పారిశుద్ధ్యానికి విశేష కృషి చేయాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. ఈమేరకు శనివారం శానిటరీ ఇన్‌స్పెక్టర్స్ అసోషియేషన్ సభ్యులు మేయర్ క్యాంపు ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలుసుకొని శానిటరీ ఇన్సిస్పెక్టర్ల బదిలీలు పారదర్శకంగా నిర్వహించేందుకు కృషి చేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ శానిటరీ ఇన్‌స్పెక్టర్ల బదిలీ పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని, ఇందులో ఎటువంటి పైరవీరులు లేకుండా సజావుగా జరిగాయని తెలిపారు. ఇనస్పెక్టర్‌లందరూ పారిశుద్ధ్య నిర్వహణలో నిబద్ధతతో పని చేస్తూ నగర సుందరీకరణ కొరకు పాటుపడాలని తద్వారా నగరాన్ని స్వచ్ఛ సర్వేక్షన్‌లో మొదట ర్యాంకులో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. ఇటీవల నగరానికి స్వచ్ఛ సర్వేక్షన్‌లో మూడో ర్యాంక్ రావడంతో ఢిల్లీలో ఆ అవార్డును అందుకున్నానంటే ఆ ఘనత పారిశుద్ధ్య కార్మికులు శానిటరీ ఇన్సిస్పెక్టర్లు, సూపర్వైజర్లుపై అధికారులు కృషి ఉందన్నారు. అనంతరం శానిటరీ ఇన్సిస్పెక్టర్లు అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ విశాఖని చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు అహోరాత్రులు సేవలందిస్తామన్నారు. విశాఖను స్వచ్ఛ సర్వేక్షన్‌లో మొదటి ర్యాంకు సాధించేందుకు కష్టపడి పని చేస్తామని మేయర్‌కు తెలిపారు.

## పంచాయతీ రోడ్డును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

చోడవరం, అక్టోబరు 22, ప్రభాతవార్త



పంచాయతీ రోడ్డును ఆక్రమించి గాలిగోపురం నిర్మాణాంపై తక్షణ చర్యలు తీసుకోవాలంటూ చోడవరం పంచాయతీ ఎంపీటీసీ కొట్నాపు రూపాదేవి, పంచాయతీ వార్డుమెంబర్లు గొర్లె వెం కటలక్ష్మీకృష్ణ, రొంగలి మంగ, బలపూడి పూడిరత్నం, తానవరపు శ్రీనివాస్, పట్నాల సంతోష్‌వరహ నాగేశ్వరరావు, రొంగలి దివ్య, వేచలపు అప్పలనాయుడులు పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. చోడవరం పంచాయతీ పరిధిలో శ్రీశ్రీశ్రీ స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన అభివృద్ధి పనులు జరుగుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా తూర్పు వైపున గాలిగోపురం నిర్మాణం జరుగుతున్న సంగతి తెలిసిందే. తూర్పు వైపున నిర్మించిన గాలిగోపురం దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన స్థలంతోపాటు పంచాయతీకి చెందిన కోటవీధి గండి కాలనీ మరియు కోటదిబ్బల ప్రాంతాలకు వెళ్లే రహదారిగా సుమారు రెండువేల మందికి పైగా జనాభా కలిగిన ప్రాంతానికి ప్రధానే రహదారిగా సీసీ రోడ్డును ఉపయోగిస్తున్నారు. ప్రస్తుత నిర్మాణానికి అదనంగా మెట్లు కట్టే సమయంలో రోడ్డు పూర్తిగా ఆక్రమణకు గురై అసలు రోడ్డే లేని పరిస్థితి ఏర్పడే విధంగా నిర్మాణం జరుగుతుంది. అయితే పంచాయతీ నుంచి ఎటువంటి అనుమతులు పొందకుండా దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్మాణం చేయుచున్నారు. మరియు మేడు సదరు శాఖ అధికారులను ప్రశ్నించగా పంచాయతీ స్థలంలో నిర్మాణం చేయుచున్నారు. కావున అందుకు బదులుగా మా దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన సర్ హార్డింజ్ రెస్ట్ హౌస్‌కు ఉత్తర దిశగా భీమునిపట్నం-నర్సీపట్నం రోడ్డుకు ఆనుకుని వున్న స్థలాన్ని పంచాయతీ రోడ్డు నిర్మాణం నిమిత్తం కేటాయిస్తామని బదులిచ్చారు. పంచాయతీ స్థ లాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖకు కేటాయిస్తున్నట్టు గాని, దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన స్థలాన్ని పంచాయతీకి బదలా యిస్తున్నట్టుగాని ఎటువంటి ఉత్తర్వులు లేవు. పై వ్యవహారం పూర్తిగా అనధికారంగా జరుగుతున్నందున భవిష్యత్‌లో కోటవీధి, గండి కాలనీ మరియు కోటదిబ్బల ప్రాంతాలకు వెళ్లే రహదారికి ఇబ్బంది కలిగే పరిస్థిథి ఏర్పడే ప్రమాదం వుంది. తక్షణ ఈ పనులపై అధికారంగా చర్యలు చేపట్టాలని ప్రజాప్రతిని ధులుగా కోరుతున్నామన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని పైన పేర్కొన్న పంచాయతీ వార్డుమెంబర్లు కోరారు.

## ప్రభుత్వానికి ప్రజలకు సంక్షేమ సమిదులు..

### గ్రామ వాలంటీర్లు.. జెడ్పిటీసి గిరిబాబు

గొలుగొండ అక్టోబర్ 22, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షమ పథకాలు అమలులో గ్రామ వాలంటీర్లు సమిదులుగా పనిచేస్తున్నారని జెడ్పిటీసి సుర్ల వెంకట గిరిబాబు అన్నారు. మండలపరిషత్‌లో గ్రామవాలంటీర్లుతో ఏర్పాటు చేసిన సమీక్షా సమా వేశంలో జెడ్పిటీసి మాట్లా డుతూ ఎమ్మెల్యే ఉమాశంకరగణేష్ అదేశాలతో ఈ సమీక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మీరు అందించ సేవలుతోనే ప్రభుత్వంపై ప్రజా విశ్వాసంకు కోలమానం అన్నారు. మరింతగా ప్రభుత్వ సేవలు ప్రజలకు అందిచేందుకు కృషిచేయాలని సూచించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మెహరెడ్డి గ్రామ వాలంటీర్లును నియమించి వారి ద్వారా పాలలను ప్రారంభించారన్నారు. ఇంతటి ప్రాముఖ్యతను వాలం టీర్లుకు కల్పించి ప్రభుత్వంకు సమిదులుగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతీ ఇంటికి అనుసం దానంగా ఉన్న గ్రామ వాలంటీర్లు పథకాలను తెలియ జేయాలన్నారు. అనతరం ఎంపిపి గజ్జలపు మణికుమారి మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయితీల్లో గ్రామ వాలంటీరుల తమకు అప్పగించిన పనులు సకాలంలో పూర్తిచేసి ప్రభుత్వంపై ప్రజలకు మంచి అభిప్రాయాన్ని కల్గించాలన్నారు. ఇంత పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని లబ్ధిదారులకు తెలిసేలా చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని తెలియ జేయాలన్నారు. ఇందుకు గ్రామ వాలంటీర్లు రాబోవురోజుల్లో మరింత చురుకుంగా వ్యవహరించాలని అమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుర్ల అదినా రాయణ,వైస్ఎంపిపి భర్త జక్కు అప్పలస్వామి నాయుడు, 27 గ్రామ పంచాయితీల వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రతిభకు క్రీడలను వేదికగా మలుచుకోవాలి

గొలుగొండ అక్టోబర్ 22, ప్రభాతవార్త



విధ్యార్థులు క్రీడల్లో రాణించేందకు ఇంటు వంటి వేదికను లక్ష్యం గా మందకు సాగాల న్నారు. ఎఎల్ పురం స్కూ లు కాంప్లక్సులో నిర్వహి స్తున్న స్కూలు గేమ్స్ పోటీల్లో అమె ముఖ్య అతిధిగా పాల్గొని విదా ర్యర్థులకు పలు సూచనలు అందించారు. అలాగే ప్రభుత్వం అధ్వర్యంలో నిర్వహిస్తున్న అటలపోటీల్లో తమ క్రాడాస్ఫూర్తిని చాటి అగిన వేదికలకు చేరేలా కృషిచేయాలన్నారు. ఇంటు వంటి అవకాశాలు ఈ ధశలోనే అభిస్తాయని అన్నారు. సుమారు 300మంది విద్యార్లులు 8హైస్కూళ్లు,కస్తూరిభా పాఠశాల,గురుకుల పాఠశాల నుండి పాల్గొన్నారు. వీరికి రెండు రోజులుగా మండల స్థాయి అటల పోటీలు జరిపిస్తున్నారు, వీటిలో విజేతలను డివిజన్ స్థాయికి పంచడం జరుగుతుందని పిడి రమణ,లోవరాజు,లోచల రమేష్,నూకరాజు,నర్సి ంగరావు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## భూముల సర్వే ఎందుకంటే...

5వపేజీ తరువాయి

పరిష్కరించిరికార్డులను ప్రక్షాళన చేయటం కోసం రాష్ట్రంలో భూములన్నీ సమగ్రంగా రీ సర్వే చేసి భూయాజమానులందరికీ శాశ్వత హక్కులు కల్పిస్తామని వైఎస్సార్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొంది. ఈ హామీ అమలులో భాగంగా శాశ్వత భూహక్కుల చట్టాన్ని తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం రీసర్వేకు ప్రణాళిక రూపొందించింది. భూముల సమగ్ర సర్వే భూవివాదాలకు శాశ్వత పరిష్కారంగా రీ సర్వే 3 దశల్లో రాష్ట్రమంతా పూర్తి రైతులపై పైసా భారం లేకుండా ప్రభుత్వమే వ్యయం అని తెలిపారు. సర్వే రాళ్ళ ఖర్చు కూడా సర్కారుదే ప్రతి సర్వే నంబరుకూ పక్కాగా సరిహదుల నిర్ధారణ పొలంగట్ల వివాదాలకు తెర వాస్తవ భూమి ప్రకారమేరికార్డుల డిజిటలైజేషన్ మోసాలకు ఆస్కారం లేకుండా మూడు నాలుగు చోట్ల భద్రపరిచే వ్యవస్థ భూముల రీసర్వే ఒక మహాయజ్ఞంగా లాగా 15వేల మంది సర్వేయర్లతో కోట్ల రూపాయల వ్యయంతో కొనుగోలు చేసిన అత్యాధునిక పరికరాలు సహాయంతో చేస్తోంది. ప్రభుత్వం ఆధునిక టెక్నాలజీ కోర్స (కంటిన్యూస్ ఆపరేటింగ్ రిఫరెరన్స్ సిస్టం) బేస్ సిస్టంను తీసుకొచ్చి విమానాలను, హెలికాప్టర్‌లను సైతం ఉపయోగిస్తూ డ్రోన్లను, రోవర్లను వాడుతున్నారు. నవంబర్ 1, 500 గ్రామాల్లో 17వేల పై చిలుకు గ్రామాలకు నవంబరు నెలలో 1,500 గ్రామాలలో సర్వే పూర్తిచేసి, హద్దులు రీ మార్క్ చేసి అక్కడ ఉన్న సమస్యలు పరిష్కరించి అందరికీ భూ హక్కు పత్రాలు ఇచ్చే కార్యక్రమం మొదలుపెట్టింది జగన్ ప్రభుత్వం. ఇవన్నీ పూర్తి చేసి ఆయా గ్రామాల్లోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఉండేటట్టుగా అడుగులు వేస్తున్నారన్నారు. నవంబర్ నుంచి 15 వందల గ్రామాలతో మొదలుపెట్టి ప్రతి నెలా కొన్ని వందల గ్రామాలను యాడ్ చేసుకుంటూ వెళ్ళుతుందని ప్రభుత్వం. వచ్చే ఏడాది (2023) చివరి నాటిక మొత్తం 17వేల పై చిలుకు గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తోంది మా జగన్ ప్రభుత్వం అని లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## పేదోడి సొంతింట కల సాకారం

5వపేజీ తరువాయి

ఇస్తున్నట్టు ఆయన వివరించారు. పట్టణీకరణ ఒక సమస్య కాకుండా అవసరంగా భావించాలన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ, ఉమ్మడి విశాఖలో అర్హులైన లబ్దిదారులను గుర్తించి గృహలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గృహాలతో పాటు లబ్దిదారులు నివసించేందుకు వీలుగా రోడ్లు, కాలువలు, విద్యుత్, మంచినీరు, కనీస మౌళికసదుపాయాలు ఏర్పాటు చేసినట్టు వివరించారు. టిడ్కో ఛైర్మన్ జె.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, 300 చదరపు అడుగుల ఫ్లాట్ విలువ రూ.6.55లక్షలకు, కేంద్ర ప్రభుత్వం రూ.1.50లక్షలను, మిగిలిన మొత్తం రూ.5.05లక్షలను ఏపీ ప్రభుత్వమే సబ్సిడీ ఇస్తోందని పేర్కొన్నారు,. కేవలం ఒక్క రూపాయికే లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 24,192 ఫ్లాట్లకు.. ఇంతవరకు 5,847 ఫ్లాట్లకు రిజిస్ట్రేషన్ పూర్తయిందన్నారు. ప్రస్తుతం 2,632 ఫ్లాట్లను, ఈ ఏడాది చివరిలో రెండవ దశలో మూడు లోకేషన్లలో 5,336 ఫ్లాట్లను, వచ్చే ఏడాది 17 లోకేషన్లలో 16,224 ఫ్లాట్లను లబ్దిదారులకు అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు వివరించారు. ఈ సమావేశంలో ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, రవీంద్రబాబు, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, టిడ్కో ఎండీ శ్రీధర్, టిడ్కో డైరెక్టర్ నాగేశ్వరి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, కార్పోరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికులకు బెయిల్ మంజూరు

5వపేజీ తరువాయి

పవన్‌కళ్యాణ్ ముందుంటారన్నారు. ప్రజలు పక్షణ ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలపై పోరాటానికి జనసేన పార్టీ ముందడుగు వేస్తుందన్నారు.న్యాయవిభాగానికి పాధభివందనం చేసుకుంటున్నామన్నారు. క్రిమినల్స్ రాజ్యమేలుతుంటే అమాయకులు, సామాన్యులు జైల్లోనే ఉంటున్నారని, రాబోయే రోజుల్లో న్యాయపరమైన యుద్దన్ని సైనికులుగా పోరాడి ముందుకు వెళ్తామన్నారు. మాకు సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రెండేళ్ళ చిన్నారి నుండి ఓ తల్లిని దూరం చెయ్యడం అన్యాయమన్నారు. ఈ నెల 15వ తేదిన జరిగిన ఈ ఘటనలో జనసైనికులను, వీరమహిళలను అర్ధరాత్రి వేళల్లో అరెస్టు చేయడం అన్యామన్నారు. వైసీపీ గర్జన విఫలం మవ్వడం జీర్ణించుకొలేక.. పవన్ కళ్యాణ్ జనసమోహాన్ని చూసి వైసీపీ నేతలు ఉర్వలేక అక్రమ కేసులు పెట్టారని తెలిపారు. రానున్న రోజుల్లో న్యాయపరంగా చట్టాన్ని లోబడి ఉంటామని, అదే విధంగా మాపై పెట్టిన దొంగ కేసులను ఎదురుకుంటామని రానున్న రోజుల్లో జగన్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉందన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రారంభం

గొలుగొండ అక్టోబర్ 22, ప్రభాతవార్త



జుప్రభుత్వం నూతనం ప్రవేశపె ట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో కొంగసింగిలో డాక్టర్ ప్రణతి ప్రారంభించారు. పల్లేల్లో మరింత మెరుగైన వైద్యసేవలు అందించే ఉద్దేశంలో 104 స్థానంలో నెలలో ఒక్క రోజు ప్రతీ పంచాయితీలో వైద్యశిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 80మంది రోగులకు వైద్య పరిక్షలు నిర్వహిచినట్లు తెలిపారు. వైద్య సిబ్బంది,సచివాలయం సిబ్బంది,గ్రామ పెద్దలు,రోగులు పాల్గొన్నారు.

## బ్రిక్ వాల్ డెవెలోపర్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఆశ్రమంలో పిల్లలకు భోజనాలు


అల్లిపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



బ్రిక్ వాల్ డెవెలోపర్స్ కంపెనీ యాజమాన్యం శనివారం నాడు ఆనంద మార్గ్ ఆర్ఫానైజ్ హోం లో పిల్లలకు భోజనాలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక ్టర్ గసాడా జెన్నిఫర్,సీఈఓ ఎనుగంటి ధనరాజ్ మాట్లాడుతూ సంస్థ నుంచి ఇటువంటి సేవా కార్యక్మాలు ప్రతి వారం జరుపుతామని మా సంస్థ ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తామని అలాగే మధ్యతరగతి కుటుంబాలకు ఇల్లు కొనుక్కోవాలని ఆశ ఉన్నవాళ్ళకి ఇండపెండెంట్ హౌస్ కేవలం 35 లక్షలకే ఇస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ పార్టనర్ రొంగలి శ్రీనివాస్‌రావు, ఎల్ శివరాం, కె శివ, ఎస్ సంపత్, షేక్ మోతీలాల్ ఎన్ దియా, ఏ ప్రియ పాల్గొన్నారు.

## ఎంఆర్‌పేటలో రెండు పూరిళ్లు దగ్ధం

నక్కపల్లి,అక్టోబర్22,ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు ముకుందరాజుపేటలో హఠాత్తుగా చెలరేగిన మంటలకు రెండు పూరిళ్లు దగ్ధమయ్యాయి. శనివారం రాత్రి బొద్దపు రమణమ్మ, అప్పారావు ఊరు శివార్లలో నివాసముంటున్నారు. మంటలు వ్యాపించడంతో పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో 2 లక్షల ఆస్థినష్టం సంభవించింది. మంటలను నక్కపల్లి అగ్నిమాపక సిబ్బంది అదుపు చేసింది.

## ఎమ్మెల్యే దృష్టికి రైతుల సమస్యలు

### - పరిష్కారానికి కృషిచేస్తా

### - గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి, అక్టోబర్ 22,ప్రభాతవార్త



పిసిపిఐఆర్‌లో భాగంగా భూములు కోలో ్పయిన రైతుల విషయంలో కొంతమందికి అన్యాయం జరిగిందని, కొంతమంది రైతులకు చెల్లిస్తానన్న పరిహారం చెల్లించకుండా పలు ఇబ్బందులకు గురిచేస్తున్నారని అమలాపురం శివారు మూలపర్ర, వేంపాడు, పాటిమీద, డిఎల్‌పురం గ్రామాలకు చెందిన రైతులు మొరపెట్టుకున్నారు. గడపగడపకు కార్య క్రమంలో భాగంగా శనివారం రెండవ రోజు పాయకరావుపేట శాసన సభ్యులు,ఎస్సీ,ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ గొల్లబాబూరావు అమలాపురం, మూలపర్ర గ్రామాల్లో పర్యటించారు. గ్రామానికి వచ్చిన ఆయనకు సర్పంచ్ పెదపూడి శంకరరావు, మార్కెట్ డైరెక్టర్ సూరకాసుల గోవిందు,మాజీ సర్పంచ్ రామలక్ష్మి, ఉపసర్పంచ్ గంటా నర్సింగరావు, వంకా కృష్ణ, రోకళ్ళ శ్రీను తదితరులు స్వాగతం పలికారు. అనంతరం గడప గడపకు వెలుతూ, ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, పథకాలు అందయా లేదా అన్నది అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో సర్పంచ్ పెదపూడి శంకరరావు, ఉపసర్పంచ్ గంటా నర్సింగరావు, ఏపీఐఐసి సేకరించిన భూముల విషయంలో అవకతవకలు జరిగాయని, వాటిపై విచారణ చేయాలని ఎమ్మెల్యేకు చెప్పడానికి ప్రయత్నించగా, కొంతమంది అడ్డుపడటంతో స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. సర్పంచ్‌గా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లే హక్కుకూడా మాకు లేదా అంటూ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేని ప్రశ్నించాలని మా అభిమతం కాదని, కానీ జరిగిన విషయం చెప్పాలని ఉద్దేశ్యంతో తన దృష్టికి తీసుకువచ్చామే తప్ప మరొక విషయం కాదని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే వారి సమస్య విని పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా డిఎల్‌పురం మాజీ ఎంపిటిసి గింజాల వెంకటరమణ నాయకత్వంలో మూడు గ్రామాలకు చెందిన రైతుల విషయమై పరిహారం మంజూరై, కొంతమంది ఆరోపణల వల్ల నిలుపుదల చేశారని, తక్షణమే ఆపరిహారం వచ్చేటట్లు కృషిచేయాలని ఎమ్మెల్యేని కోరారు. ఎందుకు నిలుపుదల చేశారో తెలుసుకుంటానని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని రెండురోజుల్లో సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇవ్వడంతో జై జగన్ అంటూ రైతులు నినాదాలు చేశారు. అనంతరం గడపగడపకు ఎమ్మెల్యే వెళ్లారు. కొంతమంది వికలాంగులకు పెన్షన్ అందడం లేదని పలువురు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి వెంకట నారాయణ, ఏ.ఈ కృష్ణ, ఈశ్వరరావు, మండల కోఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు, శీరం నర్సింహమూర్తి, గొర్ల బాబూరావు, మేరుగు కొర్లయ్య, పంపన బోయిన శ్రీను(మిలట్రీ శ్రీను), కురందాసు నానాజీ, వెలగా బాబ్జీ, పలువురు సచివాలయ సిబ్బంది ఉన్నారు.



# ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలే ఇంటక్ లక్ష్యం

## త్రిఫ్ట్ సొసైటీ ఎన్నికల్లో ఇంటక్ అభ్యర్థుల విజయంతోనే త్రిఫ్టు మరింత ప్రగతి



గాజువాక, అక్టోబర్22, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ త్రిఫ్ట్ సొసైటీ ఎన్నికల్లో ఇంటక్ ప్యానెల్ అభ్యర్థులు గెలుపుతో సొసైటీ మరింత ప్రగతి పథంలోకి తీసుకెళ్లామని ఇంటక్ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. యూనియన్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన ఆలోచనలతో, నూతన విధానాలతో ఉద్యోగులకు మెరుగైన ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. టుర్తింపు యూనియన్ ఏఐటీయూసీ, సీఐటీయూల వలన కార్మికులు ఇప్పటికే చాలా వరకు ఆర్థికంగా నష్టపోయామన్నారు. త్రిఫ్టు సొసైటీలో ఉద్యోగులకు ఆమోదమైన పాలసీలను తీసుకొస్తామన్నారు. కార్మికుల సంక్షేమం విషయంలో రాజీలేదన్నారు. ఈ ఎన్నికల్లో కొరిబిల్లి అప్పారావు అరటిపండు గుర్తుపై, బి.అరవిందకుమార్ బిరుదు గడ్డ ఇటుకపై, కంటే ఆనంద్‌కుమార్ దువ్వెన గుర్తు పై, వంగలపూడి ఈశ్వరరావు డీజీఎల్ పంప్, ఉరిటి ఎల్లారావు గ్యాస్ సిలిండర్ గుర్తుపై, కోరాడ వెంకటరావు వాకింగ్ స్టిక్ గుర్త పై పోటీ చేస్తున్నారని, వీరిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నీరుకొండ రామచంద్రరావు, నాయకులు బీఎంకె నాయక్, ఎల్వి రమణయ్య, మంత్రి గోపినారాయణ, ఎస్ఏ నాయుడు, రాథోడ్, సుదర్శన్, గంగవరం గోపి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సహాయ మంత్రి ఆర్థిక శాఖ పంకజ్‌చౌదరికి ఘనంగా వీడ్కోలు

గాజువాక, అక్టోబర్22, ప్రభాతవార్త



విశాఖ పర్యటనలో భాగం గా ఢిల్లీ నుండి వచ్చి తిరిగి ప్రయాణమయిన కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరికి విమానాశ్రయంలో జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర, ఎయిర్‌పోర్టు అడ్వై జరీ కమిటీ సభ్యులు కరణం రెడ్డి నర్సింగరావు, రాష్ట్ర ప్రోటోకాల్ కన్వీనర్ బాల రాజే శ్వరరావు, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, రైల్వే డీఆర్ఎం సత్పతి ఘనంగా వీడ్కోలు పలికారు. శాలువా కప్పి సత్కరించారు.

# అఖిలగాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



గాజువాక, అక్టోబర్22, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధి దయాల్ నగర్ అఖిలగాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం (2022-2025) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరి గింది. గౌరవ అధ్యక్షులుగా అనపర్తి సత్యనారాయణ, చైర్మన్‌గా చిత్రాడ ఈశ్వరరావు, అధ్యక్షులుగా కొమ్మనాపల్లి చిన్నారావు, కార్యదర్శిగా గండేపల్లి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇంజరపు అప్పారావు, ఉపాధ్యక్షులుగా దిక్కులు ఈశ్వరరావు, సహాయ కార్యదర్శిగా గండేపల్లి రాము, సహాయ కోశాధికారిగా పాలిశెట్టి శ్రీనివాస్(కోటి), ఆర్గనైజింగ్ సెక్రటరీగా గండేపల్లి బంగార్రాజు, వర్కింగ్ సెక్రటరీగా యేల్లేటి అప్పారావు, కో-ఆర్డినేటర్‌గా మొల్లేటి నాగేశ్వరరావు, కార్యనిర్వాహక సభ్యులుగా గండేపల్లి బాబూరావు, చిత్రాడ వెంకటేష్, చిత్రాడ లక్ష్మణ్, శ్రీమతి బంటుపల్లి పరమేశ్వరిలను కార్యవర్గం నిర్ణయించింది. సభ్యులందరికి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీచైతన్య పాఠశాలలో దీపావళి సంబరాలు

గాజువాక, అక్టోబర్22, ప్రభాతవార్త



గాజువాక చైతన్యనగర్‌లో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులచే దీపావళి సంబ రాలను ప్రధానో పాధ్యాయు రాలు శ్రీమతి అరుణకుమారి చేతుల మీదుగా నిర్వహిం చారు. కార్యక్రమంలో విద్యా ర్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి నృత్యప్రదర్శన ద్వారా నరకాసుర సంహారం ఏ విధంగా జరిగింది అనే విషయం కళ్లకు కట్టినట్లు చేపించారని ప్రిన్సిపాల్ శ్రీమతి అరుణకుమారి విద్యార్థులనుద్దేశించి దీపావళి ఉంటే దీపాల వరుస అని, నరకాసుర సంహారం సత్యభామ చేతుల మీదుగా జరిగిందని శ్రీరాముడు వనవాసం పూర్తి చేసుకొని అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంలో జరుపుకుంటామని చెప్పారు. కార్యక్ర మంలో ఆర్.ఐ రమణ, ఇంచార్జిలు మీనాక్షి, దుర్గా, రాధిక, ఏఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఆడారి తులసీరావ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత గుండె పరీక్షలు



గాజువాక, అక్టోబర్22, ప్రభాతవార్త

జీవీఎంసీ 58వ వార్డు ఉప్పరకాలనీలో ఆడారి తులసీరావ్ చారిటబుల్ ట్రస్టు ద్వారా పశ్చిమ నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ఆడారి ఆనంద్ కుమార్ నాయకత్వంలో ఉచిత గుండె పరిక్ష క్యాంప్ ఏర్పాటు చేయ డం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వార్డు కార్పొరేటర్ గులవిందల లావణ్య పాల్గొని ప్రజలకు ఇస్తున్నటువంటి సంపూర్ణ సహాయ సహకారాలు వినియోగించుకోవాలని రాబోయే రోజుల్లో ఆడారి ఆనంద్ నాయకత్వాన్ని బలపరిచి ఈ ప్రాంత ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే మన పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గులవిందల కృష్ణ, పీఆర్వో ఆదపురెడ్డి గోవిందరావు, మాజీ కార్పొరేటర్ పిల్లా కన్నబాబు, శ్రీను, వైద్య సిబ్బంది అప్పారావు, సత్యనారాయణ, గది శ్రీను, సుబ్బలక్ష్మి, కృష్ణమూర్తి, చిన్న సత్యనారాయణరెడ్డి, పిలక ప్రసాద్, కోట కృష్ణ, సూర్యారావు, రమణి, పెద్దాడ అప్పలరాజు, జగన్నాధం, రాంబాబు, కన్నబాబు, పెద్దిరాజు, గాలి సన్యాసిరావు, అప్పలకొండ, స్పందన బాబూరావు పాల్గొన్నారు.

# పంచాయితీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు : ఎండీవో దెందుకూరి

నక్కపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని 31 పంచాయితీలకు 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను 5వ ఆర్థిక సంఘం నిధులు ప్రభుత్వం విడుదల చేసిందని ఎండీవో దెందుకూరి సీతారామరాజు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు జరగని చీడిక, దోసలపాడు పంచాయితీలకు నిధులు మంజూరు కాలేదని మిగతా 31 పంచాయితీలకు కోటి నలభై ఎనిమిది లక్షల 81 వేల 983 రూపాయలు విడుదలయ్యాయని తెలిపారు. ఈ నిధులు ఏప ప్రతిపాదికన ఖర్చు చేయాలో నిబంధనలు విడుదల చేసిందని, ఆ మేరకు ఖర్చు చేయాలన్నారు. అమలాపురం (406340), బంగారమ్మ పేట (41,5792), బోదిగల్లం (193837) బుచ్చిరాజుపేట (240144), సిహెచ్ అగ్రహారం (222698), సిహెచ్ ఎల్ పురం (265444), చందనాడ (341273), చినదొడ్డిగల్లు (1034233), చినతీనార్ల (419852), డిఎల్ పురం (712974), దేవవరం (774922), దొంకాడ (610917), జెజేపురం (269748), గొడిచెర్ల(648017), గుల్లిపాడు (175208), గునుపూడి (238565), జానకయ్యపేట (350423), కాగిత (263913), ఎంఆర్ పేట (240466), ఎన్.నర్సాపురం (264589), నక్కపల్లి (13532509), న్యాయంపూడి (233448), నెల్లిపూడి (318687), పెదదొడ్డిగల్లు (378346), పెదతీనార్ల (732906), రాజయ్యపేట (850303), రమణయ్యపేట (182984), రేబాక (347452), ఉద్దండపురం (634945), ఉపమాక (959085), వేంపాడు (801213)లు మంజూరయ్యాయన్నారు. జిల్లా పంచాయితీ కార్యాలయం ఖాతా నుంచి గ్రామ పంచాయితీలకు బదలాయిస్తారన్నారు. ఇదే కాకుండా గడప గడప కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్క సచివాలయానికి 20లక్షలు మంజూరయ్యాయని, ఈ నిధులతో రహదారులు కాల్వలు కట్టడం జరుగుతుందని, ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సి ఉందన్నారు.

# భాజపా నాయకుడు కళ్యాణ్ మృతి

మాధవధార, అక్టోబర్ 22 ప్రభాతవార్త



50వ వార్డు భాజపా నాయకుడు సంఘ సేవకులు చౌదరి కళ్యాణ్ కుమార్ (49) వ్యాయామం చేస్తూఆకస్మికంగా మృతి చెందాడు. ప్రతీ రోజులాగే ఉదయం వ్యాయామం చేసేందుకు మాధవధారకు వెళ్లాడు. అక్కడ రెండు రౌండ్లు జాగింగ్ చేసి అనంతరం వ్యాయామం చేస్తుండగా, ఒక్కసారిగా ఆయాసం రావడంతో కుప్పకూలిపోయాడు. దీంతో వెంటనే సహచరులు స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు ధృవీకరించారు. అతిగా వ్యాయామం చేయడం వల్ల ఒక్కసారిగా గుండె ఆగిపోయి మృతి చెందినట్లుగా వైద్యులు తెలియజేశారు. అందరితో కలిసి వ్యాయామం చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందడంతో సహచరులు, స్నేహితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ పీవీ ఎన్ మాధవ్, ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కెకె రాజు, 49, 50,51 వార్డుల కార్పొరేటర్లు అల్లు శంకరరావు, వావిలాపల్లి ప్రసాదు, రెయ్యివెంకటరమణ, స్నేహితులు, స్థానిక ప్రజలు ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

# ప్రాణాలు తీస్తున్న అనధికార పార్కింగ్‌లు.. పట్టించుకోని పోలీసులు



గాజువాక, అక్టోబర్ 22, ప్రభాతవార్త

కూర్మన్నపాలెం నుండి టోల్‌గేట్ వరకు వెళ్ళే దారిలో ప్రయాణం అంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవల్సిందే. అప్రమత్తంగా లేకపోతే ప్రానాలు పోతాయి. అలా ఎన్నో సంఘటనలు చోటు చేసుకున్న అనధికార పార్కింగ్లు మాత్రం నిలిపివేయలేకపోయారు ట్రాఫిక్ పోలీసులు. గతంలో కన్నా ఇప్పుడు పరిస్థితి మరీ దారుణంగా ఉందని వాహన చోదకులు వాపోతున్నారు. స్థానిక లారీ ట్రాన్స్‌పోర్టు లారీలు అడ్డదిడ్డంగా నిలిపివేసిన ఎందుకు పోలీసులు చర్యలు తీసుకోవడం లేదు అని ఎటువంటి సిగ్నల్ లేకుండా ఆకస్మత్తుగా లారీలు రోడ్డు పైకి రావడంతో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారని అందుకే అనధికార పార్కింగ్లు చేస్తున్న లారీలు పై చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనచోదకులు కోరుతున్నారు. ఇకనైనా సంభందిత అధికారులు స్పందించి ప్రమాదాలు నివారణకి కృషి చేస్తారో లేదో వేచి చూడాలి.

# ఎడతెరపి లేకుండా నాటుసారాపై దాడులు

## 15 లీటర్లు సారా స్వాధీనం- ఇద్దరు వ్యక్తుల అరెస్టులు

పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త



ఎడతెరపి లేకుండా నాటుసారాపై చేపట్టిన దాడుల్లో 2కేసులకు సంభందించి ఇద్దరు వ్యక్తులను అరెస్టులు చేసి వారివద్దనుండి 15లీటర్లు నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌హెచ్‌ఓ ఎస్ఇబి ఎన్‌ఫోర్సుమెంటు సిఐ తేజోవెంకటకుమార్ తెలియచేసారు. శనివారం పాయకరావుపేట మండలంలో శ్రీరామపురం గ్రామపరిధిలో 10లీటర్లు నాటుసారాతో ఒకవ్యక్తిని అలాగే మండలంలో రాజవరం గ్రామంలో 5లీటర్లు నాటుసారా స్వాధీనంతో పాటు మరోవ్యక్తిని అదుపు లోనికి తీసుకుని అరెస్టులు చేసినట్లు సిఐ తేజోవెంకటకుమార్ తెలియచేసారు.

# రచయిత్రి ఓల్గాతో విశాఖ వేలి విద్యార్థులు గూగుల్ మీటింగ్



ఆరిలోవ, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ప్రముఖ స్త్రీ వాద రచయిత్రి ఓల్గాతో విశాఖ వేలి పాఠశాల పదవ తరగతి విద్యార్థులు గూగుల్ మీటింగ్ ద్వారా లోతుగా రచయిత మనో భావాలను తెలుసుకున్నారు. పదవ తరగతి తెలుగు వాచకంలో మా ప్రయత్నం అనే గద్య పాఠ్య భాగంపై రచయితతో స్వయంగా గూగుల్ మీటింగ్‌లో మాట్లాడి సమాచారం సేకరించారు. మొట్ట మొదటి సారిగా విద్యార్థులకు ఇటువంటి అవకాశం అందించినందుకు రచయిత ఓల్గాకు ప్రత్యేక ధన్యవాదములు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా॥ ఈశ్వరి ప్రభాకర్ తెలిపారు. విద్యార్థులు అడిగిన అనేక ప్రశ్నలకు ఓపిగ్గా రచయిత ఓల్గా సమాధానం ఇచ్చారు. ప్రతి ఒక్క విద్యార్థి ఎక్కువగా పుస్తకాలు చదవండని.. అది కవిత, గేయమా కథ, నవల, వ్యాసంగమా, సంభాషణలా అని చూడొద్దని.. అలా చదవగా చదవగా మీకు తెలుగు భాషపై మంచి పట్టు వస్తుందని ఓల్గా విద్యార్థులకు తెలియజేశారు.

# పాడేరు భారత్ పెట్రోల్ బంక్ వద్ద నిర్మాణపనులు నిలుపుదల చేయాలి

## రహదారి మూయకుండా శాశ్వతంగా రోడ్డు నిర్మాణం చేయాలి

## -గుడివాడ, గడ్డికాలనీ, లోచలిపుట్టు గ్రామస్తులు కలెక్టర్ ఫిర్యాదు

పాడేరు, అక్టోబర్ 22, ప్రబాతవార్త

పాడేరు శ్మశానవాటికకు ఆనుకుని ఉన్న ఇండియన్ అయిల్‌బంక్ యజమాని ఓంద్రు సాంబమూర్తి పోడుభూమి వ్యవసాయానికి కాఫీతోటలు, మిరియాలు తోటలు సాగు వంటి పనుల నిమిత్తం వెళ్లే దారిని మూసివేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆ నిర్మాణాన్ని వెంటనే నిలుపుదల చేయాలని అల్లూరి జిల్లా కలెక్టర్‌కు, స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులు చేసామని గుడివాడ, గడ్డికాలనీ, లోచలిపుట్టు గ్రామానికి చెందిన ఎ.శంకరరావు, జి.అమ్మాజీ, కె.భార్గవి, కొట్టగుల్లి గంగాభవానీ, కొట్టగుల్లి రామారావు, కె.చిన్ని పేర్కొన్నారు. పైన పేర్కొన్న గ్రామస్తులు గత వంద సంవత్సరాలు నుండి పూర్వం పాడేరు సబ్‌కలెక్టర్ కార్యాలయం పైన ఉన్న మా యొక్క పోడు భూమిలో వ్యవసాయం అలాగే కాఫీ, మిరియాలు వంటి వ్యవసాయ చేస్తూ జీవిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. కొన్ని సంవత్సరాలు తర్వాత కొండ జారి పోవడం వలన ప్రస్తుతం గుడివా, గడ్డికాలనీ, లోచలిపుట్టు గ్రామాలుగా ఏర్పడి జీవిస్తున్నామన్నారు. తాము కొండ ప్రాంతం నుంచి క్రిందకు వచ్చినా మా యొక్క భూములు అక్కడే ఉండటం వలన పోడు వ్యవసాయం మాత్రం రోజూ నడుచుకుంటూ వెళుతూ పనులు చేస్తూ ఉంటున్నామని వారు తెలిపారు. అయితే భారత్ పెట్రోల్ బంక్ యజమాని ఓంద్రు సాంబమూర్తి మా యొక్క నడక దారిని సర్వే నెం 60లో 20 సెంట్లు ఇస్తే దానిని ఆక్రమించడం జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు. తన వ్యక్తి గత అవసరాల కోసం మా యొక్క నడక దారిని పూర్తిగా మూసివేస్తున్నారని కావునా వెంటనే ఆ నిర్మాణాలు నిలుపుదల చేసి శాశ్వతంగా రోడ్డు సదుపాయం వేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు, స్పందనతో పాటు పాడేరు సబ్‌కలెక్టర్‌కు, పాడేరు సర్పంచ్‌కు ఫిర్యాదులు చేయడం జరిగిందని గుడివాడ, గడ్డికాలనీ, లోచలిపుట్టు గ్రామస్తులు ఎ.శంకరరావు, జి.అమ్మాజీ, కె.భార్గవి, కొట్టగుల్లి గంగా భవానీ, కొట్టగుల్లి రామారావు, కె.చిన్ని స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో తెలియజేసారు.

# ఎమ్మెల్సీ ఓట్ల నమోదుపై బీజేపీ దృష్టి

నక్కపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విషయమై ఓటర్లను చేర్పించే కార్యక్రమంలో బీజేపీ పడింది. మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీను ఆధ్వర్యంలో ఓటర్లను చేర్పించేందుకు అవసరమైన దరఖాస్తులను శనివారం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీ వేముల రమణ, ఇంసరపు సూరిబాబులు, జూనియర్ కళాశాల గురుకుల పాఠశాల, హైస్కూళ్లలో ఉన్న ఉపాధ్యాయులను కలిసి దరఖాస్తులు అందజేశారు.

# అభివృద్ధి పనులపై సమీక్ష



నక్కపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని సచివాల యాల పరిధిలో ప్రతిష్టా త్మకంగా నిర్మిస్తున్న పలు నిర్మాణాలకు సంబంధించిన మండల స్థాయిలో ఉన్న వివిధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఎండివో దెందకూరి సీతారామరాజు హౌసింగ్, నాడు-నేడు, గడప-గడప, జలజీవన్ మిషన్, పలు ప్రభుత్వ భవనాలకు సంబంధించి చర్చించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సకాలంలో పూర్తయేటట్టు చూడాలని, నిర్లక్ష్యం వద్దని అన్నారు. ఎఇ రామకృష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ, ఎంఇవో డివిడి ప్రసాదు, ఇవో ఆర్టీ వెంకటనారాయణ, ఎఇ ప్రసాదులు ఉన్నారు.

# ఎన్టీపిసి సింహాద్రి సమీప ప్రాంతాల్లో కాలుష్యం తగ్గించండి

## -సింహాద్రి అధికారులతో ఎంపి సత్యవతి

పరవాడ, అక్టోబర్22, ప్రభాతవార్త



ఎన్టీపిసి సింహాద్రి పరిశర ప్రాంతాల్లో కాలుష్య సమస్య లేకుండా చూడాలని ఎన్టీపిసి అధికారులను అనకాపల్లి పార్ల మెంటు సభ్యులు సత్యవతి కోరారు. ఈమేరకు శనివారం ఎన్టీపిసి సింహాద్రిని స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి సందర్శించి అక్కడి అధికారులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ఎన్టీపిసి అధికారులు తాము నిర్వహిస్తున్న సియస్ఆర్ అభివృద్ధి కార్యక్రమాలును ఎంపికి వివరించారు. అనంతరం విద్యుత్ ఉత్పత్తి యూనిట్లను పరిశీలించారు. ఈసందర్భంగా సింహాద్రి ఎన్టీపిసికి బొగ్గు సరఫరా ఎవిధంగా జరుగుతోంది అనే విషయాలతో పాటు ఎన్టీపిసిలో స్థానికులకు ఉపాది అవకాసాలు కల్పించాలని అధికారులను కోరారు. సింహాద్రి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రిజర్వాయిర్‌లో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఎర్పాటు, విద్యుత్ ఉత్పత్తిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపిసి సిజియం జిసి చౌక్, జియం వియం చౌదరి, ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి, వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసరావు, సర్పంచ్‌లు సిరపురపు అప్పలనాయుడు, బొండా కనకారావు ఎన్టీపిసి సియస్ఆర్ అధికారులు, ఎన్టీపిసి పిఆర్ఓ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి పండుగ వైభవం

ప్రభాతవార్త, విశాఖపట్నం

దీపావళి పండుగ యొక్క వైభవాన్ని గొప్పతనాన్ని రెట్టింపు చేయడానికి దేశ వ్యాప్తంగా నిర్వహించే ప్రచార కార్యక్రమాల్లో బాగంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్‌లలో సరసమైన దరలతో నాణ్యత హామీతో పాటు దీపావళి పండుగ కలెక్షన్ యొక్క శ్రేణిని, ప్రత్యేక ఆఫర్లను ఈనెల 25వ తేదీ వరకు వినియోగదారులకు అందిస్తుందని సంక్షిష్టంగా రూపొందించిన పండుగ ఆభరణాల సేకరణలు కలకాలం ఉండటమే కాకుండా దీపావళి వైభవాన్ని ప్రతిబింబిస్తాయని గ్రూప్ చైర్మన్ తెలిపారు.

# జిఒ 52 ప్రభుత్వం రద్దు చేయకపోతే దశలవారీ ఉద్యమం

## రౌండ్‌టేబుల్ సమావేశంలో అన్ని సంఘాల ప్రతినిధులు హెచ్చరిక

పాడేరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పాడేరు గిరిజన ఉద్యోగుల సంఘ భవ నంలో రౌండ్‌టేబుల్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో బిజెపి, బిఎస్పి వివిద రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు పాల్గొన్నాయి. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం బోయవాల్మీకులు, బెంతు, బిరియాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి జిఒ 52 ద్వారా శ్యామ్యూల్ ఏక సభ్య కమీషన్ నియమించ డాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఈజిఒ 52ను తక్షణమే ప్రభుత్వం రద్దు చేయాలని రౌండ్ టేబుల్ సమా వేశంలో అన్ని సంఘాలు ఏకగ్రీవంగా డిమాండ్ చేసాయి. జిఒ 52 రద్దు చేయని పక్షంలో ఆదివాసీలంతా సంఘటితంగా రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీ ఉద్యమ కార్య చరణచేపట్టి ఆదివాసీల హక్కులను కాపాడు కోవడానికి సిద్దంగా ఉన్నారని ప్రభుత్వానికి రౌండ్‌టేబుల్ సమావేశం ద్వారా హెచ్చరిస్తున్నట్టు ఆయా సంఘాల ప్రతినిధులు స్పష్టం చేసారు. ఈ సమావేశంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖిశేషాద్రి, ప్రధానకార్యదర్శి బోయపల్లి సింహాచలం, బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, బిఎస్పి జిల్లా అధ్య క్షులు సుర్ల అప్పారావు, బిజెవైఎం నాయకులు లకే భాస్కర్, ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.జగన్మో హన్‌రావు, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.రామకృష్ణ, బిటిఎ జిల్లా అధ్యక్షులు వి.సలీమ్, టిడబ్ల్యుటియు జిల్లా అధ్యక్షులు కుర్తాడ రామారావు, ఆదివాసీ జెఏసి జిల్లా అధ్యక్షులు రామారావుదొర, గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు బి.సుమన్, ఉద్యోగ సంఘాల మేదావులు పలాసి కృష్ణారావు, కిల్లో గంగన్న పడాల్, రొబ్బా నాగభూషణం రాజు, జంపరంగి ప్రసాద్, మినుములు ప్రసాద్, కె.కోటి జయప్రసాద్, సిహెచ్ నారాయణపడాల్, రేగం అనీల్‌కుమార్, లకే వెంకటరమణదొర, ఎం.ఈశ్వరరావు, బి.రాజుబాబు, డి.బుచ్చే శ్వరరావు, రేగం కామరాజు, వంతాల రామారావు, సొనాయి గంగరాజు, అన్ని ఆదివాసీ సంఘాల ప్రతి నిధులు, మహిళా ప్రతినిధులు శాంతకుమారి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత మీది

## పాఠశాలకు పేరు తీసుకురావాలి : నాడు-నేడు శంకుస్థాపనలో ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



కెజిబివి పాఠశాలల్లో ఉత్తమ విద్యార్థులను తయారు చేసి పాఠశాలలకు మంచిపేరు తీసు కురావాలని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూ రావు (రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్) ఆకాంక్షించారు. నాడు- నేడు కార్యక్రమంలో భాగంగా శని వారం మండల కేంద్రమైన నక్కపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రిన్సిపాల్ త్రివేణి చైర్మన్ త్రివేణిల ఆధ్వర్యంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసలకాసులమ్మ వైస్ ఎంపీపీ వీసం నానాజీలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యా బోధనపై ఉపాధ్యాయులను ఆరాతీశారు. ఎమ్మెల్యే



అడిగిన పలు విషయాలకు ఉపాధ్యాయుల నుంచి వచ్చిన సమాధానానికి సం తృప్తి చెందారు. కేజీబీవీలో చదివిన విద్యార్థినులు ఉన్నత మైన స్థితిలో ఉండాలని, ఆ విధంగా బోధించాలన్నారు. అప్పుడప్పుడు పాఠశాలకు వచ్చి బోధనా పద్ధతులు పరిశీలిస్తా నన్నారు. ఆ సమయంలో ఉపాధ్యాయులు త్రివేణి ఆధ్వ ర్యంలో ఘనంగా సత్కరిం చారు. కేజీబీవి పాఠశాల ఉపాధ్యాయులను ముఖ్య మంత్రి త్వరలో పర్మినెంట్ చేస్తారని దిగులు వద్దన్నారు. అనంతరం ఎంఇవో డివిడి ప్రసాదు, ఎఇ ప్రసాదు ఆధ్వర్యంలో నాడు నేడు పనులకు భూమి పూజ నిర్వహిం చారు. సింహాచలం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, ఉపసర్పంచ్ వీసం రాజు (అచ్చిరాజు), వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి, కొల్నాటి తాతాజీ, పిక్కి తాతాజీ, కేజీబీవీ ఉపాధ్యాయులు, దేవి పాల్గొన్నారు.

# నేడు శిల్పారామంలో శాస్త్రీయ జానపద నృత్యాల ప్రదర్శన

పిఎం పాలెం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం 23న సాయంత్రం 6గం.కు జోష్ డాన్స్ అకాడమీ, విశాఖపట్నం ఆధ్వర్యంలో శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదరిశంచబడునని పరిపాలనాధికారి తెలిపారు. సోమవారందీపావళి పండుగ సందర్భంగా శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్యాలయం, విశాఖపట్నం వారిచే ప్రత్యేక శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శించబడునని తెలిపారు.

# విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో యువ ఉత్సవాలు నిర్వహణ

అల్లిపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం మినిస్టరీ ఆఫ్ యూత్ ఆఫైర్స్ స్పోర్ట్స్, నెహ్రూయువ కేంద్రం, ఆంధ్రా యూనివర్సిటీ, ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా యువ ఉత్సవాలు నిర్వహిం చినట్లు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ యస్ శోభారాణి తెలిపారు. ఈకార్యక్రమానికి ఎంపీ ఎంవివి సత్యనారాయణ, ఆంధ్రాయూనివర్సిటీ రిజిస్ట్రార్ ఐ తులసీరావు, ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సమాజానికి యువతే బలం అని అటువంటి యువత అన్ని రంగాలలో ప్రావిణ్యం సంపాదించాలనీ అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఆకాశమే హద్దుగా ఉండాలన్నారు. అనంతరం వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు చిత్రకళా పోటీలు, మొబైల్‌ఫోటోగ్రఫీ కల్చరల్ డిక్లామినేషనని పోయెట్రీ మొదలగు రంగాలలో పోటోలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈటివిఐఎస్ సిఈఓ కార్యక్రమ కోఆర్డినేటర్ మహేష్, కళాశాల ఏజీఓ డా.కె సుధ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ అరుణపద్మ, కల్చరల్ కోఆర్డినేటర్ ఎన్ వి పద్మకుమారి , అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# చిలకపేట టిడ్కో గృహాల కేటాయింపుల్లో అవకతవకలు

## జీవీఎంసీ కార్యాలయం ఎదుట గాంధీ విగ్రహం ఎదుట లబ్దిదారుల నిరసన

విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త



39వ వార్డు చిలకపేటలో నిర్మించిన టిడ్కో గృహాల కేటాయింపులో అవకతవకలు జరిగాయని, తమకు న్యాయం చేయాలంటూ వృద్ధులు, దివ్యాంగులైన టిడ్కో గృహ లబ్దిదారులు శనివారం ఉదయం జీవీఎంసీ కార్యాలయం ఎదుట వున్న గాంధీ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గృహాల కేటాయింపులో తమ సమక్షంలో ఎటువంటి డ్రా తీయకుండా 60ఏళ్ళ పైబడిన వారికి, దివ్యాంగులకు 3, 4 అంతస్తులను కేటాయించారని వారు ఆరోపించారు. గతంలో అక్కడున్న శిథిలావస్థకు చేరిన 68 పక్కాగృహాలు స్థానే 64 టిడ్కో గృహాలను నిర్మించారని, వాటిని కేటాయింపులో స్థానిక రాజకీయ నేత ప్రోద్భలంతో సంబంధిత అధికారులు తమకు అన్యాయం చేశారని లబ్దిదారులు ఆరోపించారు. గతంలో అక్కడ గృహం లేకపోయినప్పటికీ... స్థానిక కార్పొరేటర్ అనుచరులైన పోలవరపు రామలక్ష్మికి అక్రమంగా నిర్మించిన 64 గృహాల్లో ఒక గృహాన్ని కేటాయించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. జీవీఎంసీ అధికారులు ఇప్పటికైనా... తమకు న్యాయం చేయాలని వారు కోరారు.



మండల కేంద్రమైన నక్కపల్లి కేజీబీవీ వద్ద నాడు నేడు పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు ప్రిన్సిపాల్ త్రివేణి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్న దృశ్యం. జెడ్పీటీసీ గోసలకాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సింహాచలం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, ఉపసర్పంచ్ వీసం రాజు, వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తిలు ఉన్నారు. (ప్రభాతవార్త- నక్కపల్లి)

## ఆనంద్‌కు అండగా సర్పంచ్ ఎస్‌పి నారాయణ

కవిటి,అక్టోబరు22ప్రభాతవార్త



అనారోగ్యంతో 15రోజులుగా శ్రీకాకుళం రిమ్స్‌లో చికిత్సలు పొందుతున్న స్నేహితుడు పొల్లాయి ఆనంద్‌కు బెజ్జిపుట్టుగ సర్పంచ్ ఎస్‌పి నారాయణస్వామి తమ వంతు 5వేల రూపాయిల ఆర్థిక సహకారం అందించారు.కవిటి గ్రామానికి చెందిన పొల్లాయి ఆనందరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో శ్రీకాకుళంలో చికిత్సలు పొందుతున్నాడు.సమాచారం తెలుసుకున్న సర్పంచ్ శనివారం నాడు కవిటి గ్రామానికి చెందిన అగ్నికులయూత్‌కు బెజ్జిపుట్టుగ గ్రామములో తమ వంతుగా 5వేల రూపాయిలు ఆర్థిక సహకారం అందించారు.అంతేకాక ఆనంద్‌కు మరింతగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమములో ఎస్‌ఫి ప్రవీణ్,బెజ్జిపుట్టుగ గ్రామపెద్దలు,అగ్నికులక్షత్రియ యూత్ పొల్లాయి ఆశోక్,పొల్లాయి రుద్రయ్య,పొల్లాయి తులసి,పొల్లాయి నారాయణ,పొల్లాయి యశ్వంత్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కవిటి-కొత్తూరు బివికె

కవిటి,అక్టోబరు 22ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కవిటి-కొత్తూరు బివికె విద్యార్థుల ఎంపికయ్యారు.శ్రీకాకుళంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో బాబా మెట్టపై ఫైనల్ పోటీల్లో తలపడి విజయం సాధించి త్వరలో రాష్ట్రస్థాయిలో జరగనున్న కబడ్డీ పోటీల్లో పాల్గొనే అందుకు అర్హత సాధించారు కవిటి బివికె విద్యార్థులు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కవిటి విద్యార్థులకు సర్పంచ్ పూడి లక్ష్మణరావు,కరస్పాండెంట్ పూడి రామారావు,ఎంపిటిసి పూడి నీలాచలం,అలానే మాజీ సర్పంచ్‌లు ఆరంగి మధు,పాండవ చంద్రశేఖర్,ఉషోదయ అధ్యక్షులు బెందాళం రంగారావులతోపాటు పలువురు గ్రామపెద్దలు అభినందనలు తెలిపారు.

## చెడుపై మంచి విజయానికి సంకేతం దివాళి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



చెడుపై మంచి విజయానికి సంకేతంగా దీపావళి పండగ నిర్వహిస్తామని స్వర్ణభారతి విద్యాసంస్థల ఛైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి అన్నారు. పాఠశాల ఆవరణలో ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కోఆర్డినేటర్ నీలిమ, వాళీ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం మెజిషియన్ భాస్కర్ ఇంద్రజాల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. చాట్ల తులసీదాస్‌రెడ్డి మెజిషియన్‌ను అభినందించారు. నీలాపుపుట్టుగ ప్రాథమికపాఠశాల ఆవరణలో హెచ్‌ఎం భాస్కరరావు ఆధ్వర్యంలో లక్ష్మి తదితరులు ముందస్తు దివాళి వేడుకలు నిర్వహించారు. రవీంద్రభారతి పాఠ శాల ఆవరణలో ప్రిన్సిపాల్ జీకేనాయుడు ఆధ్వర్యంలో మట్టిదీపాలు వెలిగించి ముందస్తు దివాళి వేడుకలు నిర్వహించారు.

## 7న జరిగే ధర్నాను విజయవంతం చేయండి

పాలకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త



రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన నరేంద్రమోది ప్రభుత్వం ఇచ్చిన హామీను అమలు చేయాలని కోరుతూ నవంబర్ 7వ తేదీన పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ వద్ద జరగనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం విజ్ఞప్తి చేసింది. శనివారం రైతుసంఘం ఉమ్మడి జిల్లాల సమావేశం గురుబిల్లి అప్పలనాయుడు అధ్యక్షతన స్థానిక ఎస్‌వీఆర్ కళాశాలలో నిర్వహించారు. ప్రభుత్వమే రైతు నుండి ధాన్యం కొనుగోలు చేయాలని, రైస్ మిల్లర్ల దోపిడిని అరికట్టాలని తదితర డిమాండ్లతో ఈ ధర్నా చేస్తున్నట్టు వెల్లడించారు. ఉమ్మడి జిల్లాల కార్యదర్శి బుదితి అప్పలనాయుడు మాట్లాడుతూ గతంలో రైతులు పండించే పంటలను దళారులు కొనుగోలు చేసి రైతులకు అన్యాయం చేస్తే నేడు రైతు భరోసా కేంద్రాలు పిఎసిఎస్ కేంద్రాలు మిల్లర్లు దోపిడికి అండగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత యేడాది పండించిన పట్టలో ధాన్యం సుమారు 6 వందల రూపాయల ప్రభుత్వ మద్దతు కోల్పోవాల్సి వచ్చిందన్నారు. ఈనెల 26 నుండి 31 వరకు గ్రామాల్లో సభలు నిర్వహించి నవంబర్ రెండు నుండి ఆరు వరకు జీపుజాతతో విస్తృత ప్రచారం వుంటుందన్నారు. 7న కలెక్టర్ రేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్టు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి నారు జనార్దనరావు, పాలకొండ నియోజకవర్గ కార్యదర్శి ద్వారపూడి అప్పలనాయుడు, రైతుసంఘ నాయకులు యందవ సూరిబాబు, వండాన కూర్మారావు, అంపోలు చిన్నంనాయుడు, సీమల కాంతారావు, అల్లు కోటేశ్వరరావు, సింహాచల, అంబాల ఆనందరావు తదితరులున్నారు.

## కొండబాబును పరామర్శించిన మాజీ విప్ కూన రవికుమార్

పాలకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త



టిడిపి అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు పల్లా కొండబాబు తల్లి సూరమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఆమదాలవలస ఎంఎల్‌ఎ కూన రవికుమార్ శనివారం పరామర్శించారు. పాలకొండ పట్టణంలోని కొండబాబు స్వగృహానికి వచ్చి కొన్ని అత్యవసర పనుల కారణంగా రాలేకపోయానని సూరమ్మ మృతిపై ఆయన ప్రఘాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కొండబాబును పలు క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు బూర్జ మాజీ జెడ్పిటిసి ఆనెపు రామక్రిష్ణ వున్నారు.



## చిన్నారిపై పిచ్చికుక్క దాడి

వంగర, అక్టోబర్ 22 ప్రభాతవార్త

వంగర మండలం సంగం గ్రామానికి చెందిన సింగనాపల్లి అక్షయకుమార్ సాయంత్రం వేళలో ఆరుబయట ఆడుకునే సమయంలో పిచ్చికుక్క చిన్నారిపై విచక్షణ రహితంగా దాడి చేసి కాటు వేసింది. అదే సమయంలో అక్కడే పెద్దవారు కూడా ఉన్నప్పటికి చినా న్నారిపై దాడి చేసి గాయపర్చింది. అంతకుముందు దారిన పోయిన వారిపై కూడా దాడి చేసిందని కాని భగవంతుని దయ వలన ఎవరికి ఏమీ కాలేదని కొంత మంది గ్రామస్తులు తెలియజేశారు. తీవ్రంగా గాయపడిన అక్షయకుమార్‌ను తల్లిదండ్రులు వంగర హాస్పిటల్‌కి తరలించగా అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం వంగర 108లో సిబ్బంది ఈ.జగదీష్, పైలెట్ పవన్ రాజాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## జగన్నాథపురంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

సంతబొమ్మాళి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం నౌపడ పంచాయతీ జగన్నాథపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవం, ధన్వంతరి జయంతి సందర్భంగా శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నౌపడ ఆయుర్వేద ఆసుపత్రి వైద్యధికారిణి డాక్టర్ ఫణి మాధవి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న 113 మందికి పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు యోగా చంద్రశేఖర్, సత్తారు ఉషారాణిలు విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నౌపడ గ్రామ సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం సనపల శైలజ, ఆశా వర్కర్ కొర్లాపు అన్నమ్మ, వార్డు మెంబర్ షన్ముఖరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం అభిమాని అని బ్యాంక్ మిత్రపై రాజకీయ కక్ష

సంతకవిటి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

మండలంలో గరికిపాడు పంచాయతీలో గల వి.అచ్యుతరావు అనే వ్యక్తిపై రాజకీయ వేదింపులు. ఈయన 8 సంవత్సరాలుగా బ్యాంక్ మిత్రగా కొనసాగుతున్నాడు. ఈయన గత సంవత్సరం శ్రీరాములు అనే వ్యక్తికి డబ్బులు తీసినప్పుడు సర్వర్ సమస్య ఏర్పడింది. నెట్ పని చేయడం లేదని చెప్పి ఆ వ్యక్తికి పంపించడం జరిగింది. ఆ వ్యక్తి డబ్బులు సాయంత్రానికి రావడం వల్ల శ్రీరాములుకి డబ్బులు ఇచ్చేయడం జరిగింది. వీడిని ఎలాగైనా ఇబ్బంది పెట్టాలని బ్యాంక్‌కి తప్పుడు ఫిర్యాదులు ఇవ్వడం జరిగింది. బ్యాంక్ వారు వచ్చి గ్రామస్తుల సమక్షంలో ఆడిట్ చేయడం జరిగింది. అచ్యుతరావు గత 8 సంవత్సరాలుగా పని చేస్తున్నారు. ఆయన డబ్బులు ఇచ్చినప్పుడు గాని ఎస్‌హెచ్‌జి పొదుపు సంఘాలు డబ్బులు కట్టినప్పుడు గాని ఆయన సక్రమంగా డబ్బులు కడుతున్నారని, ఆయన చాలా మంచి వ్యక్తి అని చెప్పడం జరిగింది. అందుకు మంచి వ్యక్తి అని సంతకాలు పెట్టి ఇవ్వడం జరిగింది. బ్యాంక్ వారు ఆయనను బ్యాంక్ ప్రోవైజర్ ఇచ్చే డబ్బులు పంచుకోమన్నారు. వారు ఎల్‌డిఎం (లీడ్‌బ్యాంక్ మేనేజర్) ఆధ్వర్యంలో ఎల్‌డిఎం, వైఎస్సార్ పార్టీ నాయకుడు వారి ద్వారా మరలా ఫిర్యాదు చేయడం జరిగింది. మరలా రాజాం బ్రాంచ్ మేనేజర్ ఆధ్వర్యంలో మరల గ్రామస్తుల మధ్యలో ఎంక్వైరీ చేశారు. ఆయన చాలా మంచి వ్యక్తి, ఆయన ఇంత వరకు ఎటువంటి తప్పు చేయలేదని, అందరికీ సక్రమంగా డబ్బులు ఇస్తున్నారని అందరు చెప్పడం జరిగింది. బ్రాంచ్ మేనేజర్‌కి ఎమ్మెల్యేతో ఫోన్ చేయించి తప్పుగా సమాచారం అందించారని చెప్పడం జరిగింది. ఎంపిపి కూడా మేనేజర్‌కు చెప్పడం జరిగింది. కాని బ్యాంక్‌మిత్ర చాలా మంచివాడు. ఆయన ఎటువంటి తప్పు చేయలేదని గ్రామస్తులందరు ఆయనకి న్యాయం చేకూర్చాలని ఆశించడం జరిగింది. ఈ కథనం అంతా ఎల్‌డిఎం రాజకీయం నడిపిస్తున్నాడని గ్రామస్తులు అందరు గట్టిగా చెప్పడం జరిగింది. ఎలాగైనా బ్యాంక్‌మిత్రకు న్యాయం చేయాలని కోరారు.

## రుద్రకోటేశ్వర శర్మకు ఘన సన్మానం

రేగిడి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



రాజాం నియోజకవర్గం రాజాం పట్టణంలో గల శ్రీదుర్గా కళ్యాణ మండపంలో శ్రీవిద్యోపాసకులు, సహస్ర చండి మహా యజ్ఞ బిరుదాంకితులు అంపోలు రుద్ర కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో సంతకవిటి మండలం మందరాడ గ్రామానికి చెందిన పులఖండం శ్రీనివాసశర్మ పద్మావతి దంపతుల షష్టిపూర్తి కార్యక్రమంలో భాగంగా పలురకాల కార్యక్రమాలు రుద్ర కోటేశ్వర శర్మ శిష్య బృందం 16 మంది రుత్వికులతో కలిసి పలురకాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్ర కోటేశ్వరశర్మ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్తు, రుద్రాభిషేకం, సుర్య నమస్కారములు, లక్ష పసుపు నోము, అస్వత్త ప్రదక్షిణ, మహా విద్య పారాయణ, సప్తశతి పారాయణ, మృత్యుంజయ హోమం, తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా రుద్ర కోటేశ్వర వర్మ దంపతులకు ప్రత్యేక పాదపూజ నిర్వహించారు. అనంతరం దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు రాంప్రసాద్‌శర్మ, సంతోషశర్మ, ఉమాకాంత శర్మ, ప్రశాంత్‌శర్మ, కిరణ్‌శర్మ, హరీష్‌శర్మ, సాయి శర్మ, పవన్‌శర్మ, సత్యన్నారాయణ శర్మ,సుధీర్ శర్మ, గౌతమ్ శర్మ, సూర్య ప్రసాద్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాత తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో పారిశుద్ధ్య పనులు

కొత్తూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండల ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరు పాత తహ శీల్దార్ కార్యాలయం ఆవరణ వద్ద స్థానిక సర్పంచ్ పడాల కృష్ణవేణి ఆధ్వర్యంలో శనివారం ముమ్మరంగా పారిశుధ్య పనులు జరిగినట్లు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు స్థానిక విలేకర్లకు తెలిపారు. పాత తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో పెద్దఎత్తున పేరుకుపోయిన చెత్త కుప్పలను ప్రొక్లయినర్ సాయంతో తొలగించినట్లు తెలిసింది. ఈ రహదారి మార్గంలో ఇంజనీరింగ్ కార్యాలయం, బాలికల వసతి గృహం ఉండడం విశేషం. దీంతో సర్పంచ్ కృష్ణవేణి ఆయా చెత్త కుప్పలపై దృష్టి సారించి తొలగించడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా పడాల కృష్ణవేణి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి గ్రామస్తులంతా సహకరించాలని కోరారు. ఎక్కడ సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావుతో పాటు పంచాయతీ కార్యదర్శి కూడా ఉన్నారు.

## డీజీపురం హైస్కూల్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ సభ

సంతబొమ్మాళి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విజయనగరంకు చెందిన ఎపి ప్రత్యేక సాయుధదళము (ఎపిఎస్‌పి) 5వ బెటాలియన్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు పి. లక్ష్మణరావు, పి.కృష్ణారావులు విధి నిర్వహణలో నక్సలైట్లతో పోరాడుతూ వీరమరణం పొందారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల్లో స్ఫూర్తి నింపడానికి ఎపిఎస్‌పి ఇలాంటి వీర జవానుల సంస్మరణ సభను వారు చదువుకున్న పాఠశాలలో నిర్వహిస్తూ ఎపి ఎస్‌పి వినూత్న కార్యక్రమం చేపట్టారు. 5వ బెటాలియన్ కమాండెంట్ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమాండెంట్ డి.ఆంజనేయులు, ఆర్ఐ బి.బాలకృష్ణచౌదరిలు పాఠశాలకు విచ్చేసి అమర జవానుల చిత్రపటాలకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సం దర్భంగా అమర్ రహే అని నినాదాలు చేశారు. అలాగే పోలీసులు విధులు విద్యార్థులకు వివరిస్తూ భవి ష్యత్తు లో విద్యార్థులు పోలీస్ శాఖలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. జానకిరామయ్య, ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మికాంతం, సునీత, పార్వతి, అరుణశ్రీ, ఉమాకుమారి, చిన్నారావు, రాము, మార్కండేయులు, రోజా, దయాసాగర్, శివ, సిఆర్‌పి గిరి పాల్గొన్నారు.



## ముగిసిన ఉపాధ్యాయ శిక్షణ

గార, అక్టోబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ (ఉర్ల్) శనివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో గార ఎంఇఓ ఎ.సోమేశ్వరరావు మాట్లాడుతూ 3, 4, 5 తరగతుల విద్యార్థులకు తెలుగు, గణితంపై పొందిన శిక్షణలో భాగంగా ప్రతి విద్యార్థి యొక్క ప్రతిభను గ్రహించి వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో బోధించాలన్నారు. అలాగే తెలుగు పద ఉచ్ఛరణ వంటివి నేర్పించి మంచి విద్యార్థులుగా తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. పై శిక్షణ కార్యక్రమంలో డిఆర్‌పి ఎ.త్రినాథ్, సూర్యారావు, శ్రీనివాసరావు, గోవింద్‌తో పాటు 80 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జూనియర్ వెటర్నరీ అధికారి మృతి

కోటబొమ్మాళి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని చిన్నసాన పంచాయతీ గుడివాడ గ్రామానికి చెందిన పశుసంవ ర్థకశాఖ జూనియర్ వెటర్నరీ అధికారి కె.సూర్యం (57) శుక్రవారం వేకువజామున బెంగుళూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందాడు. ఈయన జలుమూరు మండలం సైరిగాంలో ఆర్‌ఎల్‌యులో పని చేస్తూ అనారోగ్య కారణం వలన గత కొంత కాలంగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈయన గతంలో మం డలం లోని కొత్తపల్లి గ్రామంలో తన సేవలను అందించారు. ఈయన భార్య కూడా మృతి చెందారు. వివా హమైన కుమార్తె జాశ్విని ఉంది. మృతదేహాన్ని అంబులెన్స్‌పైన తన స్వగ్రామానికి తీసుకు వచ్చి అంత్యక్రియలు ని ర్వహించారు. పరిసర గ్రామాల్లో విషాధ చాయలు అలముకున్నాయి. ఈయన మృతి పట్ల అదే శాఖకు చెందిన టెక్కలి డివిజన్ డిడి డాక్టర్ జయరాజు, కోటబొమ్మాళి ఎడి డాక్టర్ మంద లోకనాథం, పశువైద్యుడు డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్, సిబ్బంది శాంతారావు, మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పాతపట్నంపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక దృష్టి

పాతపట్నం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాతపట్నం నియోజకవర్గం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పాతపట్నం , గంగువాడ పెద్దసీది గ్రామాల్లో శుక్రవారం ఇంటింటా మంచినీటి కొళాయిల కార్యక్రమాన్ని ఆమె భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గం వెనుకబడి ఉందని ముఖ్యమంత్రి గ్రహించి వివిధ రూపాల్లో అభివృద్ధి పరిచే దిశగా నిధులు ఇస్తున్నారని, అందుకు గాను ఇటువంటి ప్రతి ఇంటి మంచి నీటి కొళాయిల కార్యక్రమమే నిదర్శనమని అన్నారు. నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య ఉందని చెప్పిన వెంటనే సుమారు మూడున్నర కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని చెప్పారు. పాతపట్నంలో ప్రజలు ఎంతో కాలంగా ఆశిస్తున్న ప్రతి ఇంటికి కొళాయి కార్యక్రమం నేటికీ తీరనుందన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌సి టిశ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ సారధ్యంలో జలజీవన్ మిషన్ నిధులతో ప్రతి ఇంటికి కొళాయి కార్యక్రమానికి భూమిపూజ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ జి.మధుసూదనరావు, ఎఇ కళ్యాణ్‌రామ్, కాంట్రాక్టర్ రవికుమార్‌తోపాటు ఎంపి చైర్మన్ కొండల అర్జునరావు, ఎంపిపి దొర,సావిత్రమ్మ, వైస్ ఎంపిపి సవిగాన ప్రదీప్, సర్పంచ్‌లు ఎస్.వేణుకుమారి, గేదెల వెంకటలక్ష్మి, ఏనుగుతల సూర్యం, పనుకు మోహనరావు, వైసీపీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వివో 'టుగెదర్ విత్ జాయ్' వేడుకలు ప్రారంభం

అరసవిల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

గ్లోబల్ ఇన్నోవేటివ్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ వివో తన సరికొత్త దీపావళి ప్రచారం టుగెదర్ విత్ జాయ్‌ను ప్రారంభించింది. ఈ డిజిటల్ సృజనాత్మక ప్రచారం పండుగ సీజన్‌పై దృష్టి పెడుతుంది. ఐక్యతను సంతోషంగా, ప్రకాశవంతంగా చేయడానికి వీక్షకులను ప్రోత్సహిస్తుంది. ఈ ప్రచారం పండుగ సమయంలో ఐక్యత వేడుకపై సందేశాన్ని అందిస్తుంది. ఒక కుటుంబం టుగెదర్ విత్ జాయ్ జరుపుకున్నప్పుడు మాత్రమే పండుగ సంపూర్ణ ఆనందం వస్తుందనే ఆలోచనను పెంపొందిస్తుంది. మెరుగైన ఇంకా సరళీకృత ఉత్పత్తులు అనుభవాల ద్వారా బంధాలను బలోపేతం చేయడానికి ఆనందకరమైన ప్రచారాన్ని సృష్టించడానికి వివో ప్రయత్నమే ఇదన్నారు. ఈ ప్రచారం మీకుటుంబంతో ఎక్కువ సమయం గడిపేందుకు పండుగలు అనేవి ఒక అవకాశం తప్ప మరేమి కాదు. అందుకు ఇది ఒక తీపి రిమైండర్. మన ప్రియమైనవారు ఎక్కడ కలిసి ఉండగలిగితే అక్కడ అది వేడుకలకు నిలయంగా మారుతుంది.

## అంతరాయం లేని 5జీ అనుభవాన్ని ఎనేబుల్ చేసే దిశగా వివో

బలగ, అక్టోబర్ 22 ప్రభాతవార్త

వివో గ్లోబల్ ఇన్నోవేటివ్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఉన్నతమైన, సరళీకృతమైన సాంకేతికత అనుభవాల ద్వారా ఆనంద ప్రపంచాన్ని సృష్టించడమే లక్ష్యం. ఈ రోజు తన మొట్టమొదటి టెక్నాలజీ డే 2022ని ప్రకటించింది. కంపెనీ 5జీ స్మార్ట్ ఫోన్ టెక్నాలజీలలో సాంకేతికత ఆవిష్కరణలలో తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. వినియోగదారుల అవసరాలను అర్థం చేసుకోవటంలో 3జీ పీపీలో ప్రమాణాలకు తన సహకారం ద్వారా వారి 5జీ అనుభవాలను పరిష్కారాలను కనుగొనడంలో వివో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. వివో ఇప్పటి వరకు 8000 కంటే ఎక్కువ 5జీ ప్రతిపాదనలతో 3జీపీపీ ప్రమాణాలకు ప్రముఖ స్వతంత్ర స్మార్ట్ ఫోన్ కంట్రిబ్యూటర్‌గా ఉంది. 5జీ పరిశోధనలో పని చేస్తున్న 100 కంటే ఎక్కువ గ్లోబల్ స్టాండర్డ్ నిపుణులతో 4000కి పైగా 5జీ ఆవిష్కరణ పేటెంట్లు ఉన్నాయి. 5జీ అనుభవాన్ని ప్రదర్శించడానికి వివో ఇండియా రిలయన్స్ జియో గేమింగ్ ప్లాట్‌ఫారమ్ జియోగేమ్స్ క్లౌడ్‌తో కలిసి పని చేస్తుంది. ఇది జియో ట్రూ 5జీ ద్వారా అందించబడుతుంది. జియో ట్రూ 5జీ ప్రపంచంలోని అత్యంత అధునాతన వైర్‌లెస్ నెట్‌వర్క్ టెక్నాలజీలో ఒకటి.

## 31న డిసిఎక్స్ సిస్టమ్స్ తొలి పబ్లిక్ ఆఫర్

ఎల్.ఎన్.పేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త

డిసిఎక్స్ సిస్టమ్స్ లిమిటెడ్ తమ తొలి పబ్లిక్ ఆఫర్‌ను 2022 అక్టోబర్ 31న తెరువనుంది. ఈ ఐపిఓలో భాగంగా ఒక్కోటి రెండురూపాయల ముఖ విలువ కలిగిన 500 కోట్ల రూపాయల ఈక్విటీ షేర్లను విడుదల చేయనున్నారు. దీనిలో తాజాగా 400 కోట్ల రూపాయల షేర్లను జారీ చేయనుండగా 100 కోట్ల రూపాయల విలువ కలిగిన షేర్లను విక్రయానికి అందుబాటులో ఉంచనున్నారు. దీనిలో ఎన్‌సిబిజి హోల్డింగ్స్ ఇంక్ 50 కోట్ల రూపాయల విలువ కలిగిన షేర్లను విఎన్‌జి టెక్నాలజీ ప్రైవేటు లిమిటెడ్ మరో 50 కోట్ల రూపాయల విలువ కలిగిన షేర్లను విక్రయించనుంది. ఈ ఆఫర్ ప్రైస్ బ్యాండ్‌ను ఒక్కో ఈక్విటీ షేర్‌కు 197 రూపాయల నుంచి 207 రూపాయలుగా స్థిరీకరించారు. బిడ్స్‌ను కనీసం 72 ఈక్విటీ షేర్లు మరియు రెట్టింపుగా దాఖలు చేయాల్సి ఉంటుంది.



శ్రీకాకుళం వార్త
25 Glorious years

## రాష్ట్రస్థాయి రోల్‌ప్లే పోటీల్లో సత్యవరం విద్యార్థుల ప్రతిభ

నరసన్నపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త



విజయవాడలోని ఎస్సీఈఆర్‌టి నిర్వహించిన రాష్ట్రస్థాయి నాటికల పోటీల్లో సత్యవరం హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు తృతీయ స్థానం సాధించారు. వి.మంజుల, ఎస్.హన్సిక, టి.జయరాం, సిహెచ్.అనిత అనే విద్యార్థులు పోషకాహారం, ప్రగతి హారం రోల్‌ప్లే ప్రదర్శించి తృతీయ బహుమతిని సాధించి అధికారుల మన్ననను పొం దారు. ఈ నాటికను రచించి దర్శకత్వం వహించిన విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు కె.వి.రాజారావును పాఠ శాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సభలో హెచ్‌ఎం కృష్ణంరాజు, ఇతర ఉపాధ్యాయులు శాంతి, హైమావతి, కేశవరావు, అమ్మినాయుడు, భీమారావు, ఆనంద్, లావణ్య, ఎల్లమ్మ, శ్యామల సుభాషిణిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వరల్డ్ పోలియో డే

ఆమదాలవలస, అక్టోబర్ 22 ప్రభాతవార్త



ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శనివారం వరల్డ్ పోలియోడే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ జె.వెంకటేశ్వరరావు, జాతీయ సేవాపథకం అధికారి, మాజీ రోటరీ ప్రెసిడెంట్ జలుమూరు రవిబాబు, సనపల నరసింగరావు, రోటరీ సెక్రటరీ పల్లె తేజలక్ష్మి, శ్యాంసుందర్, హరిప్రసాద్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ నిర్వహించిన నేషనల్ బిల్డర్ అవార్డును కర్రి అప్పలనాయుడు, మ్యాథ్స్ టీచర్‌ను దుశ్శాలువ, మెమోంటోతో సత్కరించారు. అనంతరం రోటరీ క్లబ్ మెంబర్స్ జూనియర్ రెడ్ క్రాస్ వాలంటీర్లు కళాశాల విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మిస్తే ఆందోళన తప్పదు

కంచిలి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



కంచిలి బల్యాపుట్టుగలో ప్రజలకు హాని కలిగించే సెల్ టవర్ నిర్మిస్తే ఆందోళన తప్పదని తహశీల్దార్ హైమావతికి ఇప్పిలి ప్రవీణ్, గుమ్మడి రాందాసులు వినతిపత్రంలో కోరారు. శనివారం తహశీల్దార్ హైమావతికి కంచిలి ఎస్సై శ్రీనివాసరావుకు వినతిపత్రం అందిస్తూ ప్రజలకు అనారోగ్యం పాలు చేసే సెల్ టవర్లు జనవాసాల మధ్య నిర్మించడం తగదని వెంటనే ఆ పనులు నిలిపి వేయాలని తహశీల్దార్‌కు కోరారు. ఈ సెల్ టవర్ నిర్మిస్తే ప్రజలకు ఎన్నో రోగాలు వస్తాయని చెప్పారు. ప్రజా శ్రేయస్సు కోరి ఇటువంటి పనులకు అనుమతులు ఇవ్వకూడదని చెప్పారు. బూస్టర్ సెల్ టవర్ వలన అధిక సంఖ్యలో రేడియేషన్ విడుదలవుతుందని చెప్పారు. ఇదే విషయాన్ని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌కు, డిఎస్‌పి కాశీబుగ్గ, సిఐ సోంపేట, ఎంపిడిఓ కంచిలి, మానవహక్కుల సంఘం విశాఖపట్నంకు బల్యాపుట్టుగ కాలనీవాసులు వినతిపత్రం ద్వారా కోరారు.



## ఉచిత జీడి మొక్కల పంపిణీ

మెళియాపుట్టి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

ఉద్యానశాఖ ఆధ్వర్యంలో పరుశురాంపురం రైతు భరోసా కేంద్రం గొడ్డ రైతు భరోసా కేంద్రం పరిధిలో సెకండ్ ఇయర్ మెయింటెనెన్స్ క్రింద ఎకరానికి 20మొక్కలు చొప్పున గ్యాప్ ఫీల్ చేయడానికి రైతులకు ఉచిత జీడి మొక్కలను వైస్ ఎంపిపి సవర ఆదినాయుడు, సర్పంచ్ టి.ప్రసాదరావు, చీపురుపల్లి సర్పంచ్ ఈశ్వరరావు, పడ్డ సర్పంచ్ పెద్దబొంతు ఆదిలక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందనిఉద్యానశాఖ అధికారి శంక ర్‌దాస్ తెలిపారు. మండలంలో 54 ఎకరాలకు గాను 1098 జీడి మొక్కలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యానసహాయకులు డి.శరత్‌కుమార్‌రెడ్డి, యజ్జల షన్ముఖరావు, పలువురు రైతులు ఉన్నారు.

## గొట్టిపల్లి మెగా ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

కొత్తూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతమైన గొట్టిపల్లి పాఠశాల వద్ద శ్రీకాకుళం పట్టణానికి చెందిన మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని మండల వైస్‌ఎంపిపి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు సర్పంచ్ నిమ్మక కళావతిలు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు ద్వారా గిరిజనులకు ఎంతో మేలు జరుగుతుందని తద్వారా మెడికవర్ ఆసుపత్రి సేవలను కొనియాడారు. ఇదిలా ఉండగా ఉచిత మెగా వైద్యశిబిరంలో 286 మంది రోగులకు వైస్‌ఎంపిపి చేతుల మీదుగా ఉచితంగా మందులు పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి సవర రమేష్, నిమ్మక రామకృష్ణ, సవర ఫల్గుణరావు, సవర మల్లేస్, సవర ఆనంద్, రేగేటి కన్నయ్య స్వామి, కోయిలాపు సంజీవరావు, కలమట తిరుపతి సీపాన విక్రమ్, టొంపల వెంకటరావు, మెడికవర్ ఆసుపత్రి వైద్యులు రవితేజ, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## టిఎఆర్‌ఎల్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అబ్జర్వర్‌లు


జలుమూరు/నరసన్నపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త



నరసన్నపేట, జలుమూరు మండల రిసోర్సు కార్యాలయంలో ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం 4వ రోజు జిల్లా అబ్జర్వర్‌లుగా నరసన్నపేట, పోలాకి బి.రాజేశ్వరరావు, పరశురాం టీచింగ్‌లో ఉండే కొన్ని మెళకువలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ తెలుగు, గణితం సబ్జెక్టులలో విద్యార్థులు వెనుకబడి ఉండకుండా మెరుగైన విద్యను అందించే విధంగా కొన్ని సూచనలు చేశారు. ఈ శిక్షణలో ఒక్కొక్క మండలంలో 65 మంది ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నారని నరసన్నపేట, పోలాకి విద్యాశాఖాధికారులు ఉప్పాడ శాంతారావు, బమ్మిడి మాధవరావు తెలిపారు. డిఆర్‌పిలు టి.సుధీర్, జి.పాపారావు, బి.తవుడు, సిఆర్‌పి ఎన్.పొట్టన్న వీరితో పాటు యుటిఎఫ్ తరపున బమ్మిడి శ్రీరామ్మూర్తి, రాజాపు దమయంతి, ఆదినారాయణ, భూషణరావు, తమ సూచనలు చేశారు. పోలాకిలో డిఆర్‌పిలు రాంబాబు, పి.శ్రీనివాసరావు,నిరంజన్, శంకరరావు పాల్గొన్నారు.

## కొత్త వంతెన పరిశీలనలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

మందస, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మందస మండలంలో దున్నూరు పంచాయతీ గెడ్డవూరు గ్రామం వద్ద నిర్మిస్తున్న కొత్త వంతెనను అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.ధనుంజయ పరిశీలన చేశారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన నిధులు నుంచి రట్టి నుంచి బారువ వరకు సుమారు 7.55 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. వంతెన నాణ్యతను పరిశీలిస్తూ సూపర్‌వైజర్‌లకు పలు సూచనలు చేశారు.పరిశీలనలో సిరిమామిడి పంచాయతీ ప్రతినిధి కామేశ్వరరావు, దున్నూరు సర్పంచ్ కృష్ణారావు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణకు అందరు సహకరించాలి

రాజాం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధిలోని చీపురుపల్లి రోడ్డు, పాలకొండ రోడ్డు విస్తరణ అభివృద్ధిపై శనివారం సాయంత్రం 4 గంటలకు స్థానిక దేవి శ్రీదేవి కళ్యాణ మండపంలో అధికారుల సమావేశం జరిగింది. ఈ ప్రక్రియలో భాగంగా శుక్రవారం ఉదయం పాలకొండ రోడ్డు విస్తరణకు సంబంధించి సచివాలయ సిబ్బంది ఇరువైపులా 80 అడుగులు ఉండేటట్టు మార్కింగ్ వేశారు. సుమారు 4 కిలోమీటర్ల పొడవు గల ఈ రహదారి విస్తరణ అభివృద్ధి చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉంది. ఇటీవల ఆర్‌అండ్‌బి ఆధ్వర్యంలో టెండర్లు కూడా ఖరారు అయ్యాయి. దీంతో విస్తరణ ఏ మేరకు పనులు ఎప్పుడు ప్రారంభించాలి, విస్తరణలో ఇళ్లు, భవనాలు, స్థలాలు కోల్పోయిన వారి గుర్తింపు వారికి పరిహారం చెల్లింపులు, పనులు పూర్తికి కార్యాచరణ ప్రణాళిక తదితర వాటిపై సమగ్రంగా చర్చ జరిగింది. టిడిఎస్ విధానం ద్వారా చెల్లింపులు తీసుకుంటే అదనపు లబ్ధిదారునికి లాభ చేకూర్చే విధంగా ఉంటుందని టౌన్‌ప్లానింగ్ అధికారి తెలియజేశారు. ప్రభుత్వ శాఖలు, రెవెన్యూ, ఆర్‌అండ్‌బి, మున్సిపాలిటీ, విద్యుత్, బిఎస్‌ఎన్‌ఎల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేవీబీ రెండవ త్రైమాసిక/మొదటి అర్ధ సంవత్సర ఫలితాలు వెల్లడి

సరుబుజ్జిలి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

ఖరూర్ వైశ్యాబ్యాంక్ (కెవీబి) 2022 సెప్టెంబర్ 30తో ముగిసిన త్రైమాసం/అర్ధ సంవత్సరానికి గానూ ఫలితాలను నేడు విడుదల చేసింది. లాభదాయకత పరంగా మహోన్నతమైన ప్రదర్శన (అత్యధికం) కనబర్చింది. ఎస్సెట్‌క్వాలిటీ (నెట్ ఎన్‌పిఎలు ఇయర్ ఆన్ ఇయర్ 2.99శాతం నుంచి 1.36 శాతంకు తగ్గింది) ఎన్‌పిఎల క్షీణత (గత 24 నెలల్లో అతి తక్కువ) మరియు అత్యధిక ఎన్ఐఎం (గత 18 క్వార్టర్లలో అత్యధికం) కారణంగా లాభదాయకత పెరిగింది. ఖరూర్ వైశ్యాబ్యాంక్ తెలిపిన వివరాలు ప్రకారం 2022 సెప్టెంబర్30తో ముగిసిన కాలానికి మొత్తం వ్యాపారం 1,35,460 కోట్ల రూపాయలు కాగా అంతకు ముందు సంవత్సరం ఇదే కాలానిక 1,19,260 కోట్ల రూపాయల వ్యాపారం నమోదు చేసింది. తద్వారా 13.58శాతం వృద్ధిని సాధించి గత సంవత్సరంతో పోలిస్తే 16,200 కోట్ల రూపాయల అధిక వ్యాపారం చేసింది. 2022 మార్చి 31 నాటికి మొత్తం వ్యాపారం 1,26,226 కోట్ల రూపాయలుగా నిలిచింది. దశాబ్ద కాలంలో మొత్తం వ్యాపారం రెట్టింపు అయ్యింది.

## మంచానికే పరిమితమైన రోగులకు వరం ఫ్యామిలీ డాక్టర్

గరివిడి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



ప్రజలకు వైద్యాన్ని మరింత చేరువ చేసి, వారికి ఆరోగ్యం సంరక్షణ కల్పించాలన్న సంకల్పంతో సి.ఎం.వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ట్రయల్ రన్ శనివారం మండలంలోని తాటిగూడ గ్రామంలో అట్టహాసంగా ప్రారంభమైంది. తాటిగూడ సర్పంచ్ యడ్ల రమణమ్మ, ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, వైకాపా నేతలు మీసాల విశ్వేశ్వరరావు, యడ్ల అప్పారావు, వైస్ ఎంపిపి గుడివాడ వెంకట శ్రీరాములనాయుడు, ఫ్యామిలీ డాక్టర్ వాహనాన్ని లాంచనంగా ప్రారంభించారు. తాటిగూడ సర్పంచ్ రిబ్బన్ కట్ చేయగా ప్రజాప్రతినిధ ఎంపిపి, జడ్పీటీసీలు ఫ్యామిలీ డాక్టర్ ప్రాధాన్యతను వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సి.ఎం జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసి నిరుపేద అబాగ్యులైన రోగులకు ఇంటి వద్దే వైద్యం అందిస్తున్నారన్నారు. మంచానికే పరిమితమైన రోగుల పాలిట ఫ్యామిటీ డాక్టర్ వరంలా నిలుస్తారని వాకాడ, మీసాల పేర్కొన్నారు. వృద్దులు, వికలాంగులు, ఇతర వ్యాధిగ్రస్తులకు ఈ కార్యక్రమం అపురూపమన్నారు. జగన్ సర్కార్‌కి ప్రజలు అండదండలు అందివ్వాలని, ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గొర్లె బాస్కరరావు, తహశీల్దార్ టి.గోవింద్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఇతర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పంట నమోదుపై మరింత అవగాహన

బొండపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



రైతులు పంట నమోదుకై మరింత అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయాధికారి పి.వి మల్లికార్జునరావు కోరారు. మండలంలోని గొట్లాం గ్రామంలో శనివారం ఇ క్రాప్ నమోదు ఇకెవైసి తదితర అంశాలపై సామాజిక తనిఖీలో భాగంగా జాబితాను రైతులకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మల్లికార్జున మాట్లాడుతూ మారుతున్న కాలాన్ని బట్టి రైతు వ్యవసాయ విషయాలపై అవగాహన పంచుకోవాలన్నారు. ఈ పంట ఇకెఓవైసి వంటి వాటితో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు పంట అమ్మడం వంటి అంవాలు ముడిపడి ఉన్నాయన్నారు. ఈ అంశాలపై రైతులు చైతన్యవంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు మహంతి రమణ, సీనియర్ వైసిపి నాయకులు మీసాల తులసీరావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోణంలో ఇసుక అక్రమ వ్యాపారం

శృంగవరపుకోట, అక్టోబర్ 22 ప్రభాతవార్త



ఎస్.కోట పట్టణ నడిబోడ్డులోనే అక్రమ ఇసుక నిల్వలు, మూడు పువ్వులు ఆరు కాయలుగా అక్రమ వ్యాపారం జరుగుతున్నా ఇటు రెవెన్యూ, అటు పోలీసు అధికారులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. గతంలో ఎస్.కోట మండలంలో గోపాలపల్లి, మామిడిపల్లి, ముషిడిపల్లి, వేములాపల్లి, తదితర గ్రామాల పరిధిలో ఉన్న గోస్తనీనది నుంచి అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపట్టి కొందరు ఇసుక వ్యాపారులు ట్రాక్టర్లు ద్వారా రాత్రి, పగలు అన్న తేడా లేకుండా ఇసుక రవాణా సాగించేవారు. అదేవిధంగా సంబందిత అధికారులు, సిబ్బంది కూడా చూసి చూడనట్లు వ్యవహరించేవారని అప్పట్లో పలువురు నుంచి విమర్శలు వచ్చేవి. కొంతకాలంగా గోస్తనీనది తీర ప్రాంతాలు వద్ద ఇసుక అక్రమ రవాణాపై గట్టి నిఘా పెట్టడంతో ఇసుక రవాణాకు బ్రేకు పడింది. అయితే గోస్తనీ నది తీర ప్రాంతాలలో గట్టి నిఘా ఉండటంతో ఇసుక వ్యాపారులు మరో కొత్త కోణంలో ఇసుక అక్రమ వ్యాపారానికి సిద్దపడినట్లు సమాచారం.

**కొత్తకోణంలో ఇసుక అక్రమ రవాణా**

కొందరు ఇసుక వ్యాపారులు ప్రస్తుతం కొత్తకోణంలో అక్రమ ఇసుక రవాణా సాగిస్తున్నట్లు సమాచారం. కొందరు ఇసుక వ్యాపారులు శ్రీకాకుళం ప్రాంతం నుంచి ముందుగా 40-50 టన్నుల లారీలు ద్వారా ఇసుక రవాణా సాగించి తరువాత ఎస్.కోటలో విశాఖరోడ్డులో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక రహస్య ప్రాంతంలో ఇసుకను డంపింగ్ చేస్తున్నట్లు సమాచారం. అక్కడి నుంచి ట్రాక్టర్లు ద్వారా యూనిట్‌కు సుమారు ఏడు వేల రూపాయలు చొప్పున అమ్మకాలు సాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే జరుగుతునన తంతులో ఒక వింత ఉంది. కొందరు అక్రమ ఇసుక వ్యాపారులు ముందుగా గృహ నిర్మాణశాఖ నుంచి కొందరు జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణ లబ్దిదారులు పేరిట ఉచిత ఇసుక బిల్లులను తీసుకొచ్చి ఈ ఇసు అక్రమ రవాణా సాగిస్తున్నట్లు సమాచారం. ఎస్.కోట పట్టణ నడిబొడ్డులోనే పట్టపగలే ఈ అక్రమ ఇసుక రవాణా జరుగుండటం విశేషం. మరి విశేషమేమిటంటే ఎస్.కోట మండల కేంద్రంలో గృహ నిర్మాణశాఖ ఆధ్వర్యంలో ఇసుక డంపింగ్ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. అయితే గత 15 రోజులుగా డంపింగ్ పాయింట్‌లో ఇసుక నిల్వలు లేనట్లు తెలుస్తోంది. మరి ప్రస్తుతం జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా వ్యాపారం ఎలా జరుగుతుందో సంబందిత అదికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

## టిడిపి భారీ బైకు ర్యాలీ

కురుపాం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ దత్తి లక్ష్మణరావు ఆధ్వర్యంలో భారీ బైకు ర్యాలీని నిర్వహించారు. శనివారం కురుపాం నుంచి గరుగుబిల్లి మండలం వరకు సుమారు 500 మోటారు బైకులతో ర్యాలీని నిర్వహించారు. కురుపాం నియోజకవర్గంలో కురుపాం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి మండలాలు పరిధి గ్రామాలలో మూడు రాజధానులు వద్దు అమరావతి ముద్దు, విజయనగరం మహారాజా అనుపత్రి పేరు మార్పును నిరసిస్తూ ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్పును నిరసిస్తూ నినాదాలతో హోరెత్తించారు. దత్తి లక్ష్మణరావు, ద్వారపురెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు కురుపాం నుంచి జియ్యమ్మవలస, బి.జె.పురం, గడ్డ తిరువాడ చిన్న కొడమ మీదుగా పై వలస నుంచి గరుగుబిల్లి మండలం ఎర్రన్న గుడి వరకు బైకు ర్యాలీతో వెళ్లి అక్కడ అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గంలో ఎమ్మెల్యే సీటు ఆశిస్తున్న ఆశావహుడు టిడ్డిక పద్మావతి, పువ్వల లావణ్య, శ్రీరాం భూపతిరాజ్, విజయకుమార్, తెలుగుదేశం నాయకులు వండక రామకృష్ణ, మాజీ జడ్పీటీసీ ఎంపిటిసీలు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## అంబరాన్ని తాకిన దీపావళి సంబరాలు


విజయనగరం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



దీపావళి వేడుకల్లో భాగంగా పోర్ట్‌సిటీ పాఠశాలలో అంబరాన్ని తాకిన దీపావళి సంబరాలు జరిగాయి. విద్యార్థులు తెలుగు, హిందీ, ఇంగ్లీషు బాషల్లో దీపావళి ప్రత్యేకతను తెలియజేశారు. మరికొంత మంది విద్యార్థులు తమ నృత్యప్రదర్శన చేసి అందరినీ ఆకర్షించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కె.ఎ.పి.రాజు మాట్లాడుతూ దీపావళి ప్రాముఖ్యతను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ దీపావళి వేడుకల్లో వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ గిరిజారాణి, అకడమిక్ అడ్వైజర్ రోయినాఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

సాలూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త



సాలూరు మండలం ముంగినివానివలస గ్రామం వద్ద గత రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడని రూరల్ ఎస్.ఐ ప్రయోగమూర్తి స్థానిక విలేఖర్లకు తెలిపారు. శివారం ఉదయం ఆయన అందించిన వివరాలిలా ఉన్నాయి. టీ కొత్తవలస గ్రామానికి చెందిన ఎన్. రాంబాబు వ్యక్తిగత పనిమీద ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ముంగిని వానివలస వద్ద రోడ్డు పక్కన ఉనన శిలాఫలకానికి వాహనంతో బలంగా ఢీ కొనటంతో తీవ్రగాయాల పాలయ్యాడని చెప్పారు. స్థానికులు వెంటనే గమనించి పట్టణ ప్రభుత్వాసుపత్రికి తరలించారని, చికిత్స పొందుతూ మరణించారని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్.ఐ తెలిపారు.

## భవన నిర్మాణం ప్రారంభోత్సవం

రామభద్రపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నాబార్డ్ నిధులు రెండు కోట్ల 43 లక్షలతో అదనపు భవన సముదాయం విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్య అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. విద్యార్థులు ఆయన మీరు మీ తల్లిదండ్రులకు మంచి పేరుతేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు, ఎం.పి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, శంబంగి వేణుగోపాలనాయుడు ఇతర నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## అన్నక్యాంటీన్ ప్రారంభం

గరుగుబిల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



టిడిపి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ దత్తి లక్ష్మణరావు ఆధ్వర్యంలో అమరావతి రాజధానికి మద్దతుగా టిడిపి నాయకులతో బైకుర్యాలీ నిర్వహిస్తూ మండలంలోని ఎర్రన్నగుడి కూడలి వద్ద అన్న క్యాంటీన్ ప్రారంభించారు. మూడు రాజధానులు వద్దు అమరావతి ముద్దంటూ నినాదాలు ఈ క్యాంటీన్‌లో పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ పార్లమెంట్ నిర్వహించిన పోర్ట్‌సిటీ స్కూల్

విజయనగరం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



సిబిఎస్ఇ ఆదేశాల ప్రకారం స్థానిక పోర్ట్‌సిటీ స్కూల్ విద్యార్థులు యూత్ పార్లమెంటు నిర్వహించి ఆకట్టుకున్నారు. భారత రాజ్యాంగంలో పార్లమెంటు అవశ్యకత, చట్ట సభలు ప్రాధాన్యతపై విద్యార్థులు అవగాహన కల్పించేందుకు యూత్ పార్లమెంటు నిర్వహించడం జరిగింది. సభను నిర్వహించే స్పీకర్, అధికార ప్రతిపక్షాలు పార్లమెంటులో తీసుకొచ్చే బిల్లులు, చట్టాలు మీద చర్చ వంటి అంశాలపై విద్యార్థులు ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రతిపక్షాలు అడిగే ప్రశ్నలకు మంత్రులు, ప్రదానమంత్రి సమాధానం అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే తీరు ఆకట్టుకుంది. పార్లమెంటు సమావేశాలను విదేశీ ప్రతినిధులు పాల్గొని వీక్షంచడం, మీడియా కవరేజ్ వంటి ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ గిరిజారాణి మాట్లాడుతూ పార్లమెంటు ప్రాధాన్యత, చట్టాలు చేయడం, వివిధ అంశాలపై చర్చ చేయడం, పార్లమెంటు విశిష్టతను విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం యూత్ పార్లమెంటు సమావేశాలను నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు నిర్వహించిన యూత్ పార్లమెంటు సమావేశాలలో యూత్ పార్లమెంటు సమావేశాలలో పాఠశాల కె.ఎ.పి రాజు, వైస్ చైర్మన్ చంటి డైరెక్టర్లు మధు, నీలిమ, అశోక్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఉన్నామా? : మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు

గజపతినగరం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



రాష్ట్రంలో గత మూడున్నరేళ్లుగా అభివృద్ధి చేయడం మాని ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు అదికార పార్టీ ఏ విఘాతం కల్పించడం పట్ల మాజీ ఎమ్మెల్యే గజపతినగరం నియోజకవర్గ ఇన్‌చార్జి కె.ఎ.నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజదాని విషయంలో హైకోర్టు, సుప్రీంకోర్టు మూడు రాజదానులు లేవని చెప్పినప్పటికీ సాక్షాత్తూ అసెంబ్లీలో వారు పెట్టిన బిల్లును వెనుక్కి తీసుకున్నప్పటికీ రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టేందుకే ఈ మూడు రాజదానుల వ్యవహారం తెస్తున్నారన్నారు. అధికార పార్టీ నేతలు ఉత్తరాంధ్రను దోచుకోవడానికి వారి ఆస్తుల విలువ పెంచుకోవడానిఇ మాత్రమే ఈ మూడు రాజదానుల డ్రామా అన్నారు. ఈ ప్రభుత్వానికి ఉత్తరా ంధ్ర అభివృద్ధిపై అసలు దృషి లేదని, సాగునీటి ప్రాజెక్టులు గాలికి వదిలేశారని, ఇక్కడ భూ కబ్జాలపై మాత్రమే దృష్టిసారిస్తున్నారన్నారు. యువతకు ఉద్యోగాలు ఇచ్చే పరిశ్రమలు తీసుకురాకపోగా ఉన్న వాటిని తరమడంతో ఉత్తరాంధ్ర నుంచి వలసలు పెరిగాయన్నారు. మూడున్నరేళ్ళలో ఉత్తరాంధ్రకు ఏం చేశారని ప్రశ్నించారు.

## జోడోయాత్రలో రాహుల్‌గాంధీని కలిసిన ఎన్ఎస్‌యు ప్రధాన కార్యదర్శి

కొత్తవలస, అక్టోబర్ 22 ప్రభాతవార్త



బారత్‌జోడోయాత్ర పేరుతో కన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్రలో భారత జాతీయ విద్యాసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.సన్యాసి పాత్రుడు, రాహుల్ గాంధీని కలిసి వివిధ సమ్యలపై వివరిచినట్లు తెలిపారు. ఈ సందరర్భంగా వారు మాట్లాడుతూ కాబోయే భారతదశ ప్రదాని రాహుల్‌గాందీని కలవడం చాలా సంతోషంగా ఉందని, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా చూడాలని ఉత్తరాంధ్ర అబివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకురావాలని విశాఖకు రైల్వే జోన్ కేటాయించాని ఇచ్చిన మాట ప్రకారం ఆంద్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరానని తెలియజేశారు. నా చేతులో రెండు రోజులు అల్పాహారం అందించడం మరువలేనని, ఎంతో సాధారణ వ్యక్తిలా నాతో మాట్లాడారని నా పట్ల ఎంతో ప్రేమ కనబరించారని అందుకు ఆయన ప్రత్యేక దన్యవాదాలు తెలియజేస్తున్న తెలిపారు.

## మానవత్వంతో స్పందించిన బొత్స తనయుడు సందీప్

### ధీర సంస్థ ద్వారా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం

విజయనగరం (ప్రభాతవార్త)



నెల్లిమర్ల నగర పంచాయతీలో ఆంజనేయ స్వామి గుడి సమీపంలో నిరాదరణకు గురై నిరాశ్రయులైన ముగ్గురు అనాధ పిల్లలు బంగారు భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ ఎంపీ డా.బొత్స ఝాన్సీ లక్ష్మి కుమారుడు, ధీరా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.బొత్స సందీప్ సహృదయంతో పిల్లలు యొక్క తాత్కాలిక అవసరాలు నిమిత్తం రూ.20 వేలు నగదును అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, మాతా శిశు సంక్షేమ శాఖ ఉత్తరాంధ్ర రీజనల్ చైర్‌పర్సన్ మంతెన మాధవి వర్మ చేతుల మీదుగా పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా డా.సందీప్ మాట్లాడుతూ ఈ ముగ్గురు పిల్లలు ఉన్నత చదువులకు అవసరమగు పూర్తి బాధ్యతలు ధీరా సంస్థ ద్వారా తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ జి.హిమబిందు, సభ్యులు సుధారాణిపట్నాయక్, బెహరా భవాని, చిట్టిబాబు, మహిళా శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు శాంతి కుమారి, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ జి.కె.దుర్గ, సిబ్బంది అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## 18వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

### స్థానిక సమస్యలపై ఆరా తీసిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం (ప్రభాతవార్త)



నగరంలో 18వ డివిజన్ బుక్కా వీధిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఆయనకు స్థానిక నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చి దీవించారు. ఇంటింటికి అందుతున్న ప్రభుత్వ పథకాలే కాకుండా స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం ఇస్తున్న పథకాలు అమలు తీరును తెలుసుకోవడమే కాకుండా స్థానిక సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సచివాలయాల ద్వారా నేరుగా పథకాలు అందుతున్నాయన్నారు. డివిజన్ అధ్యక్షులు దేశెట్టి మోహన్ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అందుతున్న పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. అందుకే తాము ఇంటింటికి వెళుతుంటే ప్రజలు అనూహ్యంగా స్వాగతం పలుకుతున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డికి మరోసారి ఆశీస్సులందివ్వాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేవతిదేవి, స్థానిక కార్పొరేటర్ మీసాల రమాదేవి, కోఆప్సన్ సభ్యురాలు పిల్లా పద్మావతి, మాజీ వైస్ చైర్‌పర్సన్ లెంక వరలక్ష్మి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు అల్లు చాణక్య, గుజ్జల నారాయణరావు, పిల్లా రామకృష్ణ, కాళ్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రూ 93.62 కోట్లతో పట్టణ తాగునీటి పథకానికి భూమి పూజ

బొబ్బిలి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



బొబ్బిలి పట్టణాన్ని ఎంతోకాలంగా వేదిస్తున్న తాగునీరు సమస్యకు పరిస్కారం కోసం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్ససత్యనారాయణ చేతులు మీదుగు భూమి పూజ చేశారు. శనివారం బొబ్బిలి పట్టణంలో మున్సిపల్ ఆఫీసు ప్రక్కనే ఉన్న ట్యాంకు వద్ద శిలాఫలకం నీటి ట్యాంకు భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ మాప్రభుత్వం భూమిపూజ చేయడమేకాదు అది నిర్మించి పథకం ఏదైనా ప్రారంబించి ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళతామని అన్నారు. పట్టణంలో నాలుగు మూలల ప్రజలకు తాహాన్ని తీర్చేవిధంగా సువర్ణముఖీనధి నుండి నీరు తెస్తారని అన్నారు. ఈ పధరం 2 సంవత్సరాల్లో పూర్తి చేయబడుతుందని అన్నారు మీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు ఉడుం పట్టుపట్టి పనులు అయ్యేంతవరకు నిద్రపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి బెల్లాన చంద్రశేఖర్‌రావు, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ సూర్యకుమారి, మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణరావు అధికార్లు పట్టణ మండలపార్టీ అధ్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు, ఇంటిగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

రామభద్రపురం: ఉన్నత పాఠశాలలో అదనుపు గదులు కోసం 2.43 కోట్లు ఖర్చు చేసి 20 అదనుపు గదులు నాడు నేడు పనులతో నిర్మించిన భనాలు మంత్రి బొత్స సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అధ్యక్షతన నిర్వహించారు. రామభద్రపురం పాఠశాల రాష్ట్రంలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిందని ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. గత సంవత్సరం 217 మంది విద్యార్థులకు 193 మంది విద్యార్థు ఉత్తీర్ణులయ్యారని 83 శాతం సాధాంచారని అన్నారు 500 మార్కులు దాటి వచ్చినవారు ఉన్నారు. ఇక్కడ ఉత్తమ ఉపాద్యాయులు, ఉన్నత విద్య బోదన చేస్తున్నారని అన్నారు. వారి అందరిని అబినందనల వర్షం కురిపించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం వసతి దీవెన. అమ్మవడి యూనిఫారం, బ్యాగ్స్, భూట్లుతో పాటు మద్యాన్న భోజనం ఎలా అందని అన్నారు. విద్యార్థులను అడిగి తెలుసు కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ సూర్యకుమారి, ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం వార్త 25 Glorious years

## టాటా క్యాపిటల్స్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్

విజయనగరం (ప్రభాతవార్త)



టాటా క్యాపిటల్స్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిం చారు. ఈ డ్రైవ్‌లో సివిల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు పాల్గొన్నారు. గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా కంపెనీ విద్యార్థులను షార్ట్ లిస్ట్ చేశారు. ముగ్గురు విద్యా ర్థులు పి.సుమంత్, డి.ధర్మతేజ, జి.ఈశ్వర్ ఐదు లక్షల వార్షిక ప్యాకేజీతో ఎంపికయ్యారు. ప్రీప్లేస్‌మెంట్ టాక్ ఇంటరాక్షన్‌లో యువ టెక్నీషియన్లు, ఇంజనీర్లను రిక్రూట్ చేయడానికి ఇన్‌స్టిట్యూట్‌ను ఇండస్ట్రీకి కనెక్ట్ చేయడానికి క్రాస్-డిసిప్లినరీ స్కిల్‌సెట్‌ల యొక్క ప్రాముఖ్యతను టాటా క్యాపిటల్స్ బృందం హైలైట్ చేసింది. కంపెనీలు తమ ఉత్పత్తి అభివృద్ధి ప్రక్రియలో పర్యావరణ, ఆర్థిక, సామాజిక దృక్కోణాలు, ప్రమాణాలను ఏకీకృతం చేయడానికి పారిశ్రామిక వ్యూహాలను అభివృద్ధి చేస్తున్నాయి. వైస్ ప్రిన్సిపాల్ డా.వైఎంసి శేఖర్, డీన్ సునీల్ ప్రకాష్ (శిక్షణ మరియు ప్లేస్‌మెంట్), డాక్టర్ పి.మార్కండేయరాజు (హెచ్ఓడీ సివిల్ ఇంజనీరింగ్), ఇంటరాక్షన్‌లో పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులను బృందం అభినందించింది. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 42 మంది విద్యార్థులు కోర్, సాఫ్ట్‌వేర్ అన్ని విభాగాలలో ఉద్యోగాలు సాధించారు. 8 మంది విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీల్లో ఉన్నత చదువులు చదువుతున్నారు. మొత్తం గత ఐదు సంవత్సరాల్లో గ్రాడ్యుయేట్ చేసిన 720 మంది విద్యార్థులలో 468 మంది కోర్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలను ఎంచుకున్నారు. 74 మంది ఉన్నత చదువులు ఎంచుకున్నారు. 12 మంది వ్యవస్థాపకులుగా ఉన్నారని డా.వి.ఆర్.శంకర్ చీలా (టి అండ్ పి ఇన్‌ఛార్జి, జివిల్ ఇంజనీరింగ్) తెలిపారు. డా.ఎ.వరప్రసాద్ (టి అండ్ పి. అడ్వైజర్, సివిల్ ఇంజనీరింగ్), డబ్ల్యు సాయి దీపక్ (టి అండ్ పి ఇన్‌చార్జి, సివిల్ ఇంజనీరింగ్), డాక్టర్ ఎస్.చంద్రమౌళి (కెరీర్ డెవలప్‌మెంట్ ఇన్‌ఛార ఇజ) ఎంపికైన విద్యార్థులకు వారి కెరీర్‌లో ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

## జెఎన్‌టియుజివి బీటెక్ విద్యార్థికి అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం

### లాస్ ఏంజెల్స్ శాఖలో డేటా అనలిస్ట్‌గా చేరనున్న ఎలమర్తి విజయదుర్గా చంద్రశేఖర్

విజయనగరం (ప్రభాతవార్త)



జెఎన్‌టియుజివి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో ఆఖరి సంవత్సరం బీటెక్ విద్యార్థి అయిన ఎలమర్తి విజయదుర్గా చంద్రశేఖర్‌కు అమెరికాకు చెందిన కొనియాడో సాఫ్ట్‌వేర్ సంస్థలో రూ.45 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగావకాశం లభించింది. ఆ సంస్థకు చెందిన లాస్ ఏంజెల్స్ శాఖలో డేటా అనలిస్ట్‌గా చంద్రశేఖర్ చేరనున్నారు. రెండు నెలలుగా జరిగిన పలు పరీక్షలలో ఎంపిక కావడం ద్వారా చంద్రశేఖర్‌కు ఈ అవకాశం లభించింది. చంద్రశేఖర్ చదువుకుంటూనే రెండేళ్ల క్రితం సిఎస్ కోడెన్ అనే అంకుర సంస్థను స్థాపించి ప్రస్తుతం దాని సిఇఓగా ఉన్నారు. ఈ సంస్థ డేటా ఎనాలిసిస్‌లో శిక్షణ, నైపుణ్యాభివృద్ధి సేవలను అందిస్తుంది. భారత ప్రభుత్వం నైపుణా భివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు చంద్రశేఖర్‌ను ఆథరైజ్డ్ ట్రైనర్‌గా గుర్తించింది. చంద్రశేఖర్ తన సంస్థ ద్వారా ఇప్పటి వరకు 1500 మందికి పైగా విద్యార్థుకలు డేటా ఎనలిటిక్స్ శిక్షణ అందించారు. చంద్రశేఖర్ ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లా, గుడివాడ మండలంలో ఒక చిన్న గ్రామానికి చెందిన వ్యక్తి. అతని తండ్రి వడ్రంగి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఉన్నత విద్య ద్వారా మాత్రమే జీవితంలో అభివృద్ధి సాధించగలమని నమ్మిన అతని తల్లిదండ్రులు చంద్రశేఖర్‌ను జెఎన్‌టియుజివిలో చేర్చారు. చంద్రశేఖర్ తన ఆనందాన్ని తెలియజేస్తూ తనలో ఉన్న డేటా అనలిటిక్స్ నైపుణ్యాన్ని జెఎన్‌టియుజివి అధ్యాపకులు గుర్తించి ప్రోత్సహించడం వల్లనే ఈ అవకాశ లభించిందని ఎల్లప్పుడూ తన తల్లిదండ్రులకు, జెఎన్‌టియుజివికి రుణపడి ఉంటానన్నారు. ఏకాగ్రత, ఆత్మ విశ్వాసంతో సరైన పద్ధతిలో చేసే శ్రమ ఎప్పుడూ ఫలితాన్నిస్తుందని అన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.స్వామినాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.శ్రీకుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ పి.శ్రీదేవి, చం ద్రశేఖర్‌ను అభినందించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించండి : ఓటర్లకు అశోక్ పిలుపు

విజయనగరం (ప్రభాతవార్త)

త్వరలో జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించాలని మాజీ కేంద్ర మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు ఓటర్లకు పిలుపునిచ్చారు. శనివారం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో విజయనగరం నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉత్తరాంధ్రపట్టభద్రుల నియోజకవర్గానికి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గాడు చిన్నికుమారి లక్ష్మిని గెలిపించాలని ఓటర్లను కోరారు. నియోజకవర్గ ముఖ్య నాయకులకు ఆమెను పరిచయం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి అశోక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలన్నా, ఉత్తరాంధ్ర అభివృద్ధిని కొనసాగించాలన్నా టీడీపీ అభ్యర్థిని పట్టభద్రుల నియోజకవర్గానికి గెలిపించి శాసన మండలికి పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను గాలికి వదిలేసిందని విమర్శించారు. ప్రత్యేక హోదా తేకపోగా ఇప్పుడు మూడు రాజధానుల పేరుతో ఉత్తరాంధ్ర ప్రజలను మభ్యపెడుతోందని తీవ్రంగా విమర్శించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణంలో మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన అంశాలను పక్కనపెట్టేశారని ఆరోపించారు. టూరిజం ద్వారా విశాఖపట్నంలో పలు పరిశ్రమలు, ప్రాజెక్టులు వచ్చేవని తద్వారా ఎక్కువమందికి ఉపాధి లభించేదన్నారు. వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల అవి అటకెక్కాయన్నారు. రుషికొండ ప్రాంతం ఈరోజు ఏవిధంగాఉందో ప్రజలందరూ చూస్తున్నారన్నారు. ఐటి పరిశ్రమలు విశాఖ వదిలి వెళ్లిపోయాయన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి గట్టి బుద్ధి వచ్చేలా పట్టభద్రులైన ఓటర్లు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధిని వైసీపీ ప్రభుత్వానికి చెప్పాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని, అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. అమరావతి నుండి అరసవల్లికి పాదయాత్ర చేస్తున్న రైతులను గుర్తింపు కార్డుల పేరుతో నిర్బంధాలకు గురిచేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ పక్క రాష్ట్రానికి బదిలీ చేసే పరిస్థితులు వచ్చాయంటే రాష్ట్రంలో పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో ఊహించవచ్చన్నారు. రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన సంస్థలు ఒక వర్గానికి అనుకూలంగా పనిచేయడం శోచనీయమన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో జరుగుతున్న ఈ ఎన్నికల్లో అధికార పార్టీకి గుణపాఠం చెప్పే అవకాశం ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు ద్వారా వచ్చిందని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున, నగర పార్టీ అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు, అభ్యర్థి గాడు చిన్నికుమారి లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్‌లు విజ్జపు ప్రసాద్, కనకల మురళీమోహన్, పార్టీ నాయకులు కంది మురళీనాయుడు, పార్లమెర్‌పార్టీ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల నర్సింగరావు, మైనార్టీ విభాగం నాయకులు ఎస్.కె.ఎం.భాష, తెలుగు యువత నాయకులు గంటా రవి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరినీ ఓటర్లుగా నమోదు చేయండి

### జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

విజయనగరం (ప్రభాతవార్త)

జిల్లాలో అర్హులైన పట్టభద్రుల ఓటర్లంతా ఓటరుగా నమోదు అయ్యేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ చెప్పారు. జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. నవంబర్ 7వ తేదీ వరకు ఓటరుగా నమోదుకు అవకాశం వుందని, అర్హులైన వారంతా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఫారం-8లో దరఖాస్తు డిగ్రీ ప్రొవిజినల్ సర్టిఫికేట్, ఆధార్, ఓటర్ గుర్తింపు కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటో సహా తమ దరఖాస్తులను సంబంధిత తహశీల్దార్ లేదా ఆర్‌డిఓ కార్యాలయాల్లో అందజేయవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో ఓటర్ల నమోదు కోసం ఇప్పటి వరకు 7160 దరఖాస్తులు అందాయని, భౌతికంగా 1602, ఆన్‌లైన్ ద్వారా 5558 అందాయని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎం.గణపతిరావు, ఆర్‌డిఓ సూర్యకళ, ఎస్‌డిసిలు సూర్యనారాయణ, పద్మలీల తదితరులు పాల్గొన్నారు



## నూతన సంకల్పం, నూతన భాష్యం దిశగా గడప గడపకు వెళ్తున్నాం

### : డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



**అనకాపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మాడుగుల సచివాలయం వరుసగా 5వ రోజు సాగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని గడప గడపకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అంగన్వాడీ కేంద్రంలో మంత్రి చిన్నారులతో కలిసి సందడి చేశారు. వారితో పాటు కింద కూర్చుని పిల్లలను తన చాకచక్యంతో మచ్చిక చేసుకుని వారితో సరదాగా మాట్లాడారు.



అంగన్వాడీ కేంద్రం వారికి అందిస్తున్న వసతులపై తనదైన శైలిలో అడిగి తెలుసుకున్నారు.

**ప్రతి గడపలో ఆనందమే:**

మంత్రి ముత్యాలనాయుడు రాకతో మాడుగుల గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. తమ ప్రియతమ నేత వస్తున్నాడు ప్రజలు ఘనంగా స్వాగతిస్తూ మురిసిపోయారు తొలుత స్థానికంగా ఉన్న దర్గాలో ముస్లిం సోదరులతో కలిసి రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని సీఎం జగన్ డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు ఆయు రారోగ్యాలతో ఉండాలని ప్రార్ధనలు చేశారు. ఊరంతా శాలువలతో సత్కారాలు హారతులతోను పూలవర్షం డప్పుల మోతతో హోరెత్తించారు. లబ్ధిదారుల అమలవుతున్న సంక్షేమ పథకాలను వారికి మంత్రి వివరించారు. సీఎం జగన్ వల్లే పథకాల అందు కుంటున్నామని వివరించారు. అనంతరం గ్రామంలో కళ్యాణ మండపం నిర్మాణానికి 30 లక్షలు రూపాయల నిధులు ఇవ్వనున్నట్టు గ్రామస్తులు తెలిపారు. ఉత్తమ సేవలు అందిస్తున్న వాలంటీర్ టి.నరేష్‌ను అభినందించారు. శాలువాతో మంత్రి బూడి ముత్యాలనాయుడ్ని సత్కరించారు.



**సామూహిక సీమంతాలు**

గడప గడపకు పర్యటనలో భాగంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటుచేసిన సామూహిక సీమంతాలు నిర్వహించారు. గర్భిణులను మంత్రి ఆశీర్వదించి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని పుట్టబోయే బిడ్డలకు వైసీపీ ప్రభుత్వం పసిప్రాయం నుంచే అన్నివిధాల అంగన్వాడీ విద్య నుంచి పీజీ వరకు వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు.

## శ్రీప్రకాష్‌లో కాలుష్యరహిత పర్యావరణ సహిత దీపావళి వేడుకలు

**అల్లిపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



శ్రీ ప్రకాష్‌లో కడు రమణీయంగా ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగిన దీపావళి వేడుకలు కాలుష్యం వద్దు పచ్చదనం ముద్దు అంటూ దీపావళి పండుగను పురస్కరించుకొని శ్రీ ప్రకాష్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో తల్లిదండ్రులను అలరించారు. ముందుగా చిన్నారులు గణేష్ ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీపావళి నృత్యగీతాలను ప్రదర్శించారు. దీపావళి ఎందుకు జరుపుకుంటున్నామో దాని వెనుక ఉన్న పురాణగాథ తెలుపుతూ కొందరు విద్యార్థులు అభినయ రూపంలో ప్రదర్శించారు. నరకాసురవధను నాట్య భంగిమలతో ప్రదర్శించడం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. మతాబులను వెలిగిస్తేనే దీపావళి కాదని పర్యావరణాన్ని పరిరక్షిస్తూ నాటే ప్రతి మొక్క భావితరానికి వెలుగును చూపే దీపంలాంటిదని తెలియజేస్తూ కొందరు విద్యార్థులు వీధి నాటకాన్ని ప్రదర్శించారు. కాలుష్యం వద్దు పచ్చదనం ముద్దు అంటూ తెలిపే చిన్నారుల నినాదాలతో చిత్రించి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. అన్నమాచార్య కీర్తనలతో పాఠశాల ఆవరణ కళకళలాడింది. ఈ సందర్భంగా అందమైన దీపపు ప్రమిదలను, తాళిలను తయారుచేసే తమ క్రియాత్మకతను చాటుకున్నారు. విద్యార్థులు సాయంసమయంలో పాఠశాల ఆవరణలో విద్యార్థులచే తయారు చేయబడిన దీపాలను తాళిలను, తినుబండారాలైన చాక్లెట్ బాల్స్, పూరీలడ్డు, కొబ్బరి లడ్డూలను, వినోద భరితమైన గేమ్స్‌ను ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంతో పాల్గొన్న విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శ్రీప్రకాష్ విద్యానికేతన్ డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ముడసర్లోవ పార్కుకు పూర్వ వైభవం

### - రూ.23 లక్షలతో పిల్లల ఆట పరికరాలు ఏర్పాటుకు శంకుస్థాపన

### - పర్యాటకులకు అన్ని హంగులతో పార్కు సిద్ధం

**ఆరిలోవ, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



కార్యక్రమంలో సందర్శకులకు అసౌకర్యం కలగకుండా ముడసర్లోవ పార్కు మరమ్మతులు పనులు చేపడుతున్నట్టు నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. ఈమేరకు శనివారం ముడసర్లోవ పార్కులో పిల్లలు అడుకునేందుకు రూ. 23 లక్షల వ్యయంతో ఆట పరికరాలు ఏర్పాటుకు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మేయర్‌తో పాటు విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. అనంతరం వాళ్ళు చేతుల మీదుగా పూజ కార్యక్రమాలతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి ముడసర్లోవ పార్కును అభివృద్ధి చేయాలనే ఆలోచనతో 10 కోట్లతో ముడసర్లోవ చుట్టు ప్రహరీ గోడ నిర్మించేందుకు శంకుస్థాపన చేశామని, ఆ పనులు ప్రారంభం దశలో ఉన్నాయన్నారు. ఇటీవల ఇక్కడ ఉన్న ఎంఎస్ఎఫ్ లోని వ్యర్థాలను కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలించామని తద్వారా వార్డులోని ప్రజలకు దుర్వాసన లేకుండా చేశామన్నారు. అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ముడసర్లోవ పార్కు అభివృద్ధికి నోచలేదని, వైఎస్సాఆర్ ప్రభుత్వం హాయంలో వందేళ్ళ చరిత్ర కలిగిన ముడసర్లోవ పార్కును ఇంటర్నేషనల్ పార్కు చేయాలని దృడసంకల్పంతో పార్కు అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పార్కులో పక్షులు, కుందేలు, బాతులు కోసం త్వరలో ప్రత్యేకంగా పంజరాలు ఏర్పాటు చేసి పూర్వవైభవం తీసుకువస్తూ అందరూ అనుకునే విధంగా ముడసర్లోవ పార్కును అందంగా తీర్చిదిద్దుతామన్నారు. పిక్నిక్‌లకు వచ్చిన పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ లైట్లు, మొబైల్ టాయిలెట్స్, వాకింగ్ ట్రాక్‌లు, పౌండర్ గ్రీనరీతో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా మరల పార్కు అభివృద్ధికి టెండర్లను పిలిపించి కోటిన్నరతో పార్కు అభివృద్ధి చేసి పూర్వ వైభవం తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బొడ్డెపల్లి రాము, జీవీయంసీ ఏఈ అప్పాజీ, వైకాపా నాయకులు బి.వెంకటరెడ్డి, పాండ్రంకి శ్రీను, పిల్లి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత గుండె సంబంధిత వ్యాధుల పరీక్షా శిబిరం

### - ఆరోగ్యమే మహాభాగ్యం వైద్యోనారాయణ హరి అన్న నానుడిని నిజం చేస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్

**అల్లిపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



వార్డు పరిధిలోని గల ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉప్పరకాలనీ కమ్యూనిటీ హాల్ నందు కార్పొరేటర్ గులిగిందల లావణ్య సమక్షాన విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీ ఆడారి తులసిరావు చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఉచిత గుండె సంబంధిత వ్యాధుల పరీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేసి సంబందిత వార్డు ముఖ్యనాయకులు సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 మంది పేషంట్లు తమ పేర్లను రిజిస్టర్ చేయించుకొని ఉచితంగా గుండెకు సంబందించిన పరీక్షలను చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ కార్పొరేటర్ గులిగిందల లావణ్య వార్డు అధ్యక్షులు గులిగిందల కృష్ణ, మాజీ కార్పొరేటర్ పిల్లా కన్నబాబు, 90వ వార్డు నమ్మి శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తొన్నంగి వెంకటరమణి, ఉద్దా భాస్కరరావు, సుబ్బలక్ష్మి సత్యవతి, కృష్ణమూర్తి గాలి సన్యాసిరావు, పెద్దిరాజు, అప్పలరాజు, 58వ వార్డు పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆర్పీలు అనుబంధ సంఘ నాయకులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సంఘం జాతీయ యువజన కార్యనిర్వాహక అధ్యక్షులుగా కొండా రాజీవ్‌గాంధీ నియామకం



**విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన యువనేత కొండా రాజీవ్‌గాంధీని బీసీ సంఘం జాతీయ యువజన కార్యనిర్వాహక అధ్యక్షులుగా నియమించారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కొండా రాజీవ్‌గాంధీ ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా, వైఎస్సార్‌సీపీ విశాఖ నగర యువజన అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. రాజకీయ పరంగానే కాకుండా బీసీల అభ్యున్నతికి కొండా రాజీవ్‌గాంధీ అనేక కార్యక్రమాలు చేపట్టారు. తనకు ఈ అవకాశం కల్పించిన ఆర్.కృష్ణయ్యకి కొండా రాజీవ్‌గాంధీ ధన్యవాదాలు తెలియజేశారు.

## గీతం వర్శిటీకి గ్రీన్ ఛాంపియన్ అవార్డు

**రుషికొండ, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



హరిత నిర్మాణాలను ప్రోత్సహించే విధంగా ఆర్కిటెక్చర్ నిపుణులను దేశానికి అందిస్తున్నం దుకుగాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ ఆర్కిటెక్చర్‌ను జాతీయ స్థాయిలో గుర్తిస్తూ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజిబిసి) గ్రీన్ బిల్డింగ్ ఛాంపియన్ అవార్డును ప్రకటించింది ఈమేరకు హైదరాబాద్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఐజిబిసి 20వ గ్రీన్ బిల్డింగ్ కాంగ్రెస్ శనివారం గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ కె మోహన్‌కు నిర్వాహకులు ఈ అవార్డును అందజేశారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ద్వారా మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (ఎమ్.ఆర్క్)లో గ్రీన్ బిల్డి ఎన్విరాన్ మెంట్‌పై ప్రత్యేక కోర్సు నిర్వహణతో పాటు 40మందికి పైగా ఐజిబిసి గుర్తింపు గల నిపుణులను తయారుచేసినట్టు స్కూల్ డైరెక్టర్ తెలిపారు. స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో 28 మంది అధ్యాపకులు ఐజిబిసి అక్రిడిటెడ్ ప్రొఫెసనల్స్‌గా గుర్తింపు సాధించారని వెల్లడించారు. తమ ఆర్కిటెక్చర్ స్కూల్‌కు అనుబంధంగా ఐజిబిసి విద్యార్థి విభాగాన్ని నెలకొల్పి హరిత నిర్మాణాల ఆవశ్యకతపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నిర్మాణ రంగంలో ముఖ్యంగా ఆకర్షణీయ నగరాల అభివృద్ధిలో ఐజిబిసి నిపుణత ఉన్నవారికే ప్రాధాన్యత ఉంటుందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కృషికి గుర్తింపుగా ఈ జాతీయ అవార్డు లభించిందన్నారు. జాతీయ స్థాయిలో అవారు లభించడం పట్ల గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధపటం, అకడమిక్ ప్రొ వైస్ ఛాన్సలర్ జయశంకర్ వారియర్ అభినందనలు తెలిపారు.

## జగనన్న క్రీడా సంబరాలు 2022 పోస్టర్‌ను విడుదల చేసిన ముత్తంశెట్టి



**అల్లిపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబోయే జగనన్న క్రీడా సంబరాలు 2022 పోస్టర్‌ను రాష్ట్ర పర్యాటక క్రీడ వాఖమంత్రి ఆర్కే రోజు, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్ధరెడ్డి అధికారంగా విడుదల చేయగా శనివారం విశాఖ జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పోటీలకు సంబందించిన పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ క్రీడలు ప్రముఖంగా బాలురకు, వేరుగా బాలికలకు వేరుగా కబడ్డీ, కో కో, బాండ్మింటన్ క్రీడలు ఉండగా బాలురకు ప్రతే్యకంగా క్రికెట్ ఆటలు పోటీలు మండలం జిల్లా-జోన్-రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ క్రీడ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు 50 లక్షల రూపాయలు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. క్రీడలు అనేవి వారీరక ఉల్లాసానికి ఆరోగ్యానికి మానసిక ప్రశాంతతకు మంచిదని ప్రతీ ఒక్కరు కూడా పోటీలు నిర్వహించే వారు క్రీడాకారులుకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య క్రీడా శిక్షకులు యన్ సార్యారావు, విశాఖపట్నం జిల్లా జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు జిల్లా క్రీడా ప్రాధమిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 1వ తేదీ నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి



**అనకాపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబరు 1వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై నిషేధం విధిస్తున్నందున జిల్లాలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలను ప్రదర్శన, తయారు చేయరాదని జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి అధికారులను, ఫ్లెక్సీ తయారీదారులను ఆదేశించారు. ఈ విషయమై శనివారం కలెక్టర్‌కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ మూలంగా పర్యావరణం దెబ్బతింటుందని చెప్పారు. స్వాగత ద్వారాలు ప్రకటనలు అభినందనలు తెలిపే బోర్డులు మొదలైనవన్నీ ప్లాస్టిక్ ఫ్లెక్సీలను ఉపయోగించకుండా పర్యావరణ హితమైన గుడ్డ బ్యానర్లను వినియోగించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు అధికారులు ఈ విషయమై ప్రజలకు పూర్తి అవగాహన కల్పి ంచాలన్నారు. ఫ్లెక్సీల తయారదారుల ఇప్పటి ఉంచి సంసిద్ధులు కావాలని ఆదేశించారు ఈ సమావేశంలో అనకాపల్లి జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, నర్సీపట్నం, ఎలమంచిలి మున్సిపల్ కమిషనర్లు కనకారావు, కృష్ణవేణి, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం శ్రీధర్, జిల్లాలో ప్లాస్టిక్ ఫ్లెక్సీల తయారీదారులు తదితరులు పాల్గొన్నారు.

## 39వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం

**విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధి 39వ వార్డు పరిధి మౌలాలీపంజా సచివాలయం పరిధిలోని ప్రాంతాల్లో శనివారం ఉదయం 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఛైర్మన్, 39వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కొల్లి సింహాచలం, కార్పొరేటర్ సాధిక్ తదితరులు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో 30వ వార్డు కార్పొరేటర్ అప్పలకొండ, వార్డు మహిళా అధ్యక్షురాలు మాధురి, వైఎస్సార్‌సీపీ నాయకులు ముజీఫ్‌ఖాన్, రమణమ్మ, సూరాడ తాతారావు, ఆది, అనిల్‌కుమార్, ఆజయ్‌కుమార్, సచివాలయం అడ్మిన్ ఉషా, వివిధ విభాగాల కార్యదర్శులు, వాలంటీర్లు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి, మాడుగుల -3 సచివాలయంలో వరుసగా 5వ రోజు రెండవ విడత సాయంత్రం సాగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటి వారిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజలతో మమేకమైన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు (అల్లిపురం, ప్రభాతవార్త)





## విశాఖ శారదా పీఠాధిపతులు ఆశీస్సులను అందుకున్న మాజీమంత్రి శిద్దా రాఘవరావు

**అల్లిపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



హైదరాబాద్ చందా నగర శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ సముదాయంలో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి, మహాస్వామి, ఉత్తరాధికారి స్వాత్మనందేంద్ర స్వామి వారిని దర్శించుకొని వారినుంచి ఆశీస్సులు అందుకున్న రాష్ట్ర మాజీ మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవరావు ఈ సందర్భంగా స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి శిద్దా రాఘవరావును ఆశ్వీరదించి స్వామి వారి శేషవస్త్రాలు బహుకరించి తీర్థప్రసాదాలు వారికి అందజేశారు.

## నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మళ్ళ సురేంద్ర



**అనకాపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

నారా లోకేష్‌ను రాష్ట్ర బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ళ సురేంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. అనకాపల్లి నియోజకవర్గంలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. తదుపరి నారా లోకేష్ మాట్లాడుతూ ఈ వైఎస్సార్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను, దౌర్జన్యాలు ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఉత్తరాంధ్ర ఆస్తులు కబ్జా చేయడానికి మూడు ఆస్తులు కబ్జా చేయడానికి మూడు రాజధానుల అంశం తీసుకోస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో కార్యకర్త స్థాయి నుంచి రాష్ట్ర నాయకులు వరకు కలిసిమెలిసి పార్టీ విజయానికి కృషి చేయాలని తెలియజేస్తూ సురేంద్ర మొదటినుంచి కూడా తెలుగుదేశం పార్టీకి ఎంతో సీనియర్ నాయకుడ్ని అయ్యప్ప దీక్షలో కూడా చురుగ్గా పాల్గొంటున్నాడని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజరపు అచ్చినాయుడు, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ దువ్వార్పు రామారావు, టీడీ జనార్ధన్, హెచ్‌ఆర్డి చైర్మన్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద దీపావళి జరుపుకుందాం

### జర్నలిస్టులకు మిఠాయిల పంపిణీ

**అల్లిపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



దీపావళి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని మాజీ మంత్రి వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆకాంక్షించారు. శనివారం వైజాగ్ జర్నలిస్టుల ఫోరం సభ్యులకు ఆయనచేతుల మీదుగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల నిర్వహిస్తున్న పాత్ర ప్రశంసనీయమన్నారు. దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాని కోరారు. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా జర్నలిస్టులకు మిఠాయిలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. గత పదేళ్లగా ముత్తంశెట్టి ప్రతి దీపావళి జర్నలిస్టులుకు మిఠాయిలు అందజేయడం జరుగుతుందన్నారు. ఆదివారం ఫోరమ్ సభ్యులందరికీ బాణాసంచా ప్రమిదలతో కలిపి అందజేస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి వైకజాగ్ జర్నలిస్టులు ఫోరం నిరంతరం పాటుపడుతుందన్నారు. ఈనెల 30న మీడియా ఆవార్డుల ప్రధానం 150మంది జర్నలిస్టుల పిల్లలకు ఉపకారవేతనాలు అతిథుల చేతులమీదుగా పంపిణీ చేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దాడిరవికుమార్, ఉపాధ్యక్షులు ఆర్ నాగరాజు, పట్నాయక్, కోశాధికారి పిఎన్ మూర్తి, సభ్యులు పైలా దివాకర్, డి.గిరిబాబు, ఈశ్వరరావు, శేఖరమంత్రి తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రైతుల పాదయాత్రకు కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలి

### మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందు

**అనకాపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పనితీరుకు వివేకానందరెడ్డి కేసు నిదర్శనమని అమరావతి పాదయాత్రకు ప్రజలందరూ సంఘీభావం తెలపాలి ఉత్తరాంధ్రను దోచుకోవడం కోసమే మంత్రులు రౌండ్ టేబుల్ సమావేశం మాజీ ఎమె మ్మల్యే పీలా గోవిందు సత్యనారాయణ విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ, రైల్వేజోన్, తుమ్మలపాల షుగర్ కోసం ఎప్పుడు మంత్రులు ఎందుకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించలేదని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ప్రశ్నించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఉత్తరాంధ్ర సమస్యలపై మంత్రులు ఎందుకు ప్రస్తావించలేదని అన్నారు. రోడ్లపై ఒక్క గుంత కూడా పూడ్చలేదని మీకు ఉత్తరాంధ్ర పై మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. విశాఖ గర్జన అట్టర్ ఫ్లాప్ కాబట్టే రైతుల పాదయాత్ర అడ్డుకుంటున్నారని ఆరోపించారు. వివేకానందరెడ్డి కేసులాగ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేసులకు పక్క రాష్ట్రలకు బదలయించాలని సుప్రీంకోర్టును కోరారు. ప్రశ్నస్తే దాడులు, అక్రమ కేసులను బనాయించడం తప్పా, సమాధానాలు ఇవ్వరా అని అన్నారు. వివేకానంద రెడ్డి కేసులో సిబిఐ విచారణ చేస్తే భయమెందుకు అని ముఖ్యమంత్రి నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడమే ముఖ్యమంత్రి, మంత్రులకు ఇచ్చిన దిశానిర్దేశమా అని అన్నారు. అసలు రైతులు పాదయాత్ర చేస్తే వైకాపా నాయకులకు భయమేందుకు అని ప్రశ్నించారు. శనివారం అనకాపల్లి పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం ఇంచార్జీ పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడారు. నిన్న జరిగిన సమావేశం ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం కాదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర మండల పార్టీ అధ్యక్షులు కాయల మురళీ, రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్, జిల్లా టిఎన్‌టియుసి నాయకులు పిట్ల రాజు, క్లస్టర్ ఇంచార్జి తలారి కాశీనాయుడు, టిఎన్ టియుసి ఆకుల నానాజీ, మామిడి రాధాకృష్ణ, కరణం రమణ, కాకేటి చిన అప్పారావు, తెలుగు యువత నాయకులు, చందక నరసింగ్, జోగా భాను, సిరసపల్లి రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Visnumolkala Narsimha Rao S/O Vishnumolakala Subba Rao R/O 12-4-4, Fno A-5, Lakshmi Apts., Anakapalli, Vizag Changing My Name From Visnumolkala Narsimharao To Vishnumolakala Narasimha Rao S/O Vishnumolakala Subba Rao Henceforth Being Called As Vishnumolakala Narasimha Rao For All Purposes.

(Ro.No.35688)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## మా పిల్లలనూ బడికి పంపిస్తాం

### డ్రాపవుట్స్ విద్యార్థులపై ఉపాధ్యాయుడు ఆచార్యులు ప్రత్యేక ఫోకస్




**నక్కపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
మధ్యలో బడిమానివేసిన కొంతమంది విద్యార్థులపై నక్కపల్లి హైస్కూలు ఉపాధ్యాయులు గత కొంతకాలంగా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. దీనిలో భాగంగా తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు ప్రతీరోజూ పాఠశాలకు హాజరుకాని విద్యార్థులు ఇండ్లకు పాఠశాలల పనివేళల అనంతరం వారి ఇండ్లకు వెళ్ళి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం మనబాలవానిపాలెంలో తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతీరోజూ విధిగా పాఠశాలకు పంపిస్తే తమ పిల్లలు మంచి మార్కులతో ఉత్తీర్ణత చెందే బాధ్యత మేం తీసుకుంటామని వారికి భరోసా కల్పిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించే వివిధ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ చదవుకోవాలన్నారు. ఉపాధ్యాయుడు ఆచార్యులు చేస్తున్న సేవలను పలువురు ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిమానివేసిన విద్యార్థులు ఇండ్లకు వెళ్ళి వారికి అవగాహన కల్పించడం ద్వారా పాఠశాలలో విద్యార్థులు సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు.

## ఉత్సాహంగా మండల స్థాయి క్రీడా ఎంపికలు



**నక్కపల్లి, అక్టోబర్22 ప్రభాతవార్త**
ఎస్‌జిఎఫ్ మండల స్థాయి ఆటల పోటీలలో భాగంగా 2వ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొడిచర్ల క్రీడా మైదానంలో అండర్-14, అండర్-17 బాల బాలికల ఖోఖో, లాంగ్ జంప్ ఎంపికలు నిర్వహించినట్లు మండల సమన్వయ కర్త పీ.డీ. కుందూరు రాజు తెలియజేశారు. ఎంపిక చేసిన జట్లు ఈ నెల 27,28 తేదీలలో జరుగు నియోజకవర్గం స్థాయి క్రీడా ఎంపికలలో పాల్గొంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, కుందూరు రాజు, రాంకుమార్, నాగమణి, దేవుళ్ళు, చిరంజీవి, కిషోర్, నారాయణమ్మ, శ్రీదేవి, శశి తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీమ్‌కు ఘన నివాళి

**పాడేరు, అక్టోబర్22, ప్రభాతవార్త**



గిరిజన ఉద్యమ నాయకుడు కొమరం భీమ్ జయంతి సందర్భంగా పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఘనంగా నివాళులర్పించారు. పాడేరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గిరిజనులకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గోండు తెగకు చెందిన కొమరం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడారని కొనియాడారు. అటవి జాతుల జీవ నోపాధికి దెబ్బతీసే అన్ని రకాల నిజాం అధికారాలను తోసుకొచ్చాడని అతను నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు చేతబట్టారని పేర్కొన్నారు. పశువుల కాపరులకు విధించిన సుంకానికి వ్యతిరేకంగా తమ భూమిపై తమదే అధికారం అని భూమి- అడవి- నీరు మాదే అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందిన పోరాట యోధుడని ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సొనరి రత్నకుమారి, సర్పంచ్ రాంబాబు, ఎంపిటీసీలు చిట్టెమ్మ, నరసింహమూర్తి, లకే రామకృష్ణా పాత్రుడు, సీనియర్ నాయకులు రమణమూర్తి, ఎంపిటిసి విజయలక్ష్మి, బొంజు బాబు, కన్నా పాత్రుడు, మంగ్లన దొర, బసవన్న దొర, కొడ సుశీల, దశమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన స్వయంపాలన సాధనే గిరిజన అభివృద్ధికి గీటురాయి

### స్వయం పాలన స్ఫూర్తి ప్రదాతలకు ఘనమైన నివాళులు

**పాడేరు, అక్టోబర్22, ప్రభాతవార్త**



కొమరం భీమ్ ఎస్ఆర్ శంకరన్ స్ఫూర్తితో గిరిజన హక్కులు చట్టాల ఉల్లంఘనపై ఉద్యమం చేయాలని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనరస అన్నారు. శనివారం పాడేరు కాఫీ హౌస్‌లో గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కొమరం భీమ్ ఎస్ఆర్ శంకరన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి చిత్రపతాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అప్పలనర్స మాట్లాడుతూ బ్రిటిష్ నైజం ప్రభుత్వానికి వ్యతిరేకంగా వీరోచితమైన పోరాటం నిర్వహించి గిరిజన ప్రజానీకానికి స్వయంపాలన కావాలని నినదించిన గొప్ప వ్యక్తి కొమరం భీమ్ అని ఇటువంటి నాయకులు ఆదివాసులకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. గిరి జనుల కు స్వయం పాలన కావాలని ఆకాంక్షించిన ఉద్యమ నేత అన్నారు. ఆదివాసి ప్రాంతంలో కార్పొ రేట్ మైనింగ్ కంపెనీల పెత్తనం రోజు రోజుకి పెంచడం కోసం మోడీ జగన్ ప్రభుత్వం విచ్చల విడిగా గిరిజన హక్కులు చట్టాలు ఉల్లంఘించి సహజ సంపదను దోచిపెడుతున్నాయని ఈశా న్య రాష్ట్రంలో ముఖ్యంగా త్రిపుర రాష్ట్రంలో గిరిజన స్వయంపాలన కౌన్సిల్ ఏర్పాటులో కీలకమైన రూల్స్ రెగ్యులేషన్ రూపొందించడంలో నాటి ఐఏస్ ఆఫీసర్ ఎస్సార్ శంకరన్న చాలా గొప్ప కృషి చేశారని అన్నారు. ఆరో షెడ్యూల్ ఒక్క స్ఫూర్తితో ఆదివాసుల హక్కులు చట్టాలు రక్షణకు పరిపాలన అభివృద్ధికి పనిచేశారు. నేటి ఐఏఎస్ ఆఫీసర్లు చిత్తశుద్ధి కొరవడి గిరిజన వ్యతిరేకులుగా మారుతున్నారని ప్రభుత్వానికి భజన చేయడం తప్ప మరో డ్యూటీ లేదని అన్నారు. గిరిజన పక్షపాతైనా ఎస్.ఆర్ శంకరన్ చొరవతో ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్నపుడు ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకు 100% రిజర్వేషన్ కల్పించే విధానాన్ని ప్రభుత్వానికి పరిచయం చేశారు. గిరిజన విద్యాభివృద్ధికి కీలకమైన విద్యారంగంలో స్థానిక గిరిజన తెగల ఉపాధ్యాయుల నియమించాలని ఒక స్ఫూర్తి ప్రదాతమైన నిర్ణయం వల్ల నేటి ఆదివాసి సమాజంలో అక్షర శాతం ఎంతో కొంత పెరిగిందని గిరిజన యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో 100% రిజర్వేషన్ అమలు అయ్యేదని పాలకుల కుట్రపూరిత విధా నంతో జీవో నెంబర్ 3 రిజర్వేషన్ రద్దు చేసి నేటికి సుమారు మూడు సంవత్సరాలు అవుతున్న కనీసం స్పందించడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వైఖరి గిరిజనులకు ద్రోహం చేయడమే కని పిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కే.నర్సయ్య చిట్టిబాబు కుమారి సబ్బు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ ఫీజులు తగ్గించాలి: ఎస్ఎఫ్ఐ

**పాడేరు, అక్టోబర్22, ప్రభాతవార్త**




ఆంధ్రా యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ ఏడాది పాపం పెరిగినట్టు అడ్మిషన్ ఫీజులు పెరిగిపోయాయని దానికి తోడు ఎగ్జామినేషన్ ఫీజులు కూడా వేరుగా తీసుకుంటున్నారని అల్లూరి జిల్లా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా శనివారం నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభు మండిపడ్డారు. గిరిజన ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులకు మరింత విద్యకు దూరం చేసే పరిస్థితి ఉందన్నారు. అయితే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫీజులు పెంచే అవసరం ఎందుకని డిమాండ్ చేశారు. విద్యను వ్యాపారం చేస్తున్నారని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రైవేట్ డిగ్రీ కళాశాలగా మారుస్తున్నరని, ఇదంతా నూతన విద్యా విధానంలో భాగమని చెప్పారు. విద్యార్థులు అందరు కూడా నూతన విద్య విధానాన్ని రద్దు చేయాలనీ, ఫీజులు తగ్గించాలని ఉద్యమాలకి, పోరాటాలకి ముందుకి రావాలని ప్రభు కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిన్నారావు, సింహాద్రి, రావణ్, మణి, నాయకులు పాల్గొన్నారు.

## ఐదు రోజుల పాటు నిర్వహించబోయే ఉత్సవాలకు చురుకుగా ఏర్పాట్లు

**యలమంచిలి, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
పట్టణంలో గల భూలోకమాంబ అమ్మవారి ఉత్సవాలు ప్రతి సంవత్సరం దీపావళి అమావాస్య నుండి నాగుల చవితి వరకు ఉత్సవాలు జరుగుతాయి. ఉత్సవాల సందర్భంగా పట్టణంలో గల రెండు ఆలయాలను రంగులు వేసి ముస్తాబు చేశారు. అదే విధంగా పాత జాతీయ రహదారిపై భారీ విద్యుత్ సెట్టింగులు ఏర్పాటు చేస్తున్నారు. ఐదు రోజుల పాటూ జరిగే తులసీ నగర్‌లో భూలోకమాంబ గుడి నుండి పాత వీధిలోగల సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వరకు, విద్యుత్ తోరణాలతో ప్రజలను కనువిందు చేయనున్నాయి. ఉత్సవాలలో చివరి రోజైన నాగుల చవితి నాడు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## స్పెషల్ జ్యూరీ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్న కూడా చిన్నాలమ్మ



**పాడేరు, అక్టోబర్22, ప్రభాతవార్త**
హైదరబాద్ జెసిఆర్ కన్వెన్షన్‌లో సాక్షి ఎక్స్ లెన్స్ అవార్డ్స్ ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్, సాక్షి మేనేజింగ్ డైరెక్టర్ వైఎస్ భారతి చేతుల మీదుగా సామాజిక సేవా ఫార్మింగ్ (వ్యవసాయం) విభాగంలో స్పెషల్ జ్యూరీ ఎక్సలెన్స్ అవార్డును (2021) శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం కిముడుపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ వృద్ధ రైతు కోడా చిన్నాలమ్మకు కుటుంబ సభ్యులు కోడా సింహాద్రి అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు, కోడా సుహాసిని, కిముడు చిన్ని సమక్షంలో అవార్డును గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ చేతులమీదుగా అవార్డును, అలాగే ప్రసంశ పత్రాన్ని వైఎస్ భారతి అవార్డ్ గ్రహీత కోడా చిన్నాలమ్మకు అందజేశారు.

## బంజారాహిల్స్ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం

**పాడేరు, అక్టోబర్22, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ బంజారాహిల్స్‌లో జరిగినటువంటి ఘటనను ఖండిస్తున్నామని దళిత సంఘర్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి కెజియా రాణీ పేర్కొన్నారు. శనివారం పాడేరులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెజియా రాణి మాట్లాడుతూ దిశా చట్టాన్ని ఎందుకు అమలు చేయలేదని ఆమె ప్రశ్నించారు. వెంటనే పార్లమెంట్‌లో బిల్ పెట్టి ఇటువంటి వాళ్ళని వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలని రాణి డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ స్కూల్లో ప్రవేట్ స్కూల్లో భద్రత పెంచాలని ఆడపిల్లలకి రక్షణ కల్పించాలని ప్రజా సంఘాల మహిళా నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో స్వరూపా కుమారి కొండమ్మ సంధ్యా మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు ఐ స్క్రీనింగ్ శిబిరం




**పాడేరు, అక్టోబర్22, ప్రభాతవార్త**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అల్లూరి జిల్లా కలెక్టర్ అండ్ ప్రెసిడెంట్ సుమిత్ కుమార్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ ఆదేశాలమేరకు పాడేరులోని బాలసదన్ బాలికల హొమ్‌లో, ఏపిటిడబ్ల్యుఆర్ జూనియర్ కాలేజీ (బాలికల)లో అల్లూరి సీతారామరాజు జిల్లా శాఖ ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వారి సహకారంతో ఐ స్క్రీనింగ్ కార్యక్రమం జరిగింది. రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ఎస్. గంగరాజు ఆధ్వర్యంలో సుమారు 145 మందికి ఐ స్క్రీన్ చెకప్ చేయడమైనది. బాలసదన్ నిర్వాహకులు హేమ రెడ్ క్రాస్‌కు కృతజ్ఞతలు చెప్పారు. జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కిషోర్‌బాబు మాట్లాడుతూ రెడ్ క్రాస్ ద్వారా ఐ స్క్రీనింగ్ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ఇలాంటి కార్యక్రమాలు రాబోతున్న రోజులలో మరిన్ని చేయాలని, స్టేట్ రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. విజన్ కోఆర్డినేటర్స్ సోములు, నాయుడు ఆదేశాల మేరకు ఎల్‌విప్రసాద్ ఇనిస్టిట్యూట్ టెక్నీషియన్ పి.సాయికుమార్, సిఈసి సత్యనారాయణ పాల్గొని అందరికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ట్రెసరర్ టి.అప్పారావు, జూనియర్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ రామలక్ష్మి, భాగ్యలక్ష్మి, జూనియర్ కాలేజీ టీమ్ లీడర్స్ రాహేలు, దేవి, చోదన, జూనియర్ రెడ్ క్రాస్ వాలంటీర్స్, లైఫ్ మెంబెర్స్, లోహితాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, రెడ్ క్రాస్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎన్. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ పాఠశాలలో దీపావళి సంబరాలు

**మాడుగుల అక్టోబర్ 22 ప్రభాతవార్త**



మాడుగుల గల విజ్ఞాన్ పాఠశాలలో శనివారం చిన్నారుల మధ్య దీపావళి సంబరాలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ పైలా కొండలరావు ఆధ్వర్యంలో దీపావళి ముగ్గులు వేసి, బాణాసంచ కాల్చడంతో పాటు నరకాసురుడు ప్రతిమ తయారుచేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి కారణమే దీపావళిని చెప్పారు. చిన్నారులు జీవితాలలో దీపావళి వెలుగులు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పిరిబంద గ్రామంలో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించండి

### కలెక్టర్‌ను కోరిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు సివేరి అబ్రహం



**అరకులోయ అక్టోబర్ 22, ప్రభాతవార్త**
అరకులోయ మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నేలమట్ట మైన పిరిబంద పాఠశాల భవనం స్థానంలో నూతన భవనాన్ని తక్షణమే నిర్మించాలని శనివారం అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం వినతిపత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కలక్టరేట్‌లో శనివారం కలక్టర్‌ను ప్రత్యేకంగా కలుసుకొని వివిధ సమస్యలను వివరించినట్లు తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుప్పకూలిన పిరిబంద పాఠశాల భవనం స్థానంలో కొత్త భవనాన్ని మంజూరు చేసి త్వరగా పూర్తి చేయాలని కోరామన్నారు. అదేవిధంగా కెజిహెచ్ హాస్పిటల్‌లో ఎస్టీ సెల్ విభాగాన్ని పునరుద్ధరించాలని, అనంతగిరి మండలంలోని మారుమూల ప్రాంతాలైన పినకోట, పెదకోట పంచాయితీ పరిధిలో సెల్ టవర్ నిర్మించాలని, సుంకర్ మెట్ట జంక్షన్ నుండి కొర్రాగుడ వరకు రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు ఆయన తెలియజేశారు. సమస్యలు అన్నింటిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు అబ్రహం తెలిపారు. ఈ కార్యక్రమంలో కామేశ్వరరావు, స్వామి, దయానిధి, వేంకట్ పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఘనంగా దీపావళి

**తగరపువలస, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



తగరపువలస, బంగ్లామెట్ట జివిఎంసి ప్రాథమిక పాఠశాల నందు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో దీపావళి పండుగను ఘనంగా నిర్వహించారు. సాయి సంహిత ఫౌండేషన్ సభ్యులు పిల్లలకు దీపావళి సామాగ్రి అందించారు. విద్యార్థులు దీపావళి పండుగను పాఠశాలలో ఘనంగా చేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ దీపావళి పండుగ చిన్నపిల్లల నుండి పెద్దల వరకు అందరూ సంతోషంగా జరుపుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరి శెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మానసా దేవి, నాంది ట్యూషన్ టీచర్ ఉష పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయి పోటీలకు 90 మంది విద్యార్థులు అర్హత



**ఆనందపురం,అక్టోబర్ 22 ప్రభాతవార్త**
ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా జరిగిన క్రీడలలో 90 మంది విద్యార్థినీ విద్యార్థులు వివిధ పోటీలలో అర్హత సాధించారు. వివిధ పాఠశాలల నుండి 14 నుండి 17 వయసుగల విద్యార్థిని విద్యార్థులు సుమారు 350 మంది కబాడీ వాలీబాల్, కోకో, బాస్కెట్బాల్, త్రో బాల్ పోటీల్లో పాల్గొనగా 90 మంది విద్యార్థులు అర్హత సాధించారు. వీరికి ఈనెల 26న చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో జరుగు నియోజకవర్గ స్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుందని ఆనందపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు బి.శ్రీనివాసరావు ఫిజికల్ డైరెక్టర్ యు.మాలతి తెలియజేశారు.

## గ్యాస్ లీకై అంటుకున్న మంటల్లో కాలి వ్యక్తి మృతి

**భీమునిపట్నం, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
రాంబిల్లి మండలం సెజ్ పరిధిలో గల సెయింట్ గోబెన్ పరిశ్రమలో శనివారం జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా మరో ఇద్దరికి గాయలయ్యాయి. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో గల సెజ్ పరిధిలో గల సెయింట్ గోబెన్ పరిశ్రమలో గ్యాస్ లీకై మంటలు చెలరేగడంతో అక్కడ ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న తమిళనాడుకు చెందిన వ్యక్తి దయాలన్ అక్కడికక్కడే మంటలలో కాలి మరణించారని అక్కడే ఉన్న మరో ఇద్దరికి తీవ్ర గాయలయ్యాయని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు.

## చికిత్స పొందుతూ వివాహిత మృతి

**యలమంచిలి, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
మండలంలో మేజర్ పంచాయితీ ఏటికొప్పాక గ్రామానికి చెందిన డేగల నూకరత్నం(48) అనే వివాహిత కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు రూరల్ ఎస్సై కె.సన్నిబాబు తెలిపారు. ఎస్సై అందించిన వివరాలు ప్రకారం కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలానికి చెందిన డేగల లోవరాజు తన భార్య డేగల నూక రత్నం గ్రామంలో గల బండిమాంబ అమ్మవారి ఆలయం వద్ద గుడారాలు వేసుకుని నివసిస్తున్నారని ఇటీవలే ఆర్థిక ఇబ్బందులు కారణంగా భార్యాభర్తల మధ్య జరిగిన గొడవలు కారణంగా నూకరత్నం మనస్థాపం చెంది తేదీ మంగళవారం నాడు రాత్రి 8గం.ల సమయంలో పంటలకు వాడే పురుగుల మందు గుళికలు మింగిందని వెంటనే తన భర్త, కుమారుడు కలిసి ఆమెను కాకినాడ ప్రభుత్వ గవర్నమెంట్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 7గం.లకు మరణించినట్లు అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై తెలిపారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

### దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలం కిలగడ పంచాయితీలో ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటును నమోదు చేసుకోవాలని ఓటుతో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని గత తెలుగుదేశం పార్టీ హయాంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇచ్చేవారని గిరిజన ప్రాంతంలో చదువుకునే వారికి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో చదువుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని విదేశీ విద్య ద్వారా అనేక మంది పేద విద్యార్థులు వెళ్ళి చదువుకునే అవకాశం గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిందని కానీ నేడు కనీసం పట్టించుకునే స్థితిలో రాష్ట్ర వైసిపి ప్రభుత్వం ఉందని పాంగి పాండురంగ స్వామి ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రటరీ జగత్ రాయ్, కిలగడ సర్పంచ్ శివశంకర్, టీడిపి నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

## యువత వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు బ్రహ్మచారి

**చింతపల్లి (నర్సీపట్నం)అక్టోబర్ 22 ప్రభాతవార్త**




యువత విద్యతో పాటు కంప్యూటర్ తదితర రంగాలలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుని భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు కె.బ్రహ్మచారి అన్నారు. కళాశాల ఇంటెన్సివ్ కార్యక్రమంలో భాగంగా కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న కంప్యూటర్ శిక్షణను పూర్తిస్థాయి పరిజ్ఞానంతో నేర్పేందుకు స్థానిక మదర్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో నిపుణుడైన కైసర్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి అనేక అవకాశాలను గిరిజన యువతి, యువకులు అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డిసిహెచ్ రాజబాబు, కెజియా, విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణ కొరకు అవగాహన

**మాధవధార, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



రవాణా శాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు, వెనుక కూర్చున్న వ్యక్తికి హెల్మెట్ ధారణ కొరకు జగదంబ జంక్షన్ వద్ద శనివారం అవగాహన కార్యక్రమం జరిగింది. నేడు రవాణా శాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు ప్లే కార్డుల ప్రదర్శన నిర్వహించారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు, వెనుక కూర్చుని వ్యక్తులు కూడా హెల్మెట్ ధరించాలని అంతేకాకుండా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడపరాదని, అధిక వేగంతో వాహనం నడపరాదని, రహదారి భద్రతకు సంబంధించిన అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అవగాహన కల్పించడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో ఆర్ సి.ఎచ్ శ్రీనివాస్, మోటార్ వాహన తనిఖీదారులు బుచ్చిరాజు, ఐ.వేణుగోపాలరావు, గణేష్ రెడ్డి, సహాయక మోటార్ మోటార్ వాహన తనిఖీదారులు, శ్రీనివాస యాదవ్ పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం కొనసాగుతాయని, కనుక ద్విచక్ర వాహనదారులు, వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సహకరించాలని కోరడమైనదని తెలిపారు.

## గురుకుల కళాశాలను తనిఖీ చేసిన సమన్వయకర్త ఎస్.రూపావతి

**పియంపాలెం అక్టోబర్ 21 ప్రభాతవార్త**



కొమ్మాదిలో గల డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలను అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సమన్వయ కర్త ఎస్.రూపావతి ఆకస్మిక తనిఖీ చేసారు. అందులో బాగంగా డైనింగ్ హాలు, డార్మిటరీలు పరిశీలన చేసారు. ఇంటర్ విద్యార్ధినులతో మాట్లాడుతూ వారి యొక్క నోటు పుస్తకములు, వీక్లీ టెస్టులు పరిశీలించి చక్కని అబ్యాసం గావించి మంచి ఫలితాలను సాధించాలని కోరారు. అనంతరం ఇంటర్మీడియట్ భోదనా సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్ధినుల ప్రగతి గూర్చి, శుభ్రతను గూర్చి సూచనలు చేస్తూ ఉపాధ్యాయుల రికార్డులను పరిశీలించి మధ్యాహ్న భోజన సమయం లో ఆహార పదార్థాలను స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు.




గడపగడప కార్యక్రమంలో భాగంగా మండలంలోని అమలాపురం శివారు మూలపర్ర అమలాపురం గ్రామాల్లో గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్ల బాబురావుకు స్వాగతం పలుకుతూ ఘనంగా సత్కరించిన దృశ్యం. ఆ సమయంలో ఒక చిన్నారిని ఎత్తుకొని యోగక్షేమాలు అడిగిన ఎమ్మెల్యే బాబురావు (నక్కపల్లి-ప్రభాతవార్త)

23-10Pg5exH:Layout 1 10/23/22 12:55 AM Page 1



## ఒక్కరోజులో కరోనా కేసులు 2112, మృతులు 4

### దేశంలో మొత్తం బాధితులు 4,46,40,748

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2112 కేసులు నమోదయ్యాయి. నలుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,40,748 చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,87,748మంది కోలుకోగా 25,037మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,957కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగాఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్‌కేసుల సంఖ్య 81,29,507కి చేరగా,79,78,562మంది వరకు కోలుకున్నారు.1,48,378 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,19,123కి చేరింది. అందులో 67,43,611మంది కోలుకున్నారు.71,342మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,67,592కి చేరింది.అందులో 40,24,873మంది కోలుకున్నారు. 40,295మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులసంఖ్య 35,90,238కి చేరింది. అందులో 35,48,686 మంది కోలుకున్నారు. 38,048మంది మరణించారు.





## సునాక్‌కు 100 మంది ఎంపిల మద్దతు

### ప్రధాని పదవి పోటీకి సిద్ధమవుతున్న మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్

**లండన్, అక్టోబరు22:** కొత్త ప్రధానమంత్రిని ఎన్నుకునేందుకు బ్రిటన్‌లో అధికార కన్జర్వేటివ్ పార్టీ ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతోన్న వేళ ఆ దేశ రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ప్రధాని రేసులో మాజీ ఆర్థిక మంత్రి రిషీ సునాక్ పేరు మరోసారి బలంగా వినిపిస్తోంది. ఆయనకు 100 మంది ఎంపిలు మద్దతిస్తున్నట్లు సునాక్ మద్దతుదారులు తాజాగా వెల్లడించారు. కొత్త నిబంధనల ప్రకారం కన్జర్వేటివ్ పార్టీ అధ్యక్ష పదవికి, తద్వారా ప్రధానమంత్రి పదవికి పోటీ చేసే అభ్యర్థులకు కనీసం 100 మంది పార్టీ ఎంపిల మద్దతు ఉండాలి. ఈ క్రమంలోనే సునాక్‌కు వంద మంది ఎంపిలు మద్దతిస్తున్నారని ఆయన మద్దతుదారులు చెబుతున్నారు. ఆయన పోటీ చేయనున్నట్లు తెలిపారు. అయితే దీనిపై సునాక్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇదిలా ఉండగా ప్రధాని పదవికి పోటీ చేసేందుకు మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. తన భార్యాపిల్లలతో ప్రస్తుతం విహారయాత్రలో ఉన్న జాన్సన్ హుటాహుటినయూకే చేరుకున్నారు. కన్జర్వేటివ్ ఎంపిల మద్దతు కూడగట్టుకునేందుకు ఆయన ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటివరకు 45 మంది ఎంపిలు జాన్సన్‌కు మద్దతుగా ఉండగా సోమవారానికి ఈ సంఖ్య 100కు చేరే అవకాశమున్నట్లు తెలుస్తోంది. దీంతోఆయన కూడా పోటీలో ఉండే అవకాశముంది. అయితే ప్రధానిపదవికి పోటీపై జాన్సన్ ఇంతవరకు ప్రకటన చేయలేదు. కానీ ఈసారి పోటీలోకి దిగొద్దని, తనకు అవకాశం కల్పించాలని బోరిస్ జాన్సన్ రిషి సునాక్‌ను కోరినట్లు బ్రిటిష్ మీడియాలో వార్తలువచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రధాని పదవిరేసులో ఎవరు ఉంటారన్నది ఆసక్తికరంగా మారింది.

## సైబర్ ఉగ్రవాద నేరంపై కంప్యూటర్ ఇంజినీరుకు జీవితఖైదు



**ముంబయి, అక్టోబరు 22:** నగరంలోని ఒక అంతర్జాతీయ స్కూలులో విదేశీయులను చంపేందుకు కుట్రచేసినట్లు అభియోగాలునమోదయిన కంప్యూటర్ ఇంజనీర్‌కు యావజ్జీవఖైదు శిక్ష విధిస్తూ ముంబయి సిటి సివిల్ సెషన్స్ కోర్టు తీర్పు చెప్పింది. అదనపు జడ్జి ఎఎ జోగ్లేకర్ తన తీర్పులో నిందితుడు అన్సారి అధికారికంగా కేటాయించిన కంప్యూటర్లను దుర్వినియోగంచేసారని, భారత సార్వభౌమత్వానికి మచ్చతెచ్చారని, సైబర్ ఉగ్రవాదచర్యలకు పాల్పడినట్లు నమోదయిన అభియోగాలు రుజువయ్యాయని పేర్కొన్నారు. మెస్సర్స్ హియర్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ముంబయిలోని అంధేరి ప్రనాంతాల్లో సీప్జ్ ప్రాంతంలో ఉంది.సంస్థలో అన్సారి అసోసియేట్ జియోగ్రాఫిక్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. కంపెనీ లాప్‌టాప్‌ను వినియోగించి బోగస్ ఫేస్‌బుక్ ఖాతాను ఊసేరిమ్ లోగాన్ పేరుతో తెరిచి 2011నుంచి 2014 వరకూ అభ్యంతర కర సమాచారం మొత్తం డౌన్‌లోడ్‌చేసారు. ఇస్లామిక్‌స్టేట్ తోడ్పాటు ఉందని, ముంబయిలో విదేశీయులను హతమార్చేందుకు అంతర్జాతీయ స్కూలుపై దృష్టిపెట్టారని, ఓమర్ ఎల్హాజ్‌కూడా ఆతనికి తోడయినట్లు అధికారులు గుర్తించారు. థెరమైట్‌బాంబు తయారీకి గల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో కొనుగోలుచేస్తున్నట్లు కూడా సైబర్ అధికారులు గుర్తించారు. 2018 మార్చిలోనే అరెస్టుచేసారు. ఇస్లామిక్‌స్టేట్‌సిద్ధాంతాలు ఉన్నట్లు ఓమర్‌ను అనుమానించి భారత సమైక్యతకు భంగం కలిగంచేచర్యలకు పాల్పడుతున్నట్లు గుర్తించి అరెస్టుచేసారు. ఈకేసులో అన్సారి అధికారిక కంప్యూటర్లను దుర్వినియోగం చేసారని దీనివల్లభారత సార్వభౌమత్వానికి దెబ్బతగులుతోందన్నారు. 32 ఏళ్ల అన్సారి నిందితుడిగా నిర్ధారించారు. ఐపిసి, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ చట్టాలపరిధిలో లోగాన్‌తో జరిపిన చర్చలను కూడా పరిశీలించిన అధికారులు ఉగ్రచర్యలకు దోహదంచేసేవిగా ఉన్నట్లు నిర్ధారించి కేసులునమోదుచేసారు. 40 పేజీల తీర్పులో నిందితుడిచర్యలు భారత సమగ్రత, భద్రతకు ముప్పుతెచ్చేవిగా ఉన్నాయని పేర్కొంటూ యావజ్జీవ ఖైదును విధించారు. భారత్‌లో సైబర్ ఉగ్రవాదం నేరాలకింద మొట్టమొదటి యావజ్జీవఖైదుపడిన కేసుగా ముంబయి కేసు ముద్రపడింది.

## కిడ్నాపైన ఇద్దరు భారతీయుల హత్య



### కెన్యా అధ్యక్షుడి సలహాదారు వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** కెన్యాలో సుమారు మూడునెలలుగా తప్పిపోయిన ఇద్దరు భారతీయుల పౌరులను కొత్తకెన్యాప్రభుత్వం రద్దుచేసిన ప్రత్యేక దళాల బృందం హత్యచేసిందని దేశ అధ్యక్షుడు విలియం రూటో సలహాదారు వెల్లడించారు. కొంతకాలం క్రితమే వీరిని ఈ రద్దుచేసిన యూనిట్ కిడ్నాప్‌చేసి హత్యచేసిందని అన్నారు.స్పెషల్‌సర్వీసెస్ యూనిట్‌గా ఈ దళాన్ని ఖండిస్తూ డెనిస్ ఇటుంబిని ఖండిస్తూ వీరు కెన్యా అధ్యక్షుడు విలియం రూటోకు రాజకీయ ప్రచారంలో సోషల్‌మీడియా బృందాన్ని పర్యవేక్షించారని తేలింది. బాలాజి టెలిఫిలిమ్స్ మాజీ సిఒఒ జుల్ఫికర్ అహ్మద్‌ఖాన్, ఆతని స్నేహితుడు మహ్మద్‌జైద్ సమీకి ద్వాయ్ ఇరువురూకూడా కెన్యా అధ్యక్షుడి సోషల్‌మీడియా విభాగంలో పనిచేసారు. బాలాజి టెలిఫిలిం సిఒఒగానే కాకుండా అంతకుముందు ఒటిటి వేదిక హూక్ ఎండిగా కూడా పనిచేసారు. ఈరోస్‌నౌకు బిజినెస్ హెడ్; చీఫ్ రెవెన్యూ ఆఫీసర్గఆ పనిచేసారు. స్టార్ ఇండియాతో తన కెరీర్‌ను ప్రారంభించి సీనియర్‌వైస్‌ప్రెసిడెంట్‌గా ఎదిగాడు. సన్నిహిత మిత్రుడు ఖాన్‌ప్రకారం ఈ ఏడాది బాలాజి టెలిఫిలిమ్స్‌ను విడిచి వేసవిలో కెన్యాకు వెళ్లినపుడు ఉద్యోగాల వేటలో ఉన్నట్లు తెలిపాడు. ఈనెల తొలినాళ్లలోనే అధ్యక్షుడు రూటో డైరెక్టరేట్ ఆఫ్‌క్రిమినల్ ఇన్వెస్టిగేషన్‌కింద ఎస్‌ఎస్‌యుని రద్దుచేసారు. రెండుదశాబ్దాలక్రితం ఏర్పాటుచేసిన ఈ సంస్థపై అనేక హత్యలు, బలవంతంగా గల్లంతుచేసే ఆరోపణలు వచ్చాయి. మాజీ ప్రధాని రైలా ఒడింగాను ఓడించి అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో విజయం సాధించిన మిస్టర్‌రూటో తన పాలనలో ఎస్‌ఎస్‌యును రద్దుచేయడం మొట్టమొదట కీలకఅడుగు అని చెపుతారు.వీరిద్దరూ ప్రయాణిస్తున్న వాహనాన్ని ఎస్‌ఎస్‌యు వాహనాలు నిలిపి కారుడ్రైవర్‌తోపాటు వారిని ఈడ్చుకెళ్లినట్లు సిసిటివిఫుటేజిలో తేలిందని ఇటుంబి ఫేస్‌బుక్‌పోస్ట్‌లో తెలిపారు. వారిని మూడురోజులపాటుకంటైనర్‌లో ఉంచి కెన్యారాజధాని నైరోబి సమీపంలోని అబెర్‌డేర్ పర్వతశ్రేణికి తరలించారు.అయితే వీరిద్దరినే ఎందుకు టార్గెట్‌చేసిందన్న అంశంపై విచారణచేస్తున్నట్లు రూటో సలహాదారు ఇటుంబి తెలిపారు. ఆఫ్రికాలోని మానవహక్కులసంఘాలు సైతం ఎస్‌ఎస్‌యును వ్యతి రేకిస్తారు. గడచిన రెండుదశాబ్దాలుగా ఈ సంస్థ వందలమందిని బలవంతంగా గల్లంతు చేసిందని ఆరోపణలున్నాయి. హత్యకు గురయిన వ్యక్తులు తరచూ యాలా నదిలో తేలుతూ కనిపిస్తారని ఎస్‌ఎస్‌యును రద్దుచేయడం సరిపోదని యూనిట్ కమాండర్లను ప్రాసిక్యూట్‌చేయాలన్న వాదనలు కూడా కెన్యాలో పెరిగాయి.

# గుజరాత్ అభ్యర్థులపై కసరత్తు



### 26న బాధ్యతలు స్వీకరించగానే పార్టీ ఎన్నికల కమిటీతో కాంగ్రెస్ అధ్యక్షుడు భేటీ

### రాహుల్ పాదయాత్ర ప్రభావం ఉంటుంది: ఖర్గే

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** ఎఐసిసి నూతన అధ్యక్షుడుగా ఈనెల 26వ తేదీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే అధ్యక్ష హోదాలో మల్లిఖార్జున్ ఖర్గే తొలిసారి కేంద్ర ఎన్నికల కమిటీతో సమావేశం అవుతారు. అంతేకాకుండా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు అర్హులైన అభ్యర్థుల జాబితాలపై కసరత్తులుచేసి క్రోడీకరించిన జాబితాను రూపొందించేందుకు చర్చలు జరుపుతారు. ఇప్పటికే గుజరాత్‌లో ఆమ్ ఆద్మీపార్టీ ప్రచారంలో దూసుకుపోతుండగా కాంగ్రెస్‌పార్టీ ఇప్పటికీ ప్రచారంలో లేనేలేదు. అందువల్లనే ఇక గుజరాత్ అసెంబ్లీపై ఫోకస్ పెట్టాలని హైకమాండ్ నిర్ణయించింది. రాహుల్‌గాంధీ ఇప్పటికే భారత్ జోడోయాత్రనుంచి తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చి ఖర్గే బాధ్యతల స్వీకారోత్సవానికి హాజరవుతున్నారు. గుజరాత్‌ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ప్రచారం తప్పకుండా ఉంటుందని, అందుకోసం ఒక ప్లాన్‌రూపొందిస్తున్నట్లు ఖర్గే అన్నారు. అంతేకాకుండా నిర్దిష్టమైన వ్యవధిలో పాదయాత్ర రూపంలోనే ఎక్కువ ప్రాంతాలు కవర్ చేసేటట్లు చూస్తున్నట్లు సీనియర్ నాయకుడు ఒకరు తెలిపారు. ఈలోపు గుజరాత్ ఎన్నికలకు అర్హులైన అభ్యర్థుల జాబితాను రూపొందిస్తామని తెలిపారు. ఇప్పటికే స్క్రీనింగ్ ప్యానెల్ ఆరువిడతలుగా సమావేశాలు నిర్వహించి నియోజకవర్గాల వారీగా అభ్యర్థులను ఎంపికచేసింది. సంస్థాగత ఎన్నికల అనంతరం ఎఐసిసి ఇపుడు గుజరాత్‌ఎన్నికలపై ఫోకస్‌పెట్టింది. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ ఆధ్వర్యంలోనే 2017 అసెంబ్లీ ఎన్నికల్లో మంచి పనితీరు చూపించి 77 స్థానాలు గెలుపొందింది. బిజెపిని కేవలం 99 స్థానాలకే పరిమితంచేసింది. అక్కడే గెహ్లోత్ రెండురోజులపాటు క్షేత్రస్థాయినుంచి అధ్యయనంచేసేందుకు అక్కడే మకాం వేసారు. ఇపుడు పార్టీ వ్యూహం మొత్తం గ్రామీణ ప్రాంతాలపై పడింది. 182 గుజరాత్ అసెంబ్లీస్థానాల్లో కాంగ్రెస్‌కు బలహీనంగా ఉన్న 55 స్థానాలున్నాయి. అవిఅర్బన్‌ప్రాంతంలోనే ఉన్నాయి.

2017 అసెంబ్లీఎన్నికల్లో బిజెపి పట్టణప్రాంతాల్లో దూసుకుపోయింది. 46 అర్బన్‌స్థానాలు గెలిచింది. అందువల్లనే ఇపుడు ఆమ్ ఆద్మీపార్టీ రెండువైపులా చొచ్చుకు వస్తుండటంతో ఇపుడు బిజెపితోపాటు ఆప్‌ను కూడా కాంగ్రెస్ సరిచేసుకోవాల్సి వస్తోంది. ఢిల్లీలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎఐసిసి గుజరాత్ ఇన్‌ఛార్జి రఘుశర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపికి కూడా గడ్డుపరిస్థితులే ఉన్నాయన్నారు. ప్రధాని, హోంమంత్రి ఇటీవలికాలంలో తరచూ చేసిన పర్యటనలే ఇందుకు దోహదంచేస్తున్నాయని, వారి స్వస్థలంలో బిజెపికి మంచిరోజులులేవని తెలుస్తోందని శర్మ పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, కొవిడ్ నిర్వహణ పర్యవేక్షణలో పాలు, గిరిజన ప్రాంతాల్లో నిరసనలు వంటివి బిజెపికి ప్రతికూలం అవుతున్నాయని ఈసారి ఎన్నికల్లో తాము ఖచ్చితంగా 125 స్థానాల వరకూ గెలుచుకుని ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని రఘుశర్మ చెపుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను చీల్చేందుకు ఆమ్ ఆద్మీపార్టీ బిజెపికి బీటీమ్‌గా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు.

# చివరి రోజుల్లో నరకయాతన!

### తమిళనాడు మాజీ సిఎం జయలలిత పరిస్థితిని వెల్లడించిన జస్టిస్ ఆర్ముగస్వామి నివేదిక



**చెన్నై, అక్టోబరు 22:** తమిళనాడు ముఖ్య మంత్రిగా కొనసాగుతున్న సమయంలో జయలలిత తన చివరి రోజుల్లో ఆసుపత్రిలో బాధాకర స్థితిలో ఉన్నట్లు తేలింది. ఆమె ఆరోగ్యం తీవ్రంగా క్షీణించినట్లు జస్టిస్ ఆరుముగస్వామి కమిషన్ నివేదికలో వెల్లడయింది. ఆమె ఆసుపత్రిలో ఉన్న 75 రోజుల్లో ఆమె ఆరోగ్య పరిస్థితి ఎలా మారిందో వివరంగా ఇచ్చారు. 2016 సెప్టెంబరు 22న రాత్రి 10.25 గంటలకు స్పృహలేని స్థితిలో ఆసుపత్రిలో చేరారు. అప్పటికే జ్వరం, హైపర్‌టెన్షన్, హైపోథైరాయిడ్, మధుమేహం, పేగు సమస్యలకు చికిత్సలు అందించారు. స్టెరాయిడ్స్ ఇచ్చారు. కమ్యూనిటీ అక్వైర్డ్ నిమోనియా, ఎడమ జఠరిక లోపాలున్నట్లు అదేరోజు బయటపడ్డాయి. సెప్టెంబరు 24న రాత్రి 7.30 ప్రాంతంలో ఛాతీ భాగంలో నొప్పిగా ఉన్నట్లు జయలలిత భావించారు. 26న నాన్‌ఇన్‌వాసివ్ వెంటిలేషన్‌పై నిద్రలేకుండా ఇబ్బంది పడ్డారు. తనకు ఇబ్బందిగా ఉందని వైద్యులకు తెలిపారు. ఇసిజి తీస్తామంటే ఒప్పుకోలేదు. ఆ తర్వాత గుండె కవాటంలో ఇబ్బంది ఉన్నట్లు టిటిఇలో తేలింది. గతంతో పోల్చితే ఈ సమస్య పెరిగినట్లుగా గుర్తించారు. 28న ఆమెకు నిద్రలేదు. ఊపిరి సరిగా ఆడక, తీవ్రంగా దగ్గుతూ కనిపించారు.ఆమె కోలుకోగానే కవాట సంబంధ సర్జరీ చేయాలని అదే రోజు సాయంత్రం వైద్యుడు సోమన్ తెలిపారు. అప్పటికి సెప్సిస్ లక్షణాలు లేవని, క ఎం ట, ఊపిరితిత్తుల సమస్యలున్నాయని, కవాట సర్జరీ ముందస్తుగా చేయాలని డాక్టర్ రామ్‌గోపాలకృష్ణన్ 29న తెలిపారు. రెండురోజులపాటు ఊపిరితిత్తుల భాగంలో ప్రమాదకర ద్రవాన్ని తీసే ప్లూరల్ ఫ్లూయిడ్ ఆస్పిరేషన్ నిర్వహించారు. నవంబరు 1న ఆమె సుమారు 12 నిమిషాల పాటు కూర్చున్నారు. శ్వాస ఇబ్బంది ఉండటంతో 2న మాస్క్‌బ్రీతింగ్, వెంటిలేటర్ సాయం అందించారు. 25న జయ కుటుంబీకుల ఆహ్వానంమేరకు యుఎస్‌ఎ నుంచి గుండెజబ్బు వైద్యనిపుణులు సమిన్ శర్మ వచ్చారు. డాక్టర్ రిచర్డ్‌తో మాట్లాడాక నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఇదే విషయాన్ని కుటుంబీకులు, ప్రభుత్వాధికారులకు తెలిపారు. 29న రాత్రి ఆమెకు గుండె కొట్టుకోవడంలో సమతుల్యత లోపించింది. ఛాతీలో తీవ్ర నొప్పిగా ఉందని ఆమె వైద్యులకు చెప్పారు. స్వల్ప గుండెపోటు వచ్చినట్లు తేలింది. డిసెంబరు 3న తీవ్ర దగ్గు బాధించింది. ఉదయం 11 గంటలకు కార్న్‌ఫ్లేక్స్‌తో పాలు తాగారు. మధ్యాహ్నం భోజనం చేయలేదు. సాయంత్రానికి శ్వాస ఇబ్బందిగా ఉందని చెప్పారు. గుర్రుమన్న శబ్దం శ్వాసలో కనిపించింది. అది తీవ్రమవుతూ వచ్చింది. ఆమెను సాధారణస్థితికి తేవడానికి సిపిఆర్ పద్ధతి అనుసరించారు. మూడు సార్లు షాక్ ఇచ్చారు. మరోపక్క చికిత్స ఇస్తూనే ఉన్నారు. వెంటనే ఎక్మో బృందాన్ని అప్రమత్తం చేశారు. స్పృహలో లేకుండా కళ్లు కదుపుతున్న లక్షణాలు కనిపించాయి. సాయంత్రానికి డయాలసిస్ కూడా చేశారు. ఇసిజిలో గుండెకొట్టుకోవడం కనిపించలేదు. మరుసటిరోజు అర్ధరాత్రి దాటే వరకు అదే కొనసాగింది. 5న ఎయిమ్స్ వైద్యుల సలహా మేరకు మెదడు సంబంధ పరీక్షలకు ప్రతిపాదించారు. ఆ రోజు రాత్రి 11 గంటలకు ఎక్మో కొనసాగించేలా ఆదేశించారు. ఏవి ఫలించలేదు. ఆమె మరణించినట్లు రాత్రి 11.30 గంటలకు ప్రకటించారు.

# 63.25కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా కేసులు

### 65.81 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, అక్టోబరు 22:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. చిన్న దేశాల్లో అయితే పెరుగుతున్న కేసులు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి మొత్తం 63.25 కోట్లమందికి కరోనా సోకితే వారిలో 65.81 లక్షలమంది చనిపోయారు. మరో 38,608 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.13కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.30 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.36 లక్షలమంది చనిపోయారు. మరో 9906 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.51 కోట్ల మందికిపైగా నమోదు కాగా మరో 59.41 లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.74 కోట్లమందికికరోనాసోకితే వారిలో 15.49 లక్షలమంది చనిపోయారు. 7891 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.28 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 31.19 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.25 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.85 లక్షలమంది చనిపోయారు. మరో 9581 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.64కోట్లకుపైగా నమోదుకాగా మరో 46.62 లక్షలమంది పరిస్థితి ఇప్పటికీ విషమంగా ఉంది. దక్షిణ అమెరికా దేశాల్లో 6.43కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.32 లక్షలమంది చనిపోయారు. మరో 10,137 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.26కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.29 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 2,57,766 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 4.06 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.25 కోట్లమందికి కరోనాసోకి 21,434 మంది చనిపోయారు. రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,09,613 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.

## ఇటలీలో మొదటి మహిళాప్రధానిగా జార్జియా మెలోని ప్రమాణ స్వీకారం



**రోమ్, అక్టోబరు 22:** అతివాదకూటమికి చెందిన జార్జియా మెలోని ఇటలీ మొట్టమొదటి మహిళాప్రధాన మంత్రిగా ప్రమాణస్వీకారంచేసారు. రెండోప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత మొట్టమొదటిసారి ఇటలీలో అతివాద కూటమికి చెందిన మహిళానేత ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. 45 ఏళ్ల మెలోని అధ్యక్షుడు సెర్గియో మాట్టరెల్లా సమక్షంలో ప్రధానిగా ప్రమాణస్వీకారంచేసారు. అంతకుముందురోజే ఆమెను ప్రభుత్వం ఏర్పాటుచేయాలని అధ్యక్షుడు ఆహ్వానించారు. 2012లో ఆమెస్థాపించిన బ్రదర్స్ ఆఫ్ ఇటలీపార్టీ, ఫోర్జా ఇటాలియా పార్టీ, మాట్టియో సాల్వినికి చెందిన అతివాద సిద్ధాంతాలపార్టీలు ఇటీవలి ఎన్నికల్లో ఎక్కువ ప్రాచుర్యం పొందాయి. 24 మంది మంత్రులు ఆమెతోపాటే ప్రమాణస్వీకారంచేసారు. వీరిలో సాంకేతిక నిపుణులు ఐదుగురున్నారు. వీరు ఏపార్టీకి ప్రాతినిధ్యం వహించడంలతేదు. మరో ఆరుగురు మహిళలున్నారు. సెప్టెంబరులో జరిగిన ఎన్నికల ప్రచారంలో మెలోని యూరోపియన్ యూనియన్ విధానాలవల్ల జాతీయ భద్రత ముఖ్యమని, యూరోపియన్ యూనియన్ గుత్తాధిపత్యాన్ని తరచూ ఆమె విమర్శిస్తూ ప్రచారంచేయడం ఆమెకు కలిసివచ్చింది. సాల్విని రైట్‌వింగ్ లీగ్‌పార్టీ మాత్రం అందుకు వ్యతిరేకం కాకపోయినా తటస్థంగా వ్యవహరిస్తూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ తమకు స్ఫూర్తినేతగా భావిస్తూవచ్చింది. రష్యాపై యూరోపియన్ కూటమి ఆంక్షలను కూడా సాల్విని తరచూ ప్రశ్నిస్తూ వచ్చారు. అలాగే ఉక్రెయిన్‌పై దండయాత్రపరంగా రష్యాపై ఆంక్షలు విధించే అధికారాలెక్కడున్నాయంటూ ప్రశ్నించారు. దీనివల్ల ఇటలీ వాణిజ్య సంబంధాలను దెబ్బతీస్తున్నట్లు వాదించారు. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్‌లేయెన్ ఇటలీ ప్రధాని బాధ్యతలుచేపట్టిన మెలోనికి శుభాకాంక్షలు తెలియజేసారు. మెలోని ప్రభుత్వం మాజీ యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడుగాపనిచేసిన మారియోడ్రాగి ప్రభుత్వాని దించి ఆమె అధికారంలోకి వచ్చారు. 2021లో ఇటలీ అధ్యక్షుడు మ్యాటరెల్లా డ్రాగినీ నియమించారు. ఆనాటి కూటమి ప్రభుత్వంలో చేరేందుకు మెలోని నిష్కర్షగా తిరస్కరించారు. ప్రభుత్వాలు ఏర్పాటు అనేదిప్రజలే నిర్ణయిస్తారని ఆమె చెప్పారు. మహిళల ప్రగతికి ఆటంకంగా ఉన్న అద్దాలను తన విజయం బద్దలుకొడుతుందని తన ప్రచారంలో ప్రముఖంగా వినిపించిన మెలోని అనుకున్న ట్లుగానే తన లక్ష్యం సాధించి ప్రధానిగా బాధ్యతలుచేపట్టారు.

## ఇడి కేసులో జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు ఊరట

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** ప్రముఖ బాలివుడ్‌నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు ఢిల్లీలోని పాటియాలా హౌస్‌కోర్టులో ఊరట లభించింది. ఆమె బెయిల్‌ను వచ్చేనెల పదవ తేదీవరకూ పొడిగించింది. సుఖేశ్‌చంద్రశేకర్ అనే వ్యక్తినుంచి జాక్వెలిన్ ఏడు కోట్ల విలువైన వస్తువులను బహుమతులుగా అందుకున్నారన్న కేసులో ఆమె విచారణను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె తాత్కాలిక బెయిల్‌పైఉన్నారు. బెయిల్ ముగుస్తున్న క్రమంలో ఆమె తన లాయర్‌ప్రశాంత్‌పాటిల్‌తోకలిసి కోర్టుకు హాజరయ్యారు. పిటిషన్‌ను విచారించిన కోర్టు రెగ్యులర్ బెయిల్‌పిటిషన్‌ను వచ్చేనెల 10వ తేదీ విచారిస్తామని అప్పటివరకూ తాత్కాలిక బెయిల్‌ను పొడిగిస్తున్నట్లు కోర్టు తెలిపింది. దీనితో ఆమెకు ఊరటకలిగినట్లయింది. 200 కోట్ల దోపిడీ కేసులకు సంబంధించి లగ్జరీ నిందితుడు సుఖేష్ చంద్రశేఖర్‌ను అరెస్టుచేసిన కేసులో ఇడిఅధికారులు జాక్వెలిన్‌పైనా కేసులునమోదుచేసారు. అంతకుముందు కోర్టులో ఇడి అధికారులు ఆమెకు బెయిల్‌మంజూరుచేసేందుకు వీలులేదని, జాక్వెలిన్ సాక్ష్యాలు తారుమారు చేసారని మొబైల్‌ఫోన్‌నుంచి మొత్తం డేటాను తొలగించారని ఆరోపించింది. విచారణకు జాక్వెలిన్ సహకరించడంలేదని, భారత్‌నుంచి వెళ్లిపోవాలని చూస్తోందని ఆమెపేరు లుకౌట్ సర్క్యులర్‌లో ఉన్నందున ఆమె అలా చేయలేకపోయిందని ఇడి తెలిపింది. ముఖాముఖి విచారణలో ఫెర్నాండెజ్ సహకరించలేదనిఇడి వాదించింది. విచారణకు ఆమె వైఖరి ఎంతమాత్రం తోడ్పాడునివ్వలేదన్నారు. ఢిల్లీలో జైలులో ఉన్న సుకేష్ చంద్రశేఖర్ అనేక మందిని మోసం చేసినట్లు ఇడి గుర్తించింది. ఫోర్టిస్ హెల్త్‌కేర్‌ప్రమోటర్ సివిందర్ మోహన్‌సింగ్ సతీమణి అదితిసింగ్‌ను కూడా మోసంచేసినట్లు ఇడి అభియోగాలునమోదుచేసింది. ఫెర్నాండెజ్‌తోపాటు మరో బాలివుడ్ నటి నోరా ఫతేహీకూడా సుఖేస్‌నుంచి లగ్జరీ కార్లు, ఖరీదైన బహుమతులు పొందారని ఇడి అభియోగాలునమోదుచేసిన సంగతి తెలిసిందే. సుఖేస్‌కు సంబంధించిన అన్ని నేరాల గురించి జాక్వెలిన్‌కు తెలుసుకునని ఆతనికి పెళ్లయిందని తెలిసి కూడా ఫెర్నాండెజ్ ఆతనితో ఆర్థిక లావాదేవీలు నడిపారని ఆరోపించారు.

## ఐదు వారాల్లో పదవి నుంచి వైదొలగుతా..



### పాక్ ఆర్మీచీఫ్ జనరల్ కమర్ జావేద్ బజ్వా

**ఇస్లామాబాద్:** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ బాధ్యతల నుంచి వైదొలుగుతానని జనరల్ కమర్ జావేద్ బజ్వా తెలిపారు. మరో ఐదువారాలపాటు మాత్రమే తాను పదవి లో కొనసాగుతానన్నారు. 62ఏళ్ల బజ్వా మరోసారి తన పదవిని పొడిగించుకోనని తెలిపారు. గతంలో ఓసారి బజ్వా పదవీకాలాన్ని పొడిగించగా అది నవంబర్ 29తో ముగియనుంది. దేశ రాజకీయాల్లో సైన్యం ఎలాంటి పాత్ర పోషించబోదని బజ్వా అన్నారు. బజ్వా అనంతరం ఆర్మీ చీఫ్ ఎవరవుతారన్న దానిపై ఆసక్తి నెలకొన్నది. ఆర్మీ చీఫ్ రేసులో లెఫ్టినెంట్ జనరల్ షహిర్ షంషాద్ మీర్జా,లెఫ్టినెంట్ జనరల్ అజర్ అబ్బాస్, లెఫ్టినెంట్ జనరల్ నుమాన్ మహమూద్ రజా, లెఫ్టినెంట్ జనరల్ ఫయాజ్ అహ్మద్‌లు ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఒక్కసారిగా 12మంది మేజర్ జనరల్స్‌కు బజ్వా పదోన్నతులు కల్పించారు. 2016లో బాధ్యతలు చేపట్టిన బజ్వా పదవీకాలం 2019లో ముగియగా, అప్పటి ఆ దేశ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ 2019వరకూ పొడిగించారు. ఇమ్రాన్‌ఖాన్‌పై ఐదేళ్లపాటు రాజకీయ పదవులు చేపట్టకుండా ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎన్నికల కమిషన్ అనర్హత వేటు వేసిన నేపథ్యంలో బజ్వా ప్రకటన రావడం గమనార్హం.

## పాత పింఛన్‌ను పునరుద్ధరిస్తామన్న పంజాబ్ సర్కార్



**చండీగఢ్ :** దీపావళి సందర్భంగా పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ ఆ రాష్ట్ర ఉద్యోగులకు శుభవార్త చెప్పారు. ఆ రాష్ట్రంలో ప్రస్తుతం అమలులో ఉన్న సిపిఎస్ పింఛన్ విధానం స్థానంలో పాత పింఛన్ పథకాన్ని(ఒపిఎస్) పునరుద్ధరిస్తామని తెలిపారు. కేబినెట్ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కేబినెట్ సమావేశంలో దీనిపై సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నాం. దీంతో, లక్షలాది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుం దని మాన్ చెప్పారు. సిపిఎస్‌ను రద్దుచేయాలని గత కొన్నేళ్లుగా ఆ రాష్ట్ర ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పాత పింఛన్ తీసుకొస్తామని ఆమ్ ఆద్మీపార్టీతోపాటు కాంగ్రెస్‌కూడా హామీ ఇచ్చింది. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కూడా ఆ రాష్ట్రంలో ఎన్నికలప్రచారం సందర్భంగా పాతపింఛన్‌పై హామీ ఇచ్చారు. దీని వల్ల ఆ రాష్ట్రంలో 2004 తర్వాత ప్రభుత్వఉద్యోగాల్లో చేరిన లక్షా 60వేల మందికి లబ్ధి చేకూరనున్నది.

### గుజరాత్‌లో వాహనదారులకు బంపర్ ఆఫర్

## వారంరోజులపాటు ట్రాఫిక్ జరిమానాల తొలగింపు



**గాంధీనగర్:** దీపావళి పండుగ సందర్భంగా గుజరాత్ ప్రభుత్వం ఆ రాష్ట్రంలోని వాహనదారులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఈ నెల 21 నుంచి 27వరకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినా, ఆ రాష్ట్ర పోలీసులు ఎలాంటి జరిమానా విధించరు. హెల్మెట్ ధరించకపోయినా, లైసెన్స్ లేకపోయినా ఫైన్‌కట్టాల్సిన అవసరంలేదు. అయితే,ఫైన్ విధించరు కదా..అని ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా వెళ్లాలనుకోవద్దని ఆ రాష్ట్ర హోంమంత్రి ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ సూచించారు.నిబంధనలు పాటించాలని వాహనదారులకు పోలీసులు సూచిస్తారని కూడా ఆయన తెలిపారు. ఓవేళ పొర పాటున ఉల్లంఘిస్తే ఈ వారం రోజులపాటు ఫైన్ విధించరని ఆయన తెలిపారు. ఈ ఆఫర్‌ను నెటిజన్లు, రాజకీయ నేతలు తప్పుపడుతున్నారు. ఇదొక ఎన్నికల ఎత్తుగడ అని విమర్శిస్తున్నారు. ఎన్నికల లబ్ధి కోసం వాహనదారుల జీవితాలను ప్రమాదంలో పడేస్తున్నారని మండిపడుతున్నారు.

## ఎన్నికలతో సంబంధం ఉన్నవారి బదలీలపై ఇసిఐ సీరియస్


**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియకు నేరుగా సంబంధం ఉన్న అధికారుల బదలీలపై తాము అడిగిన నివేదికలపై ఎందుకు స్పందించలేదని గుజరాత్‌ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డిజిపిలపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. ఇందుకు సంబంధించి వెంటనే వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఎన్నికలకు వస్తున్న తరుణంలో హడావుడిగా అధికారుల బదలీలు ఎందుకుచేయాల్సి వచ్చిందని ప్రశ్నించింది. ఎన్నికలతో నేరుగా సంబంధం ఉన్న అధికారులు సిబ్బందిని వారి సొంత జిల్లాల్లో నియమించడానికి వీలులేదు. అందుకు నిబంధనలు కూడా అంగీకరించవు. సొంతజిల్లాల్లో సుదీర్ఘకాలం పని చేసిన వారిని కూడా అనుమతించరు. ఆగస్టు 1వ తేదీనే ఇందుకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం లేఖలు రాసింది. సెప్టెంబరు 30వ తేదీలోగా వివరణ ఇవ్వాలనికోరింది. ఆగస్టు 1వ తేదీ మరోసారి గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ ప్రధాన కార్యదర్శులు, సిఇఒలకు లేఖలురాసి ఎలాంటి అధికారుల బదిలీలు చేయవద్దని ఆదేశించింది. అందులోనూ ఎన్నికలప్రక్రియతో ప్రత్యక్ష సంబంధం ఉన్నవారిని ప్రస్తుతం వారు పనిచేస్తున్న ప్రాంతాల్లోనే కొనసాగించాలని సూచించింది. అలాగే సొంతజిల్లాల్లో మూడేళ్లకుపైబడి పనిచేసినవారిని అక్కడినుంచి బదలీచేయాలనిసూచించింది.2023 జనవరి 31, హిమాచల్‌ప్రదేశ్‌లోను, గుజరాత్‌కు 2023 ఫిబ్రవరి 28వ తేదీనాటికి మూడేళ్ల పూర్తికాని వారిని బదిలీలు చేయకూడదు. అయితే సొంతజిల్లాల్లో సుదీర్ఘకాలంపనిచేసినవారిని ఆప్రాంతాలనుంచి బదలీచేయవచ్చని కూడా సూచించింది.

## తెగింపుతో పోరాడాలి..సాహసంతో గెలవాలి

### కమ్యూనిస్ట్ శ్రేణులకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పిలుపు

### జిన్‌పింగ్‌ను కీలక నేతగా పేర్కొంటూ పార్టీ రాజ్యాంగానికి సవరణ

### తైవాన్ స్వతంత్రతను వ్యతిరేకిస్తూ తీర్మానం



**బీజింగ్ :** తెగింపుతో పోరాడాలని, సాహసంతో గెలవాలని చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. కఠోర శ్రమతో పని చేయాలని, ప్రతికూల పరిస్థితు లకు భయపడకుండా దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని జిన్‌పింగ్ తన పార్టీ శ్రేణులనుద్దేశిస్తూ సందేశమిచ్చారు. ఐదేళ్లకోసారి జరిగే చైనా కమ్యూనిస్ట్ పార్టీ(సిపిసి) కాంగ్రెస్ సమావేశాల ముగింపు సందర్భగా ఆయన శనివారం ప్రసంగించారు. సిపిసిలో జి జిన్‌పింగ్‌కు ప్రత్యేక స్థానం కల్పించేలా పార్టీ రాజ్యాంగానికి శనివారం సవరణ చేశారు. ఆ సవరణ ప్రకారం పార్టీ కేంద్ర కమిటీలో జిన్‌పింగ్ కీలక నేతగా వ్యవహరిస్తారు. మరో అంశాన్ని కూడా పార్టీ రాజ్యాంగంలో చేర్చారు. దాని ప్రకారం..నూతన శకంలో చైనా సోషలిస్ట్ ఆలోచనా విధానానికి జి జిన్‌పింగ్ మార్గదర్శకుడిగా ఉంటారు.

ఈ సవరణతో జిన్‌పింగ్‌ను నవచైనా నిర్మాతగా పేరున్న మావో జెడాంగ్‌తో సమానంగా గౌరవి స్తారు. ఇప్పటివరకూ ఆధునిక చైనాలో మావోతో ఏ నేతనూ పోల్చకపోవడం గమనార్హం. పార్టీ రాజ్యాంగంలో ఇంకో సవరణ కూడా చేశారు. అది తైవాన్ విషయంలో జరిగింది. తైవాన్ స్వాతంత్ర్యాన్ని వ్యతిరేకిస్తూ సిపిసి తీర్మానం ఆమోదించింది. దాంతో, ఈ అంశాన్ని కూడా పార్టీ రాజ్యాంగంలో చేర్చారు. అంటే..తైవాన్ స్వతంత్రత కోసం పోరాడేవారిపై చైనా ఇకనుంచి కఠినంగా వ్యవహరిస్తుందని అర్థం.

చైనా కమ్యూనిస్ట్ పార్టీ 20వ కాంగ్రెస్ సమావేశాలు బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్‌లో వారం రోజులపాటు జరిగాయి. 2300మంది పార్టీ ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాల్లోనే పార్టీ నాయకత్వంలో మార్పులు, చేర్పుల విషయంలో ఆమోదం తెలుపుతూ సంతకాలు చేశారు.

ఆదివారం సిపిసి కేంద్ర కమిటీ సమావేశం కానున్నది. ఆ సమావేశాల్లో పార్టీ ప్రధాన కార్యదర్శిగా జి జిన్‌పింగ్‌ను ఎన్నుకోనున్నారు. ఆ ఎన్నికతో ఆయన చైనాకు మూడోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టేందుకు లైన్ క్లియర్ అవుతుంది. చైనా అధ్యక్ష పదవిని రెండుసార్లు మాత్రమే చేపట్టడానికి అనుమతి ఇచ్చే నిబంధనలను జి జిన్‌పింగ్ 2018లో రద్దు చేశారు. దాంతో, మూడోసారి పదవి చేపట్టేందుకు ఆయనకు అడ్డంకి తొలగిపోయింది.

# హ్యాపీబర్త్‌డే టు పాన్‌ఇండియా స్టార్ 'డార్లింగ్'



**ఒకప్పుడు కృష్ణుడు, రాముడు అంటే ఎన్టీఆర్ గుర్తొచ్చేవారు.. తెరపై ఆయన ఆహార్యం అలాంటిది.. అలా ఆరడుగుల ఎత్తు, గంభీరమైన స్వరం, కండలు తిరిగిన దేహంతో అమరేంద్ర బాహుబలిలా ప్రభాస్ ఠీవీగా నడిచివస్తుంటే.. రాజంటే ఇలా ఉండలి అన్పిస్తుంది.. ప్రపంచ వ్యాప్తంగా 2000 కోట్ల కలెక్షన్లు, కోట్లాది హృదయాల్లో స్థానం సంపాదించుకున్న ఆ కటౌట్‌కి మైనపు ప్రతిమను బ్యాంకాక్‌లో మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో ప్రతిష్ఠించారు కూడ..**

ఒకప్పటి తెలుగు సినిమా అంటే కమర్షియల్ చిత్రాలకు, అడపాదడపా వచ్చే ఫ్యామిలీ చిత్రాలకుమాత్రమే జాతీయస్థాయిలో గుర్తింపు ఉండేది.. వంద కోట్ల రూపాయల వసూళ్ల కష్టంగా దాటే తెలుగు చిత్రాల పరిస్థితిని పూర్తిగా మార్చేస్తే నేటి తెలుగు దర్శకులు, ఈతరం నటులు అంతర్జాతీయ స్థాయిలో కలలు కనే ధైర్యం ఇచ్చింది ఒక చిత్రం. కెరీర్‌లో సక్సెస్‌తోఉన్న అతి ముఖ్యమైన అయిదేళ్లను ఆచిత్రానికి అంకితం చేసి తెలుగుపరిశ్రమ గుర్తింపును బాక్సాఫీసు రూపు రేఖలను మార్చేసిన హీరో ప్రభాస్.. ఆయన నటించిన ఆ చిత్రమే 'బాహుబలి'. నిర్మాతగా ఉన్న తండ్రి సూర్యనారాయణరాజు హీరోగా చేసిన పెద్ద నాన్న కృష్ణంరాజు తర్వాత వారసుడిగా 'ఈశ్వర్' చిత్రంతో పరిశ్రమ లోకి అడుగుపెట్టి 'వర్షం,చత్రపతి, బిల్లా, డార్లింగ్, మిస్టర్ ఫర్ఫెక్ట్, మిర్చి, బాహుబలి ,సాహో వంటి భారీ విజయాలను సాధిస్తూ ప్రభాస్ 20 ఏళ్లలో ప్రతి చిత్రానికి చాలా కష్టపడుతూ, తనని తాను ఎప్పటికపుడు కొత్తగా మలచుకుంటూ ,రెబెల్‌స్టార్ నుంచి పాన్ ఇండియా స్టార్ స్థాయిని దాటి అంతర్జాతీయ అభిమానులను గెలుచుకున్నారు. అసలు ప్రభాస్ తేకపోతే బాహుబలి చిత్రమేలేదు. అంటూ దర్శకుడు రాజమౌళి స్వయం గా అన్నారంటే అతని డెడికేషన్ ఏస్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు... 20 ఏళ్లపాటు ప్రేక్షకుల హృదయాల్లో మకుటం లేని మహారాజులా ఎదుగుతూ, దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే స్థాయికి వచ్చినా కూడ ఏమాత్రం గర్వం లేకుం డా తన సహ నటులతో మిగతా బృందంతో ఆప్యాయంగా 'డార్లింగ్' అని పిలుస్తూ పిలిపించు కుంటూ ఉంటారు ప్రభాస్.. తన కెరీర్‌లో ఎలాంటి కాంట్రవర్సీ జోలికి పోకుం డా తనతో పనిచేసిన దిగ్గజ నిర్మాతలు, దర్శకులు మళ్లీ మళ్లీ తనతో పనిచేయాలనిపిస్తుంది అని చెబుతున్నా రంటే నటుడిగా తన వ్యక్తిత్వం ఎలాం టిదో అర్ధమవు తుంది.. ప్రస్తు తం ప్రభాస్ చిత్రం కోసం టాలీవుడ్, బాలీవుడ్‌లోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎదురుచూ స్తున్నారు.నేషనల్ అవార్డు గెలుచుకున్న దర్శకుడు ఓంరౌత్ దర్శకత్వం లో రామాయణం ఆధారంగా దాదాపు 500 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం ఆదిపురుష్... వాల్మీకి రామాయణంలో రాముడు వర్ణనకి తగ్గట్టుగా ఉండే ఆహార్యం సహజంగానే ఉన్న ప్రభాస్ ఇందులో రాఘవ రాముడిగా కన్పించనుండగా,పూర్తి 3డి టెక్నాలజీతో రూ.250 కోట్ల విలువైన విజువల్స్ ఎఫెక్ట్స్‌తో ఈచిత్రం కన్పించనుంది. వైజయంతి మూవీస్ లాంటి ప్రఖ్యాత నిర్మాణ సంస్థలో దాదాపు 500 కోట్ల బడ్జెట్‌తో భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రంగా తెరకెక్కుతున్న ప్రాజెక్ట్ కెపై విపరీతమైన అంచనాలున్నాయి.. అమితాబ్ బచ్చన్, దీపికా పడుకోనే లాంటి పాన్ ఇండియన్ నటులు ఇందులో భాగమవుతుండగా, మహానటి దర్శకుడు నాగ్ అశ్విన్‌తో ప్రభాస్ తోడవవ్వటంతో ఈ చిత్రానికి ప్రపంచదేశాల్లో భారీ మార్కెట్ ఏర్పడింది.. ఇది కాక అర్జున్‌రెడ్డి దర్శకుడు సందీప్ రెడ్డి వంగతోనూ దర్శకుడు మారుతితోకూడ భారీ చిత్రాలు త్వరలో ప్రారంభం కానున్నాయి. గత 20 ఏళ్లుగా ప్రభాస్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు.. వరదలు సంభవించినపుడు , కోవిడ్ తరుణంలో నూ ఎన్నో భారీ విరాళాలు అందించారు. అలాగే 1650 ఎకరాల్లో ఖాజిపల్లి రిజర్వ్ ఫారెస్ట్ భూమిని దత్తత తీసుకోవటమే కాక అందులో తన తండ్రి పేరు మీద ఏకో పార్క్ అభివృద్ధికి కావాల్సిన ఎన్నో సౌకర్యాలు సమకూర్చారు. చాలా రెబల్ స్టార్‌గా మాత్రమే కాక మంచిమనసున్న మహారాజుగా అందరి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ప్రభాస్ మరెన్నో అద్భుత విజయాలు సాధించాలని అక్టోబర్23న పుట్టినరోజు సందర్భంగా అభిమానులు హార్థిక శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# సంక్రాంతికి 'వీరసింహారెడ్డి' విశ్వరూపం చూస్తారు: బాలకృష్ణ




నటసింహ నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీ ఎన్‌బికె 107 కు పవర్‌ఫుల్ టైటిల్ ఖారారైంది.మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రానికి వీరసింహారెడ్డి టైటిల్‌ను ఖారారు చేశారు..టైటిల్‌ను వేలాది మంది అభిమానుల సమక్షంలో భారీగా లాంచ్ చేశారు. కర్నూలు కొండారెడ్డి బురుజుపై 3డి టైటిల్ పోస్టర్‌ను లాంచ్‌చేశారు.. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రానికి వీరసింహారెడ్డి యాప్ట్ టైటిల్ .. సింహపేరుతో బాలకృష్ణ చేసిన మెజారిటీ సినిమాలు భారీ బ్లాక్ బస్టర్లుగా నిలిచాయి.. టైటిల్ పోస్టర్ కూడ చాలా ఇంపాక్ట్ ఫుల్‌గా ఉంది.. టైటిల్ పోస్టర్ బాలకృష్ణ ఫెరోషియస్‌గా కన్పించాయి.. పోస్టర్‌పై గర్జించే సింహం బాలకృష్ణ క్యారెక్టర్‌ని ప్రతిభింబిస్తుంది.. టైటిల్ పోస్టర్‌లో బాలకృష్ణ ప్రత్యేక రూపొందించిన ఆయుధంతోవేటకు సిద్ధమైన సింహాలా కన్పిస్తున్నారు.. పులిచెర్ల 4 కి.మీ మైల్‌స్టోన్ కన్పిస్తోంది. టైటిల్ పోస్టర్ సినిమాపై భారీ అంచనాలు నెలకొల్పింది. ఇప్పటికే ఫస్ట్‌లుక్‌తోపాటు ఫస్ట్ హంట్‌కు మంచి స్పందన వచ్చింది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈచిత్రాన్ని 2023 సంక్రాంతికి విడుదల చేస్తున్నట్టు టైటిల్ పోస్టర్ ద్వారా నిర్మాతలు వెల్లడించారు. టైటిల్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు గోపీచంద్ మలినేని మాటాడారు. బాలకృష్ణ అభిమానిగా, ఆయన సమర సింహారెడ్డి చూసిన అభిమానిగా తీసిన సినిమా ఇది అన్నారు.ఫ్యాన్స్ అందరూ పండుగ చేసుకునేలా ఉంటుందన్నారు. సమర సింహారెడ్డి ఎలాంటి వైబ్రేషన్స్ క్రియేట్ చేసిందో అలాంటి వైబ్రేషన్ వీరసింహారెడ్డి ఇస్తుందన్నారు.. అభిమానులు ఊహించినదానికంటే రెండింతలు ఎక్కువ ఉంటుందన్నారు. సంక్రాంతి మన వీరసింహారెడ్డి విజృంభించ బోతుంద న్నారు. బాలకృష్ణగారిని డైరెక్టు చేయటం నా అదృష్టం అన్నారు. థియే టర్లలో మోత మామూలుగా ఉండదన్నారు.. ఫ్యాన్స్‌లా నేను కూడ థియేటర్‌లో చూడాలని ఎదురుచూస్తున్నా అని అన్నారు. సినిమా షూటిం గ్ ఇంకా 20 రోజులు ఉందని, కానీ ఇపుడు రిలీజ్ చేసిన ఈసినిమా బ్లాస్ బస్టర్ అవుతుందన్నారు.. అంత స్టఫ్ ఉందన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నా కలని సాకారం చేస్తూ ఎక్కడా రాజీపకుండా ఈసినిమాను నిర్మించారన్నారు. సాయిమాధవ్ బుర్రా గారి డైలాగుల్లో వీరసింహారెడ్డి విశ్వరూపం చూస్తారన్నారు.. తమన్ సంగీతం మామూలుగా ఉండద న్నారు. సాంగ్స్, డాన్స్‌లు అదిరిపోతాయన్నారు. మన బాలయ్యను ఎలా చూడాలని అనుకుంటామో అలా ఉంటుంద న్నారు. నిర్మాత వై.రవిశంకర్ మాట్లాడుతూ, మంచి రోజు మంచి విషయం చెప్పాలని మంచి ప్లేస్ కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద టైటిల్ లాంచ్ చేస్తున్నామన్నారు. ఈ సినిమా సమరసింహారెడ్డి రోజుల్లోకి తీసుకెళుతుందన్నారు. మంచి పాట లు, ఫైట్లు, డ్యాన్సులు, డైలాగులు ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్న సినిమా అన్నారు. ఈసినిమా ఘనవిజయం సాధిస్తుందని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదన్నారు. సాయిమాధవ్ బుర్రా మాట్లాడుతూ, గన్‌షాట్‌గా చెబుతున్నాను.. సూపర్‌డూపర్ హిట్ కొడుతున్నామన్నారు. ప్రేక్షకులకు, అభిమానులకు కావాల్సి అన్ని ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయన్నారు. తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకోబోతున్నామన్నారు. ఈ సినిమాను రాసే అవకాశం ఇచ్చిన బాలకృష్ణగారికి, గోపీచంద్ గారికి, నిర్మాతలకు కృతజ్ఞతలు అన్నారు. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈచ్తిరంలో దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్, కీలకపాత్రలు పోషిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిసు_న్నారు.. స్టార్ రైటర్ సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందిస్తున్నారు.

## బిగ్గెస్ట్ ఛాలెంజ్‌తో తీసిన చిత్రమే 'ఊర్వశివో ..రాక్షసివో'

సూపర్‌హిట్ చిత్రాలనునిర్మించిన జిఎ2 పిక్చర్స్‌లో అల్లు శిరీష్ తాజా చిత్రం ఊర్వశివో .రాక్షసివో.. ఈచిత్రానికి రాకేష్ శశి దర్శకత్వం వహించారు.. ఈచిత్రంలో అల్లు శిరీష్ సరసన అనూ ఇమ్మాన్యుయేల్ నటిస్తోంది. అనూప్ రూబెన్స్, అచ్చు రాజమణి సంగీతం అందిస్తున్నారు. జిఎ2 పిక్చర్స్‌పై ధీరజ్ మొగిలినేని నిర్మించారు.. విజయ్ ఎం సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం నవంబర్ 4న విడుదల కానుంది.. ఈసందర్భంగా యూనిట్ హైదరాబాద్‌లోని దస్‌బల్లా హోటల్‌లో మీడియాతో మాట్లాడారు.అల్లు అరవింద్ మాట్లాడుూత, కోవిడ్ కారణఃగా ఈసినిమా కొన్ని ఇబ్బందులు పడ్డా ఫైనల్‌గా నవంబర్ 4న ప్రేక్షకుల ముందుకు రాబోతోందన్నారు. ఇలాంటి మంచి కథను ఇచ్చిన భరధ్వాజ గారికి ధన్యవాదాలు అని అన్నారు. జూబ్లీహిల్స్ కుర్రాడిని మిడిల్ క్లాస్‌కు చూయించాలి.. అనేది బిగ్గెస్ట్ ఛాలెంజ్‌లో మిడిల్ క్లాస్ అబ్బాయిగా చక్కని బిహేవియర్‌తో పర్ఫెక్ట్‌గా యాక్ట్ చేయటం జరిగిందన్నారు. చూసినవారంతా బాగా ఎంజాయ్ చేస్తారన్నారు.. ఈనెల 30న ప్రీరిలీజ్ ఈవెంట్ జరుగుతుందన్నారు. నిర్మాత భరద్వాజ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని దర్శకుడు చాలాబాగా తీశారన్నారు.. అల్లుశిరీష్, అనూ ఇమ్మాన్యుయేల్ సునీల్, వెన్నెల కిశోర్ ఈనలుగురు చాలా అద్భుతంగా నటించారన్నారు. చిత్ర దర్శకుడు రాకేష్ శశి మాట్లాడుతూ,ఈ అవకాశం ఇచ్చిన అల్లు అరవింద్‌గారికి ధన్యవాదాలు అని అన్నారు. ప్రస్తుతం యూత్ ఆలోచనలు ఎలా ఉంటున్నాయి. అన్న పాయింట్‌ను బేస్ చేసుకుని ఈసినిమాను తీయటం జరిగిందన్నారు. యువతకు ఈ పాయిట్ కనెక్ట్ అయ్యేలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో హీరో అల్లు శిరీష్, చిత్ర హీరోయిన్ అనూ ఇమ్మాన్యుయేల్, సంగీత దర్శకుడు అనూప్‌రూబెన్స్, చిత్ర సంగీత దర్శకుడు అచ్చు రాజమణి మాట్లాడారు.

## జ మ్యూజిక్ సిట్టింగ్స్‌లో.. 'ఎంగేజ్మెంట్'



విజువల్ ఎఫెక్ట్స్ , స్క్రిప్టు రైటింగ్‌లో విశేషమైన అనుభవం కలిగిన రాజు బొనగాని స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న న్యూ ఏజ్ లవ్‌స్టోరీ ఎంగేజ్మెంట్.. బొనగాని ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై హీరోహీరోయిన్లుగా కొత్తవారిని పరిచయం చేస్తూ తెలుగు, తమిళ,కన్నడ, హిందీ భాషల్లో తెరకెక్కనున్న ఈచిత్రం స్క్రిప్టు పనులు ముగించుకుని .ప్రీప్రొడక్షన్ వర్క్స్‌తోపాటు దిలీప్ బండారి సంగీత సారధ్యంలో మ్యూజిక్ సిట్టింగ్స్ జరుపుకుంటోంది.. డిసెంబర్‌లో సెట్స్‌కు వెళ్లనున్న ఈచిత్రానికి మన్నం వెంకట్ ఛాయాగ్రహణం అందిస్తున్నారు.. దర్శక, నిర్మాత రాజు బొనగాని మాట్లాడుతూ, పెళ్లిచూపులతో మొదలై.. ఎంగేజ్మెంట్ తో శుభం కార్డు పడే ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ ఎంటర్‌టైనర్ అన్నారు.. యూనివర్సల్ అప్పీల్ కలిగిన సబ్జెక్టు కాబట్టి తెలుగుతోపాటు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో తెరకెక్కిస్తున్నామని తెలిపారు.. స్క్రిప్టు వర్క్ పూర్తిచేయటం జరిగిందని, కొత్తవారి కోసం ఆడిషన్స్ చేస్తున్నామని తెలిపారు. డిసెంబర్‌లో సెట్స్‌కు వెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు.

## సస్పెన్స్ డ్రామా.థ్రిల్లర్..హలో మీరా.



కథలో కొత్తదనం ఉంటే ఆ సినిమాను అందల మెక్కిస్తున్నారు.. అదేబాటలో ఓ ప్రయోగాత్మక చిత్రం హలో మీరా రూపంలో ప్రేక్షకుల ముందుకు రాబతోఓంది.. దర్శకుడు కాకర్ల శ్రీని వాసు ప్రముఖ దర్శకులు బాపు గారితో పలు సినిమాలకు సహదర్శ కుడిగా పనిచేశారు. ఆసక్తికరమైన కథ, కథనంతో ప్రేక్షకులను థ్రిల్ చేసేలా సింగర్ క్యారెక్టర్‌లో ఓ వైవిధ్యమైన కథను రెడీ చేసిన డైరెక్టర్ కాకర్ల శ్రీనివాసు, ఈసినిమాను హలో మీరా.. అనే క్యాచీ టైటిల్‌తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. విజయవాడ నుంచి హైదరా బాద్ ప్రయాణం ..ఆ ఒక్క రోజులో చోటుచేసుకునే పరిణామాలను ఎంతో ఆసక్తికరంగా ఈసినిమాలో చూపించబోతున్నారు. సింగల్ క్యారెక్టర్ తో డిఫరెంట్ ఎమోషన్స్ చూపిస్తూ ప్రేక్షకులను థ్రిల్ చేయటం అనే ఛాలెంజింగ్ సబ్జెక్టుతో ఈ హలో మీరా సినిమానునిర్మిస్తున్నారు. ప్రస్తు తం ఈచిత్రంపోస్ట్‌ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. అతి త్వరలో ఈ డిఫరెంట్ మూవీని గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.. లూమియర్ సినిమా బ్యానర్‌పై జీవన్ కాకర్ల సమర్పణలో ఈ హలో మీరా అనే ప్రయోగాత్మక చిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. మీరాగా గార్గేయ యల్లా ప్రగడ నటించారు. డాక్టర్ లక్ష్మణరావు దిక్కల, వరప్రసాద రావు దుంపల, పద్మ కాకర్ల నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఎస్.చిన్న సంగీతం అందిస్తున్నారు. సస్పెన్స్ డ్రామాథ్రిల్లర్‌గా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## బొమ్మ బ్లాక్‌బస్టర్... ట్రైలర్

విజయీభవ ఆర్ట్స్ పతాకంపై నందు విజయ్‌కృష్ణ హీరోగా, యాంకర్‌గా రెండు తెలుగు రాష్ట్రాల్లో స్పెషల్ ఇమేజ్ సొంతం చేసుకున్న రష్మిగౌతమ్ హీరోయిన్‌గా రాజ్ విరాజ్‌ను దర్శకుడిగా పరిచయంచేస్తూ వస్తున్న చిత్రం బొమ్మ బ్లాక్‌బస్టర్.. ప్రవీణ్ పగడాల , బోసుబాబు నిడుమోలు, ఆనంద్‌రెడ్డి మద్ది, మనోహర్‌రెడ్డి యెడ నిర్మిస్తున్నారు.. ఇప్పటి వరకు విడుదలైన ఈసినిమా పాటలకు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకని విడుదలకు



సిద్ధమైన సందర్భంగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశ్వారు.. ప్రముఖ దర్శకుడు మారుతి, డిజె టిల్లు హీరో సిద్దు జొన్నలగడ చేతులమీదుగా ట్రైలర్‌ను విడుదల చేశారు.. అనంతరంయూనిట్ మీడియాతో మాట్లాడింది.. ముఖ్యఅతిథి మారుతి మాట్లాడుతూ, ఈసినిమా చూశానని చాలా బాగుందన్నారు. ప్రేక్షకులు మాత్రం కచ్చితంగా ఎంటర్‌టైన్ అవుతారన్నారు. దీంతో విరాట్‌ను పిలిచి నెక్స్ మా బ్యానర్‌లో చేయమని చెప్పానని అన్నారు. ట్రైలర్‌కు ఏమాత్రం తగ్గకుండా సినిమా ప్రామిసింగ్‌గా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నిర్మాత ఎస్‌కెఎన్, హీరో సిద్దు జొన్నలగడ్డ, చిత్ర నిర్మాతలు, హీరో నందు, హీరోయిన్ రష్మిక గౌతమ్, చిత్ర దర్శకుడు రాజ్ కిరీటి, సంగీత దర్శకుడు ప్రశాంత్ ఆర్.విహారి తదితరులు మాట్లాడారు.

## 'నిన్నే చూస్తు' అందరికీ నచ్చుతుంది: సుమన్



వీరభద్ర క్రియేషన్స్ బ్యానర్‌లో శ్రీకాంత్ గుర్రం, బుజ్జి (హేమలతారెడ్డి) హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం నిన్నే చూస్తు.. కే.గోవర్ధనరావు దర్శకత్వం వహిస్తున్నారు. పోతిరెడ్డి హేమలతారెడ్డి నిర్మించారు.. రమణ్ రాథోడ్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి విడుదలైన పాటలు ఆకట్టుకున్నాయి.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల 27న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. సీనియర్ నటులు సుమన్, ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడుబసిరెడ్డి, నిర్మాత రామ సత్యనారాయణ తోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. సుమన్ మాట్లా డుతూ, మంచి అవుట్‌పుట్ వచ్చేలా ఈచిత్రాన్ని మేకర్స్ నిర్మించారని, ఈచిత్రం అందరినీ నచ్చుతుం దన్నారు. ఈచిత్రం పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. చిత్ర హీరోయిన్, నిర్మాత హేమలతరెడ్డి మాట్లాడుతూ, మా సినిమాను సపోర్ట్‌చేయటానికి వచ్చిన పెద్దలందరికీ థాంక్స్ అన్నారు. కుటుంబంలో ఎన్ని సమస్యలున్నా ప్రేమ ఎపుడూ ఓడిపోకూడదు అనే అలోచనతో పెద్దలకు ప్రేమికులకు అర్ధమయే రీతిలో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నట్టు తెలిపారు.

## కేడీ-ది డెవిల్ టైటిల్ టీజర్ లాంచ్

ప్రస్తుతం దేశంలో కన్నడ ఇండస్ట్రీ, కన్నడ సినిమాలకు ఉన్న క్రేజ్ అందరికీ తెలిసిందే. కేజీఎఫ్, చార్లీ 777, విక్రాంత్ రోణ, కాంతారా సినిమాలతో కన్నడ ఇండస్ట్రీ దేశం మొత్తాన్ని ఆశ్చర్య పరుస్తోంది. దాదాపు ఈ ఐదు చిత్రా లతో 1851 కోట్లు కలెక్షన్లు సాధించి దేశంలోనే నెంబర్ వన్ ఇండస్ట్రీగా కన్నడ పరిశ్రమ నిలిచింది. కేవీఎన్ ప్రొడక్షన్ సంస్థ ప్రస్తుతం బ్యాక్‌టు బ్యాక్ హిట్లతో ఆడియెన్స్‌ను మెప్పి స్తోంది. ప్రస్తుతం నాలుగో సినిమాకు సంబంధించిన ఈ వెంట్‌ను బెంగ ళూరు లో ఘనంగా నిర్వహించింది. దేశంలో తొలిసారిగా ఇలా ఓ సినిమా ఈవెంట్‌ను నిర్వహించారు.. టాలీవుడ్, శాండల్‌వుడ్ కు చెందిన సినీ ప్రముఖులు హాజరైన ఈ ఈవెంట్‌ను




బెంగళూరులోని ఒరియన్ మాల్‌లో నిర్వహించారు. బాలీవుడ్‌స్టార్ హీరో సంజయ్ దత్, కన్నడ స్టార్ హీరో ధృవ్ సర్జా, డైరెక్టర్ షో మ్యాన్ ప్రేమ్స్, నిర్మాత కేవీఎన్ , బిజినెస్ హెడ్ సుప్రిత్, కన్నడ నటి రక్షిత, మ్యూజిక్ డైరెక్టర్ అరుజన్ జన్యా తదతరులు పాల్గొన్నారు. కన్నడ, హిందీ, తెలుగు, తమళ, మలయాళ సూపర్‌స్టార్‌ల వాయిస్ ఓవర్లతో ఈ టైటిల్ టీజర్ ఉండటం విశేషం.. కన్నడలో డైరెక్టర్ ప్రేమ్, హిందీలో సంజయ్ దత్, తమిళంలో విజయ్ సేతుపతి, మలయాళంలో మోహన్‌లాల్ వాయిస్‌ఓవర్ అందించారు. టైటిల్ టీజర్ చూస్తుంటే మరోసారి కన్నడ నుంచి మంచి పాన్‌ఇండియా మూవీ గా రాబోతున్నట్టు అన్పిస్తోంది. విజువల్స్, మ్యూజిక్ అన్నీ కూడ ఎంతో అద్భుతంగా ఉన్నాయి.. డైరెక్టర్ ప్రేమ్ మాట్లాడుతూ, ఎక్కడైతే మంచి ఉంటుందో .అక్కడే చెడు ఉంటుంది..ఉదాహరణకు రాముడు ఉన్నచోటే రావణుడు ఉన్నా డు. ఇదే ఈసినిమా లైన్ అన్నారు. ఈసినిమా ఏమీ పూర్తిగా యాక్షన్ చిత్రం కాదని, ఇందులో రొమాంటిక్ లైన్‌తోపాటు, సందేశం కూడ ఉంటుందన్నారు. కార్యక్రమంలో హీరో ధృవ్ సర్జా , సంజయ్ దత్, నటి దర్శకుడు ప్రేమ్ భార్య రక్షిత, కేవీఎన్ ప్రొడక్షన్ బిజినెస్ హెడ్ సుప్రీత్ మాట్లాడారు. తెలుగులో ఈచిత్రాన్ని వారాహి చలన చిత్రం బ్యానర్‌పై సాయి కొర్రపాటి రిలీజ్ చేస్తున్నారు.. కేడీ టైటిల్ టీజర్‌లో మరో కొత్త ప్రపంచాన్ని చూపించారు.. యాక్షన్ ప్రిన్స్ ధృవ్ సర్జా ను క్రూరుడైన కాళీ పాత్రలో చూపించారు.. ఈపాత్రకు సంబం ధించిన లుక్‌ను కూడ చూపించారు. టీజర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది.

## గ్లామరే ముఖ్యం



ఉత్తరాది ముద్దుగుమ్మ నిధి అగర్వాల్...
ఇస్మార్ట్‌శంకర్ మూవీతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఆ తర్వాత కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ భామ జయం రవి, శింబు వంటి స్టార్ హీరోల సరసన నటించి మంచి పేరు తెచ్చుకుంది.. తమిళంలో ఎక్కువ అభిమానులను సంపాదించుకుంది.. కాగా తాజా ఇంటర్వ్యూలో ఆమె కెరీర్‌పై స్పందించారు.. కేవలం టాలెంట్ ఉంటేనే చాన్సులు వస్తాయంటే ఒప్పుకోనని తెలిపింది.. గ్లామర్ మాత్రమే ఇక్కడ ప్రధానమని, స్కిన్‌షో చేస్తేనే ఇక్కడ అవకాశాలు వస్తాయని పేర్కొంది.. తనలాంటి వారు రెమ్యూనరేషన్ విషయంలో పెద్దగా డిమాండ్ చేయరని, అందుకే పెద్ద సినిమాల్లో కూడ ఆఫర్లు వస్తున్నాయని పేర్కొన్నారరు. సినిమాలో 20 శాతం మాత్రమే నటనకు, 80శాతం అందానికి ప్రాధాన్యత ఉంటుందని అమ్మడు చెప్పింది.

23-10Pg6exHMNWJQE:Layout 1 10/23/22 12:56 AM Page 1



# మరో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మించాలి

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ఆయిల్‌పామ్ విస్తీర్ణం పెరగడంతో ఈ ప్రాంతంలో మరో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ప్రభుత్వమే నిర్మించాలని ఆయిల్‌పామ్ రైతు సంఘ విస్తృత సమావేశం కోరింది. శనివారం టి.నర్సాపురంలో నవభారత్ ఫ్యాక్టరీ జోన్ ఆయిల్‌పామ్ రైతుల విస్తృత స్థాయి సమావేశం రైతు సంఘం అధ్యక్షుడు ఆచంట సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా పలువురు రైతు సంఘ నాయకులు మాట్లాడుతూ నవభారత్ ఫ్యాక్టరీ వారు ఆయిల్‌పామ్ ధరపై రూ.10వేలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారన్నారు. అక్టోబరు నెలలో పది రోజులు కాటాలు నిలిపివేయడం దారుణమన్నారు. తెలంగాణాలో ఆయిల్‌పామ్ కొనుగోలు సమయంలోనే ధర నిర్ణయిస్తున్నారని, అదే విధానాన్ని ఇక్కడ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, పే స్లిప్‌లను నవభారత్ ఫ్యాక్టరీ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయిల్ పామ్ తోటలు వేసే రైతులకు మొక్కలను సైతం సరఫరా చేయడం లేదన్నారు. ప్రస్తుతమున్న రైతు సంఘం ఫ్యాక్టరీకి లోబడి పనిచేస్తుందన్నారు. రైతు సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. విద్యుత్ షాక్ కారణంగా ఏ కూలీ అయినా మృతి చెందితే వారి కుటుంబాలను రైతు సంఘం పరామర్శించకపోవడం దారుణ మన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కారం కాకపోతే ఫ్యాక్టరీ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫెడ్ డైరెక్టర్ తుమ్మూరి శ్రీనివాస రెడ్డి, కరాటం రెడ్డిబాబు, జయవరపు శ్రీరామ్మూర్తి, శీలం వెంకటేశ్వరరావు, ఛాత్రాతి యుగంధర్,

పిన్నమనేని మురళీ, పి.జగదీశ్వరరావు, వామిశెట్టి హరిబాబు, దేవరపల్లి ముత్తయ్య, గడ్డమణుగు సత్యనారాయణ, అల్లూరి రామకృష్ణ, ఎలికే తాతారావు, కె.శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.




# నరక ద్వారాలుగా మారిన రాష్ట్ర రహదారులు

## టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



ఆంధ్రా-తెలంగాణా సరిహద్దులోని ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయి-బోనకల్లు రహదారి కల్వర్టుపై పడిన భారీ గుంటను పరిశీలిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, గుంటలోకి దిగి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూపుతున్న టిడిపి నాయకులు కిషోర్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రహదార్లు నరక ద్వారాలుగా మారాయని, పాలకులకు ప్రజల ప్రయాణాలు, భద్రతలపై ఏమాత్రం బాధ్యత లేకుండా పోయిందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజ గోపాల్ (తాతయ్య) మండిపడ్డారు. ఆంధ్రా-తెలంగాణా సరిహద్దులోని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ పరిధిలోని వత్సవాయి-బోనకల్లు రహదారి కల్వర్టుపై పడిన భారీ గుంటను శనివారం తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లు అధ్వాన్నస్థితిలో ఉంటే ప్రభుత్వం పట్టించుకోవటంలేదని విమర్శించారు. రెండు రాష్ట్రాలకు సంబంధించిన వత్సవాయి రహదారిలో నెలకున్న సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాల్సి వుండగా ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని పోలీసులు ఈరహదారిని మూసివేయటం, వారాలు గడుస్తున్నా ప్రభుత్వం నుండి ఏవిధమైన స్పందన లేకపోవటం దారుణమన్నారు. రవాణా రంగంలోని వారు, ప్రజల ప్రయాణాలకు బ్రేక్‌వేసి కల్వర్టు పునరుద్ధరణ పనులు మొదలు పెట్టకుండా నిర్లక్ష్యం చేస్తుండటం వలన ప్రయాణీకులు కూడా వ్యయప్రయాసలకు గురవుతున్నారన్నారు. సత్వరమే కల్వర్టు పునరుద్ధరించి వాహనాల రాకపోకలకు ఎలాంటి అసౌకర్యం వాటిల్లకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. అనంతరం పెనుగంచిప్రోలు మండల గ్రామాల్లో చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా రాజగోపాల్ పర్యటనలో టిడిపి పరిశీలకులు దొంతు చిన్నా, వత్సవాయి మండల టిడిపి అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, జగ్గయ్యపేట మండలపార్టీ అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, రాష్ట్ర నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, గట్టిడి దుర్గాప్రసాదు, కానూరి కిషోర్, స్థానిక నాయకులు గింజుపల్లి రమేష్, పెద్ది రామారావు, ఉప్పుగండ్ల రాధాకృష్ణ, కసుకుర్తి శ్రీనివాసరావు, ఉప్పుగండ్ల వెంకటేశ్వర్లు, నకిరికంటి వెంకట్, పేరం సైదేశ్వరరావు, చావా నాగేశ్వరరావు, బొల్లా వెంకటేశ్వరరావు, పెంటేల శ్రీనివాసరావు, మన్నేపల్లి నరసింహారావు, గడ్డిపర్తి రాంబాబు, మేడి సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో ఎంఎల్‌సి పిఎ

**హిందూపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** హిందూపురం ఎఎస్సార్సీ నియోజకవర్గం మాజీ సమన్వయకర్త చౌళూరు రామకృష్ణారెడ్డి హత్యకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంఎల్‌సి వ్యక్తిగత పిఎ గోపీకృష్ణను శుక్రవారం అర్ధరాత్రి ధర్మవరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చౌళూరు రామకృష్ణారెడ్డి హత్యకేసును సంబంధించి పోలీసు ఉన్నతాధికారులు సీరియస్‌గా పరిగణిస్తూ విచారణ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే గోపికృష్ణను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయంపై విచారణ అధికారి రెండవ పట్టణ సిఐ వెంకటేశ్వర్లును వివరణ కోరగా గోపికృష్ణను అదుపులోకి తీసుకోలేదని సమాధానం ఇచ్చారు.

# క్షతగాత్రుని ఆదుకున్న సింగపూర్ తెలుగు సమాజం



క్షతగాత్రుని వైద్యం నిమిత్తం వితరణ అందిస్తున్న సింగపూర్ తెలుగు సమాజం సభ్యులు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** ఖండాంతరాల్లోవున్నా భారతీయ ఔన్నత్యం, తెలుగువారి ఔదార్యం అఖండమని నిరూపిస్తూ తమ ధాతృత్వంతో సాటి భారతీయ యువకుడిని ఆదుకునేందుకు సింగపూర్ తెలుగు సమాజం ఆపన్నహస్తం అందించింది. మానవత్వాన్ని పాదుకొల్పుతూ యువకుడి ప్రాణాలు కాపాడేందుకు ముందుకు వచ్చింది. సేకరించిన సమాచారం ప్రకారం సింగపూర్‌లో జీవిస్తున్న తెలుగు కార్మికుడు లక్ష్మణరావు కుమారుడు మోటార్‌సైకిల్ అదుపుతప్పి కిందపడిన ప్రమాదంలో తలకు తీవ్రగాయం కాగా తండ్రి తన వద్ద ఉన్న డబ్బుచాలక అప్పులుచేసినా చాలని పరిస్థితిలో తల్లడిల్లుతుండగా అక్కడే ఉద్యోగ, ఉపాధుల్లోవున్న తెలుగువారు స్పందించారు. యువకుడికి మెరుగైన వైద్యం అందింపజేసేందుకు, కార్మికుని కుటుంబానికి అండగా ఉన్నామంటూ తక్కువ వ్యవధిలోనే రూ.2 లక్షలు సమకూర్చారు. తన కుమారుడికోసం సాటి తెలుగు వారు స్వచ్ఛందంగా స్పందించి సాయం అందించటంపట్ల యువకుని తండ్రి సజల నయనాలతో వారికి కృతజ్ఞతలు తెలిపారు. సింగపూర్‌లోని ఒక బ్యాంక్‌లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన ఐటి ఉద్యోగి జూనెబోయిన అర్జునరావు తన ఆత్మీయులతో ఈసేవానిరతి కార్యక్రమాన్ని పంచుకున్నారు.

## ఐదు జిల్లాల్లో 170 ఫిర్యాదులు పరిష్కారం

### - కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రిడ్రసల్ ఫోరం చైర్మన్ డాక్టర్ బి.సత్యనారాయణ

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 270 విద్యుత్ సమస్యలు రాగా, వాటిల్లో 170 ఫిర్యాదులను పరిష్కరించామని కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రిడ్రసల్ ఫోరం చైర్మన్ డాక్టర్ బి.సత్యనారాయణ తెలిపారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం ఏపీ ట్రాన్స్‌కో డివిజన్ కార్యాలయంలో శనివారం ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతీ జిల్లా పరిధిలోని డివిజన్‌లకు, ఒక్కొక్క జిల్లాను ఒక్కొక్క నెలలో పరిష్కార వేదికను ఏర్పాటు చేసి పరిష్కరిస్తామన్నారు. విద్యుత్ ప్రమాదాల్లో చనిపోయిన వారి కుటుంబ సభ్యులు రెండేళ్ళ లోపు పరిహారం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం జంగారెడ్డిగూడెం డివిజన్ కార్యాలయంలో వచ్చిన సమస్యలను పరిష్కరించారు. ఈ సమావేశంలో రిడ్రసల్ ఫోరం సభ్యులు డాక్టర్ ఆర్.సురేంద్రకుమార్, ఎస్.హరిబాబు, ఈఈ.అంబేడ్కర్ పాల్గొన్నారు.

# గృహ నిర్మాణంలో దేశానికి ఎపి రోల్ మోడల్

## ట్విట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి వెల్లడి



**విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** గృహ నిర్మాణంలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ ఏపీ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ట్విట్టర్ వేదికగా పలు అంశాలను వెల్లడించారు. గృహ నిర్మాణంలో ఏపీ ప్రభుత్వ పనితీరును గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఏపీ గృహ నిర్మాణ శాఖకు కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ చేతులమీదుగా అవార్డు అందించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పేదలందరికీ సొంత ఇళ్ళు అందించాలని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ఆయన ప్రశంసించారని వివరించారు. అత్యాధునిక టెక్నాలజీతో రాష్ట్రంలో జగనన్న కాలనీల నిర్మాణం జరుగుతోందని, గృహ నిర్మాణంలో ఇతర రాష్ట్రాలకు ఏపీ రోల్ మోడల్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో చేపట్టిన పటిష్టచర్యలు కారణంగా భారతదేశం ప్రస్తుతం ఎంతో సురక్షితంగా ఉందని విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరుడి ఆశీస్సులతో కలకాలం ఆరోగ్యంగా ఉండాలని, దేశానికి మరిన్ని సేవలందించాలని కాంక్షిస్తున్నాని వివరించారు.



## బిసి సంఘం జాతీయ యువజన కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కొండా రాజీవ్‌గాంధీ నియామకం

**విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన యువనేత కొండా రాజీవ్‌గాంధీని బీసీ సంఘం జాతీయ యువజన కార్యనిర్వాహక అధ్యక్షులుగా నియమించారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కొండా రాజీవ్‌గాంధీ ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా, వైఎస్సార్‌సీపీ విశాఖ నగర యువజన అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. రాజకీయ పరంగానే కాకుండా బీసీల అభ్యున్నతికి కొండా రాజీవ్‌గాంధీ అనేక కార్యక్రమాలు చేపట్టారు. తనకు ఈ అవకాశం కల్పించిన ఆర్.కృష్ణయ్యకి కొండా రాజీవ్‌గాంధీ ధన్యవాదాలు తెలియజేశారు.

## వారాంతంలో కొండెక్కితే తప్పని నిరీక్షణ

**తిరుమల,అక్టోబర్ 22 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం శని,ఆదివారాలు కలసి రావడంతో ఏడుకొండల్లో భక్తుల రద్దీ శనివారం ఉదయానికి విపరీతంగా వుంది.ఉదయం 6గంటలకే వైకుంఠం 1,2క్యూకాంప్లెక్స్‌లలో కంపార్టుమెంట్లు నిండిపోయాయి. సర్వదర్శనానికి 10గంటలు సమయం కేటాయించగా సాయంత్రానికి ఈ రద్దీ పెరిగింది. పెరటాసి మాసం చివరి వారం కావడంతో తమిళభక్తులు తిరుమలకు చేరుకున్నారు. ఆది,సోమవారాలు వరకు ఈ రద్దీ కొనసాగనుంది. సాయంత్రం వరకు 52వేలమంది భక్తులకు సర్వదర్శనంలో మహాలఘు దర్శనం చేయించారు.

# రెవెన్యూ ఉద్యోగుల క్రీడాపోటీలు యధాతథం

## - సర్వే పరీక్షలు వాయిదాకు కమీషనర్‌కు వినతి ..

## డైరెక్ట్ విఆర్వోస్ అసోసియేషన్ వెల్లడి

**విజయవాడ, అక్టోబరు 22, ప్రభాతవార్త:** నవంబర్ 11 నుండి 13 వరకు ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం 6వ రెవిన్యూ ఉద్యోగుల క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు యధాతదంగా జరపాలని, గ్రేడ్-2 విఆర్వోలకు నిర్వహించాల్సిన సర్వే ట్రైనింగ్ ఫైనల్ పరీక్షను వాయిదా వేయాల్సిందిగా కమీషనర్‌కు మెమోరాండం సమర్పించామని, రెవిన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్, గ్రేడ్-2 విఆర్వోస్ అసోసియేషన్ వెల్లడించారు. విజయవాడలో శనివారం అసోసియేషన్ నేతలు విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ విఆర్‌డివో మరణిస్తే కారుణ్య నియామకాలకు సంబంధించి జీవో నెం.658ను బొప్పరాజు విశేష కృషి చేసి సాధించారని, అందుకు ఎంతో ఋణపడి ఉంటామన్నారు. ఎపి విఆర్‌వోస్ అసోసియేషన్ నేత రవీంద్రరాజు తమలో తమకు విభేదాలను సృష్టిస్తున్నారని, ఇటువంటి విధానాలు మానుకోవాలని అన్నారు. ఎపి ఆర్‌ఎస్ఎ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు చిత్తశుద్ధితో చేస్తున్న కృషిలో తమ సమస్యలు నెరవేరుస్తారని ఘంటాపదంగా తెలిపారు. కార్యక్రమంలో ఏపి విఆర్వోస్ అసోసియేషన్, ఏపి డివిఆర్వోస్ అసోసియేషన్ ఎపి గ్రేడ్-2 విర్వోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయ కుమార్, రాష్ట్ర నాయకులు రాముడు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అసోసియేషన్ నేతలు

# రూ.4.25 కోట్లతో తెలుగు రాష్ట్రాల భారీ ప్రాజెక్టుల తుది సర్వే



**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాలలో చేపట్టనున్న రెండు భారీ రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన తుది స్థల సర్వే పనులను చేపట్టేందుకు రైల్వే శాఖ రూ.4.25 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసింది. ఈ ఏడాది ఆగస్టు 30న దక్షిణ మధ్య రైల్వే సంబంధిత అధికారులు, రైల్వే బోర్డుకు పంపిన ప్రతిపాదనల మేరకు రైల్వే శాఖ, తెలంగాణ రాష్ట్రంలోని సికింద్రా బాద్ రైల్వే డివిజన్‌పరిధిజలోని దోర్నకల్-మిర్యాల గూడల మధ్య కొత్తగా నిర్మించనున్న 120 కిలోమీటర్ల నూతన రైలు మార్గం స్థలం తుది సర్వే పనులను చేపట్టేందుకు రూ.3కోట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాయలసీమ ప్రాంతంలోని గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో ఉన్న పాకాల-కాట్పాడి సెక్షన్లలో చేపట్టనున్న 62.5 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గానికి గాను రూ.1.25 కోట్ల రూపాయలు వెరసి మొత్తం రూ.4.25 కోట్ల రూపాయల నిధులను రైల్వే శాఖ మంజూరు చేసింది.

# గుంటూరు బాలుర కిడ్నాప్ సుఖాంతం

## కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు

**గుంటూరు క్రైం, అక్టోబరు 22, ప్రభాతవార్త:** గుంటూరు జీజీహెచ్‌లో బాలుడి కిడ్నాప్ కేసును పోలీసులు చేధించారు. అలాగే గుంటూరు అరండల్‌పేట స్టేషన్ పరిధిలో కిడ్నాప్ అయిన మరొక బాలుడు కేసు కూడా పనిలోపనిగా కొలిక్కి వచ్చింది. ఇద్దరు బాలురను కిడ్నాప్ చేసింది ఒక్కరే. ఫలితంగా తీగలాగితే డొంక కదిలింది అనే చందాన రెండు కేసులకు సంబంధించిన గుట్టును పోలీసులు విప్పారు. కిడ్నాప్ సంఘటనకు సంబంధించి నలుగుర్ని శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ వివరాలను జిల్లా ఎస్పీ అరిఫ్ హఫీజ్ విలేకరులకు వివరించారు. ఆయన మాటల్లోనే... ఈనెల 20న గుంటూరు జీజీహెచ్‌లో వర్షిత్(6) అనే బాలుడు అపహరణకు గురైనాడు. బాధితుల నుంచి ఫిర్యాదు అందుకున్న కొత్తపేట పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. దీనిలో భాగంగా సీసీ కెమెరాలను పరిశీలించారు. గుర్తుతెలియని మహిళ బాలుడ్ని కిడ్నాప్ చేసినట్లు గుర్తించారు. అలాగే గత నెల 23న అరండల్‌పేట స్టేషన్ పరిధిలో ప్రకాష్(4) అనే బాలుడు కూడా ఇదే తరహాలో అదృశ్యమైనాడు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి గాలింపు చర్యలు చేపట్టారు. గుంటూరు ఆర్టీసీ బస్టాండ్‌లో ఆ మహిళ బాలునితో కలసి బస్సు ఎక్కినట్లుగా గుర్తించారు. దాని ద్వారా ఏలూరు జిల్లా జీలుగుమిల్లి సమీపంలోని కనకాపురంలో ఇద్దరు బాలురను గుర్తించారు. ఇద్దరు చిన్నారులను కూడా నల్లపాడు రోడ్డు కొత్తకాలనీకి చెందిన తమ్మిశెట్టి నాగమ్మ అనే మహిళ అపహరించినట్లుగా పోలీసులు నిర్ధారించారు. ఆమెను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా తానే ఇద్దరిని అపహరించి తన బంధువులకు అమ్మినట్లు వివరించింది. బాలురను ఏలూరు జిల్లా జీలుగుమిల్లికి చెందిన ఇరువురు వ్యక్తులు కొనుగోలు చేసినట్లుగా పోలీసులు గుర్తించి వారిని అరెస్ట్ చేశారు. ఒక బాలుడ్ని రూ.20 వేలకు బత్తుల కళ్యాణరావు, మరొక బాలుడ్ని రూ.30వేలకు వేముల వెంకటరావు కొనుగోలు చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. కేసుకు సంబంధించి బాలురను కిడ్నాప్‌చేసిన నాగమ్మతో పాటుగా ఆమెకు సహకరించిన పల్లపు నాగరాజు కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. నలుగురిని కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. కేసులో ప్రతిభ కనబరచిన డీఎస్పీ పి.శ్రీనివాసరావు, కొత్తపేట, అరండల్‌పేట సీఐలు శీలం శ్రీనివాసులురెడ్డి, రామనాయక్, ఎస్సైలు డి.ప్రవీణ్, ఎస్.రవీంద్ర, కానిస్టేబుళ్లు ఉదయ్‌చంద్, అశోక్, రాము, శ్రీకాంత్, ఏటీ కోర్ ఎస్సై వెంకటకృష్ణ, హెడ్‌కానిస్టేబుల్ బాలాజీలను ఎస్పీ అభినందించి ప్రశంసాపత్రాలను అందించారు.



ఇద్దరు బాలురను తల్లులకు అప్పగించిన పోలీసులు . చిత్రంలో ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్

# అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రజా ఉద్యమం

### -ప్రత్యేకంగా సీమ హక్కుల సాధనకు నిరంతర పోరాటం - అభివృద్ధి, అధికార వికేంద్రీకరణ నూతన జెఎసి తీర్మానం - జెఏసి కన్వీనర్‌గా సీనియర్ న్యాయవాది ఆలూరు రామిరెడ్డి - నవంబర్ 16న శ్రీభాగ్ ఒప్పందం దినం సందర్భంగా అనంతపురంలో భారీ సదస్సుకు తీర్మాణం




**అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో:** అభివృద్ధి, అధికార వికేంద్రీకరణ, రాయలసీమ హక్కుల సాధన కోసం, శ్రీభాగ్‌ఒడంబడికలోని అంశాల అమలుకు నిరంతరం పోరాటాలు చేస్తూ, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలతో ప్రజా ఉద్యమాలు నిర్మించేందుకు అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి నూతన జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) నిర్ణయించింది. శనివారం అనంతపురంలోని ఉపాధ్యాయ భవన్‌లో వివిధ సాంస్కృతిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు, కళాకారులు, విద్యా వంతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, జర్నలిస్టుల సంఘాలు, రైతులు, కార్మిక సంఘాలతో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో తొలి అడుగుగా ఉమ్మడి అనంతపురం జిల్లా జెఏసి ఆవిర్భావించింది. ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాయలసీమ హక్కులు, శ్రీభాగ్ ఒడంబడికలో అంశాలపై చర్చించి, వాటి సాధన కోసం కృషి చేయాలని వక్తలు ముక్తకంఠంతో నినదించారు. అభివృద్ధి వికేంద్రీకరణ, రాష్ట్ర నిత్య ప్రయోజనాల సాధన తక్షణ అవసరమని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడు ప్రాంతాలను సమాన పరిపాలన వికేంద్రీకరణ, అభివృద్ధి ద్వారా న్యాయం చేయాల్సిన ఆవశ్యకతను సభ్యులందరూ తమ ప్రసంగాల్లో తెలియజేశారు. తరతరాలుగా రాయలసీమ వెనుకబడిన తనాన్ని అనుభవిస్తూనే ఉందని, పాలకులు స్వార్థ రాజకీయాలతో రాయలసీమ, ముఖ్యంగా అనంతపురం జిల్లా వంటి ప్రాంతాలను, రాష్ట్రంలో వెనుకబడిన ఏడు జిల్లాలను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అధికార కేంద్రీకరణ జరగకుండా అభివృద్ధి వికేంద్రీకరణ అసాధ్యమని అభిప్రాయ పడ్డారు. రాయలసీమకు సంబంధించిన న్యాయమైన హక్కుల సాధన కోసం ఒక కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, ఆ ఉద్యమం ప్రజా ఉద్యమంగా మార్చాలని సమావేశంలో తీర్మాణించడమైంది. శ్రీభాగ్ ఒడంబడిక జరిగి ఈ ఏడాది నవంబర్ 16నాటికి 85 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆ రోజు అనంతపురంలోని లలిత కళాపరిషత్‌లో భారీ సదస్సు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అలాగే రాజకీయ పార్టీలు, సంఘాలు, కులమతాలకు అతీతంగా ఉద్యమాన్ని నడపాలని నిర్ణయించారు.

## ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికే గ్రామ, వార్డు సచివాలయాల ఏర్పాటు

### సిఎం చీఫ్ సెక్రటరీ కెఎస్ జవహర్‌రెడ్డి

**గుంటూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** పెదకాకాని మండలం నంబూరు, దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామాల్లో గ్రామసచివాలయాలు,రైతుభరోసా కేంద్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చీఫ్ సెక్రటరీ కెఎస్ జవహర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్‌ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారితోకలిసి శనివారం ఉదయం పరిశీలించారు.మొదట కాకాని మండలం నంబూరులోని గ్రామ సచివాలయం1ను పరిశీలించారు. సచివాలయంలోప్రభుత్వ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల జాబితా, ప్రభుత్వ పథకాలుపోస్టర్లను పరిశీలించారు. సచివాలయం సిబ్బంది హాజరుపట్టికను పరిశీలించారు. హాజరైన సచివాలయ సిబ్బందితో జాబ్ చార్ట్ ప్రకారం వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు వేగవంతంగా ప్రభుత్వ సేవలను అందించేందుకు గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సచివాలయ సిబ్బంది కచ్చితంగా సమయ పాలన పాటించాలన్నారు. సచివాలయ సిబ్బందినూటికి నూరుశాతం పనిచేస్తున్న గ్రామపరిధిలోనే కచ్చితంగా నివాసం ఉండాలన్నారు. అపుడే ప్రజలకు అందుబాటులోఉండి వారి సమస్యలకు సత్వరమే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు.. రెవెన్యూ అంశాలకు సంబంధించి గ్రీవెన్స్‌లు గత ఆరు మాసాల్లోఎన్ని వచ్చాయి వాటి పరిష్కారంపై తీసుకున్న చర్యలపై సమీక్షిస్తూ పిటిషన్ల పరిష్కారంలోబియాండ్ ఎస్ఎల్ఎ లోకి వెళ్లకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాల్సి ఉందని తహశీల్దార్ రత్నంకు సూచించారు. అనంతరం రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించి అక్కడున్న రైతులతో జవహర్‌రెడ్డి మాట్లాడారు..ఈ క్రాప్ బుకింగ్‌ను తాము అందరూ చేసుకున్నట్టు రైతులు తెలిపారు. అనంతరం నంబూరులోని 3,4 సచివాలయాలను పరిశీలించారు. సచివాలయం వద్ద 104 సేవల కింద నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్నిఆయన పరిశీలించారు.. రోగులతోమాట్లాడారు.. 104 సేవలను నిర్వహించి గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసదుపాయాలు అందించాలని డిఎంహెచ్ఒ డాక్టర్ సుమయాఖాన్‌కు సూచించారు.అనంతరం దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామ సచివాలయాన్ని జవహర్‌రెడ్డిపరిశీలించారు.. గ్రామంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం కింద చింతలపూడి గ్రామంలోని 931.137 ఎకరాల భూముల్లోచేపట్టిన రీసర్వే పనులపై అధికారులతోస్పెషల్ చీఫ్ సెక్రటరీ సమీక్షించారు.

# పాక్‌తో పోరుకు టీమిండియా రెడీ



**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌లో ఏజట్టు ఆడనట్లుగా సిరీస్‌లతో టీమిండియా బిజీగా గడిపింది. తుదిజట్టుపై పట్టుసాధించేందుకు అనేక మంది ప్లేయర్లను కూడా టీమిండియా ఆడించింది. చివరికి టి20 ప్రపంచకప్‌జట్టుపై ఒక అంచనాకు వచ్చింది. ఆస్ట్రేలియాలో జరిగే టి20 ప్రపంచకప్ కోసం ద్రావిడ్ పర్యవేక్షణలోని టీమిండియా ఈ ఏడాది తొలినాళ్లనుంచే సిద్ధం అవుతోంది. రవీంద్ర జడేజా, బుమ్రాలు గాయాలతో మెగా టోర్నీకి దూరంకావడం కొంత ఇబ్బందిపెట్టినా రిజర్వ్ బెంచ్ బలంగా ఉండటంతో ఆసమస్య పెద్దదికా కుండా నియంత్రించింది. జడేజాస్థానంలో అక్షర్ పటేల్ జట్టులోకి రాగా బుమ్రా స్థానంలో మహ్మద్ షమీ టి20 ప్రపంచకప్‌లోకి వచ్చాడు.

## ఆనలుగురే జట్టులో కీలకం

ఇక తన తొలిపోరును భారత్ ఆదివారం పాకిస్థాన్‌తో తలపడుతోంది. గత ఏడాది టి20లో పాక్‌చేతిలో ఓడిన భారత్‌ప్రతీకారంతో రగలిపోతోంది. అయితే టీమ్‌లో నలుగురు ప్లేయర్లు కీలకం కానున్నారు. మొదట సూర్యకుమార్‌యాదవ్ ప్రస్తుతం సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. మిడిల్ ఓవర్స్ లో 200కిపైగాస్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్‌చేయడం సూర్య స్పెషాలిటీ. టి20 ప్రపంచకప్‌లో సూర్య కుమార్‌పాత్ర చాలా ఎక్కువ ఉంటుంది. సూర్య తర్వాత దినేశ్‌కార్తీక్ టి20 ప్రపంచకప్‌లో ముఖ్య పాత్రపోషించే అవకాశం ఉంది. ఫినిషర్‌రోల్‌తో పాటు వికెట్‌కీపర్‌గా కార్తీక్ తుదిజట్టులో ఆడటం ఖాయం చివరిలో తక్కువ బంతుల్లో కీలకమైన పరుగులను రాబట్టడంలో దినేశ్‌కార్తీక్ సక్సెస్ అవుతున్నాడు. ఆతడి అనుభవంకూడా జట్టుకు అక్కరకు వస్తోంది.

జడేజా గాయంతో అనూహ్యంగా జట్టులోకి వచ్చిన అక్షర్‌పటేల్ ఆస్ట్రేలియాతోజరిగిన టి20 సిరీస్‌తో తనను తాను నిరూపించుకున్నాడు. ఆతడి బంతులను ఎదుర్కొనడం రైట్ హ్యాండర్స్‌కు సవాల్‌గా మారింది. టర్న్ వితౌట్ టర్న్‌తో బౌలింగ్ చేయడంలో అక్షర్‌దిట్ట. పవర్‌ప్లేతో పాటు డెత్ ఓవర్లలో కూడా బౌలింగ్‌చేయడం అక్షర్‌ప్రత్యేకత.

ఇక బుమ్రా లేకపోవడంతో జట్టులోకి వచ్చిన మహ్మదషమీ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. టి20 ప్రపంచకప్‌కి భారత్ జట్టు కెప్టెన్ రోహిత్‌శర్మ, వైస్‌గా కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, దీపక్‌హుడా, రిషబ్‌పంత్ కీపర్‌గా ఉంటాడు. దినేశ్‌కార్తీక్ రెండో కీపర్‌గా ఉంటే హార్ధిక్ పాండ్య, రవిచంద్రన్ అశ్విన్, యుజ్వేంద్రచాహల్, అక్షర్‌పటేల్, భువనేశ్వర్ కుమార్, హార్షల్‌పటేల్, అర్షదీప్‌సింగ్, మహ్మద్ షమీలు జట్టుసభ్యులుగా ఉంటారు. భారత కాలమానంప్రకారం మధ్యాహ్నం 1.30 గంటలకు మ్యాచ్‌ప్రారంభం అవుతుంది. ఈ మ్యాచ్‌కు సంబంధించి టీమిండియా బ్యాటింగ్ బలంగా ఉంటే పాకిస్థాన్ బౌలింగ్ భయపెట్టేదిగా ఉంది. గాయంతో ఆసియాకప్‌కు దూరం అయిన షాహీన్ అఫ్రిది కోలుకుని మళ్లీ జట్టులోకి వచ్చాడు. పాకిస్థాన్ పేస్ త్రయం షాహీన్ అఫ్రిది, నసీంషా, హారిస్ రవూఫ్‌లు టీమిండియా బ్యాటింగ్‌కు సవాల్‌గా మారతారని అంచనా. కొత్త బంతితో అఫ్రిది నసీంలు చెలరేగే అవకాశం ఉంది. మిడిల్ ఓవర్లతోపాటు డెత్ ఓవర్లలో రవూఫ్ కీలకం అవుతున్నాడు. వీరిని ఎదుర్కొంటే టీమిండియా భారీ స్కోరు నమోదు చేయడం ఖాయం.



# ఆసీస్‌కు కివీస్ షాక్

## 89 పరుగుల తేడాతో ఆసీస్ జట్టు ఓటమి

**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాక్ షాక్ తగిలింది. సూపర్12 తొలిమ్యాచ్ ఓటమి షాక్ ఇచ్చింది. అన్నివిభాగాల్లో రాణించిన న్యూజిలాండ్ 89 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా జట్టుపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన కివీస్ జట్టు మూడు వికెట్ల నష్టానికి 200 పరుగులుచేయగా లక్ష్యఛేదనలో ఆసీస్ 17.1 ఓవర్లలో 111 పరుగులకే కుప్పకూలింది. గ్లెన్ మాక్స్‌వెల్ 28 టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. ప్యాట్ కమిన్స్ 21, ఆరోన్‌ఫించ్‌మూడు, మిచెల్‌మార్ష్ 13, టిమ్‌డేవిడ్ 11, డేవిడ్ వార్నర్ ఐదు, మార్కస్ స్టొయినిస్ ఏడు, మిచెల్‌స్టార్క్ నాలుగుపరుగులుచేసారు. కివీస్‌బౌలర్లలో టిమ్‌సౌథీ మూడు, మిచెల్‌సాంట్నర్ మూడు,ట్రెంట్ బౌల్ట్ రెండు, ఐష్ సోధి, లాకీ ఫెర్గుసన్‌లు చెరో వికెట్‌తీసారు. ఈ విజయంతో కివీస్‌గ్రూప్‌వన్‌లో రెండు పాయింట్లతోమంచి నెట్ రన్‌రేట్‌సాధించింది. ఈమ్యాచ్‌లో కివీస్ బౌలర్లు చెలరేగిపోయారు. ఓపెనర్ ఫిన్ అలెన్ 16 బంతుల్లో ఐదుఫోర్లు మూడు సిక్స్‌లతో 42 పరుగులుచేసాడు. అలెన్ ఔట్ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ విలియమ్సన్ 23తోకలిసి డేవిడ్‌కాన్వే 92 పరుగులుచేసారు. వీరిద్దరూ కలిసి 69 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. అయితే విలియమ్సన్‌తోపాటు గ్లెన్‌ఫిలిప్స్ 12 ఔట్ కావడంతో పరుగులవేగం తగ్గిందని భావించినా ఆల్‌రౌండర్ నీషమ్ 26 పరుగులకే నాటౌట్‌గా నిలిచాడు. 13 బంతుల్లో రెండు సిక్స్‌లు దూకుడుగా బ్యాటింగ్‌చేసాడు. దీనితో జట్టుస్కోరు 200 మార్క్‌ను తాకింది. ఆసీస్‌బౌలర్లలో హేజిల్‌వుడ్‌రెండు, జంపా ఒక వికెట్‌తీసారు.

# అఫ్గాన్‌పై ఇంగ్లండ్ ఘన విజయం

## ఐదు వికెట్ల తేడాతో అఫ్గాన్ ఓటమి




**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో భాగంగా పెర్త్‌లోజరిగిన సూపర్12 మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై ఇంగ్లండ్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్‌గెలిచిన ఇంగ్లండ్ పీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘన్ ఆటగాళ్లు ఇంగ్లీష్ బౌలర్లను ఎదుర్కొ నడంలో ఇబ్బందిపడ్డారు. దీనితో 19.4 ఓవర్లలో 112పరుగులకు ఆఫ్ఘన్ ఆలౌట్ అయింది. ఓపెనర్లు హజ్రతుల్లా జజాయ్, రహ్మ నుల్లా గుర్బాజ్ తక్కువ పరుగులకే ఔట్ అయ్యారు. హజ్రతుల్లా జజాయ్ ఏడు పరుగులుచేయగా ఆతడిని స్టోక్స్ ఔట్‌చేసాడు. పది పరుగులుచేసిన రహ్మనుల్లా గుర్బాజ్ మార్క్‌వుడ్ బౌలింగ్‌లో పెవిలియన్‌చేరాడు. తర్వాత వచ్చిన ఇబ్రహీం జద్రాన్, ఉస్మాన్‌ఘనీ జట్టును ఆదుకునే యత్నంచేసారు. 32 బంతుల్లో ఒకసిక్స్ మూడుఫోర్లతో 32పరుగులుచేసిన జద్రాన్ సామ్‌కరన్‌బౌలింగ్‌లో మొయిన్ ఆలికి క్యాచౌట్ అయ్యాడు. తర్వాత వచ్చిన నజీబుల్లా జద్రాన్ 13పరుగులకే వెనుదిరిగాడు. కెప్టెన్ మహ్మద్‌నబీ కేవలం మూడుపరుగులేచేసి నిరాశపరిచాడు. ఉస్మాన్‌ఘనీ, అజ్మతుల్లా ఒమర్జాయ్‌తోకలిసి ఇన్నింగ్స్ చక్కబెట్టే ప్రయత్నంచేసాడు. వేగంగా ఆడేక్రమంలో ఒమర్జాయ్ ఎనిమిద ఇపరుగులకే ఔట్ అయ్యాడు. తర్వాత వచ్చిన రషీద్‌ఖాన్‌డక్‌ఔట్ అయ్యాడు. ముజీబ్ ఉర్ రెహమాన్‌కూడా డకౌట్ కావడంతో ఉస్మాన్‌ఘనీ మాత్రం కొనసాగాడు. 29 బంతుల్లో 30 పరుగులుచేసి సామ్‌కరన్ బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరాడు. తర్వాతవచ్చిన ఫారూకీ సామక్‌రన్‌కు బౌలింగ్‌లోనే క్యాచౌట్ అయ్యాడు. 113 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 18.1 ఓవర్లలో లక్ష్యం ఛేదించింది. ఓపెనర్లు జోస్ బట్లర్ 18 పరుగులుచేసి ఔట్ కాగా మరో ఓపెనర్ హెల్స్19 పరుగులకు పెవిలియన్‌చేరాడు. డేవిడ్‌మలాన్ 18 పరుగులుచేయగా బెన్‌స్టోక్స్ రెండు పరుగులకే పెవిలియన్‌చేరాడు. బ్రూక్‌కూడా రెండుపరుగులకే ఔట్ అయ్యాడు. లివింగ్‌స్టోన్ మొయిన్ ఆలీతోకలిసి జట్టుకు విజయం అందించాడు.

# డెన్మార్క్ ఓపెన్‌లో ముగిసిన భారత్ పోరు



**ఓడెన్స్(డెన్మార్క్):** డెన్మార్క్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ పోరు ముగిసింది. పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్‌లో కామన్‌వెల్త్‌గేమ్స్ స్వర్ణపతక విజేత లక్ష్యసేన్ జపాన్‌కు చెందిన కొడాయ్ నరవోకా చేతిలో 17:21, 12:21 తేడాతో వరుససెట్లతో ఓటమి పాలయ్యాడు. ఇక పురుషుల డబుల్స్ క్వార్టర్‌ఫైనల్‌లో చిరాగ్‌శెట్టి సాత్విక్ సాయిరాజ్‌రాంకీరెడ్డిజోడీ డిఫెండింగ్ వరల్డ్ ఛాంపియన్స్ మలేషియాకు చెందినారోన్ చియా సోవేయ్‌ఇక్ చేతిలో 16:21, 19:21 తేడాతో ఓటమి పాలయి టోర్నీనుంచి నిష్క్రమించారు.వీరి ఓటమితో ఈటోర్నీలో భారత్ పోరాటం ముగిసింది. టోర్నీలో భారత షట్లర్లు హెచ్‌ఎస్ ప్రణయ్, కిడాంబి శ్రీకాంత్, సైనా నెహ్వాల్‌ప్రిలిమినరీ దశలో ఓటమి పాలయ్యారు.

# టిమ్‌సౌథీ అరుదైన రికార్డు



**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ బౌలర్ టిమ్ సౌథీ అరుదైన రికార్డుసాధించాడు. అంతర్జాతీయ టి20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా సౌథీ రికార్డుసాధించాడు. మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్ వికెట్‌తీసి సౌథీ ఈ ఘనత నమోదుచేసాడు. ఇప్పటివరకూ 101 మ్యాచ్‌లు ఆడి 123 వికెట్లు తీసాడు. అంతకులముందు టి20ల్లో బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ పేరిట ఉంది. షకీబ్ ఇప్పటివరకూ 104 మ్యాచ్‌ల్లో 122 వికెట్లు తీసాడు. ఈమ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన కివీస్ 201 పరుగులుచేసింది. ఈమ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ 201 పరుగులుచేసింది. ఓపెనర్ డేవిడ్‌కాన్వే 92 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఫిన్ అలెన్ 16 బంతుల్లో ఐదుఫోర్లు మూడుసిక్స్‌లుసాధించాడు. న్యూజిలాండ్‌నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 200 పరుగులుచేసింది. తర్వాత ఆసీస్‌పై టిమ్‌సౌథీ సాధించిన వికెట్లు ఆసీస్ బ్యాటర్లకు దడపుట్టించాయనడంలో సందేహంలేదు.

# చెన్నై, నాథ్‌ద్వారాలో జియో 5జి సేవలు


**చెన్నై, అక్టోబరు 22:** ప్రముఖ టెలికం కంపెనీ రిలయన్స్ జియో దేశంలోని మరో రెండు నగరాల్లో 5జి పైలట్ బీటా ట్రయల్ సేవలను ప్రారంభించింది. రాజస్థాన్‌లోని నథాద్వారాతో పాటు, చెన్నైలోనూ 5జి డేటా సేవలను శనివారం నుంచి అందులోకి తీసుకొచ్చినట్లు జియో చైర్మన్ ఆకాశ్ అంబానీ శనివారం తెలిపారు. అలాగే దేశంలో 5జి వైఫై సేవలను తొలి సారిగా నథా ద్వారా నుంచి ప్రారంభించారు. అంతకు ముందు ఇక్కడి శ్రీనాథ్‌జీ ఆలయాన్ని ఆయన సందర్శించారు. 5జితో కూడిన వైఫై సేవలను దేశంలో తొలిసారి నథాద్వారా నుంచి ప్రారంభి స్తున్నట్లు ఆకాశ్ అంబానీ తెలిపారు. ఇప్పటికే ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, వారణాశిలో 5జి బీటా ట్రయల్స్ అందుబాటులోకి రాగా, శనివారం నుంచి చెన్నై, నథాద్వారాలో కూడా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. త్వరలోనే దేశవ్యాప్తంగా జియో ట్రూ 5జి సేవలను ప్రారం



భిస్తామని వెల్లడించారు. రిలయన్స్ జియో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ హోదాలో తొలి ప్రకటన ఇదే కావడం విశేషం. జియో 5జి సేవలను మరింత విస్తరించడానికి కంపెనీ, అధిక సామర్థ్యంతో 5జి మాసివ్ ఎంఐఎంఒ యాంటెనాలు, వివిధ ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌లు, నోకియా బేస్ స్టేషన్లకు సపోర్ట్ ఇవ్వడానికి నోకియాతో ఒప్పందం చేసుకుంది. అలాగే దేశంలో రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ విస్తరణ కోసం జియో, ఎరిక్సన్ కంపెనీతో కూడా ఒప్పందం కుదుర్చుకుంది.

# వొడాఫోన్ ఐడియాకు ఊరట

**ముంబై, అక్టోబరు 22:** రిలయన్స్ జియో ఆరంగేట్రం నుంచి వరుస కష్టనష్టాలను ఎదుర్కొని నిలబడేందుకు ప్రయత్నిస్తోంది టెలికం దిగ్గజం వొడాఫోన్ ఐడియా. వేల కోట్లు నష్టాలు వస్తున్నా వెనకడుగు వేయకుండా కంపెనీని నిలబెట్టుకునేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిల భారాన్ని తగ్గించుకునేందుకు తాజాగా సెబి అనుమతించింది. 1.92 బిలియన్ డాలర్ల బకాయిల భారాన్ని తగ్గించుకునేందుకు అవకాశం కల్పించింది. కేంద్రానికి ఉన్న బకాయిలను ఈక్విటీగా మార్చుకునేందుకు కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ ఆమోదం తెలిపినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అప్పుల ఊబిలో కూరుకుపోయిన టెలికం కంపెనీల కోసం ఒక రెస్క్యూ ప్యాకేజీని గత సంవత్సరం భారత ప్రభుత్వం ఆమోదించింది. ఇది ప్రభుత్వానికి చెల్లించాల్సిన వాయిదా వేసిన సర్దుబాటు చేయబడిన స్థూల ఆదాయంపై వడ్డీని ఈక్విటీగా మార్చడానికి వీలు కల్పించింది. ఈ ప్యాకేజ్ దివాళా అంచున ఉన్న వొడాఫోన్ ఐడియా కంపెనీకి బెయిలౌట్‌గా భావించవచ్చు. కేంద్ర ప్రభుత్వం ఫైనాన్షియల్ ఇన్వెస్టర్‌గా రావాలన్న ప్రతిపాదనను సెబి ఆమోదం పొందింది. ఈ విషయం టెలికం మంత్రిత్వ శాఖకు తెలియజేయబడింది.



ఈ కన్వర్షన్ తర్వాత వొడాఫోన్‌లో ప్రభుత్వ వాటా 30శాతం కంటే ఎక్కువగా ఉండనుంది. కంపెనీలో కేంద్ర ప్రభుత్వం అతిపెద్ద వాటా దారుగా అవతరించనుంది. కంపెనీ తిరిగి గాడిన పడిన తర్వాత ప్రభుత్వం తన వాటాలను విక్రయిస్తుందని ఒక అధికారి వెల్లడించారు. ప్రభుత్వ నిర్ణయానికి అనుమతి లభించడంతో వొడాఫోన్ ఐడియా ఇన్వెస్టర్లలో కొత్త ఉత్సాహం నెలకొంది. చాలా మంది రిటైలర్లు ఈ పెన్నీ స్టాక్‌లో భారీగా పెట్టుబడులు పెట్టారు. అయితే కంపెనీని కాపాడేందుకు కేంద్రం సహకరించడంతో వారి పెట్టుబడి విలువ రానున్న కాలంలో మరింత పెరుగుతుందని వారు భావిస్తున్నారు.

# సిఎల్‌ఎస్‌ఎస్ కస్టమర్ల సంఖ్య 3.13 లక్షలు



**ముంబై, అక్టోబరు 22:** క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ స్కీమ్ (సిఎల్‌ఎస్‌ఎస్) వినియోగదార్ల సంఖ్య 3.13 లక్షలు దాటిందని గృహ రుణ రంగ సంస్థ హెచ్‌డిఎఫ్‌సి ప్రకటించింది. ప్రధాన మంత్రి అవాస యోజన (పిఎంఎవై) పథకం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు సిఎల్‌ఎస్‌ఎస్ కస్టమర్లు 67వేల కోట్ల రూపాయల రుణాలను అందుకున్నట్లు సంస్థ ఎండి రేణు సూద్ కర్నాడ్ వెల్లడించారు. ప్రభుత్వం ఈ పథకం కింద సబ్సిడీ రూపంలో 48,250 కోట్ల రూపాయలు సమకూర్చింది. ఇందులో హెచ్‌డిఎఫ్‌సి కస్టమర్లు 15శాతానికిపైగా వాటాతో రూ.7,200 కోట్లు అందుకున్నారు. 92 శాతానికిపైగా కొత్త రుణ దరఖాస్తులు డిజిటల్ మార్గాల ద్వారా వచ్చాయి. మహమ్మారికి ముందు ఇది 20శాతం కంటే తక్కువగా ఉంది. గుజరాత్ నుంచి అత్యధిక వినియోగదార్లు ఉన్నారు. సిఎల్‌ఎస్‌ఎస్ కింద ఉత్తమ పనితీరు కనబర్చిన గృహ రుణ సంస్థగా అవార్డు పొందాం అని వివరించారు.

# ఫండ్స్‌కు రిటైల్ ఇన్వెస్టర్ల మద్దతు

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** మ్యూచువల్ ఫండ్స్ పథకా ల్లో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ (సిప్) రూపంలో పెట్టుబడులు పెట్టే విషయంలో రిటైల్ ఇన్వెస్టర్లు ఎంతో పరిణతి చూపిస్తున్నారు. ఇటీవలి కాలంలో మార్కెట్లలో అస్థిరతలతో సంబంధం లేకుండా ప్రతి నెలా నికర సిప్ పెట్టుబడులు క్రమంగా పెరుగుతూ ఉండడం దీన్నే సూచిస్తోంది. గత నాలుగు నెలలుగా నెలవారీ సిప్ పెట్టుబడుల రాక రూ.12వేల కోట్లకుపైనే నమోదవుతోంది. ఆగస్టులో సిప్ పెట్టుబడులు అత్యధికంగా రూ.12,693 కోట్లకు చేరాయి. ఒక నెలలో ఇదే గరిష్ట సిప్ పెట్టుబడులు ఇవి. ఈ యేడాది మే నెలకు రూ.12,286 కోట్లు, జూన్‌లో రూ.12,276 కోట్లు, జులైలో రూ.12,140 కోట్ల చొప్పున సిప్ ద్వారా మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లో పెట్టుబడులు వచ్చాయి. ఈ యేడాది ఏప్రిల్‌లో వచ్చిన పెట్టుబడులు రూ.11,863 కోట్లుగా ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లో సిప్ పెట్టుబడులు రూ.61,258 కోట్లకు చేరాయి. ఇక గత ఆర్థిక సంవత్సరం మొత్తం మీద సిప్ పెట్టుబడులు రూ.1.24 లక్షల కోట్లుగా ఉన్నాయి. సిప్ ద్వారా ప్రతి నెలా పెట్టుబడులు పెట్టడంవల్ల మార్కెట్ల ర్యాలీల్లో పాల్గొనొచ్చు. అదే సమయంలో మార్కెట్లలో కరెక్షన్ల సమయంలోనూ కొనుగోలుకు అవకాశం లభిస్తుంది. ఏకమొత్తంలో పెట్టుబడికి ఈ వెసులుబాటు ఉండదు. అందుకని సిప్ రూట్‌లో పెట్టుబడుల వల్ల దీర్ఘకాలంలో అస్థిరతలను సులభంగా అధిగమించి రాబడులు పొందేందుకు వీలుంటుంది. ఈ వెసులుబాటే సిప్‌కు ఆదరణ పెంచుతోంది. వేతన జీవులు ప్రతినెలా క్రమం తప్పకుండా సిప్ పెట్టుబడులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. సిప్ అన్నది పొదుపు అలవాటును ప్రోత్సహిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మొత్తం మ్యూచువల్ ఫండ్స్ సంస్థల నిర్వహణలోని సిప్ ఆస్తులు 2022 మార్చి చివరికి రూ.5.76 లక్షల కోట్లుగా ఉంటే, ఆగస్టు చివరికి రూ.6.4 లక్షల కోట్లకు వృద్ధి చెందాయి. వార్షికంగా సిప్ ఆస్తులు 30శాతం మేర పెరిగాయి. మ్యూచువల్ ఫండ్స్ సంస్థల నిర్వహణ ఆస్తుల వృద్ధి కంటే ఇది రెండు రెట్లు అధికంగా ఉంది. మ్యూచువల్ ఫండ్స్‌సంస్థల వద్ద నమోదైన మొత్తం సిప్ ఖాతాలు ఆగస్టు చివరికి 5.71 కోట్లుగా ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్స్‌సంస్థలు ప్రధానంగా సిప్ పెట్టుబడులపైనే ఆధారపడి ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే 43 మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు ఉమ్మడిగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లో రూ.64,935 కోట్ల ఈక్విటీ పెట్టుబడులను ఆకర్షించగా, ఇందులో రూ.61,258 కోట్లు సిప్ రూపంలో రావడం దీన్నే తెలియచేస్తోంది., వచ్చే 18-24 నెలల్లో సిప్ ద్వారా ప్రతినెలా వచ్చే పెట్టుబడులు 20 వేల కోట్ల రూపాయలకు చేరతాయని భావిస్తున్నట్లు మార్కెట్ నిపుణులు వెల్లడించారు.



# బిగాస్ నుండి డి15 ఎలక్ట్రిక్ స్కూటర్

**ముంబై, అక్టోబరు 22:** బిగాస్ నుంచి డి15 ఎలక్ట్రిక్‌స్కూటర్‌ను మార్కెట్లోకి తీసుకు వచ్చింది. సుదూర ప్రయాణానికి ఇది సరైనదిగా కంపెనీ చెబుతోంది. బిజి డి15 యొక్క ప్రతి భాగం 100శాతం భారతదేశం కోసం తయారు చేయబడింది. ఇది మా మొదటి ఇన్ సెగ్మెంట్ అని, 16 అంగుళాల పెద్దఅలాయ్ వీల్స్, 115 కిలోమీటర్ల రేంజ్, విశాలమైన 77 సెంటీ మీటర్ల సీట్, 20 బ్యాటరీ సేఫ్టీ ఫీచర్లు మరియు అదనపు కంఫర్ట్, సెఫ్టీ కొరకు ఇండస్ట్రీ లీడింగ్ గ్రౌండ్ క్లియరెన్స్‌తో పాటుగా, అదనంగా కోల్ ఓవర్ సెన్సార్, డిస్టెన్స్ టు ఎంప్టీ, సైడ్ స్టాండ్ సెన్సార్, లింప్ హోమ్ ఫీచర్‌లు వంటి ఈ స్కూటర్‌లో ఉన్నాయని కంపెనీ వెల్లడించింది.

# వాణిజ్యం

## అదానీ రూ.82 వేల కోట్ల రుణ సమీకరణ !

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** ఆసియా కుబేరుడు గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ వచ్చేయేడాది కాలంలో 10 బిలియన్ డాలర్ల కొత్త రుణాలు తీసుకునే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే తీసుకున్న అప్పులను తిరిగి చెల్లించడంతో పాటు కొత్త ప్రాజెక్టులకు కావాల్సిన నిధులకు వీటిని ఉపయోగించుకోనున్నట్లు తెలుస్తోంది. విదేశీ కరెన్సీ రుణం, గ్రీన్‌బాండ్ల ద్వారా కొత్త రుణాలను సమీకరించనున్నట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ తెలిపింది. 10 బిలియన్ డాలర్లలో 6 బిలియన్ డాలర్లకు ఇప్పటికే ఉన్న రుణాలను పునర్వ్యవస్థీకరించేందుకు అదానీ గ్రూప్ ఉపయోగించుకోనుంది. ఫలితంగా ప్రస్తుతం ఉన్న అధిక వడ్డీ రుణాలన్నీ తీరిపోతాయి. కొత్తగా తీసుకోబోయే రుణాలు తక్కువ వడ్డీరేటుకే సమకూర్చుకోనున్నట్లు సమాచారం. దీంతో సంస్థకు వాయిదాల చెల్లింపుల భారం తగ్గనుంది. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా రుణ సమీకరణలో మార్పులు ఉండొచ్చని సమాచారం. మిగిలిన నాలుగు బిలియన్‌డాలర్లను కంపెనీ విస్తరణ, కొనుగోళ్లకు వినియోగించనున్నారు. సంస్థ ఇప్పటికే కొన్ని కంపెనీల నుంచి ఈక్విటీ పెట్టుబడులు సమీకరణకు ఒప్పందం కుదుర్చుకొంది.

# రికార్డుస్థాయిలో బైక్‌లు, కార్ల విక్రయాలు !

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** దీపావళి సందర్భంగా జరుపుకునే ధనత్రయోదశికి బైక్‌లు, కార్ల విక్రయాలు రికార్డుస్థాయిలో జరుగుతాయని ఆటోమొబైల్ డీలర్లు అంచనా వేస్తున్నారు. కరోనా మహమ్మారి తగ్గిన తర్వాత కొనుగోళ్లు పూర్తిస్థాయిలో పుంజుకున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈ పండుగ సీజన్‌లో రిటైల్‌విక్రయాల్లో కనీసం 40శాతం వృద్ధిని అంచనా వేస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఎఫ్ఎడిఎ) ప్రెసిడెంట్ మనీష్ రాజ్ సింఘానియా తెలిపారు. పట్టణ, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల నుంచి వస్తున్న బలమైన డిమాండ్‌తో ద్విచక్ర వాహన విభాగంలో అమ్మకాలు పెరిగాయని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు కస్టమర్ల నుంచి 7-8 లక్షల యూనిట్ల బుకింగ్‌లు వచ్చాయి. ఈ పండుగ సీజన్‌లో దాదాపు 2 లక్షల వాహనాల యూనిట్లు రిటైల్ అవుతాయని ఎఫ్ఎడిఎ అంచనా వేస్తున్నట్లు సింఘానియా తెలిపారు. దేశవ్యాప్తంగా ఆటోమొబైల్ రిటైల్ అమ్మకాలు సెప్టెంబర్‌లో 11 శాతం పెరిగాయి. ప్యాసింజర్ వాహనాల టోకు అమ్మకాలు యేడాది క్రితంతో పోలిస్తే గత యేడాది 92శాతం పెరిగి 3,07,389 యూనిట్లకు చేరుకున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.